

కీర్తనలు
విచారణ
సంకీర్తన లక్షణము- 1



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

THE TUNES OF DIVINITY

(SANKĪRTANA LAKṢAṆAMU)

(A Treatise On Hymnody in Telugu

by

Tāllapāka Cina Tirumalācārya)

VOLUME-I

GENERAL EDITORS

DR. SHU HIKOSAKA
DR. G. JOHN SAMUEL

TRANSLATION AND COMMENTARY

DR. SALVA KRISHNAMURTHY, M A., Ph.D.

INSTITUTE OF ASIAN STUDIES
MADRAS-600 041
INDIA

కృతజ్ఞతలు

'సంకీర్తన లక్షణా'నికి సంబంధించిన ఈ కార్యక్రమాన్ని సూచించిన వెంటనే ఆమోదించిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏషియన్ స్టడీస్ పరిశోధన కార్యక్రమాల డైరెక్టర్ డాక్టర్ జాన్ శామ్యూల్ గారికి ధన్యవాదాలు చెప్పటం నా మొదటి కర్తవ్యం.

ఉపయుక్త గ్రంథసూచిలో చెప్పబడిన గ్రంథకర్తల అందరి కృషి నాకు ఉపకరించిదనటంలో సందేహం లేదు. అయా గ్రంథకర్తలందరికీ నా కృతజ్ఞతలు; అందులో ముఖ్యంగా శ్రీ రావూరి దొరసామి శర్మ, డాక్టర్. ఎస్.వి. జోగారావ్. డి.లిట్., డాక్టర్. తూమాటి దోణప్ప. డి.లిట్., డాక్టర్. పి.యస్.ఆర్. అప్పారావ్ గారలకు నాధన్యవాదాలు.

మద్రాసులో ఉన్ననాకు మైసూరు ఓరియంటల్ ఇన్స్టిట్యూట్‌లోని సంగీత తాళపత్ర గ్రంథాలను అవలోకించి విషయం సేకరించి పంపటమే కాక మైసూరు లోని వరలక్ష్మి అకాడమీలోని 'సంగీత సూడామణి' ప్రతినుండి 'శిఖాపదా'నికి సంబంధించిన శ్లోకాలను పంపిన ఆర్.వి.యస్. సుందరం, డి.లిట్., (తెలుగు రీడర్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ కన్నడ స్టడీస్, మైసూర్) గారికి నా హార్దమైన మంగళాశాసనాలు. ఈ శ్లోకాలను ఉపలభ్యంచేసి తమ అభిప్రాయాన్ని కూడా తెలియజెప్పిన మాన్యమహనీయులు, మైసూరు వరలక్ష్మి అకాడమీ నిర్వాహకులు అయిన మహామహోపాధ్యాయ శ్రీ ఆర్. సత్యనారాయణ గారికి నా కృతజ్ఞతాంజలులు.

'సంకీర్తన లక్షణం' గ్రంథాన్ని రాగిరేకుల మీది పాఠంతో సరిచూచే సౌకర్యాన్ని కలిగించిన తిరుమలతిరుపతి దేవస్థానం సంస్థ అధికారులకు, శ్రీ వేంకటేశ్వర మ్యూజియం, తిరుపతి, క్యూరేటర్, ఏ.కె.వి. యస్. రెడ్డిగారికి, గైడ్ లెక్చరర్ శ్రీ టి. విశ్వనాథం గారికి నా హార్దమైన కృతజ్ఞతలు.

ఈ వ్యాసంగంలో గ్రంథావలోకనానికి సహకరించిన మద్రాసు మ్యూజిక్ అకాడమీ లైబ్రరీ, గవర్నమెంట్ ఓరియంట్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ, అధికారులకు మైసూర్ ఓరియంటల్ ఇన్స్టిట్యూట్ అధికారులకు కృతజ్ఞతలు.

చర్చలకు తమవిలువైన కాలాన్ని వెచ్చించి సహకరించిన మద్రాసు విశ్వవిద్యాలయం సంగీత విభాగానికి చెందిన ప్రొఫెసర్. డాక్టర్ సీతగారికి, శ్రమకోర్చి టైపుస్క్రిప్టు చదివి, పుస్తకాలు ఇచ్చి, పలువిధాల సహకరించిన సంగీతం రీడర్ డాక్టర్ ఎన్. రామనాథం గారికి నా కృతజ్ఞతలు.

మద్రాసు
9-8-89

డాక్టర్. సాళ్వకృష్ణమూర్తి

TRANSLITERATION

For TELUGU

అ -a; ఆ - ā; ఇ - i; ఈ - ī; ఉ- u; ఊ - ū; ఋ - ṛ; ఎ - e; ఏ - ē; ఐ - ai; ఒ - o; ఓ - ō; ఔ - au; అం - ṃ;cv̄; అః - h

క - k; ఖ - kh; గ - g; ఘ - gh; ఙ- ṅ

చ - c; ఛ - ch; జ - j; ఝ - jh; ఞ - ñ

ట - ṭ; ఠ - th; డ - ḍ; ఢ - ḍh; ణ - ṇ

త - t; థ - th; ద - d; ధ - dh; న -n

ప - p; ఫ - ph; బ - b; భ - bh; మ - m

య - y; ర - r; ఱ - ṟ; ల - l; ళ - ḷ; వ - v

శ - ś; ష - ṣ; స - s; హ - h: క్ష - Ks

For Sanskrit

अ -a; आ - -ā; इ - i; ई - -ī; उ- u: ऊ - -ū; ऋ - ṛ; ए - ē; ऐ - ai;
ओ - ō; औ - au; अं - ṁ; अः - ḥ

क - k; ख - kh; ग - g; घ - gh; ङ - n

च - c; छ - ch; ज - j; झ - jh; ञ - -ñ

ट - ṭ; ठ - ṭh; ड - ḍ; ढ - ḍh; ण - ṇ

त - t; थ - th; द - d; ध - dh; न -n

प - p; फ - ph; ब - b; भ - bh; म - m

य - y; र - r; ल - l; व - v

श - s' ; ष - . ṣ; स - s; ह - h; क्ष -. Kṣ

భూ మి క

ధ్వ ని

గాలిలాంటి మాధ్యమంలో స్పందనాలు ధ్వని పుట్టేటట్లు చేస్తాయి. 'ట్యూనింగ్ ఫోర్క్' (Tuning Fork) అనబడే ఒక స్వరదాన్ని కఱ్ఱతో కొట్టి మోగించినపుడు అది శీస్పందించటానికి మొదలుపెట్టి గాలిలో అలలలాంటివి ఏర్పడేటట్లు చేయగా మనకు ధ్వని వినబడుతోంది. ధ్వని పుట్టటానికి, ప్రయాణించటానికి ఒక మాధ్యమం కావాలి.

ప్రతిధ్వని - దీర్ఘ ప్రతిధ్వని

ఒక ధ్వనిని విన్నప్పుడు దాని ముద్ర సెకండులో 10వ భాగం కాలం (1/10 of a second) ఉంటుందని చెప్తారు. ఒక తలం ధ్వనిని పరావర్తింపజేసి ప్రతిధ్వనిని పుట్టించాలంటే అది ఆ ధ్వనిపుట్టే చోటునుండి కనీసం 110 అడుగుల దూరంలో ఉండాలి. అంతేకాదు. ఆ ధ్వని అలపొడవు (Wave-length) ఎంత ఉందో దానికి సమానమైన పరిమాణం ఆ తలానికి (surface) ఉండాలి. దీర్ఘ ప్రతిధ్వని (reverberation) పెద్ద హాలుల్లో, భవనాల్లో కలుగుతుంది. ధ్వని గోడల ఉపరితలం మీద పరావర్తనం చెందటం వల్ల అధికం అవుతుంది. అలాగే కిటికీల గుండాను ధ్వనిని పీల్చుకొనే వస్తువుల గుండాను కొంత భాగాన్ని కోల్పోనూ కోల్పోతుంది. ఈ లాభనష్టాలు తేలిన తర్వాత దానికి ఒక స్తిమితం (balance) ఏర్పడుతుంది. మొదటి ధ్వని ఆగిన తర్వాత కూడా కొంత ధ్వనిశక్తి (sound energy) హాలు గోడలవైపున, వినేవారి చెవుల వైపున ఉంటుంది. ఇది కారణంగా స్పందనవునాడి ధ్వనిని వెలికి విడుస్తుంది. దీనికి ఫలితంగానే దీర్ఘ ప్రతిధ్వని కలుగుతుంది. ఇది నిడుపైన ప్రతిధ్వని మాత్రమే.

మాధ్యమాలు

ధ్వని ప్రయాణించటానికి ఒక మాధ్యమం కావాలి అని చెప్పాము. గాలి లేని 'వాక్యూవం' (Vacuum)లో ధ్వని వినబడదు. గాలిని తీసివేసిన ఒక సీసాలో మనం ఒక ధ్వని చేస్తే అది వినికిడికి రాదు. ధ్వని గాలి, మట్టి వంటి వాటిల్లోనే కాక వాయువుల్లోనూ, ద్రవ పదార్థాల్లోను, మరి ఇతర ఘన పదార్థాల్లోను ప్రయాణిస్తుంది. ధ్వని వేగం శీతోష్ణ పరిస్థితుల్ని బట్టి మారుతుంది. ఉదాహరణకి తడి గాలిలో ధ్వని ఎక్కువ వేగంతో ప్రయాణిస్తుంది.

మనిషి చెవి - ధ్వని మోతాదు

మనిషి చెవి సెకనుకు 30మొదలు 38,000 స్పందనాలు కల ధ్వనులను వినగలదని అంటారు. సంగీతంలోని స్వరాలకు సెకనుకు 30మొదలు 4,000 స్పందనాలు గల ధ్వనులు తగి ఉంటాయని చెప్పబడుతోంది.

సంగీతధ్వనులు

మామూలు ధ్వనులు వేరు, సంగీతధ్వనులు వేరు. మామూలు ధ్వనులు చెవికి కఠోరంగా ఉంటాయి. సంగీత ధ్వనులు వినటానికి హాయిగా ఉంటాయి. వీటి మోతాదు

సెకనుకు 30మొదలు 4,000 స్పందనాలకు లోబడి ఉంటుందని చెప్పినా దీని పైహద్దు నోటి పాట (గాత్రం) విషయంలో చాలా క్రిందకే వస్తుంది.

ఈ సంగీత ధ్వనులు ఒకదానితో ఒకటి (1) శ్రుతి (pitch) (2) ఘనత (intensity) (3) గుణం (timber) అనే అంశాల్లో భేదిస్తుంటాయి. స్పందించే వస్తువు స్పందనాల తరచుదనాన్నిబట్టి 'శ్రుతి' మారుతుంది. ఘనత (intensity) అనేది ధ్వనించే వస్తువు స్పందన విస్తృతి (amplitude of vibration) మీద ఆధారపడి ఉంటుంది. ఒక వీణ తంతెను మృదువుగా మీటినపుడు ఒక స్పందన విస్తృతి కలిగి ఒక విధమైన స్వరమున్నూ, గట్టిగా మీటినప్పుడు మరొక స్పందన విస్తృతికలిగి మరొక విధమైన స్వరమున్నూ వినబడు తాయి. ఇంక గుణమనేది ఇది ఫిడేల్ ధ్వని, ఇది వీణ ధ్వని, ఇది ఫ్లూటు ధ్వని అని గుర్తింప జేసే ప్రత్యేక లక్షణం. శ్రుతి ఘనతలు సమానంగా ఉన్నా సరే ఫిడేల్, వీణ, ఫ్లూటు ధ్వనుల్ని మనం గుర్తిస్తాం. ఈ గుణం స్పందన పద్ధతి (mode of vibrating) మీద, ఆ ధ్వని నుండి పుట్టే స్వయం భూ ధ్వనుల (upper partial tones) ప్రాముఖ్యం మీద ఆధారపడి ఉంటుంది.

నాదం (Resonance)

ఒక స్వరదాన్ని (tuning fork) ప్రయోగించి ఒక టేబిల్ చెక్కకు నొక్కితే ఆ చెక్క అణువులు కూడా స్వరదం కంపనాలతో సమానమైన కంపనాలతో స్పందించే ఒత్తిడికి లోనౌతవి. ఈ బలవంతపు స్పందనాలు గాలిలో తమ స్వంత అలలను కలిగిస్తాయి. ఇవి స్వరదం స్పందనాలను బలపరుస్తాయి. ఈ కారణం చేత స్వరదం ధ్వని కొంత దూరం వరకు గట్టిగా వినబడుతుంది. స్వరదానికి ఉండే స్వతంత్రమైన స్పందనాలు, చెక్కకు ఒత్తిడి వల్ల కలిగిన బలవంతపు స్పందనాలు అనే రెండింటి తరచుదనం సమానం అయిన పుడు ఆ బలవంతపు స్పందనాల తరచుదనం 'నాదినీ స్పందనాలు' (resonant vibrations) అవుతున్నాయి. ఇదే సంగీతంలో 'నాదం' అనబడుతోంది. సహానుకంపాలు (sympathetic vibrations) కూడ నాదినీ స్పందనాలను కల్గిస్తాయి. (ఒక తంతెను మీటినప్పుడు ఈ ధ్వని తరంగాల వల్ల ప్రక్కన ఉండే తంతె కూడా స్పందిస్తుంది. కానిచెక్కబల్లకు ట్యూనింగ్ ఫోర్కును నొక్కడంలాంటిది ఇక్కడ ఉండదు. ఇలాగ తనంతకు తానే స్వతంత్రంగా స్పందించటం సహానుకంపనం). వయొలిన్‌కు నాదపేటిక (resonance box) ఉంది.

'అంతరాలు'- 'ఘాతలు'

సంగీతంలో ధ్వనులకు స్పందనాల తరచుదనాలు ఉన్నాయి. ఒక స్వరం 'శ్రుతి' (pitch) అనే దాన్ని దాని స్పందనాల తరచుదనాన్నిబట్టి పాశ్చాత్య సంగీతంలో నిర్ణయి స్తారు. భారతీయ సంగీతంలో ఈ స్పందనాలు కాక, స్పందనాల విస్తృత్తులు ముఖ్యంగా గ్రహింపబడుతై. ఈ శ్రుతుల మధ్య ఉండే భేదాలనే 'అంతరాలు' (intervals) అంటారు. రెండు వేర్వేరు తరచుదనాలు గల సంగీత స్వరాలను ఒకేసారి పలికించినప్పుడు, వాటి ధ్వని తరంగాల నిడువులు వేరు వేరు గనుక అవి ఒకప్పుడు ఒకదానినొకటి బలపరచటం ఒకప్పుడు ఒక దానినొకటి అడ్డగించటం జరుగుతుంది. ఒకదానినొకటి అడ్డగించినప్పుడు ధ్వని తరంగాల పరస్పరతాడనం వల్ల 'ఘాతలు' (beats) వినబడుతై. హార్మోనియంలో ఒకటవ పీకెను రెండవ పీకెను ఒకేసారి నొక్కినప్పుడు 'ఘాత' స్పష్టంగా వినబడుతుంది. ఈ పద్ధతినే మూడవ, నాల్గవ, ఐదవ పీకెల మీద కొనసాగించినప్పుడు 'ఘాతల' వేగం

ఎక్కువైనట్లు తోచుతుంది. ఐదో పీకెను చేర్చినప్పుడు ఘాతల వేగం చెవికి ఇంపుగా ఉన్నట్లు అనిపిస్తుంది. వేగంగాను క్రమబద్ధంగాను ఏర్పడే 'ఘాతలు' క్రొత్త స్వరాన్ని పుట్టించినట్లు అనిపిస్తుంది. ఈ 'ఘాతల' శ్రావ్యత సెకనుకు 33 అనే తరుచుదనాన్ని దాటిన తర్వాతనే వస్తుంది.

పాశ్చాత్యసంగీతం - భారతీయ సంగీతం

పాశ్చాత్య సంగీతం స్వర సంప్రదాయ పద్ధతికి చెందింది అనవచ్చు. ఇందులో స్వరాల సామరస్యానికి ప్రాధాన్యం అనేది స్పష్టం. దీంట్లో సంగీత స్వరాలు రెండు వర్గాలు: (1) కన్కార్డ్స్ (Concords), (2) డిస్కార్డ్స్ (discords). 1-3-5 స్వరాలను కలిపి వాయించితే కన్కార్డ్ అవుతుంది. వీటికి గనుక ఏడవ కార్డ్‌ను కూడా కలిపి (1-3-5-7) వాయించితే డిస్కార్డ్ అవుతుంది. కన్కార్డ్‌లోని 3వ స్వరం తీవ్రస్వరం అయితే అప్పుడు ఆ వర్గాన్ని అంతటిని కామన్ కార్డ్ ఆఫ్ సి మేజర్ (common chord of C major) అంటారు; ఆ 3వ స్వరం కోమలస్వరం అయితే కామన్ కార్డ్ ఆఫ్ సి మైనర్ (common chord of C minor) అంటారు. అదే విధంగా డిస్కార్డ్‌లోని 7వ స్వరం కోమలస్వరం అయితే కార్డ్ ఆఫ్ ది డామినెంట్ సెవెన్త్ (Chord of the dominant seventh) అంటారు. హార్మోనికల్ మేజర్ స్కేల్ (Harmonical major scale), హార్మోనికల్ మైనర్ స్కేల్ (Harmonical minor scale), మెలొడికల్ మైనర్ స్కేల్ (Melodical minor scale) అనే మూడు స్కేళ్లు ఆ పద్ధతిలో ఉన్నాయి. ఇవి కర్ణాటక సంగీతంలోని ధీరశంకరాభరణం, కీరవాణి, గౌరీ మనోహరి అనే మేళకర్తలను పోలి ఉంటాయని అంటారు.

భారతీయ సంగీతం 'రాగ సంప్రదాయ పద్ధతి'కి చెందింది. రాగం, స్వరం, తాళం చేరి సంగీతం అయిందని ఒక నిర్వచనం చెప్తుంది (రాగః స్వరశ్చ తాలశ్చ త్రిభిస్సంగీత ముచ్యతే). స్వర తాళాలు ఉన్నప్పటికీ ఈ పద్ధతిలో రాగానికే ప్రాముఖ్యం. రాగం అంటే కొన్ని స్వరాలను ఆరోహణ అవరోహణ క్రమంలో గమక యుక్తంగా పాడటం అని చెప్పవచ్చు. వినేవారి చిత్తానికి సుఖం కలిగేటట్లు స్వరాలను కంపింప చెయ్యటమే గమకం. ఈ పద్ధతికి గమకాలే ప్రాణం అని చెప్తారు.

భారతీయ సంగీతం వేదాల నుండి పుట్టిందని ఋగ్వేదంలోని ఉదాత్త, అనుదాత్త, స్వరితాలతో మొదలై సామవేద కాలంనాటికి (1) కృష్ట (2) ప్రథమ (3) ద్వితీయ (4) తృతీయ (5) చతుర్థ (6) మంద్ర (7) అతిస్వార్య అనే ఏడు స్వరాలు అవరోహణ క్రమంలో గుర్తింపబడినవని చెప్తారు. ఇవి ఈనాటి మ-గ-రి-స-ని-ద-ప అనే స్వరాలతో సంవదిస్తాయి. స్వరాలు ఆరోహణ క్రమంలో పుడతాయనీ ఆ క్రమంలోనే రక్తి ఎక్కువనీ కనుగొన్నప్పుడు ఈ స్వరాలను స-రి-గ-మ-ప-ద-ని అనే క్రమంలో ఏర్పాటు చేయటం జరిగింది. 'స' అనే షడ్జస్వరంతో ఆరంభమయ్యే ఈ స్వరసముదాయాన్ని 'షడ్జ గ్రామం' అంటారు. సామవేదం నాటికే ఏర్పడి ఉండి మధ్యమ స్వరంతో ప్రారంభించి అవరోహణ క్రమంలో నడిచే మ-గ-రి-స-ని-ద-వ అనేవి 'మధ్యమ గ్రామం' అనబడుతున్నాయి.

భారతీయ సంగీతంలో 22 శ్రుతి స్థానాలు గుర్తింపబడినై. స-రి-గ-మ-ప-ద-ని అనే సప్త స్వరాలు ఈ శ్రుతుల్లో ఎక్కడెక్కడ పుట్టేది, వాటి అంతరాలు, ఆ స్వరాల స్పందన సంఖ్య (frequency per second) మూడు స్థాయిల్లోను ఎలా ఉంటాయో క్రింద చూపబడుతోంది.

శ్రుతులు	4	7	9	13	17	20	22
స్వరాలు	స	రి	గ	మ	ప	ద	ని
అంతరాలు	4	3	2	4	4	3	2
తారస్థాయి	480	512	600	640	720	768	900
మధ్యస్థాయి	240	256	300	320	360	384	450
మంద్రస్థాయి	120	128	150	160	180	192	225

నోటిపాట (గాత్రం) మంద్రస్థాయి 160 స్పందనాల తరచుదనం మొదలుకొని తార స్థాయిలోని 720 స్పందనాల తరచుదనం మధ్య పడవగలదు. అనుమంద్ర (మంద్రస్థాయి కంటె తగ్గుస్థాయి) అతితార (తారస్థాయికంటె పై స్థాయి) స్థాయులు సంగీత వాద్యాల మీదనే పలికించటానికి సాధ్యంగా ఉంటాయి. వయొలిన్ వాద్యాన్ని మంద్ర షడ్జా నికి చెందిన 120 స్పందనాల తరచుదనం అతితారషడ్జానికి చెందిన 1800 స్పందనాల తరచుదనం మధ్య వాడవచ్చు. వీణను అనుమంద్ర పంచమానికి చెందిన 90 స్పంద నాల తరచుదనం అతి తారషడ్జానికి చెందిన 1800 స్పందనాల తరచుదనం అనేవాని మధ్య వాడవచ్చు. వేణువును మంద్రషడ్జానికి చెందిన 120 స్పందనాల తరచుదనం తారపంచమానికి చెందిన 720 స్పందనాల తరచుదనం అనే వానిమధ్య వాడవచ్చు.

శ్రు తి

గాత్రగానానికి అనుగుణంగా వాద్యస్వరాలను సరిచేసుకోవటం కూడ శ్రుతి అనబ డుతుంది. ఈ శ్రుతి అనేది పంచమశ్రుతి అనీ, మధ్యమ శ్రుతి అనీ రెండు రకాలు. వీటిలో మొదటిదైన పంచమశ్రుతి సాధారణంగా పురుషులకు, ప్రౌఢ శారీరంగల వ్యక్తులకు తగి ఉంటుంది. రెండవదైన మధ్యమశ్రుతి సాధారణంగా స్త్రీలకు, సన్నని కంఠస్వరంగల వారికి తగి ఉంటుంది.

ఒక తంబురలో దాన్ని మీటే వానికి దగ్గరగా ఉండే ఇత్తడి తంతె ఒకటి, అటు తర్వాత ఉక్కు తంతెలు మూడు- కలిసి మొత్తం నాలుగు తంతెలు ఉంటవి. మంద్రషడ్జానికి (120) ఇత్తడి తంతెను, మధ్య షడ్జానికి (240) తర్వాతి రెండు తంతెలను, మంద్రపంచ మానికి (180) దూరాన ఉన్న చివరి ఉక్కు తంతెను శ్రుతి చేస్తే- ఈ నాల్గు తంతెల పరిణామాన్ని 'పంచమ శ్రుతి' అంటారు. దీన్ని ప̣-స-స-ప̣ అని వ్రాయవచ్చు. (స, పల క్రింది బిందువు మంద్రస్థాయిని సూచిస్తుంది. ఏ గుర్తూ లేనివి మధ్యస్థాయి స్వరాలు. పైన చుక్క పెడితే తారస్థాయికి సూచన. పైన రెండుచుక్కలు అతితారస్థాయికి, క్రింద రెండు చుక్కలు అనుమంద్రస్థాయికి గుర్తులు). మీటేవానికి దూరంగా ఉండే నాలుగో ఉక్కు తంతెను మంద్రమధ్యమా (160) నికి శ్రుతి చేసి, మిగతావాటిని మునుపటి మ̣-స-సలుగా ఉంచితే అప్పుడు 'మధ్యమ శ్రుతి' అవుతుంది. (మ̣-స-స-మ̣).

హార్మోనియంలో మంద్రస్థాయిలోని ఒక స్వరాన్ని షడ్జంగా తీసుకుని దానికి ఆరోహ ణంలోని పంచమాన్ని, దానితోపాటు దానికి మధ్యస్థాయి షడ్జాన్ని తీసుకున్నట్లయితే అది పంచమశ్రుతి అవుతుంది. అంటే ఒకటవ, ఎనిమిదవ, పదమూడవ (1-8-13) పీకెలను వాయించటం పంచమశ్రుతి. హార్మోనియం మీద ఒకటవ, ఆరవ, పదమూడవ పీకెలను ఒకేసారి (1-6-13) వాయించటం మధ్యమశ్రుతి అవుతుంది.

అనురణనాత్మక ధ్వనులు- అచ్చులు

ఒక తంత్రిని మీటినప్పుడు అది 1,2,3,4,5,6 మొదలైన ఖండాలుగా స్పందిస్తుంది. అలాగ స్పందించే భాగానికి అహత గ్రంథి (anti- node) అనీ స్పందన విశ్రాంతిగల స్థానానికి అనాహత గ్రంథి (node) అనీ పేరు. తంత్రిని మీటినప్పుడు గట్టిగా వినబడే ధ్వనిని ఆధారషడ్జం (the fundamental) అంటారు. ఆటు తర్వాత వచ్చే స్పందనలు కొన్ని స్వయంభూ ధ్వనులు (over tones, upper partial tones) అనబడే అనురణనాత్మక ధ్వనులు (Harmonic series of sounds). శ్రుతి అనేది స్పందించే తంత్రి భాగం పొడవునుబట్టి ఉంటుంది కాబట్టి ఈ అనురణనాత్మక ధ్వనులు 1:2:3:4:5:6 వగైరా నిష్పత్తుల్లో ఉంటాయి. ఆధారషడ్జం స్పందనాల తరచుదనం 100 అయితే దాని స్వయంభూ ధ్వనుల తరచు దనాలు 200, 300, 400, 500, 600 వగైరాగా ఉంటాయి. ఇది హార్మొనిక్ సిరీస్ అనబడే 100, 100x2, 100x3, 100x4, 100x5, 100x6 క్రమానికి చెందుతాయి. కాగా సంగీత స్వరాలు అనురణనాత్మక ధ్వనులతో కూడిన మిశ్రిత ధ్వనులు. మానవగాత్రం, తంత్రులు అనేవాని ధ్వనులు ఈ అనురణనాత్మక ధ్వనుల్లో సమృద్ధాలని తెలుస్తోంది.

ఐతరేయారణ్యకం మానవ కంఠంలోని స్వరపేటిక (larynx)ను 'దైవీ వీణ' అన్నది. మగవారిస్వరతంతులు సుమారు 18మి.మీ. పొడవు, స్త్రీలస్వరతంత్రులు సుమారు 12 మి.మీ. పొడవు ఉంటాయి. మగవారి కంఠధ్వని ధ్వనితరంగం పొడవు సుమారు 8'-12' మధ్య ఉంటుందని, ఆడువారి కంఠధ్వని ధ్వనితరంగం పొడవు సుమారు '2'-4' మధ్య ఉంటుందని చెప్పబడుతోంది. గమనించవలసిన అంశం ఏమంటే మనుష్యుల కంఠంలోని స్వరపేటిక (larynx) అనురణనాత్మక ధ్వనులనబడే స్వయంభూ ధ్వనులు ఉండే ధ్వనుల్ని పలుకుతుంది అనీ, అది గాత్ర సంగీతానికి ప్రత్యేకంగా అనుకూలమైన అంశం అనీ.

ఒక వ్యక్తి అ,అ,ఆ అని రాగాలాపన కూనిరాగంగానైనా చేసినప్పుడు ఆ ధ్వనుల్లోని అచ్చులు ముఖ్యంకాని హల్లులు కావు. మానవ భాషల్లోని అచ్చులు అనురణనాత్మకాలైన మిశ్రిత ధ్వనులని చెప్పినవారు హెల్మ్ హోల్ట్జ్. స్వరతంతుల స్పందనాలే అచ్చులనే ధ్వనులను సాధ్యంగాచేస్తున్నవి. నోరు నాదపేటిక (resonance chamber)లాగ పని చేస్తుంది. కాగా సంగీతానికి అచ్చులే ముఖ్యమైనవని గ్రహించవలసి ఉంటుంది. భారతీయ సంగీతంలో గీత ధ్వనులను 'స్వరాలు' అన్నట్లుగానే సంస్కృతం, తెలుగు, కన్నడ భాషల్లో అచ్చులను 'స్వరాలు' అంటారు. వీటిని 'ప్రాణములు' అనటం కూడా ఉంది. నిస్సందేహంగా సంగీతంలో అచ్చులు ప్రాణాలే.

సంగీతానికొక భాష - తెలుగు

సంగీతంలో కూనిరాగం తీయటానికే అచ్చులు కావలసి వస్తే ఒక పాట పాడి దానికి అర్థవత్త కల్పించటానికి సార్థకమైన పదాలతోడి ఒక రచన కావాలి. సంగీతంలో స్వరాల కూర్పుకు 'ధాతువు' అని పేరైతే సార్థకమైన పదాలతో కూర్చిన పదరచనకు 'మాతువు' అనిపేరు. పాటలో ఒక చిత్త వృత్తి (mood)లోని భావాన్ని (emotion) బుద్ధికి అందే టట్లుగాను అర్థమయ్యేటట్లుగాను మార్చి దర్శనానికి తెచ్చేది ఆ పాటలోని 'సాహిత్యం' అనబడే పద రచన. ఈ ప్రయోజనంకోసం సంగీతానికి ఒక భాష కావాలి. దక్షిణ భారత దేశంలో ఈ పనిని నిర్వహిస్తున్నది తెలుగు. తెలుగు కవులు శ్రీనాథుడు కృష్ణదేవ

రాయలు 'దేశభాషలందు తెనుగులెస్స' అన్నారు. సంస్కృతకవుల్లో ధర్మసూరి మేంతుడు 'వాచో మాధుర్య వర్షిణ్యో.... మండనాన్యాంధ్ర యోషితామ్' అంటూ తేనెలుగురిసే తెనుగు మాటలు ఆంధ్ర వనితల కలంకారమని ఈ భాష చెవికింపుగా ఉండటాన్ని మెచ్చుకొన్నాడు. రాజశేఖరుడు 'వాక్పుత్యాంగ సముద్భవై రథినయై ర్నిత్యం రసోల్లాసితః' అంటూ తెనుగు భాషకుండే రసస్ఫూర్తను చెప్పాడు. అప్పయ్య దీక్షితులు—

'ఆంధ్రత్వ మాంధ్ర భాషాచ, ప్రాభాకర పరిశ్రమః

తత్రాపి యాజుషీశాఖా,నాల్పస్యతపసః ఫలమ్'

అంటూ తెనుగు వాడుగా పుట్టటం, తెనుగు భాష మాటాడటం, పూర్వ మీమాంసా శాస్త్రంలో గురుమత మనబడే ప్రభాకర భట్టు ప్రస్థానం (కుమారిలభట్టుప్రస్థానానికి భిన్నము)లో పరిశ్రమ చెయ్యటం, యజుర్వేద శాఖలో పుట్టటం ఎంతో తపస్సు చేసి ఉంటేకాని లభించేవి కాదని కంఠోక్తిగా చెప్పారు.

సంస్కృతంలోని హంస సందేశ కావ్యంలో తెనుగును గూర్చిన మెచ్చికోలు ఉంది. ఐరోపీయులు తెనుగును ప్రాచ్య ప్రపంచానికి ఇటాలియన్ భాష అన్నారు. (Italian of the East). డాక్టర్ కారీ (Carey) తన 'తెలింగ వ్యాకరణం' (Telinga Grammar) (1812 A.D.)లో "తెలింగ, కర్నాటక, తమిళ, మళయాళ సింగలీస్ (సింహళ) అనే ఐదు భాషల్లో తెలింగ భాష అత్యంతం నాజూకైనదిగా తోచుతుంది. నేర్చుకోటానికి కష్టమైంది అనేది ఒప్పుకున్న మాటే అయినా అభిప్రాయాల్ని నిరాటంకంగా, సముచితంగా, నాగరికమైన సౌకుమార్యంతో వ్యక్తం చెయ్యటానికికావలసిన శక్తినిచ్చే విభక్తికారక విధానాల వైచిత్రి (Variety of inflexion) ఉండటం వల్ల నేర్చుకోటానికిచాలాతగిఉన్న భాషల్లో ఒకటిగా దీన్నేచేర్చి చెప్పాలి" అన్నాడు.

డాక్టర్ కాంబెల్ (Campbell) తన 'తెలూగూ' వ్యాకరణం (Teloogoo Grammar) (1816 A.D.) అంకితం చేస్తూ ఈ ప్రాథమిక (వ్యాకరణ) గ్రంథం భారత దేశ భాషల్లోని అతి ప్రాచీనమూ, ఉపయోగకరమూ, నాజూకుగలదీ అయిన ఒక భాషకు సంబంధించిన సూత్రాలను వివరిస్తుందనీ సాగరతీరంలోని మామూలు ఉద్యోగులు, రాజువారు తెలంగాణంలోని ఈ భాషతోటి, నాగరకులైన ఇక్కడి జనుల గుణగణాలతోటి, ఆచారలతోటి పరిచయాన్ని వృద్ధి చేసుకోవటానికి ఈ గ్రంథం ఉపకరిస్తుందని చెప్పివాడు. పీఠికలోని XIII పుటలో ఇలా వ్రాశాడు:

"తెలుగు అందుకొన్న గొప్ప నాజూకుతనాన్ని చూపటానికి నేటికీ నిలిచి ఉన్న పలు విధాలైన బహు సంఖ్యాకమైన గ్రంథాలు చాలు. దీని సమృద్ధి, భావస్ఫురణ, నిర్మాణంలో క్రమబద్ధత అనేవాటిని మీరిరాగలభాషలు లేవు. ఈ భాష తన వ్యక్తీకరణంలోనిఒక గొప్ప నాజూకుతనాన్ని, శ్రుతి పేయతను గూర్చి విశిష్టంగా గర్వపడవచ్చు".

ద్రావిడ భాషలకు తులనాత్మక వ్యాకరణం వ్రాసిన డాక్టర్ కాల్డ్వెల్ తన గ్రంథం (25 పుట)లో "ద్రావిడ భాషల్లో, సంస్కృతి ప్రాచీనత, శబ్ద సమృద్ధి అనేవాటి వరంగా తెలుగు తమిళం తర్వాత చెప్పదగిందిగా భావింపబడుతూంది. అయినా శ్రావ్యతా మాధుర్యం విషయంలో మాత్రం ఇది ప్రథమస్థానానికి న్యాయమైన హక్కు పొందింది" అన్నారు.

అట్లే 27 పుటలో తెనుగు భాషకుండే తేనె సోనల తీపిని ప్రశంసించాడు.

ఆధునిక కాలంలో తమిళ మహాకవి సుబ్రహ్మణ్య భారతి 'సుందర తెలుంగ'ని మెచ్చి నాడు. ప్రొఫెసర్ జె.బి.ఎస్. హాల్డేన్‌గారి తెనుగు మీది అభిమానం ప్రసిద్ధమే. తెనుగు భాష మాధుర్యానికీ అది సంగీతానికి ప్రత్యేకంగా నప్పి ఉండటానికి కారణం అది అజంత భాషకావటమే. అనగా తెనుగులో పదాలు ఏదో ఒక అచ్చుతో ముగుస్తాయని హల్లుతో ముగిసే పదాలు దాదాపు లేవనీ అభిప్రాయం. పదాంతంలో వచ్చే అచ్చుల్లో కూడా ఉ,అ,ఇ, అనేవి ఎక్కువ. తెనుగు అజంతత్వం సంగీతానికి పనికి వచ్చే ముఖ్య లక్షణంగా ఉంటుండగా ఆ పనికి రావటానికి మరికొన్ని అంతేమంచి కారణాలూ ఉన్నాయి. తెనుగు ఛందస్సులో చెవికి ఇంపుగొల్పే ధ్వని సాజాత్యానికి ఉభయమిచ్చే యతి, ప్రాస ఉన్నాయి. యతి అన్నప్పుడు పాదాద్యక్షర ధ్వనితో సాజాత్యంకల అక్షర ధ్వని యతిస్థానంలో రావటం అనేది ప్రసిద్ధమే. ఈ ధ్వని సాజాత్యం పాదా ద్యక్షరంలోని అజ్ఝల్లులు రెండింటికీ సంబంధించి ఉంటుంది. ప్రాసమనేది పాదద్వితీయాక్షర స్థానంలో అన్ని పాదాల్లోను హల్లు ఆవృత్తి కావటం. ఈ భాషకు మరింత గీతి లక్షణాన్ని సేకరించిపెట్టటంలో ఛేకం, ముక్త పదగ్రస్తం, వృత్త్యనుప్రాసం వంటి శబ్దాలంకారాలు సహాయపడుతున్నాయి. ఛేకానుప్రాసం సంగీతంలోని స్వరాలంకారమైన 'ఊర్మి' లాగ పనిచేస్తుంది. (సమ, సమ రిప, రిప). ముక్త పదగ్రస్తం 'ఆక్షేపము' అనే అలంకారంలాగ పని చేస్తుంది. (సరిగ, రిగమ, గమప) వృత్త్యనుప్రాసం 'స్ఖలితం' అనే అలంకారంలాగ పని చేస్తుంది. (సగరి మమ రిగస, రిమగ పపమగరి...) ఏకాక్షరావృత్తి గాంధారవృత్తి వలె పని చేస్తుంది.

తెనుగు వ్యాకరణంలో అచ్చుల సమీకరణం ఉత్తమంగా జరిగి ఉచ్చారణ సౌలభ్యం, గానయోగ్యత అనేవాటికి దోహదం చేసే గుణం ఉంది. హల్లుల విషయంలో కూడ ఇలాంటి ప్రయోజనమే కలుగుతుంది. అగ్ని> అగ్గి; భక్తి > బత్తి; శ్వాసవ్యంజనాలు సుల భతరాలై నాదవ్యంజనాలుగా మారి ఉచ్చారణ సౌలభ్యాన్నిస్తాయి. ఇలాగే నాదాక్షరాలు నాదతరాలుగా మారటమూ ఉంది. (తిగ> తీవ; పగలు> పవలు; మామిడి> మావిడి) నాదతరాలు నాదతమాలుగా మారటమూ ఉంది. ఈ లక్షణాలతో తెనుగు భాషకు ఒక కోమలత్వం వచ్చింది. శ్రావ్యత కోసం వచ్చే మార్పు కూడా ఇలాగే ఉపకరిస్తుంది: (అడుగు> అణుగు; పుడక> పుణక; పడతి> పణతి.). అలాగే తెలుగులో వచ్చే పాక్షిక వర్ణ సమీకరణం (నిండు+వెఱ> నివ్వెఱ; నెఱ+మనము> నెమ్మనము) మఱి గసడదవాదేశం, ఉచ్చారణలో ఒక ప్రత్యేక సౌలభ్యాన్నిస్తాయి. ఇలాంటి లక్షణాలే తెనుగును సంగీతానికి ప్రత్యేకంగా తగిన కోమలమైన భాషగా చేసినై.

నాట్యసంగీతాలకు తెనుగుల ఉభయం

ప్రాచీనకాలం నుండి తెనుగుదేశంలో నాట్యసంగీతాలు గొప్ప పాత్రే వహించినై. నాట్యా నికి సంబంధించి రెండుపాయలు ఉండేవి. (1) నట్టువమేళాలు, (2) నాట్యమేళాలు. నట్టువ మేళాలు దేవదాసీ వ్యవస్థ ద్వారా దేవాలయాల్లో ఆరాధనానృత్యాలకు దారితీసినై. నాట్య మేళాలు రాజనర్తకీవ్యవస్థ ద్వారా రాజసభ నృత్యాలకు దారితీసినై. ఈ నాట్యమేళాలు క్రమంగా కూచిపూడి సంప్రదాయం ద్వారా కలాపాలకు, ఇతరాలు పురాణ కథలతో భాగవతమేళాలకు దారితీసినై.

శాతవాహనుల, ఇక్ష్వాకుల కాలాల్లో నాట్య సంగీతాలు రాజాస్థానాల్లోనే వర్ధిల్లినా చాళుక్య, చోళ రాజుల కాలాల్లో దేవాలయాలు వీటికి ప్రోదిచేసినై.

చెల్లవ్వ (క్రీ.శ. 848-892), చామకాంబ (క్రీ.శ. 945-970), ప్రోలమ, అక్కపాని (క్రీ.శ. 1250 ప్రాంతం), లకుమాదేవి (క్రీ. శ. 1386- 1402), మాచల్దేవి (క్రీ.శ. 1437 ప్రాంతం), రంజకం కుప్పాయి (క్రీ.శ. 1509- 1530) ముద్దుకుప్పాయి (క్రీ. శ. 1531 ప్రాంతం) శాసనాల్లో పేర్కొబడ్డ ప్రసిద్ధ నర్తకుల్లో కొందరు. ఎఱుకనట్టువ, నృసింహ మండలిక, నట్టువ సోమయ్య నట్టువ ప్రోల (క్రీ.శ. 1250 ప్రాంతం) అనేవారు శాసనాల్లో పేర్కొబడ్డ ప్రసిద్ధులైన నట్టువనార్లలో కొందరు. క్రీ.శ. 1560కి ముందు భరతం వీరరాఘవయ్య అనే నట్టువనార్ ఉన్నట్లు తెలుస్తోంది.

నాట్య సంగీతాల మీద తెనుగు వారు సంస్కృతంలో వ్రాసిన గ్రంథాల్లో నందికేశ్వరుని 'అభినయదర్పణం' ప్రాచీనతమమైంది. నందికేశ్వరుణ్ణి మతంగుడు పేర్కొన్నాడు. అందుచేత ఆ గ్రంథం క్రి.శ. 3శతాబ్దికి చెందిందని తలపబడుతోంది. ఈ గ్రంథానికి దొరికిన అయిదు ప్రతులూ తెనుగు లిపిలోనే ఉన్నాయి. నందికేశ్వర ప్రస్థానం భారతనాట్యానికి చెందిన 16 ప్రస్థానాల్లో ఒకటి. ఆంధ్రదేశంలో సాధారణంగా ఇదే అనుసరించబడుతోంది. క్రీ.శ. 1213-1255 నాటి జాయసేనాపతి నృత్య రత్నావళి, గీత రత్నావళి అనే రెండు గ్రంథాలు వ్రాశాడు. గీత రత్నావళి లభ్యం కాలేదు. నృత్తరత్నావళి ప్రచురింపబడింది. సర్వజ్ఞసింగభూపాలుడు (క్రీ.శ. 1300 ప్రాంతం) శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరానికి సుప్రసిద్ధ వ్యాఖ్యానం సంస్కృతంలో రచించాడు. ఈ వ్యాఖ్యానానికి '(సంగీత) సుధాకర'మని పేరు. కుమారగిరి రెడ్డి (క్రీ.శ. 1386- 1402) 'వసంత రాజీయము' అనే గ్రంథానికి కర్త. దీనిని కాటయవేముడు పేర్కొన్నాడు. పెదకోమటి వేమారెడ్డి (క్రీ.శ. 1402- 1420) 'సాహిత్య చింతామణి ' అనే గ్రంథాన్నే కాక 'సంగీత చింతామణి' అనే గ్రంథం కూడా వ్రాశాడు. ఈ 'సంగీత చింతామణి'కి ఉన్న రెండు ప్రతులూ తిరువనంతపురం పాలెస్ లైబ్రరీలో ఉన్నట్లు తెలుస్తోంది. కల్లినాథుని సంగీత రత్నాకరం మీది వ్యాఖ్య ప్రసిద్ధం. ఆయన ఇమ్మడి దేవరాయల (క్రీ.శ. 1440- 1465) ఆస్థాన విద్వాంసుడు. బండారువిఠ్ఠలుడు సంగీత రత్నాకరం మీద తెలుగులో వ్యాఖ్యానం వ్రాశాడు. (ఇది అముద్రితం). ఇతను గుజరాత్ నవాబు అబుల్ గియాజుద్దీన్ సుల్తాను నుండి మూడువేల తులాల బంగారాన్ని బహుమతిగా పొందినట్లు తెలుస్తోంది. ఈ విఠ్ఠలుని కుమారుడైన బండారులక్ష్మీనారాయణ 'సంగీత సూర్యోదయం' అనే గ్రంథానికికర్త. ఇతడు శ్రీకృష్ణ దేవరాయలఆస్థానంలో ఉండినవాడు. ఈ సంగీత సూర్యోదయానికి 'లక్ష్మణ భరతం' అని కూడా పేరు. చెఱుకూరి లక్ష్మీధరుడు (క్రీ.శ. 16 శతాబ్ది) నాట్య సంగీతాలను రెండింటినిగూర్చి చెప్పే 'భరత శాస్త్రం' అనే గ్రంథం వ్రాశాడు. అంతే కాదు. ఈయన గీత గోవిందం మీద 'శ్రుతిరంజని' అనే వ్యాఖ్యను వ్రాశాడు. అళియరామరాయులకాలంలోని కొండవీటి రామామాత్యుడు 'స్వర మేళకళానిధి' అనే ప్రసిద్ధ గ్రంథం వ్రాశాడు. మొట్టమొదటిగా మేళజన్యరాగాల వర్గీకరణ పద్ధతిని చెప్పినవాడితడే. కర్నాటక సంగీతానికి నేటి వీణను ప్రసారించింది ఇతడే. ఈ కాలానికే చెందిన మరొక ప్రసిద్ధ సంగీత గ్రంథకర్త తూర్పు గోదావరి జిల్లాకుచెంది 'రాగవిబోధము' అనే గ్రంథాన్ని రచించిన సోమనాథుడు. ఇది ' స్వరమేళ కళానిధి'ని సమర్థిస్తుంది. దక్షిణ

భారత సంగీతంలో ఆరోహణ అవరోహణ క్రమాలతోడి 'మేళకర్తల' నిర్మితిని ప్రవేశపె ట్టింది ఈ గ్రంథం. ఈ గ్రంథాన్ని చూస్తే డెబ్బదిరెండు మేళకర్తలు స్ఫురణకువస్తాయని చెప్తారు. నేటి వీణావాదన పద్ధతిని ఇతడే ప్రవేశపెట్టినట్లు చెప్పబడుతోంది. రఘునాథ భూపాలుని 'సంగీత సుధ' చెప్పకుండానే స్ఫురించే గ్రంథం.

తెనుగు గ్రంథాల్లో దామరాజు సోమయ్య (క్రీ.శ. 1560 పూర్వం)గారి 'భరతం', పోలూరి గోవిందకవి (17 శతాబ్ది) 'రాగ తాళ చింతామణి,' 'తాళదశ ప్రాణ ప్రదీపిక' అనే గ్రంథాలూ, లింగముగుంట మాతృభూతకవి (16-17 శతాబ్దంలో) 'అభినయదర్పణం,' లేపాక్షి వేంకట నారాయణకవి (క్రీ.శ. 1900 ప్రాంతం), 'నాట్య ప్రదీపనము,' మతు కుమల్లి నృసింహకవి (19 శతా.) 'సంగీత సారసంగ్రహము' మరియు 'భరత శాస్త్ర సర్వస్వము' చిల్లకూరి దివాకరకవి (17 శ. తర్వాత) 'భరత సారసంగ్రహము' అనేవి కొన్ని ముఖ్య గ్రంథాలు. ' సంగ్రహ చూడామణి' రచించిన గోవిందాచార్యులు ఆంధ్రుడని తలపబడుతున్నాడు.

వేంకటమఖి మేళకర్తలు సమగ్రంగా లేనందువల్ల అతడు చెప్పిన మేళములు కొన్ని 'సంగీతసార సంగ్రహం'లోనూ 'సంగ్రహ చూడామణి'లోను జన్యరాగాలుగా కనబడుతాయి.

వాగ్గేయకారుల్లో అన్నమాచార్యులు, భద్రాచల రామదాసు అనబడే కంచెర్ల గోపన్న, క్షేత్రయ్య, త్యాగరాజు, పెద్దిదాసు, సారంగపాణి ప్రసిద్ధులే.

తెనుగు సాహిత్యంలోని ప్రాచీనకవుల్లో చాలమంది సంగీతం చక్కగా తెలిసినవారో లేదా సంగీత పరిచయం కలవారో అని చెప్పాలి. వసుచరిత్ర వ్రాసిన రామరాజభూష ణుడు 'సంగీత కళా రహస్యనిధి'. అతని గ్రంథంలో హిందోళం, వసంత, కోలాహల, నాట, సారంగ, కాంబోజ మొదలైన రాగాలకు చెందిన మత భేదాల మీద అతని నిర్ణయాలు నిక్షేపింపబడి ఉన్నాయి. 'ప్రాంచీనాంధ్ర మహా కవుల సంగీత ప్రతిపత్తి' అనే పేరుతో డాక్టర్ బూదరాజు వెంకటశారద అనేవారు పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి ప్రాచీనాంధ్ర కవుల సంగీత జ్ఞానాన్ని ప్రదర్శించారు. గ్రంథకర్త్రి సంగీత శిక్షణ కలవారు. గ్రంథం ప్రచురింపబడింది.

II

శ్రీ వేంకటేశ్వరుడు

ఈనాడు తిరుమల తిరుపతిలోని వేంకటేశ్వరుడు భారతదేశం నాల్గు మూలలందే కాకుండా దాని సరిహద్దులకు అవల కూడా ప్రసిద్ధుడై పూజింపబడుతున్నాడు. ఆ దేవుణ్ణి వేర్వేరు జనులు వేర్వేరు విధాలుగా భావించారు, భావిస్తున్నారు. కొందరాయన్ని శివుడని, మఱికొందరు శక్తి అని, ఇంకా కొందరు భైరవుడని, వేరొక కొందరు జినుడని, ఇంకొక కొందరు స్కందుడని భావించి ధ్యానిస్తారు. (ఈ అంశాన్ని గురించి అన్నమాచార్యు లొక అధ్యాత్మ సంకీర్తనలో గానం చేశారు). పదకొండో శతాబ్దిలో శ్రీ రామానుజులు ఈ దేవుణ్ణి విష్ణువుగా ప్రకటించారు. ఆయన తనకు శ్రీమద్రామాయణాన్ని బోధించిన తిరుమలనంబిగారిని, మరి ఇద్దరు శిష్యులను, 24గురు ఏకాంగులను ఆలయ నిర్వహణకు ఉంచినట్లు చెప్పబడుతోంది.

తిరుమల తిరుపతి వైఖానసాగమపద్ధతిగా పూజ జరిగే ఆలయాలకు కేంద్రంలాంటిది. వైఖానసాగమాన్ని పాటించే ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు ఆలయాలకిది ఒజ్జబంతి.

14వ శతాబ్దిలో వేదాంత దేశికులు, శిష్యులతో సహా మణవలమహాముని తిరుమల దర్శించి స్వామిని పూజించారు. అహోబిల మతస్థాపకుడైన శఠకోపయతి, అన్నమాచార్యులు ఈ ఆలయాన్ని ప్రసిద్ధికి తెచ్చారు. 16వ శతాబ్దిలో ఈ ఆలయానికి శ్రీకృష్ణ దేవరాయల ప్రాపు లభించింది. ఆయన క్రీ.శ. 1512- 1523 మధ్య కాలంలో ఏడుసార్లు తిరుమల దర్శించి స్వామిని సేవించుకొన్నారు. మొదటిసారి దర్శించిన ప్పుడు స్వామికి నవరత్న కిరీటం, 25 వెండిపళ్లేలు, పాలు త్రాగడానికి బంగారు పాత్ర కానుకలుగా సమర్పించుకున్నారు. రెండోసారి దర్శించినప్పుడు శ్రీదేవికి భూదేవికి చాల నగలు సమర్పింపబడినై. మూడోసారి యాత్రలో రాయలు స్వామికి అయిదు గ్రామాలు ఇచ్చారు. నాల్గోసారి యాత్రలో స్వామికి 25వేల వరహాలతో కనకాభిషేకం చేయించడం తాళ్లపాక గ్రామాన్ని దానం చెయ్యడం జరిగింది. రాయల చిన్నరాణి అయిన చిన్నాదేవి ఒక గ్రామాన్ని ఒక హారాన్ని ఇచ్చింది. రాజుగారు నవరత్న ప్రభావళి అనే మకరతోరణాన్ని కూడా ఇచ్చారు. ఐదోసారి యాత్రలో 'ఆనందనిలయ' విమానానికి బంగారుతొడుగు చేయించటానికి 25వేల వరహాలు పులికాపునకుగాను వెయ్యివరహాలు, ఉదయ నైవేద్యానికి 5నూర్ల వరహాలు ఇయ్యటమే కాక ఒక కంఠహారము పతకము ఇయ్యబడినై. ఆరోసారి కొన్ని భూములు దానము చేయబడినై. ఏడోసారి నవరత్నాలు పొదిగిన పీతాంబరం, నవరత్నాలుగల రెండు వింజామరలు, ఒక పతకం, 10వేల వరహాల ధనం కానుకలుగా సమర్పింపబడినై. తర్వాత కాలంలో అచ్యుతరాయలు, సదాశివరాయలు కూడా స్వామిని భక్తితో సేవించుకున్నవారే. 16 శతాబ్ది నుండి ఈ ఆలయం యశస్సు భారతదేశం అంతా వ్యాపించింది. ఈ ఆలయానికి వచ్చే సాలుసరి వరుమానం విషయంలో ఇది ప్రపంచంలోని గరిష్ఠాదాయంగల ఆలయాల్లో రెండోస్థానానికి వస్తుందని చెప్పబడుతోంది.


తాళ్లపాక కవులు

తాళ్లపాక ఆంధ్రప్రదేశ్ కడపజిల్లా రాజంపేట తాలూకాలోని ఒక గ్రామం. పూర్వం

ఆ ప్రాంతాన్ని 'పొత్తపినాడు' అనేవారు. తాళ్లపాకలో నందవరీక శాఖకు చెందిన స్మార్తనియోగి బ్రాహ్మణకుటుంబం ఒకటి ఉండేది. (నందవరీకులు తమకులదైవంగా- కర్నూలు జిల్లాలో బనగాని పల్లెపాణ్యం అనే ఊళ్ల మధ్య ఉండే నందవరంలోని చౌడేశ్వరి (చాముండేశ్వరి)ని సేవించటం వల్ల వారికాపేరు వచ్చింది. నందవరీకులు ఋగ్వేదులు. అశ్వలాయనసూత్రులు). ఆ కుటుంబంలో నారాయణసూరికి నారయణుడు, విఠ్ఠలుడు, నారాయణుడు అనేవారు తండ్రి, తాత, ముత్తాతలు. నారాయణసూరి లక్కమాంబ అనే ఆమెను వివాహం చేసికొన్నాడు. అన్నమయ్య ఈ దంపతులకు కుమారుడుగా జన్మించి శ్రీ వేంకటేశ్వరునికి గొప్ప భక్తుడై తెనుగులో గొప్ప సంకీర్తనాచార్యుడైనాడు. ఈయనకు తిరుమలమ్మ, అక్కలాంబ అని ఇద్దరు భార్యలు. ఈయనకు తిరుమలమ్మయందు నరసయ్య అనే కుమారుడు కలిగాడు. ఈ నరసయ్య, కవికర్ణ రసాయనం అనేకావ్యం వ్రాసిన సంకుసాల నృసింహకవి అనే ఆయన ఒక్కరే అనే అభిప్రాయం ఒకటి ఉంది. అక్కలాంబకు పెదతిరుమలాచార్యుడు అనే కొడుకు, నరసమ్మ తిరుమలమ్మ అనే ఇద్దరు కూతుళ్లు కలిగారు. ఈ పెదతిరుమలాచార్యునికి ఐదుమంది కొడుకులు. వాళ్లు (1) చిన తిరుమలాచార్యుడు (2) అన్నయ (3) పెదతిరువేంగళనాథుడు (4) చిన తిరువేంగళనాథుడు 5) కోనేటి తిరువేంగళనాథుడు అనేవారు. చిన తిరుమలాచార్యుడు పెదమంగమ్మ అనే ఆమెను వివాహం చేసుకొన్నాడు. ఆమెయందు అతనికి తిరువెంగళప్ప అనేకొడుకు కలిగినాడు. తాళ్ళపాకవారి వంశ వృక్షాన్ని ఇలా చూపవచ్చు:

తాళ్లపాక కవుల వంశవృక్షము

అన్నమాచార్యులు (క్రీ.శ. 1424-1503)



వీరిలో ఒక్కొక్కరిని గురించి రేఖా మాత్రంగా క్రింద చెప్పబడుతోంది.

అన్నమాచార్యులు క్రీ.శ. 1424-1503 మధ్య కాలంలో విలసిల్లినారు. (క్రోధి సంవత్సర వైశాఖమాసంలో విశాఖా నక్షత్రంనాడు మొదలుకొని దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశివరకు). తమిళ భక్తుడు నమ్మాళ్వారుతో వీరికిచాలా పోలికలున్నాయి. ఇద్దరూ వైశాఖ మాసంలో విశాఖానక్షత్రంనాడు పుట్టినవారే. నమ్మాళ్వార్ తిరువాయ్మొళి అనే దివ్య ప్రబంధాన్ని కూర్చటం తన పదునారో సంవత్సరంలో మొదలుపెట్టగా అన్నమయ్యగారు కూడా తన పదునారో ఏట వేంకటేశ్వరుని సాక్షాత్కారాన్నిపొంది తన సంకీర్తన రచన ప్రారంభించాడు. ఇద్దరూ కూడా శ్రీ వెంకటేశ్వరునిగూర్చి, ఇతర వైష్ణవాలయాల్లోని దైవాలనుగూర్చి గానం చేశారు. వైష్ణవ భక్తులకు నమ్మాళ్వార్ కౌస్తుభమణి అంశతో పుట్టారని విశ్వాసం. అలాగే అన్నమాచార్యులు కూడా విష్ణువు ఖడ్గమైన 'నందకం' అంశతో పుట్టారనే విశ్వాసం ఉంది.

పెరియాళ్వార్ శ్రీ రంగనాథునికి (గోదాదేవినిచ్చి) మామగారైనట్లే, అన్నమాచార్యులు కూడా తిరుమల వేంకటేశ్వరునికి 'కల్యాణోత్సవం' ఏర్పాటు ప్రారంభం చేసి తానూ స్వామికి మామగారైనారు. స్వామివారికి శుక్రవారాభిషేకం చేసే పద్ధతిని ప్రారంభించింది కూడా అన్నమయ్యగారే.

అన్నమాచార్యులవారు రోజుకొకటికి తక్కువ కాకుండా 32,000 (ముప్పై రెండువేల) సంకీర్తనలు రచించినట్లు చెప్పబడుతున్నది. వారే వేంకటేశ్వరుని ఆలయ ప్రాంగణంలో 'సంకీర్తన భండారా'న్ని నెలకొల్పినట్లు కూడా తెలుస్తోంది.ఈ సంకీర్తనలను అన్నమాచార్యుల కుమారుడైన పెదతిరుమలాచార్యులు రాగిరేకుల మీద చెక్కించడం ప్రారంభించారు. అన్నమాచార్యులు అహోబిలంలోని ఆదివన్ శఠకోపయతి శిష్యులైనందున కొన్ని సంకీర్తనల రాగిరేకులు అచటికి పోయినట్లు చెప్పబడుతోంది. కొన్ని తంజావూరు చేరినట్లు తలపబడుతోంది. ఏమైనా సంకీర్తనలు అన్నీ నేడు లభ్యంగా లేవు. పెదతిరుమలాచార్యులు అతని కుమారుడైన చిన తిరుమలాచార్యులు కూడా సంకీర్తన కర్తలే. నేడు తాళ్లపాకవారి సంకీర్తనల్లో 14,523 మాత్రం లభ్యం అవుతున్నాయి.

సంకీర్తనలు కాక అన్నమాచార్యులు సంస్కృతంలో వేంకటాచలమాహాత్మ్యం, తెలుగు ద్విపదలో రామాయణం, మరి పంద్రెండు ఇతర శతకాలు రచించారు. వీటిలో వేంకటాచల మహాత్మ్యం, వేంకటేశ్వర శతకం దొరుకుతున్నాయి. మిగిలినవి లభ్యంగా లేవు. ఈయన సంస్కృతంలో 'సంకీర్తన లక్షణం' రచించినట్లు చెప్పబడుతోంది కాని లభ్యం కాలేదు.

అన్నమాచార్యులు పద కవితా పితామహుడని, సంకీర్తనాచార్యుడని, హరికీర్తనాచార్యుడని పిలువబడుతున్నాడు. కన్నడభాషలో పురందరదాసులవారికి, ప్రాకృత భాషలో వేంకటమఖికి దారి చూపిన సంకీర్తన వాఙ్మయానికి అన్నమాచార్యులు వ్యవస్థాపకుడైనాడు. అన్నమాచార్యులవారు పండు ముసలిగా ఉన్న కాలంలో పురందరదాసులవారు యువ సమకాలీనుడుగా వారిని తిరుపతిలో దర్శించారు. అంతే కాదు. అన్నమయ్యగారి రచనలను తమ కన్నడ రచనల్లో అనుకరించారు కూడా. వారి మాళవి రాగంలోని 'శరణు శరణు

సురేంద్రవందిత శరణు శ్రీపతి సేవిత' అనే రచన అన్నమయ్యగారి మాళవి రాగంలోని రచన 'శరణు శరణు సురేంద్ర సన్నుత శరణు శ్రీసతి వల్లభా' అనే దాన్ని అనుకరించింది.

పెత్తపి నాటిలోని టంగుటూరులో దండనాథుడుగా ఉంటూ అటు తర్వాతి కాలంలో క్రీ. శ. 1487- 1490 మధ్య కాలంలో మూడేండ్లపాటు విజయనగర రాజుగా ఉండిన సాళువ నరసింగరాయుల ప్రాపు అన్నమాచార్యులకు ఉండేది. ఈ నరసింగరాయులు సంస్కృతంలో 'రామాభ్యుదయం' అనే కావ్యం వ్రాసినాడు. సంస్కృతంలో 'సాళ్వాభ్యుదయ'మనే కావ్యం ఇతని జీవితకథను చెప్తుంది. ఈ నరసింగరాయుడు అన్నమాచార్యులను చాలా గౌరవించాడు. అయినా అన్నమయ్య అతనిమీద పద రచన చెయ్యడానికి నిరాకరించి అతనితో వేరుపడితే రాజు సంకెళ్లు వేయించాడు. కాని అన్నమయ్య వేంకటేశ్వరుని మీద పదం చెప్పి ప్రార్థించి ఆ సంకెళ్లు ఊడిపడేటట్లు చేశాడు. రాజు తన మూర్ఖత్వానికి పశ్చాత్తాపపడి తన తప్పు దిద్దుకొన్నాడు. ఈ నరసింగరాయుడు గొప్ప వేంకటేశ్వర భక్తుడు. ఇతడు చాలాధనం వెచ్చించి స్వామివారి సన్నిధికి సోపానాలు, అచట మండపాలు, ప్రాకారాలు కట్టించడమే కాక స్వామివారికి ఎన్నో ఉత్సవాలు, నైవేద్యాలు, ఆభరణాలు నెలకొల్పాడు. వీటికి సంబంధించి 14శాసనాలున్నాయి. ఈయన తిరుమలలోని కందాళ రామానుజజియ్యంగారి శిష్యుడైనవాడు. పిల్లలమర్రి పినవీరన తెనుగు జైమిని భారతకావ్యం ఇతనికి అంకితం చేయబడింది. అందులో నరసింగరాయుడు 'శ్రీవేంకటాద్రి నాథ దయావర్ధిత రాజ్య' డని వర్ణింపబడినాడు.

'సంకీర్తన లక్షణ'మనే ప్రస్తుతపు తెనుగు గ్రంథానికి ఆకరంగా చెప్పబడ్డ సంస్కృత గ్రంథాన్ని వ్రాసినవారు అన్నమాచార్యులే కనుకను, ఆయన్ని 'పద కవితా పితామహుడ'ని తెనుగు సంకీర్తన లక్షణకర్త స్తుతించడం వల్లను, తాళ్లపాక వారి సంకీర్తనల్లో రాశిలోను గుణంలోను అన్నమాచార్యుల సంకీర్తనలే ప్రధానాలుగా ఉండటం చేతను కర్ణాటక సంగీతానికి ఆయన చేసిన దోహదాన్ని సంగ్రహంగానైనా ఎన్నక తీరదు.

1. అన్నమాచార్యులకు పూర్వం 13 శతాబ్దిలో పాలకుమూరు భాగవతులూ, కృష్ణమాచార్యులూ వర్ధిల్లి భాగవత సంప్రదాయాన్ని నడిపినా అన్నమయ్యకు పూర్వపు సంకీర్తనలో కీర్తనలో తెనుగులో లభ్యం కాలేదు. కృష్ణమాచార్యుల సింహగిరి నరహరి వచనాలు- వచనాలే కావి సంకీర్తనల్లాగ పాడదగిన రచనలుకావు. అందుచేత పాడే సంకీర్తన సాహిత్యాన్ని సృష్టించిన తొలి కవి అన్నమయ్య అనుకోవటంలో తప్పులేదు. ఈ దృష్టిచేత ఆయన 'పితామహ' బిరుదం సార్థకం. పితామహుడంటే (సృష్టికర్త అయిన) బ్రహ్మ అని అభిప్రాయం. గాన యోగ్యమైన సంకీర్తన సాహిత్యానికి తెనుగులో మూల పురుషుడన్నమాట!

2. తెనుగు సంకీర్తన లక్షణ గ్రంథాన్నిబట్టి అన్నమయ్య భరతాచార్యుడు చెప్పిన 'పద నిర్యుక్త'మనే దేవస్తుత్యాత్మక రచనలను వాటిగానాన్ని పునరుద్ధరించాడని చెప్పాలి. 'పదం' అన్నపుడు 'పద నిర్యుక్తా'నికి సంగ్రహరూపం అనిగ్రహించాలి. అదే తాళ్లపాక వారి పదకవిత. చినతిరుమలాచార్యులు తన తెనుగు 'సంకీర్తన లక్షణాని'కి 'పదచ్ఛంద'మని నామాంతరం సూచించటం ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నది. ఇందుచేతనే అన్నమయ్య 'పదకవితా పితామహుడు' అయినాడు తెనుగులో.

3. కర్ణాటక సంగీతానికి పురందరదాసుల వారిని 'పితామహుడు'గా ఎన్నుతుంటారు. వారు అన్నమాచార్యుల సంకీర్తనను అనుకరించటం వెనుక చూపబడ్డది. అన్నమాచార్యుల సంకీర్తనల్లో విశేషం అవి పల్లవి, (కొన్నిచోట్ల) అనుపల్లవి, వృత్తాలుగా విభజింపబడి ఉండటం. (పల్లవి అనేది విడిగా ఉండటం సంగీత సమయసారాదుల ప్రస్థాన ఫల మనీ, పల్లవాన్ని తొలి రెండు పంక్తుల చివరి మూడు పదాలకు లాగిన సంగీత రత్నాకర ప్రస్థానం అణగిపోయిందనీ నా విశ్వాసం). అన్నమాచార్యుల పదాల్లో అన్నింటిలోనూ పల్లవి ఉన్నది. ఈ యేర్పాటు వారుచేసిందనే భావించవచ్చు. అనుపల్లవి కొన్నింటిలో లేకపోవచ్చు. దానికి ఆయన ఐచ్ఛికతనే భావించినట్టు ఊహించవచ్చు. పదంలో నాలుగేసి పాదాల 'వృత్తా'లను వారు కూర్చారు. వాటిని 'వృత్త బంధాల' నవచ్చు. అవే నేడు 'చరణాలు'గా పిలువబడుతున్నాయి. పదం (ఉద్గ్రాహం, ధ్రువ, ఆభోగాలనే మూడు ధాతువులు కల) త్రిధాతుకమైన కూర్పనే భావంతో కాబోలు చాలా పదాల్లో మూడు చరణాలు (వృత్త బంధాలు) కూర్చారు. ఇంతకెక్కువ ఉన్నవీ- పది చరణాలున్నవి కూడా-ఉన్నాయి.

4. అన్నమయ్యకు పూర్వం, పల్లవానికి గణవర్ణ నియమాలు లేవనే కొందరు చెప్పారు. ఇది సంగీత రత్నాకర ప్రస్థానికి భిన్న ప్రస్థానం. ఆ పల్లవిని గ్రహించి అన్నమాచార్యులు దానికి నియతపరిమాణాన్ని ప్రసాదించి 'పద సమానమాన పాదయుగ్మము'గా నిలిపినాడని తలంపవచ్చు. దీనితో పల్లవికి పెద్ద పీట దొరికింది.

5. 'పద సమానమాన పాదయుగ్మం'తో ఏర్పడ్డ పల్లవి పద రచనలో ఒక వస్త్యైక్యాన్ని, సమగ్రతను కలిగించింది. పల్లవిలోనిది ప్రధానమైన భావం. అదే వృత్త బంధాలనబడ్డ చరణాల్లో విస్తరింపబడుతుంది. పల్లవిలోని ప్రధాన భావానికి భిన్నమైన మరొక భావాన్ని గ్రహించటం ఆ పదంలో ఉండదు. పదానికి పల్లవి ప్రాణ సమానం అనిచెప్పవచ్చు.

6. చివరి వృత్త బంధం (చరణం)లో అన్నమయ్యగారు తన పేరుతోటి 'ముద్ర' కూర్చటం చెయ్యలేదు. ఇష్టమైనచోట్ల వేంకటేశ్వర స్మరణతోనే తృప్తి పడ్డారు.

7. ఇంక భాషా విషయంగా అన్నమాచార్యుల రచన అనితర సాధ్యం అనిపిస్తుంది. తెనుగు ఆయన చేతిలో మైనపు ముద్దలాగ మెలిగింది. పద్య గ్రంథాలు వ్రాసిన ఇతర కవులెవరైనా ఇలాగ వ్రాయగలరా అనిపిస్తుంది ఆ రచన. వ్యావహారికం వ్రాసినా సంకీర్తనలకు సాహిత్య గౌరవాన్ని నిలిపినవాడు అన్నమయ్య.

ఇలాగ, భరతుని పద నిర్యుక్తాలనే దేవస్తుత్యాత్మక రచనల్ని పద సంప్రదాయంగా పున రుద్ధరించి, ఆ పద రచనను సంగీత రత్నాకర ప్రస్థాన పద్ధతిగా త్రిధాతుకాలనే ప్రధానంగా అంగీకరిస్తూ, సంగీత సమయ సారాదులు గణ వర్ణ నియమం లేకుండా పాదానికెవెలుపల చెప్పిన పల్లవాన్ని గ్రహించి దానికి పట్టం కడుతూ పదరచనకు ఒక వస్త్యైక్యాన్ని సమగ్రతను చేకూర్చిన ఘనత అన్నమయ్యది. ప్రబంధం త్రిధాతుక చతుర్ధాతుకాలనే భిన్నమతాలను

సమన్వయపరచటమే కాదు, పదంలో పల్లవికి పట్టం కట్టడంతో ప్రబంధ రచనలో ధాతు మాతువులు రెండింటికీ ఒక సమగ్రత, సౌందర్యం నెలకొని పదం సజీవ రచన అయిందని చెప్పవచ్చు. మహా భక్తుడైన ఆయన రచనల్లో వర్ణ స్త్రీ పురుష ధనికాది విపక్షలకు అతీతమైన ఉదారభావాలు కొల్లలు. సంగీత ప్రపంచంలోను సాహిత్య ప్రపంచంలోను ఆయన ఒక సమన్వయ వాది అనవచ్చు. అన్నమాచార్యులు కర్ణాటక సంగీతానికీ తెనుగు సాహిత్యానికి అనుగ్రహించిన అంశాలు ఇవి అనిస్మరించవచ్చు.

నృసింహకవి

అన్నమాచార్యులకు తిరుమలమ్మ అనే పేరుగల్గిన భార్యయందు నరసింగన్న అనే కొడుకు కలిగి ఉండినాడు. తాళ్లపాక చిన తిరువేంగళనాథుడు తన 'అష్టమహిషీ కల్యాణం'లోను, క్రీ.శ. 1546లో కొండవీడు ప్రాంతంలోని చెందులూరు మల్లవరంగ్రామాలను వేంకటేశ్వరునికి దానం చేసిన శాసనంలోను (అతని ఆబ్దికదినం మాఘశుద్ధ చతుర్థినాడు కొన్నిపూజలకు) ఇతన్ని పేర్కొన్నాడు. ప్రసిద్ధుడైన తెనాలిరామకృష్ణ కవి నరసింగన్నను అతని సోదరులైన చిన్నన్న (చిన్న తిరువేంగళనాథుడు), పెద తిరుమలయ్యలతోకూడా స్తుతించి ఉన్నాడు. ఈ నరసింగన్నను కవి కర్ణ రసాయనకర్త అయిన సంకుసాల నృసింహకవిగా (నిష్కర్షగా కాకపోయినా) గుర్తించే వారున్నారు.

ఇక్కడ ఒక అసాధారణమైన అంశాన్నిచెప్పాలి. తన రాజ్య పరిపాలనా కాలంలో ఏడు సార్లు తిరుమలకు తీర్థయాత్ర చేసిన శ్రీకృష్ణ దేవరాయలు (క్రీ.శ. 1509- 1530) ఈ తాళ్లపాక కవికుటుంబం వారికి తన ప్రాపు చూపినట్లు కానరాదు. తాళ్లపాక గ్రామాన్ని వ్యాస రాయలకు అగ్రహారంగా దానం చేయటం అనేది మరొక ఆశ్చర్యకరమైన అంశం. తాళ్లపాక వ్యాసరాయలకు దానం కావడంతో నరసింగన్న అహోబలానికి సమీపంగా ఉండే కడపజిల్లాలో పులివెందల తాలూకాలోని సుంకేసుల గ్రామానికితరలిపోయినట్లు కొందరి ఊహ. ఛందోగ్రంథాలు ఇతన్ని 'సంకసాల నరసింగన్న'గా పేర్కొంటాయి. కవికర్ణ రసాయనం ఇతన్నిభట్టపరాశరుల శిష్యుడుగా, అహోబల మఠానికిచెందిన ఆదివన్ శఠకోప యతినెరిగిన వానినిగచెప్తుంది. ఈ గ్రంథం విశిష్టాద్వైతానికి సుముఖంగాను అద్వైతానికి వ్యతిరేకంగాను ఉంటూ రాజాశ్రయాన్ని ఈసడిస్తుంది. తాళ్లపాక వారికుటుంబానికి తన సౌమనస్యాన్ని ప్రదర్శించినవాడు అటు తర్వాతి అచ్యుతరాయలు!

తాళ్లపాక పదసాహిత్యం ప్రథమ సంపుటం పీఠికలో శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు సూచించినట్లు ఆ సంపుటంలోని అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనల్లో 129 సంకీర్తనలో అన్నమాచార్యులకు అతన్ని నిర్దయగా వదలిపోయి తిరుగుతున్న కొడుకొకడుండినట్లు ఒక వ్యంగ్యమైన సూచన ఉంది. ఆ పంక్తులివి:

శ్రీరాగం

'బయలు పందిరి వెట్టి పరగఁజిత్తముగలిగె

దయమాలి తిరుగ నాత్మజుఁడొకడు గలిగె' -(పల్లవి)

(అధ్యాత్మ సంకీర్తనములు - 1సంపుటం, పుట 88/89- 1980 సంపాదిత ప్రతి)

ప్రధానాంశం ఈ నరసింగన్న, కవికర్ణరసాయన కర్త ఒక్కరేనా అన్నది. శ్రీ రామనుబ్బశర్మగారు డాక్టర్ జి. చలపతిగారి 'కవి కర్ణ రసాయన కావ్యానుశీలనము' అనే సిద్ధాంత వ్యాసమాధారంగా సుంకసాల తిరుమలకవి అనే అతడు తన 'భాగవత వైభవము' అనే గ్రంథంలో తాను నరసింహానికి మనుమడనని రఘునాథుని కొడుకునని చెప్పినట్లు చూపి అష్టమహిషీ కల్యాణాన్ని అనుసరించి నరసింగన్నకు కొడుకు ఒక్కడు కాక నారాయణ, అప్పలార్యుడు, అన్నమార్యుడు అనే వారు- ముగ్గురు ఉండినట్లు తెలుస్తోందనీ తిరుమల కవి చెప్పిన రఘునాథునికంటె వీరు భిన్నులని వ్రాసినారు. దీన్నిబట్టి అన్నమాచార్యుల కొడుకైన నరసింగన్న, కవికర్ణ రసాయనకర్త అయిన నృసింహకవి వేర్వేరు వ్యక్తులని తోచుతుంది. ఇప్పటికి ఈ విషయం ఈ స్థితిలోనే నిలిచి ఉంది.

పెదతిరుమలాచార్యులు

పెదతిరుమలాచార్యులు సుమారు క్రీ.శ. 1473- 1553 మధ్య కాలంలో వర్ధిల్లినాడని చెప్పవచ్చు. ఇతని తల్లి అన్నమాచార్యుల మరొక భార్య అయిన అక్కలమ్మ. ఇతనికి తిరుమలమ్మ నరసమ్మ అనే ఇద్దరు చెల్లెండ్రు ఉండినారు. ఇతను గొప్ప విద్వాంసుడు. ఇతనికి '*వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య, శ్రీ రామానుజ సిద్ధాంత స్థాపనాచార్య, వేదాంతాచార్య, కవితార్కిక కేసరి, శరణాగత వజ్రపంజర*' అనే బిరుదులు ఉండినై. తన తండ్రి ఆజ్ఞ ప్రకారం ఇతడు కూడా వేంకటేశ్వరుల మీద రోజుకొక సంకీర్తన చొప్పున కూర్చినాడు. అంతే కాకుండా వైరాగ్య వచనగీతాలు, శృంగార దండకము, చక్రవాళమంజరి, శృంగార వృత్తశతకము, ఉదాహరణ కావ్యాలు, నీతి సీస శతకము, సుదర్శన రగడ, రేఫఱకారాలు, ఆంధ్రవేదాంతము (భగవద్గీత), ద్విపద హరివంశము (ఇది అలభ్యం) అనేవి రచించాడు.

ఈయన ఎంత గొప్ప భక్తుడంటే స్వామివారు తాను ఆయన కుటుంబంవారికి మూడు తరాలవారికి దర్శనమిస్తానని, ఏడు తరాల వారికి మోక్షమిస్తానని వరమిచ్చాడని చెప్పబడుతోంది. శ్రీ వేంకటేశ్వరస్వామికి ఈయన కావనూరు, మారువాకర్రై, కువ్వం, కీళాంగుర్రమ్, మన్ననముద్రం, రాయలపాడు, సోమయాజులపల్లి, కొట్టంవారిపల్లి, ఎర్రగుంటపల్లి, పల్లిపురం, గండ తిమ్మాపురం అనే గ్రామాలు సమర్పించాడు. అచ్యుత రాయలు తనకిచ్చిన వూాండి, సంగంకోట గ్రామాలనూ స్వామికిచ్చాడు. అచ్యుతరాయల జన్మదినంనాడు ఆయనకై స్వామి సన్నిధిని స్వంత ఖర్చులతో పూజాదులకు ఏర్పాటు చేసినాడు. అచ్యుతరాయల రాజ్యపాలన కాలంలో విజయనగరంలోని విఠలేశ్వరస్వామికి కూడా ఈయన కొన్ని భూములు సమర్పించాడు. ఎన్నో జీర్ణోద్ధరణలు చేయించాడు. సంకీర్తనలను రాగిరేకుల మీద వ్రాయించాడు. ఆళ్వార్ తీర్థంలో లక్ష్మీనారాయణస్వామిని ప్రతిష్ఠ చేయించాడు! కొన్ని రాగిరేకుల మీద సంకీర్తనలు చెక్కిన వ్రాయసగాని పేరు అన్నమరాజు తిమ్మయ్య అని ఉంది. సంకీర్తన భండారం క్రీ.శ. 1540 నుండి వైష్ణవ పరిచారకులతో, పాటగాండ్రతో సుప్రతిష్ఠితంగా నడిచింది.

చిన తిరుమలాచార్యులు

పెద తిరుమలాచార్యుల పెద్ద కొడుకైన చిన తిరుమలాచార్యులకు అన్నమాచార్యుల చేతనే బ్రహ్మోపదేశం పొందే అదృష్టం కలిగింది. ఈయన క్రీ.శ. 1493 - 1553 నడుమ వర్ధిల్లినాడని చెప్పవచ్చు. ఈయన గొప్ప విద్వాంసుడు, 'అష్ట భాషా కవి

చక్రవర్తి' అని బిరుదు వహించినవాడు. ఈయన కూడా చాలా సంకీర్తనలు రచించాడు. అష్టభాషాదండకం కూర్చాడు. తెలుగులో 'సంకీర్తన లక్షణము' అనే గ్రంథం వ్రాశాడు.

ఈయన తిరుపతిలోని గోవిందరాజస్వామి కల్యాణోత్సవానికి తనకు 'నేడియం' గ్రామంలో వచ్చే ఆదాయంలో సగం దానం చేశాడు. చిత్రమాసంలో చిత్రా నక్షత్రంనాడు, వైశాఖ మాసంలో మృగశీర్షా నక్షత్రంనాడు కొన్ని కైంకర్యాలకు గాను వెదుమప్పాక్కమ్ గ్రామాన్ని దానం చేశాడు.

శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరాలయాన్ని జీర్ణోద్ధారం చేయించి క్రొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠ చేయించింది చిన తిరుమలాచార్యులే. (తి.తి.దే. శాసన సంపుటం IV - 144 నం. శాసనం. 22.3.1540 నాటిది) ఇతను తన తాతగారైన అన్నమాచార్యుల విగ్రహాన్ని భాష్యకారదేశికుల విగ్రహాలతోపాటు ప్రతిష్ఠ చేశాడు. అలయ ప్రథమ గోపురానికి ఇరువైపుల అన్నమాచార్య, పెద తిరుమలాచార్యుల విగ్రహాలు చెక్కించాడు. మనం లోనికి ప్రవేశించగానే కుడివైపున తనకుడిచేత్తో తిరుమలను చూపుతున్న తన (చిన తిరుమలాచార్యుల) విగ్రహమే ఉంది. మొదటిద్వారం దాటగానే కుడివైపున ఉండే తొలిస్తంభం మీద అన్నమాచార్యులు తన ఎడమ చేత్తో వెంకటేశ్వరులను చూపుతున్న విగ్రహం ఉంది. అదే వరుసలో మూడో స్తంభం మీద ఆ దేవాలయంలోని వేంకటేశ్వరుని ఎడమచేత్తో చూపుతున్న పెద తిరుమలాచార్యుల విగ్రహం ఉంది.

తాళ్లపాక కుటుంబం వారి దేవతార్చన విగ్రహాలు, తాళాలు భజన చిరుతలు వగైరాలు శ్రీనివాస మంగాపురంలోని ఈదేవాలయంలో నేటికీ భద్రపరుపబడి ఉన్నాయి.

పెద తిరువేంగళనాథుడు

ఇతడు 'సాత్త్విక శుభమూర్తి' అనీ 'సంగీత సత్కవితావిధికుడ'ని స్తుతింపబడినవాడు. ఇతని మేనత్తకొడుకు రేవనూరి వెంకటార్యుడు పెద తిరువేంగళనాథుడు పాడితే స్వామి నాట్యం చేసేవాడని చెప్పాడు. ఈ పెద తిరువేంగళనాథుడు క్రీ.శ. 1546 పూర్వమే తనువు చాలించినట్లు కనబడుతుంది.

చిన తిరువేంగళనాథుడు

ఇతడు అష్టమహిషీ కల్యాణము, పరమయోగి విలాసం, ఉషాపరిణయం, అన్నమాచార్య చరిత్ర అనే గ్రంథాలు వ్రాసినవాడు. ద్విపదలో దిట్ట. రోజుకు వెయ్యి ద్విపదలు కూర్చ గలిగినవాడు. ఇతడు సంవత్సరానికి 620 వరహాల వరుమానంతో కొండవీటి ప్రాంతాన తనకుండిన చెందలూరు, మల్లవరం అనే రెండు గ్రామాలను దానం చేసి అన్నమయ్య, పెద తిరుమలాచార్యుల జన్మదినాలనాడున్నూ, తన పెద తండ్రి అయిన నరసింగన్న, పెద్దన్న అయిన తిరువెంగళప్ప, తల్లి అయిన తిరుమలమ్మ అనే వారి మృతాహస్సుల నాళ్లలోను ధర్మకైంకర్యాలు జరిగేటట్లు ఏర్పాట్లు చేశాడు. ఈ దానం క్రీ.శ. 1546లో జరిగింది. శాసనం వేయబడింది.

సాలెకులంవారు పదివేల వరహాలు కానుకపెట్టి ఇతడు ఇతని వంశంవారు తమకు కులగురువులుగా ఉండేటట్లు ప్రార్థించి ఎన్నుకొన్నారు. ఈ విషయానికి ఒక శాసనం వేయబడింది.

కోనేటి తిరువేంగళనాథుడు

ఇతడు చాల వైభవంగా జీవితం గడిపినట్లు కనబడుతుంది. ఇతనికి కాయసిద్ధి ఉండిందని లంబికాయోగం తెలుసునని చెప్తారు. ఇతడు విజయనగర ప్రభువైన సదాశివరాయుల వల్ల క్రీ.శ. 1544, 1545ల్లో అద్దంకి దగ్గర ఉండే బొల్లపల్లి ఓలపల్లి అనే అగ్రహారాలను పొందినట్లు తెలుస్తుంది. క్రీ.శ. 1559లో కోనేటి తిరువేంగళనాథుడు (కడప జిల్లాలోని) పుష్పగిరిలో ఉండే చెన్నరాయుడనే దేవునికి కొన్ని భూములుదానం చేశాడు.

తిరువేంగళప్ప

ఇతడు చిన తిరుమలాచార్యుల కొడుకు. ఇతడు సంస్కృతంలోని అమరుకావ్యాన్ని తెనుగులోకి పరివర్తించాడు. నామలింగాను శాసనానికి బాల ప్రబోధిక అనే తెనుగువ్యాఖ్య వ్రాశాడు. మమ్మటుని కావ్యప్రకాశకు 'సుధానిధి' అనే సంస్కృత వ్యాఖ్య వ్రాశాడు. ఇతడు తిరుపతిలోని గోవిందరాజస్వామి కల్యాణోత్సవానికిగాను తుప్పిల్ అగ్రహారాన్ని అంబత్తూరు అగ్రహారంలో కొంతభాగాన్ని క్రీ.శ. 1554లో దానం చేశారు; చిన్నకంచిలోని అరుళాళప్పెరుమాళ్లకు నల్లాట్టంజేరి, పెరిచ్చంబాక్కమ్ గ్రామాలను క్రీ.శ. 1553 లో ఇచ్చాడు.

రేవనూరు వేంకటార్యుడు

అన్నమాచార్యుల కూతురైన తిరుమలాంబ కొడుకితడు. ఇతడు శకుంతలా పరిణయం అనే కావ్యాన్ని, వేంకటేశ్వరస్వామికి సంబంధించిన శ్రీ పాదరేణుమాహాత్మ్యం అనే గ్రంథాన్ని వ్రాశాడు.

పెద తిరుమలాచార్యుల కొడుకులు తళ్లికోటయుద్ధం నడిచిన క్రీ.శ. 1565దాకా కూడా ఉండక క్రీ.శ.1560 ప్రాంతం వరకే ఉన్నట్లు తోచుతుంది. ఈ కుటుంబంవారు తిరుపతి వేంకటేశ్వరస్వామిని సుమారు నూటయాభైయేండ్లు సాటిలేని భక్తితో సేవించారు. తాళ్లపాక వారనేది తెనుగులో కవిత్వానికి మారుపేరు. తెనుగు కవిత్వంలో అన్నమయ్య అనుకరణలకు అందనివాడు. మించ శక్యం కానివాడు.

III
చినతిరుమలాచార్యుల రచనలు

తాళ్లపాక చిన తిరుమలాచార్యుల రచనలు (1) అష్టభాషా దండకం (2) సంకీర్తన లక్షణం (3) అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు.

వీటిలో శ్రీ వెంకటేశ్వరుని మీద దండకచ్ఛందస్సులో (1) సంస్కృతం (2) ప్రాకృతం (3) శౌరసేని (4) మాగధి (5) పైశాచి లేదా అపభ్రంశభాష (6) ప్రాచి (7) అవంతి (8) సార్వదేశి భాష అనే ఎనిమిది భాషల్లో వ్రాసిన దండకం (హేవిలంబి సంవత్సర మార్గశీర్ష శుద్ధ పంచమి, బుధవారం) 7.11.1537 నాడు రాగి రేకులమీద వ్రాయింపబడింది. ఇదితొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానాధికారులచేత "అన్నమాచార్యుల అతని కుమారుల లఘుకృతులు" (The Minor works of Annamacharya and his sons) ప్రథమ సంపుటం (Vol.I) అనే గ్రంథంలో పండిత విజయరాఘవాచార్యుల పర్యవేక్షణ క్రింద 1935లో ప్రచురింపబడింది. ఈ దండకం చిన తిరుమలాచార్యులకు 'అష్ట భాషాకవి

చక్రవర్తి' అనే బిరుదం రావటానికి కారణంగా కనబడుతుంది.

చిన తిరుమలాచార్యుల సంకీర్తనలు కూడా ఆయన జీవిత కాలంలోనే రాగిరేకుల మీద వ్రాయబడ్డాయి. అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యుల వారి సంపాదకత్వాన వెలువడిన తాళ్లపాక వారి కృతులు-XVI సంపుటంలో అరవై అధ్యాత్మ సంకీర్తనలు నూట పందొమ్మిది శృంగార సంకీర్తనలు 1962లో ముద్రింపబడినై.

సంకీర్తన లక్షణం అనేది డెబ్బైయొక్క పద్యాలు (ఇరవై యైదు సంధి వచనాలు) ఉండే చిన్న గ్రంథం. ఇది సంకీర్తనల రూపాన ఉండేపదాలనుగూర్చి చెప్తుంది.

సంకీర్తన లక్షణం- చరిత్ర, మూలాలు.

సంకీర్తన లక్షణంలోని పదునైదవ పద్యాన్నిబట్టి తాళ్లపాక అన్నమాచార్యులు సంకీర్తన లక్షణమనే సంస్కృత గ్రంథాన్ని రచించినట్లు తెలుస్తుంది. పదునేడోపద్యం ఈ అంశాన్ని మళ్లా చెప్పటమే కాకుండా తాళ్లపాక పెదతిరుమలాచార్యులు దాన్ని (బహుశః) సంస్కృతంలో వ్యాఖ్యానించినట్లు కూడా చెప్తుంది. పదునారో పద్యం చిన తిరుమలాచార్యులు తన తండ్రి అయిన పెద తిరుమలాచార్యుల అనుమతితో ఈ తెనుగు గ్రంథాన్నిరచించి నట్లు చెప్తుంది. పదునేడో పద్యాన్నిబట్టి సంస్కృత సంకీర్తన లక్షణాన్ని అనుసరిస్తూ ('తద్వ్యాఖ్యానుసారంబుగన్) తెనుగు సంకీర్తన లక్షణ గ్రంథ రచనకు ఉపక్రమించినట్లు తెలుస్తుంది.

అన్నమాచార్యుల సంకీర్తనలు 17.5.1535 నాటికే జనరంజకమైన ప్రసిద్ధిని పొంది నట్లు తెలియవస్తుంది. సంకీర్తనలతోడి కొన్ని రాగిరేకులు అహోబలం, శ్రీరంగం, చిదంబరం, సింహాచలం, కదిరి మున్నగు చోట్లకు చేరినట్లు తెలియవస్తుంది. కొన్ని తాళపత్రగ్రంథాలు శ్రీరంగం, తంజావూరుల్లో ఉన్నట్లు తెలుస్తుంది. తాళ్లపాక వారికుటుంబం రామానుజసిద్ధాంత ప్రచారానికి సంచారం చెయ్యటంలో ఇది జరిగినట్లు తెలుస్తుంది.

అన్నమాచార్యుల సంకీర్తనల జనరంజకత్వాన్ని సాక్షాత్తుగా చూచిన చినతిరుమలాచార్యులు తన తెనుగు సంకీర్తన లక్షణాన్ని నాలుగడుగులు వెడల్పు ఏడడుగుల ఎత్తు ఉండే బండరాళ్ల మీద శ్రీవేంకటేశ్వరుని ఆలయంలో చంపక ప్రదక్షిణక్రమాన చెక్కించినట్లు చెప్పబడుతున్నది. అలాంటి బండరాళ్ల మీదనే సంకీర్తనలను స్వరాలతో సాహిత్యంతో ఎలా పాడాలో ఉదాహరణలతో చెక్కించటం కూడా జరిగింది. శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యుల వారు ఈ బండరాళ్లను 1949లో కనుగొన్నారు. ఎన్ని బండరాళ్లు ఇలాగ చెక్కించబడినవో స్పష్టంగా తెలియదుకాని రెండు శిలాఫలకాలు మాత్రం కనుగొనబడి పరిరక్షింపబడుతున్నవి. సంస్కృత భాషలోని ఒక సంకీర్తన స్వరాలు, గమకాలు, సాహిత్య, అనేవాటితో చిత్రింపబడి ఉంది. 'ఉద్గ్రాహము, మేలాపము, ధ్రువము, అంతర, ఆభోగము, ఉగము, అవృత నియమము, ఝంప, అట, రూపకము, తివడ, ఆది, ఏక జ్యావళ, ఆదిజ్యావళ' వంటి పారిభాషిక పదాలు, పల్లవం, పదం వంటి పదాలు ఈ శిలాఫలకాల మీద కనబడతాయి. చిన తిరుమలాచార్యులవారు వీటిని ఆ శిలాఫలకాల మీద 7.11.1537కు ముందే చెక్కించి ఉంటారని శ్రీ శ్రీనివాసాచార్యులవారి అభిప్రాయం.

వారు తామ్ర శిలాఫలకాలను కొనుగొనటాన్ని గురించి తాళ్లపాక గేయ రచనలు- XV సంపుటంలో (1961)ని అన్నమాచార్య సంకీర్తనలకు వ్రాసిన పీఠికలోను చిన తిరుమలాచార్యుల వారి సంకీర్తనలతో ప్రచురించిన XVI సంపుటానికి వ్రాసిన పీఠికలోను వివరాలువ్రాశారు. రెండు అంశాలు మాత్రం స్పష్టం. నేడు లభ్యం కాకపోయినా సంకీర్తన లక్షణం శిలాఫలకాల మీద వ్రాయింపబడిందనేది మొదటి అంశం. సంగీతాన్ని స్వరాలు, గమకాలు, సాహిత్యంతో వ్రాసే పద్ధతి తెనుగులో పదునారో శతాబ్ది ఆరంభంనాటికే ఉండిందనేది రెండో అంశం. సంకీర్తన ప్రచురణల్లోని XVI సంపుటంలో ప్రచురింపబడ్డ నాలుగు ఫొటో ప్లేట్లు ఈ యధార్థానికి తిరుగులేని సాక్ష్యం.

తెనుగు సంకీర్తన లక్షణాన్ని సరిచూడడానికి శిలాఫలకాలు అందుబాటులో లేక పోయినా రాగిరేకులు అందుబాటులో ఉన్నాయి. చినతిరుమలాచార్యులు తన జీవిత కాలంలోనే ఈ గ్రంథాన్ని రాగిరేకుల మీద కూడా వ్రాయించాడు. కాని వ్రాయించిన కాలం మాత్రం గుర్తు వేయబడలేదు.

రాగిరేకుల మీది రచనలు కొన్నింటిని సాధు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అనే ఆయన 1922-23లో ఎత్తి వ్రాయించారు. ఆ కాగితపు ప్రతులు శిథిలావస్థలో ఉండగా వాటిలో కొన్ని 'తాళ్లపాక అన్నమాచార్యుల, వారి కుమారుల లఘు కృతులు- 1 సంపుటం (The Minor works of Tallapaka Annamacharya and his sons' Vol.I) అనే పేరుతో పండిత విజయరాఘవాచార్యుల వారి సంపాదకత్వాన 1935లో అచ్చువేయించడం జరిగింది.

సంపాదక కృత్యం- పాఠాలు

తెనుగు సంకీర్తన లక్షణానికి స్వల్ప భేదంగల రెండు పాఠాలు లభ్యమౌతున్నాయి. మొదటిది ముద్రిత పాఠం. రెండోది రాగిరేకులమీది పాఠం. ముద్రిత పాఠం రాగి రేకుల మీదినుండి ఎత్తి వ్రాసిన పాఠమే అయినా ఆ రెండూ ఒకటిగా లేవు. మురికిగా ఉన్న రాగిరేకుల మీద నుండి ఎత్తి వ్రాసేటప్పుడో చెడిన కాగితపు ప్రతి నుండి పాఠాన్నిగ్రహించి అచ్చు వేయించేటప్పుడో తప్పులు ఏర్పడినట్లున్నవి.

ఈ సంగీత ధ్వనులు ఒకదానితో ఒకటి (1) శ్రుతి (pitch) (2) ఘనత (intensity) (3) గుణం (timber) అనే అంశాల్లో భేదిస్తుంటాయి. స్పందించే వస్తువు స్పందనాల తరచుదనాన్నిబట్టి 'శ్రుతి' మారుతుంది. ఘనత (intensity) అనేది ధ్వనించే వస్తువు స్పందన విస్తృతి (amplitude of vibration) మీద ఆధారపడి ఉంటుంది. ఒక వీణ తంతెను మృదువుగా మీటినపుడు ఒక స్పందన విస్తృతి కలిగి ఒక విధమైన స్వరమున్ను, గట్టిగా మీటినపుడు మరొక స్పందన విస్తృతికలిగి మరొక విధమైన స్వరమున్ను వినబడుతాయి. ఇంక గుణమనేది ఇది ఫిడేల్ ధ్వని, ఇది వీణ ధ్వని, ఇది ఫ్లూటు ధ్వని అని గుర్తింప జేసే ప్రత్యేక లక్షణం. శ్రుతి ఘనతలు సమానంగా ఉన్నా సరే ఫిడేల్, వీణ, ఫ్లూటు ధ్వనుల్ని మనం గుర్తిస్తాం. ఈ గుణం స్పందన పద్ధతి (mode of vibrating) మీద, ఆ ధ్వని నుండి పుట్టే స్వయం భూ ధ్వనుల (upper partial tones) ప్రాముఖ్యం మీద ఆధారపడి ఉంటుంది.

నాదం (Resonance)

ఒక స్వరదాన్ని (tuning fork) ప్రయోగించి ఒక టేబిల్ చెక్కకు నొక్కితే ఆ చెక్క అణువులు కూడా స్వరదం కంపనాలతో సమానమైన కంపనాలతో స్పందించే ఒత్తిడికి లోనౌతవి. ఈ బలవంతపు స్పందనాలు గాలిలో తమ స్వంత అలలను కలిగిస్తాయి. ఇవి స్వరదం స్పందనాలను బలపరుస్తాయి. ఈ కారణం చేత స్వరదం ధ్వని కొంత దూరం వరకు గట్టిగా వినబడుతుంది. స్వరదానికి ఉండే స్వతంత్రమైన స్పందనాలు, చెక్కకు ఒత్తిడి వల్ల కలిగిన బలవంతపు స్పందనాలు అనే రెండింటి తరచుదనం సమానం అయినపుడు ఆ బలవంతపు స్పందనాల తరచుదనం 'నాదినీ స్పందనాలు' (resonant vibrations) అవుతున్నాయి. ఇదే సంగీతంలో 'నాదం' అనబడుతోంది. సహానుకంపాలు (sympathetic vibrations) కూడ నాదినీ స్పందనాలను కల్గిస్తాయి. (ఒక తంతెను మీటినప్పుడు ఈ ధ్వని తరంగాల వల్ల ప్రక్కన ఉండే తంతె కూడా స్పందిస్తుంది. కానిచెక్కబల్లకు ట్యూనింగ్ ఫోర్కును నొక్కడంలాంటిది ఇక్కడ ఉండదు. ఇలాగ తనంతకు తానే స్వతంత్రంగా స్పందించటం సహానుకంపనం). వయొలిన్‌కు నాదపేటిక (resonance box) ఉంది.

'అంతరాలు'- 'ఘాతలు'

సంగీతంలో ధ్వనులకు స్పందనాల తరచుదనాలు ఉన్నాయి. ఒక స్వరం 'శ్రుతి' (pitch) అనే దాన్ని దాని స్పందనాల తరచుదనాన్నిబట్టి పాశ్చాత్య సంగీతంలో నిర్ణయిస్తారు. భారతీయ సంగీతంలో ఈ స్పందనాలు కాక, స్పందనాల నిష్పత్తులు ముఖ్యంగా గ్రహింపబడుతై. ఈ శ్రుతుల మధ్య ఉండే భేదాలనే 'అంతరాలు' (intervals) అంటారు. రెండు వేర్వేరు తరచుదనాలు గల సంగీత స్వరాలను ఒకేసారి పలికించినప్పుడు, వాటి ధ్వని తరంగాల నిడువులు వేరు వేరు గనుక అవి ఒకప్పుడు ఒకదానినొకటి బలపరచటం ఒకప్పుడు ఒక దానినొకటి అడ్డగించటం జరుగుతుంది. ఒకదానినొకటి అడ్డగించినప్పుడు ధ్వని తరంగాల పరస్పరతాడనం వల్ల 'ఘాతలు' (beats) వినబడుతై. హార్మోనియంలో ఒకటవ పీకెను రెండవ పీకెను ఒకేసారి నొక్కినప్పుడు 'ఘాత' స్పష్టంగా వినబడుతుంది. ఈ పద్ధతినే మూడవ, నాల్గవ, ఐదవ పీకెల మీద కొనసాగించినప్పుడు 'ఘాతల' వేగం

ఎక్కువైనట్లు తోచుతుంది. ఐదో పీకెను చేర్చినప్పుడు ఘాతల వేగం చెవికి ఇంపుగా ఉన్నట్లు అనిపిస్తుంది. వేగంగాను క్రమబద్ధంగాను ఏర్పడే 'ఘాతలు' క్రొత్త స్వరాన్ని పుట్టించినట్లు అనిపిస్తుంది. ఈ 'ఘాతల' శ్రావ్యత సెకనుకు 33 అనే తరుచుదనాన్ని దాటిన తర్వాతనే వస్తుంది.

పాశ్చాత్యసంగీతం - భారతీయ సంగీతం

పాశ్చాత్య సంగీతం స్వర సంప్రదాయ పద్ధతికి చెందింది అనవచ్చు. ఇందులో స్వరాల సామరస్యానికి ప్రాధాన్యం అనేది స్పష్టం. దీంట్లో సంగీత స్వరాలు రెండు వర్గాలు: (1) కన్కార్డ్స్ (Concords), (2) డిస్కార్డ్స్ (discords). 1-3-5 స్వరాలను కలిపి వాయించితే కన్కార్డ్ అవుతుంది. వీటికి గనుక ఏడవ కార్డ్‌ను కూడా కలిపి (1-3-5-7) వాయించితే డిస్కార్డ్ అవుతుంది. కన్కార్డ్‌లోని 3వ స్వరం తీవ్రస్వరం అయితే అప్పుడు ఆ వర్గాన్ని అంతటిని కామన్ కార్డ్ ఆఫ్ సి మేజర్ (common chord of C major) అంటారు; ఆ 3వ స్వరం కోమలస్వరం అయితే కామన్ కార్డ్ ఆఫ్ సి మైనర్ (common chord of C minor) అంటారు. అదే విధంగా డిస్కార్డ్‌లోని 7వ స్వరం కోమలస్వరం అయితే కార్డ్ ఆఫ్ ది డామినెంట్ సెవెన్త్ (Chord of the dominant seventh) అంటారు. హార్మానికల్ మేజర్ స్కేల్ (Harmonical major scale), హార్మానికల్ మైనర్ స్కేల్ (Harmonical minor scale), మెలాడికల్ మైనర్ స్కేల్ (Melodical minor scale) అనే మూడు స్కేళ్లు ఆ పద్ధతిలో ఉన్నాయి. ఇవి కర్ణాటక సంగీతంలోని ధీరశంకరాభరణం, కీరవాణి, గౌరీ మనోహరి అనే మేళకర్తలను పోలి ఉంటాయని అంటారు.

భారతీయ సంగీతం 'రాగ సంప్రదాయ పద్ధతి'కి చెందింది. రాగం, స్వరం, తాళం చేరి సంగీతం అయిందని ఒక నిర్వచనం చెప్తుంది (రాగః స్వరశ్చ తాళశ్చ త్రిభిస్సంగీత ముచ్యతే). స్వర తాళాలు ఉన్నప్పటికీ ఈ పద్ధతిలో రాగానికే ప్రాముఖ్యం. రాగం అంటే కొన్ని స్వరాలను ఆరోహణ అవరోహణ క్రమంలో గమక యుక్తంగా పాడటం అని చెప్పవచ్చు. వినేవారి చిత్తానికి సుఖం కలిగేటట్లు స్వరాలను కంపింప చెయ్యటమే గమకం. ఈ పద్ధతికి గమకాలే ప్రాణం అని చెప్తారు.

భారతీయ సంగీతం వేదాల నుండి పుట్టిందని ఋగ్వేదంలోని ఉదాత్త, అనుదాత్త, స్వరితాలతో మొదలై సామవేద కాలంనాటికి (1) కృష్ణ (2) ప్రథమ (3) ద్వితీయ (4) తృతీయ (5) చతుర్థ (6) మంద్ర (7) అతిస్వర్య అనే ఏడు స్వరాలు అవరోహణ క్రమంలో గుర్తింపబడినవనీ చెప్తారు. ఇవి ఈనాటి మ-గ-రి-స-ని-ద-ప అనే స్వరాలతో సంవదిస్తాయి. స్వరాలు ఆరోహణ క్రమంలో వుడతాయనీ ఆ క్రమంలోనే రక్తి ఎక్కువనీ కనుగొన్నప్పుడు ఈ స్వరాలను స-రి-గ-మ-ప-ద-ని అనే క్రమంలో ఏర్పాటు చేయుటం జరిగింది. 'స' అనే షడ్జస్వరంతో ఆరంభమయ్యే ఈ స్వరసముదాయాన్ని 'షడ్జ గ్రామం' అంటారు. సామవేదం నాటికి ఏర్పడి ఉండి మధ్యమ స్వరంతో ప్రారంభించి అవరోహణ క్రమంలో నడిచే మ-గ-రి-స-ని-ద-వ అనేవి 'మధ్యమ గ్రామం' అనబడుతున్నాయి.

భారతీయ సంగీతంలో 22 శ్రుతి స్థానాలు గుర్తింపబడినై. స-రి-గ-మ-ప-ద-ని అనే సప్త స్వరాలు ఈ శ్రుతుల్లో ఎక్కడెక్కడ పుట్టేది, వాటి అంతరాలు, ఆ స్వరాల స్పందన సంఖ్య (frequency per second) మూడు స్థాయిల్లోను ఎలా ఉంటాయో క్రింద చూపబడుతోంది.

శ్రుతులు	4	7	9	13	17	20	22
స్వరాలు	స	రి	గ	మ	ప	ద	ని
అంతరాలు	4	3	2	4	4	3	2
తారస్థాయి	480	512	600	640	720	768	900
మధ్యస్థాయి	240	256	300	320	360	384	450
మంద్రస్థాయి	120	128	150	160	180	192	225

నోటిపాట (గాత్రం) మంద్రస్థాయి 160 స్పందనాల తరచుదనం మొదలుకొని తార స్థాయిలోని 720 స్పందనాల తరచుదనం మధ్య నడవగలదు. అనుమంద్ర (మంద్రస్థాయి కంటె తగ్గుస్థాయి) అతితార (తారస్థాయికంటె పై స్థాయి) స్థాయులు సంగీత వాద్యాల మీదనే పలికించటానికి సాధ్యంగా ఉంటాయి. వయొలిన్ వాద్యాన్ని మంద్ర షడ్జానికి చెందిన 120 స్పందనాల తరచుదనం అతితారషడ్జానికి చెందిన 1800 స్పందనాల తరచుదనం మధ్య వాడవచ్చు. వీణను అనుమంద్ర పంచమానికి చెందిన 90 స్పందనాల తరచుదనం అతి తారషడ్జానికి చెందిన 1800 స్పందనాల తరచుదనం అనేవాని మధ్య వాడవచ్చు. వేణువును మంద్రషడ్జానికి చెందిన 120 స్పందనాల తరచుదనం తారపంచమానికి చెందిన 720 స్పందనాల తరచుదనం అనే వానిమధ్య వాడవచ్చు.

శ్రు తి

గాత్రగానానికి అనుగుణంగా వాద్యస్వరాలను సరిచేసుకోవటం కూడ శ్రుతి అనబడుతుంది. ఈ శ్రుతి అనేది పంచమశ్రుతి అనీ, మధ్యమ శ్రుతి అనీ రెండు రకాలు. వీటిలో మొదటిదైన పంచమశ్రుతి సాధారణంగా పురుషులకు, ప్రౌఢ శారీరంగల వ్యక్తులకు తగి ఉంటుంది. రెండవదైన మధ్యమశ్రుతి సాధారణంగా స్త్రీలకు, సన్నని కంఠస్వరంగల వారికి తగి ఉంటుంది.

ఒక తంబురలో దాన్ని మీటే వానికి దగ్గరగా ఉండే ఇత్తడి తంతె ఒకటి, అటు తర్వాత ఉక్కు తంతెలు మూడు- కలిసి మొత్తం నాలుగు తంతెలు ఉంటవి. మంద్రషడ్జానికి (120) ఇత్తడి తంతెను, మధ్య షడ్జానికి (240) తర్వాతి రెండు తంతెలను, మంద్రపంచమానికి (180) దూరాన ఉన్న చివరి ఉక్కు తంతెను శ్రుతి చేస్తే- ఈ నాల్గు తంతెల పరిణామాన్ని 'పంచమ శ్రుతి' అంటారు. దీన్ని ప-స-స-ప అని వ్రాయవచ్చు. (స, పల క్రింది బిందువు మంద్రస్థాయిని సూచిస్తుంది. ఏ గుర్తూ లేనివి మధ్యస్థాయి స్వరాలు. పైన చుక్క పెడితే తారస్థాయికి సూచన. పైన రెండుచుక్కలు అతితారస్థాయికి, క్రింద రెండు చుక్కలు అనుమంద్రస్థాయికి గుర్తులు). మీటేవానికి దూరంగా ఉండే నాలుగో ఉక్కు తంతెను మంద్రమధ్యమా (160) నికి శ్రుతి చేసి, మిగతావాటిని మునుపటి స-స-సలుగా ఉంచితే అప్పుడు 'మధ్యమ శ్రుతి' అవుతుంది. (స-స-స-మ).

హార్మోనియంలో మంద్రస్థాయిలోని ఒక స్వరాన్ని షడ్జంగా తీసుకుని దానికి ఆరోహణంలోని పంచమాన్ని, దానితోపాటు దానికి మధ్యస్థాయి షడ్జాన్ని తీసుకున్నట్లయితే అది పంచమశ్రుతి అవుతుంది. అంటే ఒకటవ, ఎనిమిదవ, పదమూడవ (1-8-13) పీకెలను వాయించటం పంచమశ్రుతి. హార్మోనియం మీద ఒకటవ, ఆరవ, పదమూడవ పీకెలను ఒకేసారి (1-6-13) వాయించటం మధ్యమశ్రుతి అవుతుంది.

అనురణనాత్మక ధ్వనులు- అచ్చులు

ఒక తంతెను మీటినప్పుడు అది 1,2,3,4,5,6 మొదలైన ఖండాలుగా స్పందిస్తుంది. అలలాగ స్పందించే భాగానికి ఆహత గ్రంథి (anti- node) అనీ స్పందన విశ్రాంతిగల స్థానానికి అనాహత గ్రంథి (node) అనీ పేరు. తంతెను మీటినప్పుడు గట్టిగా వినబడే ధ్వనిని ఆధారషడ్జం (the fundamental) అంటారు. అటు తర్వాత వచ్చే స్పందనలు కొన్ని. స్వయంభూ ధ్వనులు (over tones, upper partial tones) అనబడే అనురణనాత్మక ధ్వనులు (Harmonic series of sounds). శ్రుతి అనేది స్పందించే తంతె భాగం పొడవునుబట్టి ఉంటుంది కాబట్టి ఈ అనురణనాత్మక ధ్వనులు 1:2:3:4:5:6 వగైరా నిష్పత్తుల్లో ఉంటాయి. ఆధారషడ్జం స్పందనాల తరచుదనం 100 అయితే దాని స్వయంభూ ధ్వనుల తరచు దనాలు 200, 300, 400, 500, 600 వగైరాగా ఉంటాయి. ఇది హార్మోనిక్ సిరీస్ అనబడే 100, 100x2, 100x3, 100x4, 100x5, 100x6 క్రమానికి చెందుతాయి. కాగా సంగీత స్వరాలు అనురణనాత్మక ధ్వనులతో కూడిన మిశ్రిత ధ్వనులు. మానవగాత్రం, తంతెలు అనేవాని ధ్వనులు ఈ అనురణనాత్మక ధ్వనుల్లో సమృద్ధాలని తెలుస్తోంది.

ఐతరేయారణ్యకం మానవ కంఠంలోని స్వరపేటిక (larynx)ను 'దైవీ వీణ' అన్నది. మగవారిస్వరతంతులు సుమారు 18మి.మీ. పొడవు, స్త్రీలస్వరతంత్రులు సుమారు 12 మి.మీ. పొడవు ఉంటాయి. మగవారి కంఠధ్వని ధ్వనితరంగం పొడవు సుమారు 8'-12' మధ్య ఉంటుందని, ఆడువారి కంఠధ్వని ధ్వనితరంగం పొడవు సుమారు '2-4' మధ్య ఉంటుందని చెప్పబడుతోంది. గమనించవలసిన అంశం ఏమంటే మనుష్యుల కంఠంలోని స్వరపేటిక (larynx) అనురణనాత్మక ధ్వనులనబడే స్వయంభూ ధ్వనులు ఉండే ధ్వనుల్ని పలుకుతుంది అనీ, అది గాత్ర సంగీతానికి ప్రత్యేకంగా అనుకూలమైన అంశం అని.

ఒక వ్యక్తి ల,ల,లా అని రాగాలాపన కూనిరాగంగానైనా చేసినప్పుడు ఆ ధ్వనుల్లోని అచ్చులు ముఖ్యంకాని హల్లులు కావు. మానవ భాషల్లోని అచ్చులు అనురణనాత్మకాలైన మిశ్రిత ధ్వనులని చెప్పినవారు హెల్మ్స్ హోల్ట్జ్. స్వరతంతుల స్పందనాలే అచ్చులనే ధ్వనులను సాధ్యంగాచేస్తున్నవి. నోరు నాదపేటిక (resonance chamber)లాగ పని చేస్తుంది. కాగా సంగీతానికి అచ్చులే ముఖ్యమైనవని గ్రహించవలసి ఉంటుంది. భారతీయ సంగీతంలో గీత ధ్వనులను 'స్వరాలు' అన్నట్లుగానే సంస్కృతం, తెనుగు, కన్నడ భాషల్లో అచ్చులను 'స్వరాలు' అంటారు. వీటిని 'ప్రాణములు' అనటం కూడా ఉంది. నిస్సందేహంగా సంగీతంలో అచ్చులు ప్రాణాలే.

సంగీతావిష్కార భాష - తెనుగు

సంగీతంలో కూనిరాగం తీయటానికే అచ్చులు కావలసి వస్తే ఒక పాట పాడి దానికి అర్థవత్త కల్పించటానికి సార్థకమైన పదాలతోడి ఒక రచన కావాలి. సంగీతంలో స్వరాల కూర్పుకు 'ధాతువు' అని పేరైతే సార్థకమైన పదాలతో కూర్చిన పదరచనకు 'మాతువు' అనిపేరు. పాటలో ఒక చిత్త వృత్తి (mood)లోని భావాన్ని (emotion) బుద్ధికి అందే టట్లుగాను అర్థమయ్యేటట్లుగాను మార్చి దర్శనానికి తెచ్చేది ఆ పాటలోని 'సాహిత్యం' అనబడే పద రచన. ఈ ప్రయోజనంకోసం సంగీతానికి ఒక భాష కావాలి. దక్షిణ భారత దేశంలో ఈ పనిని నిర్వహిస్తున్నది తెనుగు. తెనుగు కవులు శ్రీనాథుడు కృష్ణదేవ

రాయలు 'దేశభాషలందు తెనుగులెస్స' అన్నారు. సంస్కృతకవుల్లో భర్తృమేంఠుడు 'వాచో మాధుర్య వర్షిణ్యో.... మండనాన్యాంధ్ర యోషితామ్' అంటూ తేనెలుగురిసే తెనుగు మాటలు ఆంధ్ర వనితల కలంకారమని ఈ భాష చెవికింపుగా ఉండటాన్ని మెచ్చుకొన్నాడు. రాజశేఖరుడు 'వాక్పత్యాంగ సముద్భవై రభినయై ర్నృత్యం రసోల్లాసితః' అంటూ తెనుగు భాషకుండే రసస్పర్శను చెప్పాడు. అప్పయ్య దీక్షితులు—

'ఆంధ్రత్వ మాంధ్ర భాషాచ, ప్రాభాకర పరిశ్రమః

తత్రాపి యాజుషీశాఖా,నాల్పస్యతపసః ఫలమ్'

అంటూ తెనుగు వాడుగా పుట్టటం, తెనుగు భాష మాటాడటం, పూర్వ మీమాంసా శాస్త్రంలో గురుమత మనబడే ప్రభాకర భట్టు ప్రస్థానం (కుమారిలభట్టుప్రస్థానానికి భిన్నము)లో పరిశ్రమ చెయ్యటం, యజుర్వేద శాఖలో పుట్టటం ఎంతో తపస్సు చేసి ఉంటేకాని లభించేవి కాదని కంఠోక్తిగా చెప్పారు.

సంస్కృతంలోని హంస సందేశ కావ్యంలో తెనుగును గూర్చిన మెచ్చికోలు ఉంది. ఐరోపీయులు తెనుగును ప్రాచ్య ప్రపంచానికి ఇటాలియన్ భాష అన్నారు. (Italian of the East). డాక్టర్ కారీ (Carey) తన 'తెలింగ వ్యాకరణం' (Telinga Grammar) (1812 A.D.)లో "తెలింగ, కర్నాటక, తమిళ, మళయాళ సింగలీస్ (సింహళ) అనే ఐదు భాషల్లో తెలింగ భాష అత్యంతం నాజూకైనదిగా తోచుతుంది. నేర్చుకోటానికి కష్టమైంది అనేది ఒప్పుకున్న మాటే అయినా అభిప్రాయాల్ని నిరాటంకంగా, సముచితంగా, నాగరికమైన సౌకుమార్యంతో వ్యక్తం చెయ్యటానికికావలసిన శక్తినిచ్చే విభక్తి కారక విధానాల వైచిత్రి (Variety of inflexion) ఉండటం వల్ల నేర్చుకోటానికిచాలాతగిఉన్న భాషల్లో ఒకటిగా దీన్నేచేర్చి చెప్పాలి" అన్నాడు.

డాక్టర్ కాంబెల్ (Campbell) తన 'తెలూగూ' వ్యాకరణం (Teloogoo Grammar) (1816 A.D.) అంకితం చేస్తూ ఈ ప్రాథమిక (వ్యాకరణ) గ్రంథం భారత దేశ భాషల్లోని అతి ప్రాచీనమూ, ఉపయోగకరమూ, నాజూకుగలదీ అయిన ఒక భాషకు సంబంధించిన సూత్రాలను వివరిస్తుందనీ సాగరతీరంలోని మామూలు ఉద్యోగులు, రాజునవారు తెలంగాణంలోని ఈ భాషతోటి, నాగరకులైన ఇక్కడి జనుల గుణగణాలతోటి, ఆచారలతోటి పరిచయాన్ని వృద్ధి చేసుకోవటానికి ఈ గ్రంథం ఉపకరిస్తుందని చెప్పివాడు. పీఠికలోని XIII పుటలో ఇలా వ్రాశాడు:

"తెలుగు అందుకొన్న గొప్ప నాజూకుతనాన్ని చూపటానికి నేటికీ నిలిచి ఉన్న పలు విధాలైన బహు సంఖ్యాకమైన గ్రంథాలు చాలు. దీని సమృద్ధి, భావస్ఫురణ, నిర్మాణంలో క్రమబద్ధత అనేవాటిని మీరిరాగలభాషలు లేవు. ఈ భాష తన వ్యక్తీకరణంలోఇఒక గొప్ప నాజూకుతనాన్ని, శ్రుతి పేయుతను గూర్చి విశిష్టంగా గర్వపడవచ్చు".

ద్రావిడ భాషలకు తులనాత్మక వ్యాకరణం వ్రాసిన డాక్టర్ కాల్డ్వెల్ తన గ్రంథం (25 పుట)లో "ద్రావిడ భాషల్లో, సంస్కృతి ప్రాచీనత, శబ్ద సమృద్ధి అనేవాటి వరంగా తెలుగు తమిళం తర్వాత చెప్పదగిందిగా భావింపబడుతూంది. అయినా శ్రావ్యతా మాధుర్యం విషయంలో మాత్రం ఇది ప్రథమస్థానానికి న్యాయమైన హక్కు పొందింది" అన్నారు.

అట్లే 27 పుటలో తెనుగు భాషకుండే తేనె సోనల తీపిని ప్రశంసించాడు.

ఆధునిక కాలంలో తమిళ మహాకవి సుబ్రహ్మణ్య భారతి 'సుందర తెలుంగ'ని మెచ్చి నాడు. ప్రొఫెసర్ జె.బి.ఎస్. హాల్డేన్‌గారి తెనుగు మీది అభిమానం ప్రసిద్ధమే. తెనుగు భాష మాధుర్యానికీ అది సంగీతానికి ప్రత్యేకంగా నప్పి ఉండటానికి కారణం అది అజంత భాషకావటమే. అనగా తెనుగులో పదాలు ఏదో ఒక అచ్చుతో ముగుస్తాయని హల్లుతో ముగిసే పదాలు దాదాపు లేవనీ అభిప్రాయం. పదాంతంలో వచ్చే అచ్చుల్లో కూడా ఉ,అ,ఇ, అనేవి ఎక్కువ. తెనుగు అజంతత్వం సంగీతానికి పనికి వచ్చే ముఖ్య లక్షణంగా ఉంటుండగా ఆ పనికి రావటానికి మరికొన్ని అంతేమంచి కారణాలూ ఉన్నాయి. తెనుగు ఛందస్సులో చెవికి ఇంపుగొల్పే ధ్వని సాజాత్యానికి ఉభయమిచ్చే యతి, ప్రాస ఉన్నాయి. యతి అన్నప్పుడు పాదాద్యక్షర ధ్వనితో సాజాత్యంకల అక్షర ధ్వని యతిస్థానంలో రావటం అనేది ప్రసిద్ధమే. ఈ ధ్వని సాజాత్యం పాదా ద్యక్షరంలోని అజ్ఝల్లులు రెండింటికీ సంబంధించి ఉంటుంది. ప్రాసమనేది పాదద్వితీయాక్షర స్థానంలో అన్ని పాదాల్లోను హల్లు అవృత్తి కావటం. ఈ భాషకు మరింత గీతి లక్షణాన్ని సేకరించిపెట్టటంలో ఛేకం, ముక్త పదగ్రస్తం, వృత్త్యనుప్రాసం వంటి శబ్దాలంకారాలు సహాయపడుతున్నాయి. ఛేకానుప్రాసం సంగీతంలోని స్వరాలంకారమైన 'ఊర్మి' లాగ పనిచేస్తుంది. (సమ, సమ రిప, రిప). ముక్త పదగ్రస్తం 'ఆక్షేపము' అనే అలంకారంలాగ పని చేస్తుంది. (సరిగ, రిగమ, గమప) వృత్త్యనుప్రాసం 'స్థలితం' అనే అలంకారంలాగ పని చేస్తుంది. (సగరి మమ రిగస, రిమగ పపమగరి...) ఏకాక్షరావృత్తి గాంధారవృత్తి వలె పని చేస్తుంది.

తెనుగు వ్యాకరణంలో అచ్చుల సమీకరణం ఉత్తమంగా జరిగి ఉచ్చారణ సౌలభ్యం, గానయోగ్యత అనేవాటికి దోహదం చేసే గుణం ఉంది. హల్లుల విషయంలో కూడ ఇలాంటి ప్రయోజనమే కలుగుతుంది. అగ్ని> అగ్గి; భక్తి> బత్తి; శ్వాసవ్యంజనాలు సుల భతరాలై నాదవ్యంజనాలుగా మారి ఉచ్చారణ సౌలభ్యాన్నిస్తాయి. ఇలాగే నాదాక్షరాలు నాదతరాలుగా మారటమూ ఉంది. (తిగ> తీవ; పగలు> పవలు; మామిడి> మావిడి) నాదతరాలు నాదతమాలుగా మారటమూ ఉంది. ఈ లక్షణాలతో తెనుగు భాషకు ఒక కోమలత్వం వచ్చింది. శ్రావ్యత కోసం వచ్చే మార్పు కూడా ఇలాగే ఉపకరిస్తుంది: (అడగు> అణగు; పుడక> పుణక; పడతి> పణతి.). అలాగే తెలుగులో వచ్చే పాక్షిక వర్ణ సమీకరణం (నిండు+వెలు> నివ్వెలు; నెలు+మనము> నెమ్మనము) మఱి గసడదవాదేశం, ఉచ్చారణలో ఒక ప్రత్యేక సౌలభ్యాన్నిస్తాయి. ఇలాంటి లక్షణాలే తెనుగును సంగీతానికి ప్రత్యేకంగా తగిన కోమలమైన భాషగా చేసినై.

నాట్యసంగీతాలకు తెనుగుల ఉభయం

ప్రాచీనకాలం నుండి తెనుగుదేశంలో నాట్యసంగీతాలు గొప్ప పాత్రే వహించినై. నాట్యా నికి సంబంధించి రెండుపాయలు ఉండేవి. (1) నట్టువమేళాలు, (2) నాట్యమేళాలు. నట్టువ మేళాలు దేవదాసీ వ్యవస్థ ద్వారా దేవాలయాల్లో ఆరాధనానృత్యాలకు దారితీసినై. నాట్య మేళాలు రాజనర్తకీవ్యవస్థ ద్వారా రాజసభ నృత్యాలకు దారితీసినై. ఈ నాట్యమేళాలు క్రమంగా కూచిపూడి సంప్రదాయం ద్వారా కలాపాలకు, ఇతరాలు పురాణ కథలతో భాగవతమేళాలకు దారితీసినై.

శాతవాహనుల, ఇక్ష్వాకుల కాలాల్లో నాట్య సంగీతాలు రాజాస్థానాల్లోనే వర్ధిల్లినా చాళుక్య, చోళ రాజుల కాలాల్లో దేవాలయాలు వీటికి ప్రోదిచేసినై.

చెల్లవ్వ (క్రీ.శ. 848-892), చామకాంబ (క్రీ.శ. 945-970), ప్రోలమ, అక్కపాని (క్రీ.శ. 1250 ప్రాంతం), లకుమాదేవి (క్రీ. శ. 1386- 1402), మాచల్దేవి (క్రీ.శ. 1437 ప్రాంతం), రంజకం కుప్పాయి (క్రీ.శ. 1509- 1530) ముద్దుకుప్పాయి (క్రీ. శ. 1531 ప్రాంతం) శాసనాల్లో పేర్కొబడ్డ ప్రసిద్ధ నర్తకుల్లో కొందరు. ఎఱుకనట్టువ, నృసింహ మండలిక, నట్టువ సోమయ్య నట్టువ ప్రోల (క్రీ.శ. 1250 ప్రాంతం) అనేవారు శాసనాల్లో పేర్కొబడ్డ ప్రసిద్ధులైన నట్టువనార్లలో కొందరు. క్రీ.శ. 1560కి ముందు భరతం వీరరాఘవయ్య అనే నట్టువనార్ ఉన్నట్లు తెలుస్తోంది.

నాట్య సంగీతాల మీద తెనుగు వారు సంస్కృతంలో వ్రాసిన గ్రంథాల్లో నందికేశ్వరుని 'అభినయదర్పణం' ప్రాచీనతమమైంది. నందికేశ్వరుణ్ణి మతంగుడు పేర్కొన్నాడు. అందుచేత ఆ గ్రంథం క్ర.శ. 3శతాబ్దికి చెందిందని తలపబడుతోంది. ఈ గ్రంథానికి దొరికిన అయిదు ప్రతులూ తెనుగు లిపిలోనే ఉన్నాయి. నందికేశ్వర ప్రస్థానం భారతనాట్యానికి చెందిన 16 ప్రస్థానాల్లో ఒకటి. ఆంధ్రదేశంలో సాధారణంగా ఇదే అనుసరింపబడుతోంది. క్రీ.శ. 1213-1255 నాటి జాయసేనాపతి నృత్య రత్నావళి, గీత రత్నావళి అనే రెండు గ్రంథాలు వ్రాశాడు. గీత రత్నావళి లభ్యం కాలేదు. నృత్తరత్నావళి ప్రచురింపబడింది. సర్వజ్ఞసింగభూపాలుడు (క్రీ.శ. 1300 ప్రాంతం) శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరానికి సుప్రసిద్ధ వ్యాఖ్యానం సంస్కృతంలో రచించాడు. ఈ వ్యాఖ్యానానికి '(సంగీత) సుధాకర'మని పేరు. కుమారగిరి రెడ్డి (క్రీ.శ. 1386- 1402) 'వసంత రాజీయము' అనే గ్రంథానికి కర్త. దీనిని కాటయవేముడు పేర్కొన్నాడు. పెదకోమటి వేమారెడ్డి (క్రీ.శ. 1402- 1420) 'సాహిత్య చింతామణి' అనే గ్రంథాన్నే కాక 'సంగీత చింతామణి' అనే గ్రంథం కూడా వ్రాశాడు. ఈ 'సంగీత చింతామణి'కి ఉన్న రెండు ప్రతులూ తిరువనంతపురం పాలెస్ లైబ్రరీలో ఉన్నట్లు తెలుస్తోంది. కల్లినాథుని సంగీత రత్నాకరం మీది వ్యాఖ్య ప్రసిద్ధం. ఆయన ఇమ్మడి దేవరాయల (క్రీ.శ. 1440- 1465) ఆస్థాన విద్వాంసుడు. బండారువిఠ్ఠలుడు సంగీత రత్నాకరం మీద తెలుగులో వ్యాఖ్యానం వ్రాశాడు. (ఇది అముద్రితం). ఇతను గుజరాత్ నవాబు అబుల్ గియాజుద్దీన్ సుల్తాను నుండి మూడువేల తులాల బంగారాన్ని బహుమతిగా పొందినట్లు తెలుస్తోంది. ఈ విఠ్ఠలుని కుమారుడైన బండారులక్ష్మీనారాయణ 'సంగీత సూర్యోదయం' అనే గ్రంథానికికర్త. ఇతడు శ్రీకృష్ణ దేవరాయలఆస్థానంలో ఉండినవాడు. ఈ సంగీత సూర్యోదయానికి 'లక్ష్మణ భరతం' అని కూడా పేరు. చెఱుకూరి లక్ష్మీధరుడు (క్రీ.శ. 16 శతాబ్ది) నాట్య సంగీతాలను రెండింటినిగూర్చి చెప్పే 'భరత శాస్త్రం' అనే గ్రంథం వ్రాశాడు. అంతే కాదు. ఈయన గీత గోవిందం మీద 'శ్రుతిరంజని' అనే వ్యాఖ్యను వ్రాశాడు. అళియరామరాయులకాలంలోని కొండవీటి రామామాత్యుడు 'స్వర మేళకళానిధి' అనే ప్రసిద్ధ గ్రంథం వ్రాశాడు. మొట్టమొదటిగా మేళజన్యరాగాల వర్గీకరణ పద్ధతిని చెప్పినవాడితడే. కర్నాటక సంగీతానికి నేటి వీణను ప్రసాదించింది ఇతడే. ఈ కాలానికే చెందిన మరొక ప్రసిద్ధ సంగీత గ్రంథకర్త తూర్పు గోదావరి జిల్లాకుచెంది 'రాగవిబోధము' అనే గ్రంథాన్ని రచించిన సోమనాథుడు. ఇది 'స్వరమేళ కళానిధి'ని సమర్థిస్తుంది. దక్షిణ

భారత సంగీతంలో ఆరోహణ అవరోహణ క్రమాలతోడి 'మేళకర్తల' నిర్మితిని ప్రవేశపె ట్టింది ఈ గ్రంథం. ఈ గ్రంథాన్ని చూస్తే డెబ్బదిరెండు మేళకర్తలు స్ఫురణకువస్తాయని చెప్తారు. నేటి వీణావాదన పద్ధతిని ఇతడే ప్రవేశపెట్టినట్లు చెప్పబడుతోంది. రఘునాథ భూపాలుని 'సంగీత సుధ' చెప్పకుండానే స్ఫురించే గ్రంథం.

తెనుగు గ్రంథాల్లో దామరాజు సోమయ్య (క్రీ.శ. 1560 పూర్వం)గారి 'భరతం', పోలూరి గోవిందకవి (17 శతాబ్ది) 'రాగ తాళ చింతామణి,' 'తాళదశ ప్రాణ ప్రదీపిక' అనే గ్రంథాలూ, లింగమగుంట మాతృభూతకవి (16-17 శతాబ్దంలో) 'అభినయదర్పణం,' లేపాక్షి వేంకట నారాయణకవి (క్రీ.శ. 1900 ప్రాంతం), 'నాట్య ప్రదీపనము,' మరియు కుమర్లి నృసింహాకవి (19 శతా.) 'సంగీత సారసంగ్రహము' మరియు 'భరత శాస్త్ర సర్వస్వము' చిల్లకూరి దివాకరకవి (17 శ. తర్వాత) 'భరత సారసంగ్రహము' అనేవి కొన్ని ముఖ్య గ్రంథాలు. ' సంగ్రహ చూడామణి' రచించిన గోవిందాచార్యులు ఆంధ్రుడని తలపబడుతున్నాడు.

వేంకటమఖి మేళకర్తలు సమగ్రంగా లేనందువల్ల అతడు చెప్పిన మేళములు కొన్ని 'సంగీతసార సంగ్రహం'లోనూ 'సంగ్రహ చూడామణి'లోను జన్యరాగాలుగా కనబడుతాయి.

వాగ్గేయకారుల్లో అన్నమాచార్యులు, భద్రాచల రామదాసు అనబడే కంచెర్ల గోపన్న, క్షేత్రయ్య, త్యాగరాజు, పెద్దిదాసు, సారంగపాణి ప్రసిద్ధులే.

తెనుగు సాహిత్యంలోని ప్రాచీనకవుల్లో చాలమంది సంగీతం చక్కగా తెలిసినవారో లేదా సంగీత పరిచయం కలవారో అని చెప్పాలి. వసుచరిత్ర వ్రాసిన రామరాజభూష ణుడు 'సంగీత కళా రహస్యనిధి'. అతని గ్రంథంలో హిందోళం, వసంత, కోలాహల, నాట, సారంగ, కాంబోజ మొదలైన రాగాలకు చెందిన మత భేదాల మీద అతని నిర్ణయాలు విశ్లేషింపబడి ఉన్నాయి. 'ప్రాంచీనాంధ్ర మహా కవుల సంగీత ప్రతిపత్తి' అనే పేరుతో డాక్టర్ బూదరాజు వెంకటశారద అనేవారు పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి ప్రాచీనాంధ్ర కవుల సంగీత జ్ఞానాన్ని ప్రదర్శించారు. గ్రంథకర్త్రి సంగీత శిక్షణ కలవారు. గ్రంథం ప్రచురింపబడింది.

II

శ్రీ వేంకటేశ్వరుడు

ఈనాడు తిరుమల తిరుపతిలోని వేంకటేశ్వరుడు భారతదేశం నాల్గు మూలలందే కాకుండా దాని సరిహద్దులకు అవల కూడా ప్రసిద్ధుడై పూజింపబడుతున్నాడు. ఆ దేవుణ్ణి వేర్వేరు జనులు వేర్వేరు విధాలుగా భావించారు, భావిస్తున్నారు. కొందరాయన్ని శివుడని, మఱికొందరు శక్తి అని, ఇంకా కొందరు భైరవుడని, వేరొక కొందరు జినుడని, ఇంకొక కొందరు స్కందుడని భావించి ధ్యానిస్తారు. (ఈ అంశాన్ని గురించి అన్నమాచార్యు లొక అధ్యాత్మ సంకీర్తనలో గానం చేశారు). పదకొండో శతాబ్దిలో శ్రీ రామానుజులు ఈ దేవుణ్ణి విష్ణువుగా ప్రకటించారు. ఆయన తనకు శ్రీమద్రామాయణాన్ని బోధించిన తిరుమలనంబిగారిని, మరి ఇద్దరు శిష్యులను, 24గురు ఏకాంగులను ఆలయ నిర్వహణకు ఉంచినట్లు చెప్పబడుతోంది.

తిరుమల తిరుపతి వైఖానసాగమపద్ధతిగా పూజ జరిగే ఆలయాలకు కేంద్రంలాంటిది. వైఖానసాగమాన్ని పాటించే ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు ఆలయాలకిది ఒజ్జబంతి.

14వ శతాబ్దిలో వేదాంత దేశికులు, శిష్యులతో సహా మణవలమహాముని తిరుమల దర్శించి స్వామిని పూజించారు. అహోబిల మఠస్థాపకుడైన శఠకోపయతి, అన్నమాచార్యులు ఈ ఆలయాన్ని ప్రసిద్ధికి తెచ్చారు. 16వ శతాబ్దిలో ఈ ఆలయానికి శ్రీకృష్ణ దేవరాయల ప్రాపు లభించింది. ఆయన క్రీ.శ. 1512- 1523 మధ్య కాలంలో ఏడుసార్లు తిరుమల దర్శించి స్వామిని సేవించుకొన్నారు. మొదటిసారి దర్శించిన ప్పుడు స్వామికి నవరత్న కిరీటం, 25 వెండిపళ్లేలు, పాలు త్రాగడానికి బంగారు పాత్ర కానుకలుగా సమర్పించుకున్నారు. రెండోసారి దర్శించినప్పుడు శ్రీదేవికి భూదేవికి చాల నగలు సమర్పింపబడినై. మూడోసారి యాత్రలో రాయలు స్వామికి అయిదు గ్రామాలు ఇచ్చారు. నాల్గోసారి యాత్రలో స్వామికి 25వేల వరహాలతో కనకాభిషేకం చేయించడం తాళ్లపాక గ్రామాన్ని దానం చెయ్యడం జరిగింది. రాయల చిన్నరాణి అయిన చిన్నాదేవి ఒక గ్రామాన్ని ఒక హారాన్ని ఇచ్చింది. రాజుగారు నవరత్న ప్రభావతి అనే మకరతోరణాన్ని కూడా ఇచ్చారు. ఐదోసారి యాత్రలో 'ఆనందనిలయ' విమానానికి బంగారుతొడుగు చేయించటానికి 25వేల వరహాలు పులికాపునకుగాను వెయ్యివరహాలు, ఉదయ నైవేద్యానికి 5నూర్ల వరహాలు ఇయ్యటమే కాక ఒక కంఠహారము పతకము ఇయ్యబడినై. ఆరోసారి కొన్ని భూములు దానము చేయబడినై. ఏడోసారి నవరత్నాలు పొదిగిన పీతాంబరం, నవరత్నాలుగల రెండు వింజామరలు, ఒక పతకం, 10వేల వరహాల ధనం కానుకలుగా సమర్పింపబడినై. తర్వాత కాలంలో అచ్యుతరాయలు, సదాశివరాయలు కూడా స్వామిని భక్తితో సేవించుకున్నవారే. 16 శతాబ్ది నుండి ఈ ఆలయం యశస్సు భారతదేశం అంతా వ్యాపించింది. ఈ ఆలయానికి వచ్చే సాలుసరి వరుమానం విషయంలో ఇది ప్రపంచంలోని గరిష్ఠాదాయంగల ఆలయాల్లో రెండోస్థానానికి వస్తుందని చెప్పబడుతోంది.


తాళ్లపాక కవులు

తాళ్లపాక ఆంధ్రప్రదేశ్ కడపజిల్లా రాజంపేట తాలూకాలోని ఒక గ్రామం. పూర్వం

ఆ ప్రాంతాన్ని 'పొత్తపినాడు' అనేవారు. తాళ్లపాకలో నందవరీక శాఖకు చెందిన స్మార్తనియోగి బ్రాహ్మణకుటుంబం ఒకటి ఉండేది. (నందవరీకులు తమకులదైవంగా- కర్నూలు జిల్లాలో బనగాని పల్లెపొణ్యాం అనే ఊళ్ల మధ్య ఉండే నందవరంలోని చౌడేశ్వరి (చాముండేశ్వరి)ని సేవించటం వల్ల వారికాపేరు వచ్చింది. నందవరీకులు ఋగ్వేదులు. ఆశ్వలాయనసూత్రులు). ఆ కుటుంబంలో నారాయణసూరికి నారయణుడు, విఠలుడు, నారాయణుడు అనేవారు తండ్రి, తాత, ముత్తాతలు. నారాయణసూరి లక్కమాంబ అనే ఆమెను వివాహం చేసికొన్నాడు. అన్నమయ్య ఈ దంపతులకు కుమారుడుగా జన్మించి శ్రీ వేంకటేశ్వరునికి గొప్ప భక్తుడై తెనుగులో గొప్ప సంకీర్తనాచార్యుడైనాడు. ఈయనకు తిరుమలమ్మ, అక్కలాంబ అని ఇద్దరు భార్యలు. ఈయనకు తిరుమలమ్మయందు నరసయ్య అనే కుమారుడు కలిగాడు. ఈ నరసయ్య, కవికర్ణ రసాయనం అనేకావ్యం వ్రాసిన సంకుసాల నృసింహకవి అనే ఆయన ఒక్కరే అనే అభిప్రాయం ఒకటి ఉంది. అక్కలాంబకు పెదతిరుమలాచార్యుడు అనే కొడుకు, నరసమ్మ తిరుమలమ్మ అనే ఇద్దరు కూతుళ్లు కలిగారు. ఈ పెదతిరుమలాచార్యునికి ఐదుమంది కొడుకులు. వాళ్లు (1) చిన తిరుమలాచార్యుడు (2) అన్నయ (3) పెదతిరువేంగళనాథుడు (4) చిన తిరువేంగళనాథుడు 5) కోనేటి తిరువేంగళనాథుడు అనేవారు. చిన తిరుమలాచార్యుడు పెదమంగమ్మ అనే ఆమెను వివాహం చేసుకొన్నాడు. ఆమెయందు అతనికి తిరువెంగళప్ప అనేకొడుకు కలిగినాడు. తాళ్ళపాకవారి వంశ వృక్షాన్ని ఇలా చూపవచ్చు:

తాళ్లపాక కవుల వంశవృక్షము

అన్నమాచార్యులు (క్రీ.శ. 1424-1503)



వీరిలో ఒక్కొక్కరిని గురించి రేఖా మాత్రంగా క్రింద చెప్పబడుతోంది.

అన్నమాచార్యులు క్రీ.శ. 1424-1503 మధ్య కాలంలో విలసిల్లినారు. (క్రోధి సంవత్సర వైశాఖమాసంలో విశాఖా నక్షత్రంనాడు మొదలుకొని దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశివరకు). తమిళ భక్తుడు నమ్మాళ్వారుతో వీరికిచాలా పోలికలున్నాయి. ఇద్దరూ వైశాఖ మాసంలో విశాఖానక్షత్రంనాడు పుట్టినవారే. నమ్మాళ్వార్ తిరువాయ్ మొళి అనే దివ్య ప్రబంధాన్ని కూర్చటం తన పదునారో సంవత్సరంలో మొదలుపెట్టగా అన్నమయ్యగారు కూడా తన పదునారో ఏట వేంకటేశ్వరుని సాక్షాత్కారాన్నిపొంది తన సంకీర్తన రచన ప్రారంభించాడు. ఇద్దరూ కూడా శ్రీ వెంకటేశ్వరునిగూర్చి, ఇతర వైష్ణవాలయాల్లోని దైవాలనుగూర్చి గానం చేశారు. వైష్ణవ భక్తులకు నమ్మాళ్వార్ కౌస్తుభమణి అంశతో పుట్టారని విశ్వాసం. అలాగే అన్నమాచార్యులు కూడా విష్ణువు ఖడ్గమైన 'నందకం' అంశతో పుట్టారనే విశ్వాసం ఉంది.

పెరియాళ్వార్ శ్రీ రంగనాథునికి (గోదాదేవినిచ్చి) మామగారైనట్లే, అన్నమాచార్యులు కూడా తిరుమల వేంకటేశ్వరునికి 'కల్యాణోత్సవం' ఏర్పాటు ప్రారంభం చేసి తానూ స్వామికి మామగారైనారు. స్వామివారికి శుక్రవారాభిషేకం చేసే పద్ధతిని ప్రారంభించింది కూడా అన్నమయ్యగారే.

అన్నమాచార్యులవారు రోజుకొకటికి తక్కువ కాకుండా 32,000 (ముప్పై రెండువేల) సంకీర్తనలు రచించినట్లు చెప్పబడుతున్నది. వారే వేంకటేశ్వరుని ఆలయ ప్రాంగణంలో 'సంకీర్తన భండారా'న్ని నెలకొల్పినట్లు కూడా తెలుస్తోంది. ఈ సంకీర్తనలను అన్నమాచార్యుల కుమారుడైన పెదతిరుమలాచార్యులు రాగిరేకుల మీద చెక్కించడం ప్రారంభించారు. అన్నమాచార్యులు అహోబిలంలోని ఆదివన్ శఠకోపయతి శిష్యులైనందున కొన్ని సంకీర్తనల రాగిరేకులు అచటికి పోయినట్లు చెప్పబడుతోంది. కొన్ని తంజావూరు చేరినట్లు తలపబడుతోంది. ఏమైనా సంకీర్తనలు అన్నీ నేడు లభ్యంగా లేవు. పెదతిరుమలాచార్యులు అతని కుమారుడైన చిన తిరుమలాచార్యులు కూడా సంకీర్తన కర్తలే. నేడు తాళ్లపాకవారి సంకీర్తనల్లో 14,523 మాత్రం లభ్యం అవుతున్నాయి.

సంకీర్తనలు కాక అన్నమాచార్యులు సంస్కృతంలో వేంకటాచలమాహాత్మ్యం, తెలుగు ద్విపదలో రామాయణం, మరి పన్నెండు ఇతర శతకాలు రచించారు. వీటిలో వేంకటాచల మహాత్మ్యం, వేంకటేశ్వర శతకం దొరుకుతున్నాయి. మిగిలినవి లభ్యంగా లేవు. ఈయన సంస్కృతంలో 'సంకీర్తన లక్షణం' రచించినట్లు చెప్పబడుతోంది కాని లభ్యం కాలేదు.

అన్నమాచార్యులు పద కవితా పితామహుడని, సంకీర్తనాచార్యుడని, హరికీర్తనాచార్యుడని పిలువబడుతున్నాడు. కన్నడభాషలో పురందరదాసులవారికి, ప్రాకృత భాషలో వేంకటమఖికి దారి చూపిన సంకీర్తన వాఙ్మయానికి అన్నమాచార్యులు వ్యవస్థాపకుడైనాడు. అన్నమాచార్యులవారు పండు ముసలిగా ఉన్న కాలంలో పురందరదాసులవారు యువ సమకాలీనుడుగా వారిని తిరుపతిలో దర్శించారు. అంతే కాదు. అన్నమయ్యగారి రచనలను తమ కన్నడ రచనల్లో అనుకరించారు కూడా. వారి మాళవి రాగంలోని 'శరణు శరణు

సురేంద్రవందిత శరణు శ్రీపతి సేవిత' అనే రచన అన్నమయ్యగారి మాళవి రాగంలోని రచన 'శరణు శరణు సురేంద్ర సన్నుత శరణు శ్రీపతి వల్లభా' అనే దాన్ని అనుకరించింది.

పొత్తపి నాటిలోని టంగుటూరులో దండనాథుడుగా ఉంటూ అటు తర్వాతి కాలంలో క్రీ. శ. 1487- 1490 మధ్య కాలంలో మూడేండ్లపాటు విజయనగర రాజుగా ఉండిన సాళువ నరసింగరాయల ప్రాపు అన్నమాచార్యులకు ఉండేది. ఈ నరసింగరాయలు సంస్కృతంలో 'రామాభ్యుదయం' అనే కావ్యం వ్రాసినాడు. సంస్కృతంలో 'సాళ్వాభ్యుదయ'మనే కావ్యం ఇతని జీవితకథను చెప్తుంది. ఈ నరసింగరాయడు అన్నమాచార్యులను చాలా గౌరవించాడు. అయినా అన్నమయ్య అతనిమీద పద రచన చెయ్యడానికి నిరాకరించి అతనితో వేరుపడితే రాజు సంకెళ్ళు వేయించాడు. కాని అన్నమయ్య వేంకటేశ్వరుని మీద పదం చెప్పి ప్రార్థించి ఆ సంకెళ్ళు ఊడిపడేటట్లు చేశాడు. రాజు తన మూర్ఖత్వానికి పశ్చాత్తాపపడి తన తప్పు దిద్దుకొన్నాడు. ఈ నరసింగరాయడు గొప్ప వేంకటేశ్వర భక్తుడు. ఇతడు చాలాధనం వెచ్చించి స్వామివారి సన్నిధికి సోపానాలు, అచట మండపాలు, ప్రాకారాలు కట్టించడమే కాక స్వామివారికి ఎన్నో ఉత్సవాలు, నైవేద్యాలు, ఆభరణాలు నెలకొల్పాడు. వీటికి సంబంధించి 14శాసనాలున్నాయి. ఈయన తిరుమలలోని కందాళ రామానుజజియ్యంగారి శిష్యుడైనవాడు. పిల్లలమర్రి పినవీరన తెనుగు జైమినీ భారతకావ్యం ఇతనికి అంకితం చేయబడింది. అందులో నరసింగరాయడు 'శ్రీవేంకటాద్రి నాథ దయావర్ధిత రాజ్య' డని వర్ణింపబడినాడు.

'సంకీర్తన లక్షణ'మనే ప్రస్తుతపు తెనుగు గ్రంథానికి ఆకరంగా చెప్పబడ్డ సంస్కృత గ్రంథాన్ని వ్రాసినవారు అన్నమాచార్యులే కనుకను, ఆయన్ని 'పద కవితా పితామహుడ' ని తెనుగు సంకీర్తన లక్షణకర్త స్తుతించడం వల్లను, తాళ్లపాక వారి సంకీర్తనల్లో రాశిలోను గుణంలోను అన్నమాచార్యుల సంకీర్తనలే ప్రధానాలుగా ఉండటం చేతను కర్ణాటక సంగీతానికి ఆయన చేసిన దోహదాన్ని సంగ్రహంగానైనా ఎన్నక తీరదు.

1. అన్నమాచార్యులకు పూర్వం 13 శతాబ్దిలో పాతకమూరు భాగవతులూ, కృష్ణమాచార్యులూ వర్ధిల్లి భాగవత సంప్రదాయాన్ని నడిపినా అన్నమయ్యకు పూర్వపు సంకీర్తనలో కీర్తనలో తెనుగులో లభ్యం కాలేదు. కృష్ణమాచార్యుల సింహగిరి నరహరి వచనాలు- వచనాలే కాని సంకీర్తనల్లాగ పాడదగిన రచనలుకావు. అందుచేత పాడే సంకీర్తన సాహిత్యాన్ని సృష్టించిన తొలి కవి అన్నమయ్య అనుకోవటంలో తప్పులేదు. ఈ దృష్టిచేత ఆయన 'పితామహ' బిరుదం సార్థకం. పితామహుడంటే (సృష్టికర్త అయిన) బ్రహ్మ అని అభిప్రాయం. గాన యోగ్యమైన సంకీర్తన సాహిత్యానికి తెనుగులో మూలపురుషుడన్నమాట!

2. తెనుగు సంకీర్తన లక్షణ గ్రంథాన్నిబట్టి అన్నమయ్య భరతాచార్యుడు చెప్పిన 'పద నిర్యుక్త'మనే దేవస్తుత్యాత్మక రచనలను వాటిగానాన్ని పునరుద్ధరించాడని చెప్పాలి. 'పదం' అన్నపుడు 'పద నిర్యుక్తా'నికి సంగ్రహరూపం అనిగ్రహించాలి. అదే తాళ్లపాక వారి పదకవిత. చినతిరుమలాచార్యులు తన తెనుగు 'సంకీర్తన లక్షణాని'కి 'పదచ్ఛందస్'మని నామాంతరం సూచించటం ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నది. ఇందుచేతనే అన్నమయ్య 'పదకవితా పితామహుడు' అయినాడు తెనుగులో.

3. కర్ణాటక సంగీతానికి పురందరదాసుల వారిని 'పితామహుడు'గా ఎన్నుతుంటారు. వారు అన్నమాచార్యుల సంకీర్తనను అనుకరించటం వెనుక చూపబడ్డది. అన్నమాచార్యుల సంకీర్తనల్లో విశేషం అవి పల్లవి, (కొన్నిచోట్ల) అనుపల్లవి, వృత్తాలుగా విభజింపబడి ఉండటం. (పల్లవి అనేది విడిగా ఉండటం సంగీత సమయసారాదుల ప్రస్థాన ఫలమనీ, పల్లవాన్ని తొలి రెండు పంక్తుల చివరి మూడు పదాలకు లాగిన సంగీత రత్నాకర ప్రస్థానం అణగిపోయిందనీ నా విశ్వాసం). అన్నమాచార్యుల పదాల్లో అన్నింటిలోనూ పల్లవి ఉన్నది. ఈ యేర్పాటు వారుచేసిందవే భావించవచ్చు. అనుపల్లవి కొన్నింటిలో లేకపోవచ్చు. దానికి ఆయన ఐచ్ఛికతనే భావించినట్లు ఊహించవచ్చు. పదంలో నాలుగేసి పాదాల 'వృత్తా'లను వారు కూర్చారు. వాటిని 'వృత్త బంధాల'నవచ్చు. అవే నేడు 'చరణాలు'గా పిలువబడుతున్నాయి. పదం (ఉద్గ్రాహం, ధ్రువ, అభోగాలనే మూడు ధాతువులు కల) త్రిధాతుకమైన కూర్పనే భావంతో కాబోలు చాలా పదాల్లో మూడు చరణాలు (వృత్త బంధాలు) కూర్చారు. ఇంతకెక్కువ ఉన్నవీ- పది చరణాలున్నవి కూడా-ఉన్నాయి.

4. అన్నమయ్యకు పూర్వం, పల్లవానికి గణవర్ణ నియమాలు లేవనే కొందరు చెప్పారు. ఇది సంగీత రత్నాకర ప్రస్థానికి భిన్న ప్రస్థానం. ఆ పల్లవిని గ్రహించి అన్నమాచార్యులు దానికి నియతపరిమాణాన్ని ప్రసాదించి 'పద సమానమాన పాదయుగ్మము'గా నిలిపినాడని తలంపవచ్చు. దీనితో పల్లవికి పెద్ద పీట దొరికింది.

5. 'పద సమానమాన పాదయుగ్మం'తో ఏర్పడ్డ పల్లవి పద రచనలో ఒక వస్త్వైక్యాన్ని, సమగ్రతను కలిగించింది. పల్లవిలోనిది ప్రధానమైన భావం. అదే వృత్త బంధాలనబడ్డ చరణాల్లో విస్తరింపబడుతుంది. పల్లవిలోని ప్రధాన భావానికి భిన్నమైన మరొక భావాన్ని గ్రహించటం ఆ పదంలో ఉండదు. పదానికి పల్లవి ప్రాణ సమానం అనిచెప్పవచ్చు.

6. చివరి వృత్త బంధం (చరణం)లో అన్నమయ్యగారు తన పేరుతోటి 'ముద్ర' కూర్చటం చెయ్యలేదు. ఇష్టమైనచోట్ల వేంకటేశ్వర స్మరణతోనే తృప్తి పడ్డారు.

7. ఇంక భాషా విషయంగా అన్నమాచార్యుల రచన అనితర సాధ్యం అనిపిస్తుంది. తెనుగు ఆయన చేతిలో మైనపు ముద్దలాగ మెలిగింది. పద్య గ్రంథాలు వ్రాసిన ఇతర కవులెవరైనా ఇలాగ వ్రాయగలరా అనిపిస్తుంది ఆ రచన. వ్యావహారికం వ్రాసినా సంకీర్తనలకు సాహిత్య గౌరవాన్ని నిలిపినవాడు అన్నమయ్య.

ఇలాగ, భరతుని పద నిర్యుక్తాలనే దేవస్తుత్యాత్మక రచనల్ని పద సంప్రదాయంగా పునరుద్ధరించి, ఆ పద రచనను సంగీత రత్నాకర ప్రస్థాన పద్ధతిగా త్రిధాతుకాలనే ప్రధానంగా అంగీకరిస్తూ, సంగీత సమయ సారాదులు గణ వర్ణ నియమం లేకుండా పాదానికివెలుపల చెప్పిన పల్లవాన్ని గ్రహించి దానికి పట్టం కడుతూ పదరచనకు ఒక వస్త్వైక్యాన్ని సమగ్రతను చేకూర్చిన ఘనత అన్నమయ్యది. ప్రబంధం త్రిధాతుక చతుర్ధాతుకాలనే భిన్నమతాలను

సమన్వయపరచటమే కాదు, పదంలో పల్లవికి పట్టం కట్టడంతో ప్రబంధ రచనలో ధాతు మాతువులు రెండింటికీ ఒక సమగ్రత, సౌందర్యం నెలకొని పదం సజీవ రచన అయిందని చెప్పవచ్చు. మహా భక్తుడైన ఆయన రచనల్లో వర్ణ స్త్రీ పురుష ధనికాది వివక్షలకు అతీతమైన ఉదారభావాలు కొల్లలు. సంగీత ప్రపంచంలోను సాహిత్య ప్రపంచంలోను ఆయన ఒక సమన్వయ వాది అనవచ్చు. అన్నమాచార్యులు కర్ణాటక సంగీతానికీ తెనుగు సాహిత్యానికి అనుగ్రహించిన అంశాలు ఇవి అనిస్మరించవచ్చు.

నృసింహకవి

అన్నమాచార్యులకు తిరుమలమ్మ అనే పేరుగల్గిన భార్యయందు నరసింగన్న అనే కొడుకు కలిగి ఉండినాడు. తాళ్లపాక చిన తిరువేంగళనాథుడు తన 'అష్టమహిషీ కల్యాణం'లోను, క్రీ.శ. 1546లో కొండవీడు ప్రాంతంలోని చెందులూరు మల్లవరంగ్రామాలను వేంకటేశ్వరునికి దానం చేసిన శాసనంలోను (అతని ఆబ్దికదినం మాఘశుద్ధ చతుర్థినాడు కొన్నిపూజలకు) ఇతన్ని పేర్కొన్నాడు. ప్రసిద్ధుడైన తెనాలిరామకృష్ణ కవి నరసింగన్నను అతని సోదరులైన చిన్నన్న (చిన్న తిరువేంగళనాథుడు), పెద తిరుమలయ్యలతోకూడా స్తుతించి ఉన్నాడు. ఈ నరసింగన్నను కవి కర్ణ రసాయనకర్త అయిన సంకుసాల నృసింహకవిగా (నిష్కర్షగా కాకపోయినా) గుర్తించే వారున్నారు.

ఇక్కడ ఒక అసాధారణమైన అంశాన్నిచెప్పాలి. తన రాజ్య పరిపాలనా కాలంలో ఏడు సార్లు తిరుమలకు తీర్థయాత్ర చేసిన శ్రీకృష్ణ దేవరాయలు (క్రీ.శ. 1509- 1530) ఈ తాళ్లపాక కవికుటుంబం వారికి తన ప్రాపు చూపినట్లు కానరాదు. తాళ్లపాక గ్రామాన్ని వ్యాస రాయలకు అగ్రహారంగా దానం చేయటం అనేది మరొక ఆశ్చర్యకరమైన అంశం. తాళ్లపాక వ్యాసరాయలకు దానం కావడంతో నరసింగన్న అహోబలానికి సమీపంగా ఉండే కడపజిల్లాలో పులివెందల తాలూకాలోని సుంకేసుల గ్రామానికితరలిపోయినట్లు కొందరి ఊహ. ఛందోగ్రంథాలు ఇతన్ని 'సంకసాల నరసింగన్న'గా పేర్కొంటాయి. కవికర్ణ రసాయనం ఇతన్నిభట్టపరాశరుల శిష్యుడుగా, అహోబల మఠానికిచెందిన ఆదివన్ శఠకోప యతినెరిగిన వానినిగచెప్తుంది. ఈ గ్రంథం విశిష్టాద్వైతానికి సుముఖంగాను అద్వైతానికి వ్యతిరేకంగాను ఉంటూ రాజాశ్రయాన్ని ఈసడిస్తుంది. తాళ్లపాక వారికుటుంబానికి తన సౌమనస్యాన్ని ప్రదర్శించినవాడు అటు తర్వాతి అచ్యుతరాయలు!

తాళ్లపాక పదసాహిత్యం ప్రథమ సంపుటం పీఠికలో శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు సూచించినట్లు ఆ సంపుటంలోని అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనల్లో 129 సంకీర్తనలో అన్నమాచార్యులకు అతన్ని నిర్దయగా వదలిపోయి తిరుగుతున్న కొడుకొకడుండినట్లు ఒక వ్యంగ్యమైన సూచన ఉంది. ఆ పంక్తులివి:

శ్రీరాగం

'బయలు పందిరి వెట్టి పరగఁజిత్తముగలిగె

దయమాలి తిరుగ నాత్మజుఁడొకడు గలిగె' -(పల్లవి)

(అధ్యాత్మ సంకీర్తనములు - 1సంపుటం, పుట 88/89- 1980 సంపాదిత ప్రతి)

ప్రధానాంశం ఈ నరసింగన్న, కవికర్ణరసాయన కర్త ఒక్కరేనా అన్నది. శ్రీ రామను బ్రశర్మగారు డాక్టర్ జి. చలపతిగారి 'కవి కర్ణ రసాయన కావ్యానుశీలనము' అనే సిద్ధాంత వ్యాసమాధారంగా సుంకసాల తిరుమలకవి అనే అతడు తన 'భాగవత వైభవము' అనే గ్రంథంలో తాను నరసింహానికి మనుమడనని రఘునాథుని కొడుకునని చెప్పినట్లు చూపి అష్టమహిషీ కల్యాణాన్ని అనుసరించి నరసింగన్నకు కొడుకు ఒక్కడు కాక నారాయణ, అప్పలార్యుడు, అన్నమార్యుడు అనే వారు- ముగ్గురు ఉండినట్లు తెలుస్తోందనీ తిరుమల కవి చెప్పిన రఘునాథునికంటె వీరు భిన్నులని వ్రాసినారు. దీన్నిబట్టి అన్నమాచార్యుల కొడుకైన నరసింగన్న, కవికర్ణ రసాయనకర్త అయిన నృసింహకవి వేర్వేరు వ్యక్తులని తోచు తుంది. ఇప్పటికి ఈ విషయం ఈ స్థితిలోనే నిలిచి ఉంది.

పెదతిరుమలాచార్యులు

పెదతిరుమలాచార్యులు సుమారు క్రీ.శ. 1473- 1553 మధ్య కాలంలో వర్ధిల్లి నాడని చెప్పవచ్చు. ఇతని తల్లి అన్నమాచార్యుల మరొక భార్య అయిన అక్కలమ్మ. ఇతనికి తిరుమలమ్మ నరసమ్మ అనే ఇద్దరు చెల్లెండ్రు ఉండినారు. ఇతను గొప్ప విద్వాం సుడు. ఇతనికి *'వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య, శ్రీ రామానుజ సిద్ధాంత స్థాపనాచార్య, వేదాంతాచార్య, కవితార్కిక కేసరి, శరణాగత వజ్రపంజర'* అనే బిరుదులు ఉండినై. తన తండ్రి ఆజ్ఞ ప్రకారం ఇతడు కూడా వేంకటేశ్వరుల మీద రోజుకొక సంకీర్తన చొప్పున కూర్చినాడు. అంతే కాకుండా వైరాగ్య వచనగీతాలు, శృంగార దండకము, చక్రవాళమం జరి, శృంగార వృత్తశతకము, ఉదాహరణ కావ్యాలు, నీతి సీస శతకము, సుదర్శన రగడ, రేఫఱకారాలు, ఆంధ్రవేదాంతము (భగవద్గీత), ద్విపద హరివంశము (ఇది అలభ్యం) అనేవి రచించాడు.

ఈయన ఎంత గొప్ప భక్తుడంటే స్వామివారు తాను ఆయన కుటుంబంవారికి మూడు తరాలవారికి దర్శనమిస్తానని, ఏడు తరాల వారికి మోక్షమిస్తానని వరమిచ్చా డని చెప్పబడుతోంది. శ్రీ వేంకటేశ్వరస్వామికి ఈయన కావనూరు, మారువాకర్రై, కువ్వం, కీలాంగుగ్రమ్, మన్ననముద్రం, రాయలపాడు, సోమయాజులపల్లి, కొట్టంవారిపల్లి, ఎర్రగుంటపల్లి, వల్లిపురం, గండ తిమ్మాపురం అనే గ్రామాలు సమర్పించాడు. అచ్యుత రాయలు తనకిచ్చిన వూండి, సంగంకోట గ్రామాలనూ స్వామికిచ్చాడు. అచ్యుతరాయల జన్మదినంనాడు ఆయనకై స్వామి సన్నిధిని స్వంత ఖర్చులతో పూజాదులకు ఏర్పాటు చేసినాడు. అచ్యుతరాయల రాజ్యపాలన కాలంలో విజయనగరంలోని విఠ్ఠలేశ్వరస్వామికి కూడా ఈయన కొన్ని భూములు సమర్పించాడు. ఎన్నో జీర్ణోద్ధరణలు చేయించాడు. సంకీర్తనలను రాగిరేకుల మీద వ్రాయించాడు. ఆళ్వార్ తీర్థంలో లక్ష్మీనారాయణస్వామిని ప్రతిష్ఠ చేయించాడు! కొన్ని రాగిరేకుల మీద సంకీర్తనలు చెక్కిన వ్రాయసగానిపేరు అన్నమరాజు తిమ్మయ్య అని ఉంది. సంకీర్తన భండారం క్రీ.శ. 1540 నుండి వైష్ణవ పరిచారకులతో, పాటగాండ్రతో సుప్రతిష్ఠితంగా నడిచింది.

చిన తిరుమలాచార్యులు

పెద తిరుమలాచార్యుల పెద్ద కొడుకైన చిన తిరుమలాచార్యులకు అన్నమాచార్యుల చేతనే బ్రహ్మోపదేశం పొందే అదృష్టం కలిగింది. ఈయన క్రీ.శ. 1493 - 1553 నడుమ వర్ధిల్లినాడని చెప్పవచ్చు. ఈయవ గొప్ప విద్వాంసుడు, 'అష్ట భాషా కవి

చక్రవర్తి' అని బిరుదు వహించినవాడు. ఈయన కూడా చాలా సంకీర్తనలు రచించాడు. అష్టభాషాదండకం కూర్చాడు. తెనుగులో 'సంకీర్తన లక్షణము' అనే గ్రంథం వ్రాశాడు.

ఈయన తిరుపతిలోని గోవిందరాజస్వామి కల్యాణోత్సవానికి తనకు 'వేడియం' గ్రామంలో వచ్చే ఆదాయంలో సగం దానం చేశాడు. చిత్రమాసంలో చిత్రా నక్షత్రంనాడు, వైశాఖ మాసంలో మృగశిర్షా నక్షత్రంనాడు కొన్ని కైంకర్యాలకు గాను వెదుమప్పాక్కమ్ గ్రామాన్ని దానం చేశాడు.

శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరాలయాన్ని జీర్ణోద్ధారం చేయించి క్రొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠ చేయించింది చిన తిరుమలాచార్యులే. (తి.తి.దే. శాసన సంపుటం IV - 144 నం. శాసనం. 22.3.1540 నాటిది) ఇతను తన తాతగారైన అన్నమాచార్యుల విగ్రహాన్ని భాష్యకారదేశికుల విగ్రహాలతోపాటు ప్రతిష్ఠ చేశాడు. ఆలయ ప్రథమ గోపురానికి ఇరువైపుల అన్నమాచార్య, పెద తిరుమలాచార్యుల విగ్రహాలు చెక్కించాడు. మనం లోనికి ప్రవేశించగానే కుడివైపున తనకుడిచేత్తో తిరుమలను చూపుతున్న తన (చిన తిరుమలాచార్యుల) విగ్రహమే ఉంది. మొదటిద్వారం దాటగానే కుడివైపున ఉండే తొలిస్తంభం మీద అన్నమాచార్యులు తన ఎడమ చేత్తో వెంకటేశ్వరులను చూపుతున్న విగ్రహం ఉంది. అదే వరుసలో మూడో స్తంభం మీద ఆ దేవాలయంలోని వేంకటేశ్వరుని ఎడమచేత్తో చూపుతున్న పెద తిరుమలాచార్యుల విగ్రహం ఉంది.

తాళ్లపాక కుటుంబం వారి దేవతార్చన విగ్రహాలు, తాళాలు భజన చిరుతలు వగైరాలు శ్రీనివాస మంగాపురంలోని ఈదేవాలయంలో నేటికీ భద్రపరుపబడి ఉన్నాయి.

పెద తిరువేంగళనాథుడు

ఇతడు 'సాత్త్విక శుభమూర్తి' అనీ 'సంగీత నృత్యవిద్యాధికుడ'ని స్తుతింపబడినవాడు. ఇతని మేనత్తకొడుకు రేవనూరి వెంకటార్యుడు పెద తిరువేంగళనాథుడు పాడితే స్వామి నాట్యం చేసేవాడని చెప్పాడు. ఈ పెద తిరువేంగళనాథుడు క్రీ.శ. 1546 పూర్వమే తనువు చాలించినట్లు కనబడుతుంది.

చిన తిరువేంగళనాథుడు

ఇతడు అష్టమహిషీ కల్యాణము, పరమయోగి విలాసం, ఉషాపరిణయం, అన్నమాచార్య చరిత్ర అనే గ్రంథాలు వ్రాసినవాడు. ద్విపదలో దిట్ట. రోజుకు వెయ్యి ద్విపదలు కూర్చ గలిగినవాడు. ఇతడు సంవత్సరానికి 620 వరహాల వరుమానంతో కొండవీటి ప్రాంతాన తనకుండిన చెందలూరు, మల్లవరం అనే రెండు గ్రామాలను దానం చేసి అన్నమయ్య, పెద తిరుమలాచార్యుల జన్మదినాలనాడున్ను, తన పెద తండ్రి అయిన నరసింగన్న, పెద్దన్న అయిన తిరువెంగళప్ప, తల్లి అయిన తిరుమలమ్మ అనే వారి మృతాహస్సుల నాళ్లలోను ధర్మకైంకర్యాలు జరిగేటట్లు ఏర్పాట్లు చేశాడు. ఈ దానం క్రీ.శ. 1546లో జరిగింది. శాసనం వేయబడింది.

సాలెకులంవారు పదివేల వరహాలు కానుకపెట్టి ఇతడు ఇతని వంశంవారు తమకు కులగురువులుగా ఉండేటట్లు ప్రార్థించి ఎన్నుకొన్నారు. ఈ విషయానికి ఒక శాసనం వేయబడింది.

కోనేటి తిరువేంగళనాథుడు

ఇతడు చాల వైభవంగా జీవితం గడిపినట్లు కనబడుతుంది. ఇతనికి కాయసిద్ధి ఉండిం దని లంబికాయోగం తెలుసునని చెప్తారు. ఇతడు విజయనగర ప్రభువైన సదాశివరాయుల వల్ల క్రీ.శ. 1544, 1545ల్లో అద్దంకి దగ్గర ఉండే బొల్లపల్లి ఓలపల్లి అనే అగ్రహారాలను పొందినట్లు తెలుస్తుంది. క్రీ.శ. 1559లో కోనేటి తిరువేంగళనాథుడు (కడప జిల్లాలోని) పుష్పగిరిలో ఉండే చెన్నరాయుడనే దేవునికి కొన్ని భూములుదానం చేశాడు.

తిరువేంగళప్ప

ఇతడు చిన తిరుమలాచార్యుల కొడుకు. ఇతడు సంస్కృతంలోని అమరుకావ్యాన్ని తెనుగులోకి పరివర్తించాడు. నామలింగాను శాసనానికి బాల ప్రబోధిక అనే తెనుగువ్యాఖ్య వ్రాశాడు. మమ్మటుని కావ్యప్రకాశకు 'సుధానిధి' అనే సంస్కృత వ్యాఖ్య వ్రాశాడు. ఇతడు తిరుపతిలోని గోవిందరాజస్వామి కల్యాణోత్సవానికిగాను తుప్పిల్ అగ్రహారాన్ని అంబ త్తూరు అగ్రహారంలో కొంతభాగాన్ని క్రీ.శ. 1554లో దానం చేశారు; చిన్నకంచిలోని అరుళాళప్పెరుమాళ్లకు నల్లాట్టంజేరి, పెరిచ్చంబాక్కమ్ గ్రామాలను క్రీ.శ. 1553 లో ఇచ్చాడు.

రేవనూరు వేంకటాచార్యుడు

అన్నమాచార్యుల కూతురైన తిరుమలాంబ కొడుకితడు. ఇతడు శకుంతలా పరి ణయం అనే కావ్యాన్ని, వేంకటేశ్వరస్వామికి సంబంధించిన శ్రీ పాదరేణుమాహాత్మ్యం అనే గ్రంథాన్ని వ్రాశాడు.

పెద తిరుమలాచార్యుల కొడుకులు తళ్లికోటయుద్ధం నడిచిన క్రీ.శ. 1565దాకా కూడా ఉండక క్రీ.శ.1560 ప్రాంతం వరకే ఉన్నట్లు తోచుతుంది. ఈ కుటుంబంవారు తిరుపతి వేంకటేశ్వరస్వామిని సుమారు నూటయాభైయేండ్లు సాటిలేని భక్తితో సేవిం చారు. తాళ్లపాక వారనేది తెనుగులో కవిత్వానికి మారుపేరు. తెనుగు కవిత్వంలో అన్నమయ్య అనుకరణలకు అందనివాడు. మించ శక్యం కానివాడు.

III
చినతిరుమలాచార్యుల రచనలు

తాళ్లపాక చిన తిరుమలాచార్యుల రచనలు (1) అష్టభాషా దండకం (2) సంకీర్తన లక్షణం (3) అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు.

వీటిలో శ్రీ వెంకటేశ్వరుని మీద దండకచ్ఛందస్సులో (1) సంస్కృతం (2) ప్రాకృతం (3) శౌరసేని (4) మాగధి (5) పైశాచి లేదా అపభ్రంశభాష (6) ప్రాచి (7) అవంతి (8) సార్వదేశి భాష అనే ఎనిమిది భాషల్లో వ్రాసిన దండకం (హేవిలంబి సంవత్సర మార్గశీర్ష శుద్ధ పంచమి, బుధవారం) 7.11.1537 నాడు రాగి రేకులమీద వ్రాయింపబ డింది. ఇదితొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానాధికారులచేత "అన్నమాచార్యుల అతని కుమారుల లఘుకృతులు" (The Minor works of Annamacharya and his sons) ప్రథమ సంపుటం (Vol.I) అనే గ్రంథంలో పండిత విజయరాఘవాచార్యుల పర్యవేక్షణ క్రింద 1935లో ప్రచురింపబడింది. ఈ దండకం చిన తిరుమలాచార్యులకు 'అష్ట భాషాకవి

చక్రవర్తి' అనే బిరుదం రావటానికి కారణంగా కనబడుతుంది.

చిన తిరుమలాచార్యుల సంకీర్తనలు కూడా ఆయన జీవిత కాలంలోనే రాగిరేకుల మీద వ్రాయబడ్డాయి. అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యుల వారి సంపాదకత్వాన వెలువడిన తాళ్లపాక వారి కృతులు-XVI సంపుటంలో అరవై అధ్యాత్మ సంకీర్తనలు నూట పందొమ్మిది శృంగార సంకీర్తనలు 1962లో ముద్రింపబడినై.

సంకీర్తన లక్షణం అనేది డెబ్బైయొక్క పద్యాలు (ఇరవై యైదు సంధి వచనాలు) ఉండే చిన్న గ్రంథం. ఇది సంకీర్తనల రూపాన ఉండేపదాలనుగూర్చి చెప్తుంది.

సంకీర్తన లక్షణం- చరిత్ర, మూలాలు.

సంకీర్తన లక్షణంలోని పదునైదవ పద్యాన్నిబట్టి తాళ్లపాక అన్నమాచార్యులు సంకీర్తన లక్షణమనే సంస్కృత గ్రంథాన్ని రచించినట్లు తెలుస్తుంది. పదునేడోపద్యం ఈ అంశాన్ని మళ్లా చెప్పటమే కాకుండా తాళ్లపాక పెదతిరుమలాచార్యులు దాన్ని (బహుశః) సంస్కృతంలో వ్యాఖ్యానించినట్లు కూడా చెప్తుంది. పదునారో పద్యం చిన తిరుమలాచార్యులు తన తండ్రి అయిన పెద తిరుమలాచార్యుల అనుమతితో ఈ తెనుగు గ్రంథాన్నిరచించి నట్లు చెప్తుంది. పదునేడో పద్యాన్నిబట్టి సంస్కృత సంకీర్తన లక్షణాన్ని అనుసరిస్తూ ('తద్వ్యాఖ్యానుసారంబుగన్) తెనుగు సంకీర్తన లక్షణ గ్రంథ రచనకు ఉపక్రమించినట్లు తెలుస్తుంది.

అన్నమాచార్యుల సంకీర్తనలు 17.5.1535 నాటికే జనరంజకమైన ప్రసిద్ధిని పొంది నట్లు తెలియవస్తుంది. సంకీర్తనలతోడి కొన్ని రాగిరేకులు అహోబలం, శ్రీరంగం, చిదంబరం, సింహాచలం, కదిరి మున్నగు చోట్లకు చేరినట్లు తెలియవస్తుంది. కొన్ని తాళపత్రగ్రంథాలు శ్రీరంగం, తంజావూరుల్లో ఉన్నట్లు తెలుస్తుంది. తాళ్లపాక వారికుటుంబం రామానుజసిద్ధాంత ప్రచారానికి సంచారం చెయ్యటంలో ఇది జరిగినట్లు తెలుస్తుంది.

అన్నమాచార్యుల సంకీర్తనల జనరంజకత్వాన్ని సాక్షాత్తుగా చూచిన చినతిరుమలాచార్యులు తన తెనుగు సంకీర్తన లక్షణాన్ని నాలుగడుగులు వెడల్పు ఏడడుగుల ఎత్తు ఉండే బండరాళ్ల మీద శ్రీవేంకటేశ్వరుని ఆలయంలో చంపక ప్రదక్షిణక్రమాన చెక్కించినట్లు చెప్పబడుతున్నది. అలాంటి బండరాళ్ల మీదనే సంకీర్తనలను స్వరాలతో సాహిత్యంతో ఎలా పాడాలో ఉదాహరణలతో చెక్కించటం కూడా జరిగింది. శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యుల వారు ఈ బండరాళ్లను 1949లో కనుగొన్నారు. ఎన్ని బండరాళ్లు ఇలాగ చెక్కించబడినవో స్పష్టంగా తెలియదుకాని రెండు శిలాఫలకాలు మాత్రం కనుగొనబడి వరి రక్షింపబడుతున్నవి. సంస్కృత భాషలోని ఒక సంకీర్తన స్వరాలు, గమకాలు, సాహిత్యం, అనేవాటితో చిత్రింపబడి ఉంది. 'ఉద్గ్రాహము, మేలాపము, ధ్రువము, అంతర, ఆభోగము, ఉగము, అప్పుత నియమము, ఝంప, ఆట, రూపకము, తివడ, ఆది, ఏకజ్యావళ, ఆదిజ్యావళ' వంటి పారిభాషిక పదాలు, పల్లవం, పదం వంటి పదాలు ఈ శిలాఫలకాల మీద కనబడతాయి. చిన తిరుమలాచార్యులవారు వీటిని ఆ శిలాఫలకాల మీద 7.11.1537కు ముందే చెక్కించి ఉంటారని శ్రీ శ్రీనివాసాచార్యులవారి అభిప్రాయం.

వారు తామీ శిలాఫలకాలను కొనుగొనటాన్ని గురించి తాళ్లపాక గేయ రచనలు-XV సంపుటంలో (1961)వ అన్నమాచార్య సంకీర్తనలకు వ్రాసిన పీఠికలోను చిన తిరుమలాచార్యుల వారి సంకీర్తనలతో ప్రచురించిన XVI సంపుటానికి వ్రాసిన పీఠికలోను వివరాలువ్రాశారు. రెండు అంశాలు మాత్రం స్పష్టం. నేడు లభ్యం కాకపోయినా సంకీర్తన లక్షణం శిలాఫలకాల మీద వ్రాయింపబడిందనేది మొదటి అంశం. సంగీతాన్ని స్వరాలు, గమకాలు, సాహిత్యంతో వ్రాసే పద్ధతి తెనుగులో పదునారో శతాబ్ది ఆరంభంనాటికే ఉండిందనేది రెండో అంశం. సంకీర్తన ప్రచురణల్లోని XVI సంపుటంలో ప్రచురింపబడ్డ నాలుగు ఫొటో ప్లేట్లు ఈ యధార్థానికి తిరుగులేని సాక్ష్యం.

తెనుగు సంకీర్తన లక్షణాన్ని సరిచూడడానికి శిలాఫలకాలు అందుబాటులో లేక పోయినా రాగిరేకులు అందుబాటులో ఉన్నాయి. చినతిరుమలాచార్యులు తన జీవిత కాలంలోనే ఈ గ్రంథాన్ని రాగిరేకుల మీద కూడా వ్రాయించాడు. కాని వ్రాయించిన కాలం మాత్రం గుర్తు వేయబడలేదు.

రాగిరేకుల మీది రచనలు కొన్నింటిని సాధు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అనే ఆయన 1922-23లో ఎత్తి వ్రాయించారు. ఆ కాగితపు ప్రతులు శిథిలావస్థలో ఉండగా వాటిలో కొన్ని 'తాళ్లపాక అన్నమాచార్యుల, వారి కుమారుల లఘు కృతులు- 1 సంపుటం (The Minor works of Tallapaka Annamacharya and his sons' Vol.I) అనే పేరుతో పండిత విజయరాఘవాచార్యుల వారి సంపాదకత్వాన 1935లో అచ్చువేయించడం జరిగింది.

సంపాదక కృత్యం- పాఠాలు

తెనుగు సంకీర్తన లక్షణానికి స్వల్ప భేదంగల రెండు పాఠాలు లభ్యమౌతున్నాయి. మొదటిది ముద్రిత పాఠం. రెండోది రాగిరేకులమీది పాఠం. ముద్రిత పాఠం రాగి రేకుల మీదినుండి ఎత్తి వ్రాసిన పాఠమే అయినా ఆ రెండూ ఒకటిగా లేవు. మురికిగా ఉన్న రాగిరేకుల మీద నుండి ఎత్తి వ్రాసేటప్పుడో చెడిన కాగితపు ప్రతి నుండి పాఠాన్నిగ్రహించి అచ్చు వేయించేటప్పుడో తప్పులు ఏర్పడినట్లున్నవి.

పాఠాన్ని సరిచూడడానికి ఇప్పుడు రసాయనికంగా శుభ్రం చేసిన రాగిరేకులు శ్రీ వెంకటేశ్వర మ్యూజియం, 223 గోవిందరాజస్వామి ఉత్తర మాడా వీధి, తిరుపతిలో లభ్యంగా ఉండటంవల్ల రాగిరేకులమీది పాఠాన్నే ప్రామాణికంగా గ్రహించి ముద్రిత పాఠాన్ని సరి దిద్దటం జరిగింది. ఈ సందర్భంలోని వివరాలివి :

1. తెనుగు సంకీర్తనలక్షణం పాఠం ఒక్కొక్కటి 40సెం.మీ.x18 సెం.మీ. కొలతలుండే నాలుగు రాగిరేకుల మీద వ్రాయబడి వుంది. వ్రాత రాగిరేకులకు ఇరువ్రక్కలా ఉంది. వ్రాసిన తిథి వార నక్షత్రాదులు శకసంవత్సరం ఇయ్యబడలేదు.

2. వ్రాత ప్రాచీన పద్ధతిగా అర్ధానుస్వారాలకు బదులు పూర్ణానుస్వారాలు హల్ ద్విత్వాలు వగైరాలతో వుంది.

3. ముద్రితపాఠం డెబ్బైయొక్క పద్యాల్ని చూపుతోంది. కాని రాగిరేకుల మీది చివరి పద్యానికి డెబ్బై మాత్రమే అంకె చూపబడింది. పరిశీలింపగా, 'నాలుగు పాదంబులు

నౌక చాలున....అనే పద్యానికి ఇయ్యవలసిన వరుస సంఖ్య 32 చూపబడక 'విషమ పాదంబు లోకరీతి....' అని ఆరంభమయ్యే తర్వాతి పద్యం చివర చూపబడింది. ఇది లేఖక ప్రమాదమే కావాలి.

4. రాగి రేకుల్లో 'సంకీర్ణ వివిధ పాప....'అనే పద్యం తొమ్మిదోపద్యంగాను, ' మది దాళ్లపాక యన్నయు...' అనే పద్యం పదో పద్యంగాను ఉన్నై. ముద్రిత పాఠంలో ఇవి వరుసగా పదవతొమ్మిదవ పద్యాలుగా ఉన్నై. ప్రస్తుత పాఠంలో రాగిరేకుల మీది పద్యక్రమమే కొనితేబడింది.

5. రాగి రేకులు ఈ క్రింది శీర్షికతో మొదలవుతున్నై. "శ్రీరస్తు. శ్రీమతే రామానుజా యనమః తాళ్లపాక అన్నామాచార్యుల కుమారుడైన పెద తిరుమలాచార్యులు వారి కుమారుడు చిన తిరుమలాచార్యులు ఆనతిచ్చిన సంకీర్తన లక్షణమైన పదచ్ఛందము.
ముద్రిత పాఠం 'పదచ్ఛందము' అనే మాటలు వదలివేసింది. ఇది చాలా ముఖ్యమైన అంశం. గ్రంథకర్త ఈ రచనకు 'పదచ్ఛందము' అనే దాన్ని పర్యాయనామంగా ఇచ్చినాడు.. గ్రంథకర్తకు ఈ గ్రంథంలో ముఖ్యమైన ప్రమేయాంశం 'పదసంప్రదాయం'.

6. ఎనిమిదో పద్యం రెండోపాదంలో 'అన్నియు నడపంగ బూటయగు దాళ్లపా' అనేది రాగిరేకుల పాఠం. ముద్రిత పాఠం కూడా 'దాళపా' అని స్వల్ప వ్యత్యాసంతో ఉంది. ఛందోభంగం అవుతుండడంవల్ల రెండు పాఠాలూ సరికావు. ప్రస్తుత పాఠంలో ఇది 'దాళులపా' అని ఛందో భంగం లేకుండా ఉండేటట్లు దిద్దబడింది. ఇలాగే 12వ, 15వ 34వ పద్యాల్లోను 'తాళులపాక' అని సవరణ చేయడం జరిగింది.

7. 'సంకీర్ణ వివిధ పాప....' అనే తొమ్మిదోపద్యంలోని నాల్గోపాదం 'శంకాంతకములు <u>వలదు</u> శమనుని వలనన్' అని వుంది. క్రీ గీత గీచిన 'వలదు' అనేది రాగిరేకుల్లోను ముద్రిత పాఠంలోను ఒకే విధంగా సమానంగా వుంది. కాని అర్థం సరిగా వుండదు. 'వలదు' అనేమాటకు 'అవసరం లేదు' అనే విశేషార్థం స్ఫురిస్తుంది. భగవంతుని మీది సంకీర్తనలు పాడితే పలు రకాల పాపాల విరివి తోడి చిత్తం కలవారికైనా యముని వలన కలిగే శంకాతంకాలు వదిలిపోవును' అనే అభిప్రాయం 'వదలు'అనే పాఠంతోనే వస్తుంది. ఈముద్రణంలో ఇది 'వదలు' అనే రూపంగా సవరించబడింది.

8. రాగిరేకుల పాఠంలోను ముద్రిత పాఠంలోను కూడా వృత్తాలను విడిపేర్లు చెప్పకుండా 'వృ' అనీ, అలాగే గీత పద్యాల విషయంలోను విడిపేర్లు చెప్పకుండా 'గీ' అని నిర్దేశించడం ఉంది. పాఠకుల సౌకర్యం కోసం 12, 15, 17, 26, 28, 34, 50, 64 పద్యాలుగా ఉన్న వృత్తాలను మత్తేభవిక్రీడితమైతే 'మ' ఇత్యాదిగా విడి పేర్లతో నిర్దేశించడం జరిగింది. అదే విధంగా గీత పద్యాల్లో 'ఆటవెలది'ని 'ఆ.వె.' అని 'తేటగీతి'ని 'తే.గీ.' అని నిర్దేశించడం జరిగింది.

9. రాగిరేకుల్లోని పాఠంలో 13వ పద్యం 'భరతాది గ్రంథంబుల' అని ప్రారంభం అవుతుంది. ముద్రిత పాఠంలో ఇది 'భరతాదుల గ్రంథంబుల' అని చూపబడింది. ఛందో భంగం అవుతుందన్న సందేహం చేత కాబోలు ముద్రణ సమయంలో ఈ మార్పు చేయబడినట్లు కనబడుతుంది. సమస్త పదరూపంగా గ్రహిస్తే 'గ్ర' అనే

సంయుక్తాక్షరంవల్ల దానికి ముందున్న 'ది' గురువు కావచ్చు. గ్రంథకర్త మనస్సులో ఆడుతున్నది నాట్యశాస్త్ర గ్రంథమేకాని దాని కర్త అయిన భరతుడు కాదు. తర్వాతి 18వ పద్యంలో గ్రంథకర్త భరతుని నాట్యశాస్త్రాన్ని 'భరత'మని నిర్దేశించడం దానికి ఉపబలకం. ప్రస్తుత పాఠంలో రాగిరేకుల మీది పాఠమే స్వీకరింపబడింది.

10. ముద్రిత పాఠంలోని పద్నాలుగో పద్యం చివరి పాదం 'తత్ప్రబంధ మమృతధారఁబోలి అని ముగుస్తున్నది. రాగి రేకుల పాఠం 'తత్ప్ర బంధ మమృత ధారఁబోలు' రాగి రేకులమీది ఈ పాఠమే ప్రస్తుత గ్రంథంలో స్వీకరింపబడింది.

11. ముద్రితపాఠంలో పదునెన్మిదో పద్యంలోని రెండో పాదం చివర 'తేటమయ్యె పదము అని వుంది. రాగిరేకుల పాఠంలో అది 'తేటయయ్యె పదము' అనే ఉంది. 'తేటము అనే పదరూపం కానరాదు కనుక రాగిరేకుల పాఠమే అంగీకరింపబడింది.

12. ముద్రిత పాఠంలో ఇరవయ్యోపద్యంలోని చివరి మాట 'బడదె'. రాగిరేకుల్లోని పాఠంలో ఆ చోట 'బడఁడె' అని ఉంది. మొదటి పాఠం 'కృతి'కి సంబంధించగా రెండో పాఠం 'కృతి చెప్పిన యాతఁడు' అనే కర్తృపదంతో సంబంధపడుతుంది. రాగిరేకుల పాఠమే సముచితంగా ఉంది. అందుచేత ఈ రెండో పాఠమే ఈ ముద్రణంలో స్వీకరంపబడింది.

13. ముద్రిత పాఠంలో ఇరవై మూడో పద్యంలోని రెండో పాదంలో 'మనుజు సత్కవితయు అనే పాఠం వుంది. కాని రాగిరేకుల్లోని పాఠంలో 'మనుజ సత్కవితయు' అని ఉంది. తొలిపాదంలోని 'సంప్రదాయాగతజ్ఞానసహితుడై అనే కూర్పు 'మనుజు' అనేదాన్నే విశేషిస్తుంది గాని 'సత్కవిత'ను కాదు గనుక ముద్రిత పాఠాన్నే ఈ గ్రంథంలోను అంగీకరించడం జరిగింది.

14. ముద్రిత పాఠంలో ముప్పైఏడో పద్యం తర్వాతి వచనం 'ముందు జెప్పిన నిబంధన నామ పదంబునకు నవయవంబులైన యవాంతర పదంబులకు ననుకూలంబైన పల్లవి యొట్టిదనిన'. విడిపదాలకు పల్లవిని చెప్పబోతున్నట్లుగా భాసించటంచేత ఈ పాఠం చీకాకుకు కారణమైంది. రాగిరేకుమీది పాఠం 'నిబంధనామ పదంబునకు నవయవంబు లైన యవాంతర పదంబులకు నామంబు లెయ్యవియనిన'. నిబంధ పదానికి విడిభాగా లైన వాటి పేర్లు చెప్పబోతున్న ఈ రెండో పాఠమే సరైన పాఠం. తర్వాతి పద్యం, ఊహింపదగినట్లుగానే, ఉద్గ్రాహం, మేలాపం వగైరా ధాతువుల్ని గణించి చెప్పబో తున్నది. ప్రస్తుత ముద్రణలో రాగి రేకుల మీది పాఠమే చేర్చబడింది.

15. ముద్రిత పాఠంలో నలభైయోపద్యం చివరి మాట 'మునులు' అని ఉంది. రాగి రేకుల పాఠంలో ఈ చోట 'ఘనులు' అని ఉంది. ప్రకరణం చరిత్రకందిన కాలా నికి చెందిన సంగీత చూడామణి, సంగీత రత్నాకరం లాంటి గ్రంథాల్లో కనబడే 'శిఖాపదం' అనే దానికి సంబంధించింది. అందుచేత 'మునుల'ను పేర్కొనడం సము చితంగా ఉండదు. అందుచేత రాగిరేకుల పాఠమైన 'లక్షణజ్ఞులైన ఘనులు' అనే పాఠమే స్వీకరింపబడి నిబంధింపబడింది.

16. ముద్రిత పాఠంలో నలభైయోపద్యం తర్వాతి వచనంలో 'ప్రయోగ సంప్రదాయం బెట్టి దనిన' అని వుంది. రాగిరేకుల పాఠంలో ఈచోట 'ఎట్లంటేని' అని ఉంది. పల్లవ,

శిఖపదాల ప్రయోగానికి సంబంధించిన సంప్రదాయాన్ని విధానాన్ని చెప్పే సందర్భం గనుక రాగి రేకుల పాఠమే స్వీకరించబడింది.

17. రాగిరేకులు ముద్రిత పాఠమూ కూడా నలభై నాలుగో పద్యం తొలి పదాన్ని 'వుగము' అని వుకారాదిగా ఇస్తున్నై. ఈ పదం 'ఉద్గ్రాహం' అనే పదానికి సంక్షిప్త రూపంగా కనబడుతోంది. యకారం, వు,వూ,వొ,వో లు తెలుగు పదాల మొదట రావనే సూత్రం కూడా ఒకటి ఉంది కనుక నేటి పాఠకుల సౌకర్యం కోసమై 'ఉగము' అనే రూపం గ్రహించబడింది.

18. ముద్రిత పాఠంలో ఏబది ఒకటవ పద్యం నాల్గోపాదంలో 'పాద యుగళఘుగ' అని వుంది. రాగిరేకుమీద 'పాద యుగళమున' అని వుంది. ఈ సప్తమ్యంతరూపమే తగి వుంటుందనే భావంతో రాగి రేకు పాఠం గ్రహించబడింది.

19. ముద్రిత పాఠంలో యేబది రెండో పద్యం తర్వాతి వచనం 'అందు అర్థచంద్రకపదం బెట్టుంటేని' అని ఉంది. రాగిరేకు పాఠంలో 'అందు అర్థచంద్రపదం బెట్టుంటేని' అని ఉంది. అల్పార్థకమైన క ప్రత్యయం అర్థచంద్రపదంతో చేరడం అంత బాగుండదు కాబట్టి రాగిరేకు పాఠమే గ్రహింపబడింది.

20. ముద్రిత పాఠం రాగిరేకుల పాఠం కూడా అరవై నాలుగో పద్యం మూడోపాదంలో 'విస్తర పాద వాదముల' అనే పాఠాన్నే చూపుతున్నై. కవి ఆమ్రేడితంలో కూడా గసడదవాదేశసంధిని పాటించి ఉండవచ్చునేది ప్రాయోభావమే అయినా పాఠకుల సౌకర్యం కోసం 'పాద పాదముల' అనే గ్రహించబడింది.

21. ముద్రిత పాఠం అరవైనాల్గో పద్యం తర్వాతి వచనంలోను అరవై ఐదో పద్యంలోను 'యేల పాట' అని యకారాది పదరూపాన్నే చూపింది. రాగిరేకులు కూడా 'యాలపదం' 'యాలపాట పదం' అనే రూపాల్నే ఇస్తున్నై. 'ఏలా ప్రబంధం'లోని 'ఏల', యేల పాటలోని 'యేల' అనేవి వేర్వేరని పాఠకులు గుర్తించుకోవటం కోసం పై చెప్పిన అరవై నాల్గో పద్యం తర్వాతి వచనంలోను అరవై ఐదో పద్యంలోను యకారాది పదరూపమే నిలుపబడింది.

ద్భావనములు గాయకవిత
రావనములు తాళ్లపాకయన్నయపదముల్ 3

కం.॥ రంజనములు దుర్గుణగణ
భంజనములు విమలకమలభవజనక గుణా
సంజనములు సుజ్ఞాన ధ
నాంజనములు తాళ్లపాకయన్నయపదముల్ 4

కం.॥ సారంబులు హరికరుణా
సారంబులు విబుధనికర సంపూర్ణసుధా
హారంబులు బహుదేశ వి
హారంబులు తాళ్లపాక యన్నయపదముల్ 5

కం.॥ వేదంబులు పౌరాణిక
వాదంబులు పరకవిత్వవాణీ వీణా
నాదంబులు కృతసుజనా
హ్లాదంబులు తాళ్లపాక యన్నయపదముల్ 6

తా॥ తాళ్లపాక అన్నమాచార్యులు వేంకటాచలపతి మీద పచరించి చెప్పిన సంకీర్తన పదాలు ఎలాంటివంటే అవి-

పాపాన్ని కడిగివేస్తాయి. విష్ణు భక్తిని విశేషంగా ఊహకు తెస్తాయి. మంత్రాలన్నింటిలోను ఉండే ప్రభావశక్తుల్ని పుట్టించి చూపిస్తాయి. పాడేవారిని కాపాడుతాయి. (గాయకులకు తృప్తినిస్తాయి). (3)

మనసుకు రంగుగా ఉంటాయి. చెడు గుణాలకదుపుల్ని విఱిచి వేస్తాయి. బ్రహ్మను గన్న విష్ణువు చొక్కపు గుణాలతో విక్కవిరిసి ఉంటాయి. శోభనకరమైన జ్ఞానధనమనే నిధులను చూపించటానికి పలురకాలైన అంజనాల లాగ పనిచేస్తాయి. (4)

చేవగలవి; శ్రీహరికృపను జడివానగా కురిపిస్తాయి. దేవతాగణాలందరికీ కొదవలేని అమృతాహారాలూ అవుతాయి. పలుదేశాల్లో వేడుకగా తిరుగుతున్నట్లుంటాయి. (5)

అవి వేదాలే. పురాణజ్ఞులు చెప్పే తగవులే. మేలైన కవితా సరస్వతి వీణానాదాలే. సజ్జనులు ఆహ్లాదపడినట్టివి. (6)

వ్యా. అన్నమయ్య పదాలు పాడి హరిసంకీర్తనం చేసేవారికి మంత్రోపాసనలతో పని లేదు; వాటికి మంత్రాలతో సమానమైన ప్రభావం ఉందని అభిప్రాయం. (సాళువ నరసింగరాయుడు తన మీద పదమల్లి చెప్పలేదని అన్నమయ్యకు సంకెళ్లు వేయిస్తే ఆయన 'సంకెలలిడువేళ' అనే పదం వేంకటేశ్వరుణ్ణి ఉద్దేశించి పాడేడట. వెంటనే సంకెళ్లూడిపడ్డవట. ఈ అంశం అన్నమాచార్య చరిత్రలో అభిలిఖింపబడింది). గుప్తంగా ఉండే నిధి నిక్షేపాల గుర్తు తెలుసుకోవటానికి పలు రకాల అంజనలు ఎట్లా సులభోపాయాలో అట్లాగే జ్ఞానధనాన్ని గుర్తెఱగటానికి ఇవి సులభోపాయాలు. వేంకటేశ్వర సంకీర్తనం స్వామిదయను జడివానగా కురిపించటమే కాదు దేవతలందఱిని కొలిచిన ఫలమిస్తుంది. ఒకరిని కీర్తిస్తే అందఱినీ కొల్చినఫలమిచ్చే దైవం పరతత్త్వం కదా! వేంకటేశ్వరుడు సర్వదేవతామూర్తి. అన్నమయ్యపదాలు ఇష్టసిద్ధికీ అనిష్టపరిహారానికీ ఉపాయాన్ని ప్రభు సమ్మితంగా చెప్పే వేదాలకు, మిత్ర సమ్మితంగా చెప్పే పురాణాలకూ, కాంతాసమ్మితంగా చెప్పే కావ్యాలకు ఏమాత్రం తీసిపోవు. వాటి సారస్వత సిద్ధి ఇలాంటిది అనటం.

1. 'కృాత్ సంశబ్దనే' అనే ధాతువునుండి 'కీర్తన' అనే పదంపుట్టింది. పరమేశ్వర గుణాలను పాడటమే కీర్తన. అది తఱచుగా విష్ణుపరం. 'కీర్తనం మునిభిః ప్రోక్తం హరేర్లీలా ప్రగాయనం' అని పూర్వుల మాట. 'సంకీర్తనం భగవతో గుణకర్మ నామ్నాం' అని శ్రీమద్భాగవతం. భగవంతుని పేర్లను, గుణాలను, లీలలను గానం చెయ్యటం సంకీర్తనం. ఇది భక్తిలో భాగమని చెప్పనవసరం లేదు. నవవిధ భక్తిలో చెప్పబడే శ్రవణ, స్మరణ, పాదసేవన, అర్చన, వందన, దాస్య, సఖ్య, ఆత్మనివేదనలు (సం)కీర్తనలోనే అంతర్భవిస్తాయని చెప్పవచ్చు. క్రీ.శ. 7శతాబ్ది నుండి క్రీ.శ. 17శతాబ్ది చివరిదాక భారతదేశంలో భక్తి ఉద్యమప్రభావం నడిచిందనే చెప్పాలి. దక్షిణభారతంలో మహారాష్ట్ర దేశం క్రీ. శ. 10 శతాబ్దినాటికే పరదేశీయుల దాడులకులోనైంది. స్వధర్మ రక్షణాదులకు నాథసంప్రదాయం దోహదానికి వచ్చింది. (కర్ణాటకంలో బసవన వీరశైవోద్యమం వచ్చింది). మహారాష్ట్రలో కీర్తనకార సంప్రదాయానికి దారి యేర్పడింది. నామ్‌దేవ్, తుకారామ్ వంటి భక్తవర్గం దీనివిపాకానికి కారణం. ఈ కీర్తనకార సంప్రదాయంలో నారదీయ సంప్రదాయమని, వార్కరీ సంప్రదాయమని రెండు సంప్రదాయాలున్నాయి. వీటిలో నారదీయ సంప్రదాయం కీర్తన/సంకీర్తన పద్ధతికి సన్నిహితం అనవచ్చు. వార్కరీ సంప్రదాయం భజనపద్ధతిని జోడించుకుంటుంది. ఈ 'కీర్తన'ను 'పదము' అని 'హరికథ' అని అనటం కద్దు. స్వరతాళాలకు అనుభావకమైంది పదమని భరతుడు చెప్పాడు. కేవలంస్తుతి మాత్ర పదయుక్తమైన గీతం 'పదనిర్యుక్త'మని సంగీతరత్నాకరం (5-58, 59) చెప్తున్నది. కీర్తన, పదం సమానాలే అని స్పష్టం. కన్నడ భాషలోని పురందరదాసుల 'దేవరనామా'లను కీర్తనలనీ, పదాలనీ అనటం ఉంది. ద్వారక కారణంగా మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో

Com: Those who sing the Lord by singing the padams of Annamayya need no other mantrōpāsana-s.(vide verse 23) It is suggested that they have the miraculous effect of mantras. (Saluva Narasingarāya, patron of Annamayya for sometime, put him in fetters for his refusal to compose a padam on him Annamayya is said to have addressed a song beginning with 'sankelalıduvēla' to Lord Vēnkatēswara when miraculously the fetters fell down unlocking themselves This incident is recorded in A C by Tāllapāka Cinnanna, a brother of the author of S.L. These sankīrtans are the easiest means to spot the treasure of wisdom like collyria in spotting the buried treasures of wealth. Singing Lord Vēnkaṭēswara does not merely bring the Grace of the Lord like an unrelenting shower of rain but also gives the result of worshipping all the Gods It is only the Absolute that can give the results of various other Gods. Vēnkatēswara comprises all Gods Annamayya's padams are in no way inferior to the Vēdas, Purānas and Kāvyas which teach us the way to get fulfilment of our desired objectives and avoidance of the undesired by their commandments, friendly advice and affectionate suggestions respectively This is their literary and scriptural value

1 The word Kīrtan is from the verbal root' 'kṝt saṁśabdanē' Singing the auspicious qualities of the Lord is kīrtan This singing pertains to Visnu. often Ancients have spoken about the singing of Lord Visnu 'Kīrtanam munibhih prōktam, hareh līlā pragāyanam. Srīmad Bhāgavata says' sankīrtanam bhagavatō guna karma nāmnām' -meaning singing the names, qualities and miraculous deeds of the Lord is sankīrtana No need to say that this is part of devotion to God (bhakti) Among the nine types of bhakti all others like śravana, smaraṇa , pādasēvana , arcana, vandana, dāsya, sakhya and ātmanivēdana get covered in sankīrtana India went through the bhakti movement from 7c A D to the end of 17c A D In South India, Mahārāstra was subjected to foreign invasions even by 10c A D It had to protect its own religion and social structure. Nāthasaṁpradāya seems to have helped in this direction (In Karnātaka Vīraśaiva movement of Basavana came up later) Kīrtankār sampradāya came into existance in Mahārāstra Devotees like Nāmdēv, Tukāram gave a fillip to this There are two schools, namely Nāradīya and Vārkarī in this saṃpradāya. Naradīya school may be said to be much closer to the kīrtan /sankīrtan method Vārkarī school imbibes more of bhajan paddhati with the audience joining the kīrtankār This kīrtan is also called Harikatha Bharata has defined padam as being evocative of svara and tāla S R calls a devotional panegyric padaniryukta (5-58,59). It is clear that kīrtan and padam are synonymous Purandaradāsa's 'dēvaranāmagalu' in Kannada

కృష్ణభక్తి ఎక్కువ. మహారాష్ట్ర కర్ణాటాంధ్రాది దక్షిణ ప్రాంతాల్లో రుక్మిణీ కృష్ణుల కథ, గుజరాత్ మొదలుకొని ఉత్తరభారతం పూర్తిగా రాధాకృష్ణుల కథ భక్తికి ఆలంబనమైంది. బెంగాల్‌లోని వైష్ణవ సంప్రదాయంలో ఈ భక్తిపాటల్ని 'పదావళి' అని 'కీర్తనలని కూడా అంటారు. సంధి వచనంలోని 'సంకీర్తన శబ్దము,' పద్యాల్లోని 'పదము' సమానార్థకాలన్నది పరమార్థం. ఈ 'పదము, ప్రబంధము' సమానార్థకాలనేది 14 పద్యంలోని రెండు శబ్దాల ప్రయోగాన్నిబట్టి నిర్ధారితం అవుతుంది.

2. 'మననాత్ త్రాయత ఇతి మంత్రః' (మననము చేయుటవలన సాధకుణ్ణి కాపాడేది కనుక మంత్రము) అని వ్యుత్పత్తి. మంత్ర శాస్త్రం 'గుప్త విద్యల్లో' ఒకటి. మంత్రం ఎప్పుడూ రహస్యమే. గురువు పేరుకూడా చెప్పరాదు. జపంలోకూడా మౌనజపం శ్రేష్ఠం. తనకు మాత్రం వినబడేట్లు ఉపాంశువుగా జపించడం మధ్యమం. ఇతరులకు వినబడేటట్లుగా జపించటం అధమం. మంత్రశక్తి కూడా కార్యాన్ని (effect) బట్టి అనుమానింపదగిందే (inferable)కాని అది పనిచేసే తీరు మనకు స్పష్టంగా ఉండదు. అన్నమయ్యగారి సంకీర్తనలకు మంత్రత్వం చెప్పటం ఇక్కడ విశేషం. అంతేకాదు. సంకీర్తనలు గొంతెత్తి పాడవలసినవి. మంత్ర జప పద్ధతికి విరుద్ధంగా అట్లా పాడినా మంత్రం ప్రదర్శించే రహస్య శక్తుల్ని ఇవీ ప్రదర్శిస్తాయనటం మరింత గొప్ప విశేషం.

3. నిధి నిక్షేపాలకోసం వెదకేవారు పలురకాలైన అంజనలతో అవి ఉండే స్థలాలను గుర్తు తెలుసుకుంటారు.కాటుకలాగు కంటికి రాచుకొని చూచే అంజనము,(తములపాకు) మీద రాచి చూచే అంజనము, చేతి బొటనవ్రేలి గోటిమీద రాచి చూచే అంజనము వగైరాలు వినికిడిక అందినవే. నిక్షిప్తధనం గుప్తం. దాన్ని తెలుసుకోటానికి 'అంజనము' సులభోపాయం. వేద శాస్త్రాల్లోను, పురాణాల్లోను, కావ్యాల్లోను క్లేశసాధ్యంగా గర్భీకరింపబడి ఉన్న జ్ఞానధనాన్ని కండ్లకు కట్టినట్లుగా చూపించేవి ఈ పదాలనటం విశేషం. ఈ కారణంచేతనే ఇవి వేదాలకు, పురాణాలకు, కావ్యాలకు తీసిపోయేవికావని తర్వాతి పద్యం చెప్తున్నది.

4. సర్వ ప్రాణులు కోరేది సుఖం. అది ఇష్టసిద్ధి రూపమేకాక అనిష్ట పరిహార రూపం కూడా. ఈ ప్రయోజనానికి అలౌకికమైన ఉపాయాన్ని బోధించేది వేదం అని సాయణాచార్యుల నిర్వచనం. వేదాలు అపౌరుషేయాలు, అంటే లౌకికులైన మనుష్యులు కూర్చినవికావనీ, అవి ఋషులకు తాముగా దర్శనానికి వచ్చిన 'శ్రుతుల' నీ విశ్వాసం. సంగీత శాస్త్రంలోను 'గాంధర్వ'మనబడే సంగీతానికి ఉండే అనాది సంప్రదాయం వల్ల అది అపౌరుషేయగా చెప్పబడింది. 'గాన'మనేది పౌరుషేయమే అని కూడా చెప్పబడింది. అన్నమాచార్యుల సంకీర్తనలు 'గానం'. అవి పౌరుషేయాలు- అనగా అన్నమాచార్యులనే లౌకిక పురుషుడు కూర్చినవి. వీటిని వేదాలనటంలో వీటికీ అపౌరుషేయత చెప్పినట్లయింది. అప్పుడు అన్నమయ్య, వేద మంత్రాలకు ఋషుల్లాగ, ద్రష్ట అవుతాడు. అన్నమయ్య సంకీర్తనలు భావ్యావేశంలో దర్శనానికి వచ్చినవని ఆయన ఋషి కల్పుడని అభిప్రాయం.

are called kirtans as well as padams. Krishna is a popular Deity in Maharāstra and Gujarat perhaps due to the proximity of Dwāraka Rukmini and Krṣna are worshipped in Mahārāstra, Karṇātaka and Āndhra, Gujarat and North India have taken up Rādhā-Krsna cult The devotional songs in the Vaisṇavite traditions of Bengal are called padāvalī and kīrtans. The point is that sankīrtan and padam are synonymous That this padam and the classical term prabandha are also synonymous is confirmed by the author's use of both the words in verse14

2 ' Mananāt trāyata iti mantraḥ'-'that which protects the practitioner because of meditation', is the etymology of the word 'mantra' Mantraśāstra is one of the esoteric disciplines A mantra is to be kept a secret always Even the name of the preceptor is not to be revealed In japa silent repetition is said to be the best; repetition of mantra being audible to the practitioner is mediocre (it is called upāṁśu); repetition of mantra audible to others is the worst method Also the power of the mantra is to be inferred only by its effect (kārya), the mode of its working will not be clear to us The significant point is that the powers of mantras are attributed to the sankīrtans of Annamayya Not merely this Sankīrtans are to be sung full-throated This is against the japa metho-d More significant is the point that these sankīrtans give the miraculous effects like mantras despite the fact that they are sung in a full-throated fashion

3 Treasure-hunters are said to use various kinds of collyria to find the spots where treasures are buried Ointments applied to the eyes, a betal-leaf or over the surface of a thumb-nail are within our hear-say Treasure buried is concealed An añjanam is a miraculous easy means to spot it out Similarly are useful the padams in visualising the wisdom treasure concealed in Vēdas, Purānas and Kāvyas That is exactly why the next verse says the padams are verily Vēdas etc.

4 All living beings desire happiness It is of two forms fulfilment of the desired and eradication of the undesired That is Vēda which teaches (us) a supra-mundane method to this end This is how Sāyanācārya has defined Vēda Vēdas are apauruseya, not composed by men in mundane fashion, they are said to have appeared before the sages who were seers and heard by them This is the traditional belief In sangītaśāstra also apauruseyata is attributed to 'gāndharva' because of its hoary tradition (anādisaṁpradāya) etc (S R 4-2) Indigenous tradition called 'gāna' is said to be pauruseya on account of its dependence on the composer or vāggeyakāra Annāmacārya's sankīrtans are obviously 'gāna' and hence human creation or pauruṣēya When these are called Vēdas it is tantamount to attributing apauruṣēyata to them This makes Annamayya a drasta or seer like those of Vēdamantras The suggestion is that Annamayya's compositions are inspired ones and that he is as good as a ṛṣi

5. అన్నమయ్య పదాలు 'బహుదేశ విహారంబులు' అనడంలో అందలి కాకు విశేషాలు సూచింపబడుతున్నవి. కాకువులు ప్రధానంగా (1) స్వరకాకువు (2) రాగకాకువు (3) అన్యరాగ కాకువు (4) దేశకాకువు (5) క్షేత్రకాకువు (6) యంత్ర కాకువు అని ఆరు రకాలు. కాకువు అంటే ధ్వని వికారం. ఒక స్వరంలో మరొక స్వరచ్ఛాయ స్వరకాకువు. ఇది రాగంలో ఏర్పడుతుంది. ఏది రాగానికి ముఖ్యచ్ఛాయో అది రాగకాకువు. ఒక రాగంలో వేరొక రాగచ్ఛాయ విన్పిస్తే అది అన్యరాగకాకువు. దేశస్వభావాన్నిబట్టి ఆయా దేశాల్లో కనబడే ఛాయ దేశకాకువు. మనుష్యుల దేహమొక ఛాయా విశేషం గనుక అట్టిది క్షేత్రకాకువు. వీణ, పిల్లనగ్రోవి మొదలైన యంత్రాల్లో ప్రతీతికి వచ్చే రాగచ్ఛాయ యంత్రకాకువు. ఈచోట దేశకాకు విశేషాలు ఉద్దేశింపబడినవి అనవచ్చును.

6. అన్నమాచార్యుల సంకీర్తన సంప్రదాయం ఆంధ్రదేశానికి క్రొత్తది కాదు. క్రీ.శ. 14 శతాబ్దికి చెందిన సింహగిరికృష్ణమాచార్యులు భజనసంప్రదాయానికి ఆద్యుడు. ఆయన సంకీర్తన పద కవితా పితామహుడు. ఆయన రచనలను 'వచనాల'నీ 'విన్నపా'లనీ అంటారు. ఈయన రచించిన 'సింహగిరి నరహరి వచనాలు' 4లక్షలకు మించినవని అంచనా. ఈయన కాలంలో పాతకమూరి భాగవతులు ప్రసిద్ధులు. కృష్ణమాచార్యులు ఈ పాతకమూరి భాగవతుల సన్నిధిని తన వచన సంకీర్తనాలనుగానం చేసినట్లు తెలుస్తున్నది.

5. Annamayya's padams are called excursions into various countries or regions. This description is meant for drawing our attention to the intonational peculiarities (kākus) of the sankṛrtans. These 'kākus are mainly six types· (1) svara kāku (2) rāga kāku (3) anyarāga kāku (4) dēśa kāku (5) ksētra kāku and (6) yantra kāku. Kāku is modification of sound. A shade of one musical note in another is svarakāku. This occurs in a melody called rāga The main shade of a melody or rāga is rāga kāku. A shade of a melody in another is anya-rāga kāku. Shade of intonation found in different regions or countries as being natural to them is dēśa-kāku. Kṣētra kāku pertains to an individual human being as his body is also considered a particular shade. Shade of melody that is heard on vīṇa or flute is called yantra kāku. Here, one may say, dēaa-kākus are intended.

6. Sankīrtana sampradāya of Annamācārya was not new to the Telugu country. Kṛṣṇamācārya of 13/14c. AD. is the first one we know of in the bhajan sampradāya. He is the grandsire of Sankīrtana Padakavita. His compositions called 'vacanam -s' are estimated to be more than 4 lakhs. During his time Potakamūri-bhāgavata-s were well known. It is learnt Krsnamācārya recited his vacana sankīrtanams in the presence of these Potakamūri-bhāgavata-s

కం.॥ లక్షణములు పదకవితా
రక్షణములు వివిధ కుకవిరాజీ మదన
మోక్షణములు వేంకటపతి
వీక్షణములు తాళ్లపాక విభుసత్కవితల్ 7

తా॥ తాళ్లపాక అన్నమాచార్యుల సత్కవితలు పదకవిత్వానికి లక్షణాలు చెప్పేవీ
పదకవిత్వాన్ని కాపాడేవి, పలు విధాలైన కుకవి సమూహాల పొగరు వదిలించేవి, సాక్షాత్తు
వేంకటాచలపతి చూపులే అయినట్టివి.

వ్యా॥ సత్కవిత అనగానే అసత్కవిత కూడా గుర్తుకువస్తుంది. సత్కావ్యం, అస
త్కావ్యం అన్న వాడుక కూడా మనకు తెలుసు. సత్వశుద్ధి గలిగి సత్వశుద్ధికి సహాయపడే
కవిత, కావ్యం, సత్కవిత, సత్కావ్యం అవుతాయి. సత్వం, రజస్సు, తమస్సు అనే
మూడు గుణాలు ప్రాణుల స్వభావాన్ని నడుపుతున్నాయి. రజోగుణతమోగుణాల స్పర్శ
లేని మనస్సే సత్వమనీ సత్వోద్రేకమే భోగరూపమైన ఆనందం అని ఆలంకారికుల
వివరణ. అన్నమాచార్యుల సత్కవితలైన పదాలు ఆనందం చిన్నెలని ఒక అభిప్రాయం.
పదరచన ఎలా ఉండాలో గుర్తుగా చూపి చెప్పేవని మరొక అభిప్రాయం. పద కవిత
అనమర్థుల చేతిలో పడి నిందలపాలు కాకుండా కాపాడేవని పదకవితా రక్షణములన్నదాని
అభిప్రాయం. అన్నమయ్యకు సమకాలీనుడే అయిన శ్రీనాథుడు 'ముది విటులు విధ
వలంజలు, పదకవితలు' ఇత్యాదిగా ఈసడించిన చాటు పద్యం ప్రసిద్ధమే. సత్కవులు
కానివారు కుకవులు. సత్కవిత కుకవులకు సాధ్యం కాదు. సత్కవిత్వరచనకు చాలని
వారై కుకవులు పొగరు విడుస్తారు. అన్నమయ్య కవితలు కుకవుల పొగరుదించేవి. ఇంత
మాత్రమే కాదు. అవి సాక్షాత్తు వేంకటపతి చూపులన్నప్పుడు మిక్కిలిగా పునీతం చేసేవి,
ఆనంద ప్రదాలు అని అభిప్రాయం. 'యతేర్దృష్టిః కవేర్వచః' అని పెద్దలమాట. యతీ
శ్వరుని చూపు, కవి వాక్కు-మనల్ని పునీతం చేస్తాయని భావం. 'వర్ణనా నిపుణః కవిః'
అన్నపుడు నిపుణ శబ్దానికి నేర్పరి అని మాత్రం కాక 'మిక్కిలి పవిత్రీకరించువాడు'
(నితరాంపునాతీతి నిపుణః) అని కూడా అర్థం. వేంకటేశ్వరుడు ఈశ్వరుడన్నా కృష్ణు
డన్నా యోగేశ్వరుడే అవుతున్నాడు. అన్నమయ్య పదాలు మంత్రాలని చెప్పబడిందిగనుక
ఆ మంత్ర జన్యమైన కిరణరూపాన అవే స్వామిచూపులూ అవుతున్నవి. మంత్రమే
దేవత. మంత్రోచ్చారణ వల్ల మంత్రరూప దేవత ప్రకాశిస్తుంది. ఆ వెలుగు విశిష్టం.
మంత్ర శాస్త్రంలో కిరణ శబ్దం దాదాపు పారిభాషికంలాంటిది. తేజోరూపాన దేవతనుచె
ప్తుంది. ఇక్కడి గొప్ప అభిప్రాయం ఇది.

Verse 7.

Tr: The 'satkavita-s (excellent poetic compositions) of Tallapaka Annamācārya are exemplars and protectors of padakavita; they make bad poets shed their pride; they are verily the graceful glances of Vēnkatācalapati.

com: Satkavita brings to the mind asatkavita too. We are aware of the usage of the words 'satkāvya' and 'asatkāvya' also. Composed with and helpful to the purity of spirit (satva) poetry or a poem becomes sat-kavita or sat-kāvya. The three guna-s called satva, rajas and tamas condition and monitor the nature and conduct of all living beings. Ālaṁkārikās explain that the mind untouched by rajas (principle of activity) and tamas (principle of inertia) is itself satva (principle of self-abidance) and its excitment is enjoyment and bliss. One suggestion is that Annamācārya's padams, excellent compositions as they are, are signs of bliss Another suggestion is that they exemplify the best way of composing padams. Protectors of padakavita only means that they protect this genre of compositions from their name getting sullied in the hands of incapable composers. It is wellknown that Srīnātha, a major poet in Telugu and contemporary to Annamācārya deprecated padakavita in one of his cātu verses by equating it with old and ṣaggy fornicators and widowed-whores. Those who are not satkavi-s are called kukavi-s (poetasters). They are incapable of writing satkavita. Such poets shed their pride on seeing these compositons. Such are the compositions of Annamayya. (It is a characteristic feature of Telugu literature to praise satkavis and deprecate kukavi-s). Not merely that . When they are said to be verily the graceful glances of Lord Vēnkatapati it means they are purifiers and donors of bliss. 'Yatēr dṛṣṭih kavēr vacaḥ' (the glance of a yati or recluse and the word of a poet) is the adage of the ancients. The glance of the recluse and the word of a poet are said to cleanse and purify us. A poet is also described as 'varṇanā nipunah'- one who is skilled in describing. The sanskṛt word 'nipuṇah' means not merely the skillful but carries the etymological meaning 'a thorough cleanser' (nitarām punāti iti nipuṇah). Whether we take Him as Iswara (Siva) or Kṛṣṇa, Vēnkaṭēswara is the master of Yōga (yōgēswara). The padams of Annamayya have been described earlier as mantras. In mantraśāstra, mantra itself is the deity and when it is uttered, the deity shines as effulgent light. Such a light is generally referred to as kiraṇa (ray) in a technical sense So Annamayya's padams, mantras as they are called, represent the Lord Himself as Light and become his glances, sui-generis. This is the great idea here.

1. లక్షణమన్నపుడు ఛందోవ్యాకరణాది శాస్త్రమని అర్థం. ఇక్కడ పద రచనకు ఉండవలసిన గుర్తుల్నీ గుణాల్నీ నియమాల్నీ చూపి చెప్పేవని (అన్నమయ్య రచనల పరంగా) గ్రహించాలి.

2. సంగీతంలో ఉన్నట్లుగానే దేశ భాషా సాహిత్యాల్లోను మార్గ- దేశి సంప్రదాయాలున్నాయి. తెనుగులో ఈ మార్గదేశి భేదం తొలిసారిగా దేవటిపండని శాసనం (క్రీ. శ. 1145)లోను అటు మీద పాలకురికి సోమనాథుని రచనల్లో, నన్నిచోడుని కుమార సంభవంలోను కనబడుతుంది. అయినా ఈ దేశి సంప్రదాయం క్రీ. శ. 9శతాబ్ది నుండి దొరికే శాసనాల్లోకూడా కనబడుతుంది. అంతకు మునుపు శాసనాలకెక్కకుండా కొంతకాలం ఉండిందని కూడా మనం విశ్వసించవచ్చు.

దేశి సంప్రదాయం పద్యకవిత పదకవిత అని రెండు రకాలు. తెనుగులో పద్యకవితకు వచ్చిన గుర్తింపు పదకవితకు రాలేదనే చెప్పాలి. శాసనాల్లో దేశిచ్ఛందస్సుల్లో వ్రాసిన పద్యాలు కనపడతాయి. క్రీ.శ. 848 నాటి పండరంగని అద్దంకి శాసనంలో 'తరువోజ,' క్రీ.శ. 848-892 ప్రాంతపు గుణగ విజయాదిత్యుని కందుకూరి శాసనంలోను, క్రీ.శ. 892-929 ప్రాంతపు చాళుక్యభీముని ధర్మవర శాసనంలోను 'సీస' పద్యం, క్రీ.శ. 927-934 ప్రాంతపు యుద్ధమల్లుని బెజవాడ శాసనంలో 'మధ్యాక్కరలు' కనబడతాయి. దేశిలో పద్యకవిత ఉండగా పద కవిత లేదనుకొనటానికి వీల్లేదు. తెనుగు భాషకు క్రీ.శ.10 శతాబ్దినాటికే ఛందోగ్రంథమున్నట్లు తెలుస్తున్నది. 'యాప్పెరుంగల క్కారికై' అనే 10 శతాబ్దినాటి తమిళ గ్రంథంలో 'వాంచియార్ సెయ్ద వడుగచ్ఛందము' (వాంచియార్ చేసి తెలుగు ఛందస్సు) పేర్కొనబడింది. క్రీ.శ. 1000 ప్రాంతపు విరియాల కామసాని గూడూరు శాసనంలో తొలిసారిగా చంపకమాల ఉత్పలమాల అనే సంస్కృత వృత్తాలు కనబడుతున్నాయి. దీన్నిబట్టి అంతకు మునుపు దేశిచ్ఛందమే వ్యాప్తిలో ఉండేదని తలంచవచ్చు.

దేశి సంప్రదాయానికిచెందిన పదకవిత్వం 13శతాబ్ది చివర వెలసిన పాల్కురికి సోమన 'పండితారాధ్య చరిత్ర'లో పేర్కోబడింది. మల్లికార్జున పండితారాధ్యుడు 12 శతాబ్దివాడు. తెనుగుదేశంలో ఆరాధ్యశైవ సంప్రదాయానికి ప్రవర్తకుడు. ఆయన బౌద్ధుల్ని వాదంలో గెలువబోయేటప్పుడు 'తుమ్మెద పదములు, ప్రభాత పదములు, పర్వత పదములు, ఆనందపదములు, శంకరపదములు, సంజవర్ణన, గణవర్ణన పదములు' పాడుచు సద్భక్తులు వెంటవచ్చిరని సోమనవర్ణన. (పండితారాధ్య చరిత్ర. 513 పుట.)

1 'Laksaṇa' generally means and indicates a śāstra like chandas (prosody) or vyākarana (Grammar). Here we have to understand that Annamayya's poetic compositions (padams) exemplify the best ways of composing padams

2.Like in music we have mārga and dēśi traditions in indigenous languages too In Telugu this mārga-dēśi bifurcation appears for the first time in an inscription of Dēsati Panḍa (1145 A.D) and later on in the writtings of Pālakuriki Sōmanātha and in Kumārasaṁbhava of Nannecōda. But the existence of dēśi tradition can be seen as early as 9c. A.D from the extant inscriptions We can also guess that it could have been prevalent earlier to 9c. A.D. also before it got recorded in inscriptions.

Dēśi tradition is of two streams: Padyakavita (poetic composition in indigenous verses) and pada-kavita, (indigenous music compositions). It must be stated that pada-kavita in Telugu has not acquired the same recognition as padya-kavita. Verses composed in indigenous metres of prosody are seen in inscriptions. Addanki inscription of Panḍaranga (848 A D.) contains a 'taruvōja' verse; sīsa verses can be seen in Kandukūru inscription of Gunaga Vijayaditya (848-892 A.D) and Dharmavaram inscription of Cālukya Bhīma (892-929 A D.); 'madhyākkaras' are recorded in the Bezawada inscription of Yuddhamalla (927-934 A.D). The existence of versification in the indigenous (dēśi) stream precludes the absence of padakavita and suggests the coexistence of both. Telugu is known to have had a work on prosody as early as 10th century. The Tamil work 'Yāpperungala-K-Karikai' (10c) speaks of a prosodical work in Telugu by one Vanciyar (vanciyar seyda vadugaccandamum). It is only in the Gudur inscription of Viriyāla Kāmasāni (1000 A.D) that one finds the verses of caṁpakamāla and utpalamāla marking the entry of Sanskṛt metres into Telugu. This suggests the prevalence of indigenous metrics alone earlier in the Telugu country.

Pada kavita of dēśi tradition is mentioned in Panditārādhya caritramu of Pālakuriki Sōmanātha who flourished at the end of the 13 century. Mallikārjuna Panditārādhya belonged to the 12th century, he was the founder-leader of ārādhya-śaiva-śaṁpradāya in Andhra. Pālakuriki Sōmanātha in his work on Panditārādhya describes that devotees of Siva accompanied Panditārādhya on his journey to defeat Buddhists in argument, singing tummeda padamulu, prabhāta padamulu, ānanda padamulu, śankara padamulu, sanja varṇana and ganavarnana padamulu. (Tummeda means a honey-bee. The word occurs as a refrain in the songs of that name The bee represents jiva according to Bhuvanēswarī saṁhita. Parvata means Srīśaila, the abode of Lord Mallikārjuna -a saivite pilgrim centre of great importance, situated in Kurnool district of Āndhra Pradēsh Parvata Padamulu are the songs sung by devotees while climbing up the hill Sanja varnana means description of the evening; gana varṇana means the description of the pramatha-gaṇas-both important to Siva as He dances in the evening and pramathas are His attendants. The rest of the names are clear enough).

ప్రాచీనాంధ్ర లాక్షణికులుచాల కాలము, తెనుగును కూడా ఒక ప్రాకృతముగా పరిగణిస్తూ వచ్చినా దేశిచ్ఛందస్సుల కొన్నింటిని పేర్కొంటూ వచ్చినా పద కవితను సమగ్రంగా చెప్పినవారు కారు. క్రీ.శ. 1402- 1407 నాటి విన్నకోట పెద్దన 'కావ్యాలంకార చూడామణి' దేశి సంప్రదాయంలో రగడ, మంజరి, ఉదాహరణాలను పేర్కొంటుంది; కాని యక్షగానాన్నిచెప్పదు. ఛందస్సుల్లో కంద, సీస, గీతి, అక్కర భేదాలను త్రిపది, చౌపది, షట్పదులను తరుహోజను చెప్తుంది. క్రీ.శ. 1453 నాటి అనంతుని 'ఛందోదర్పణం'లో పదకవితకు అశ్రయభూతమైన నవ విధరగడలు చెప్పబడినై. క్రీ.శ. 1550 ప్రాంతపు చిత్రకవి పెద్దన 'లక్షణ సారసంగ్రహం'లో రగడ భేదాలను యక్షగానంలో విత్రిపుటాది తాళాలకు ఎట్లావాడుకోవచ్చునో చెప్పబడింది. క్రీ.శ. 1600 ప్రాంతపు వెల్లటూరి లింగనమంత్రి 'సరసాంధ్రవృత్త రత్నాకరము'లో (కర్ణాట చౌపది లక్షణమే) 5 మాత్రలగణములైన 3స్మరగణాల మీద ఒక సూర్యగణమనుచు, ఆద్యంత ప్రాసలతో, 2గణాలమీద యతితో 'పదలక్షణ'మని చెప్పబడింది. స్మరగణాలనేవి సంగీత శాస్త్రంలో 3అక్షరాల గణాలకు వాడే పరిభాష. క్రీ.శ. 1656 నాటి అప్పకవి తన 'అప్పకవీయము'లో చిత్రకవి పెద్దన చెప్పిన రగడ, యక్షగానలక్షణాలను అనువదించటంతోపాటు లాలిపాటి, పెండ్లిపాట, ధవళము, సువ్వాల, అర్ధ చంద్రికలు అనే విశేష రచనలు చెప్పినాడు. పదలక్షణాన్ని యక్షగానలక్షణాన్ని చెప్తూ పద కవితా భేదాల్ని మధురకవితా శాఖ క్రింద సంగ్రహించింది క్రీ.శ. 1656 తర్వాతి వార్తా కవి రఘునాధయ్య 'లక్షణ దీపిక'. అందిట్లున్నది: 'యక్షగానంబునన్ వెలయు పదంబులు, దరువులు, నేలలు, ధవళంబులు, మంగళహారతులు, శోభనంబులు, ఏకపద, ద్విపద, త్రిపద, చతుష్పద, అష్టపదులు నివి యాదిగా గల్గునన్నియు లయప్రమాణంబుల నొప్పి మృదు మధుర వచన రచనల ప్రసిద్ధంబైన యవి మధుర కవిత్వంబులు'. క్రీ.శ. 17 శతాబ్ది చివరివాడైన పొత్తపి వేంకటరమణకవి తన 'లక్షణ శిరోమణి'లో సంగీత రత్నాకరాన్ని అర్జున భరతాన్ని స్మరించి ఏలలే పదాలని, మాత్రాసమకనిబద్ధాలైన 'ప'గణాలతో వానిని కూర్చాలని అవి సూళాదులకు అనుగుణంగా ఉండాలని చెప్పి అవి రాగతాళాలతో సంగీత రీతిని తేటపడి ఉంటాయి గనుక సాహిత్య మార్గాన లక్షణంలో రావని చెప్పాడు. (లక్ష. శిరో. 3-425, 426, 427).

Ancient Telugu prosodists, though they went on treating Telugu as one of the Prākrts, have been mentioning at least some of the indigenous metres. Yet they cannot be said to have treated Padakavita in a comprehensive way. Kavyālankāra Cūdāmani of Vinnakōta Peddana (1402-1407 A D) mentions ragaḍa manjari and Udāharana but not Yakṣagāna in the dēśi stream Verses like kanda, sīsa, gīti, and different types of akkaras, tripadi, caupadi, and satpadi are treated as also taruvōja. Chandōdarpana of Ananta (1435 A D) treats the 9 types of ragaḍas which lend support to a lot of padakavita Laksanasāra Sangraha' of Citrakavi Peddana (1550 A D) teaches how the different kinds of ragaḍas can be used suitably for talas like 'triputa' etc. in Yakṣagāna. 'Sarasāndhra Vṛttaratnākara' of Vellaturi Linganamantri (c 1600 A.D) gives padalakṣaṇa as 3 kāmaganas of 5 mātras each plus 1 sūrya gaṇa of 3 mātras, with prasa both at the beginning and ending of the lines, with caesura after 2 gaṇas in each line Metrically speaking (5x3+3=18matras), this is Karnāta Caupadi only but for the nomenclature of gaṇas as smara gaṇas as found in music treatises like S.R. 'Appakavīyamu' of Appakavi (1656 A.D) repeats what Citrakavi Peddana has said about ragaḍa and Yakṣagāna but also adds lālipāta (lullaby), penḍlipāṭa, dhavaḷam, suvvāla (pounding song), 'ardhacandrikalu'. It was Lakṣaṇa Dīpika of Vārtākavi Raghunāthaiah (after 1656 A.D) which not only mentioned pada lakṣaṇa and Yaksagāna lakṣaṇa but also brought different types of songs under one head as 'madhura kavita'; Padams, daruvus, ēlās, dhavalas, mangalahāratis, śobhanas, uyyālajōlalu, jakkularēku padamulu, candamāma suddulu, aṣṭakas, ēkapadas, dvipadas, tripadas, catuspadas, astapadas are the songs covered undear this head Laksaṇa Śirōmani of Pottapi Vēnkataramana Kavi (17c A D) makes a mention of S R. and Arjuna Bharatam and categorically states that ēlā-s are padams and that they should be in accordance with 'sulādi-s' of music. As they are tied up with rāga, tāla etc he relegates them to music , severing their connection with literature (L.S. 3-425,426,427).

కం.॥ విన్నంతఁ బాప సంఘము
లన్నియు నడపంగఁ బూటఁటయుగు ఁడాళులపా
కన్నయ పదములు వాడిన
యన్నయకోవిదుల వేంకటాధిపుఁడేలున్ 8

కం. ॥ సంకీర్ణ వివిధ పాప వి
శంకట చిత్తులకునైన సర్వేశ్వరుపై
సంకీర్తనములు వాడిన
శంకాతంకములు వదలు శమనుని వలనన్ 9

కం. ॥ మదిఁ దాళ్లపాక యన్నయ
పదములపై భక్తిగలిగి పాడిన విభవా
స్పదములగు వివిధ సంపత్
ప్రదములు శ్రీవేంకటేశుపదములు దెలియున్ 10

కం. ॥ నక్తంచరారి తనకును
భక్తుండైనట్టి తాళపాకన్నయ చా
టూక్తి పదబంధ కవితా
రక్తుండై యితర వాగ్విరక్తుండయ్యెన్ 11

మ. ॥ శ్రుతులై, శాస్త్రములై, పురాణ కథలై, సుజ్ఞాన సారంబులై ।
యతిలో కాగమవీధులై, వివిధ మంత్రార్థంబులై, నీతులై।
కృతులై వేంకటశైల వల్లభ రతి క్రీడారహస్యంబులై
నుతులై తాళుల పాకయన్నయ వచోమూర్తుల్ క్రియల్ చెన్నగున్ 12

తా॥ విన్నంత మాత్రానికే పాపాల కదుపులనన్నింటినీ అణచటానికి హామీ యిచ్చే తాళ్లపా కన్నయగారి పదాలు నోరార పాడేటటువంటి లాభమెఱిగిన చదువర్ల (నీతిమంతులైన విద్వాంసుల)ను వేంకటాచలపతి చేపడతాడు (8).

కలగాపులగంగా కలిసి పాకిన పాపాల విరివితోడి మనసుగల వారికి కూడా సర్వేశ్వరుని మీద (ఈ)సంకీర్తనలు పాడితే యమునివల్ల కలిగే భయ విచారాలు లేదా అధి వ్యాధులు విడిచిపోతాయి. (9)

తాళ్లపాకన్నయ పదాలమీద మనసులో భక్తిగలిగి పాడినట్లయితే (ఆ పాడినవారికి) వైభవ స్థానాలైన పలువిధాల సంపదలిచ్చే శ్రీవేంకటేశ్వరుని పాదాలు (అనుభవపూర్వకంగా) తెలిసి వస్తాయి. (10)

Verses 8-12.

Tr. Tāḷḷápāka Annaya's padam-s are a surety for the eradication of all sins. The judicious who know the benefits and sing them get the protective care of Vēnkaṭācalapati.(8)

If (these) Sankīrtan-s on Sarvēswara (Vēnkaṭēswara, the God Almighty) are sung even those whose minds are burdened with an amalgam of various sins will be free from the fear and sadness caused by the God of Death . (9).

If Tāḷḷapāka Annaya's padams are sung with devotion the Feet of Srī Vēnkaṭēsa, bestowers of various riches productive of pomp and luxury, will be realised (10).

రాక్షసుల్ని మర్దించే శ్రీ మహావిష్ణువు తనకు భక్తుడైన తాళ్లపాకన్నయ ప్రియం గొలిపే పద బంధాల కవితలో తగులుకొన్నవాడై యితరుల మాటలనొల్లని వాడైనాడు. (11)

తాళ్లపాకన్నయ మాటల క్రొత్త కూర్పులు లేదా విచ్చిత్తి విశేషాలు, వేదాలు, శాస్త్రాలు, పురాణ కథలు, జ్ఞానసారాలు, ఆగమాల వరుసలు, వలు మంత్రాల అర్థాలు, నీతులు, కృతులు, వేంకటాచలపతి రతి క్రీడల రహస్యాలు, స్తోత్రాలు అవుతూ అందంగా ఉంటాయి. (12).

వ్యా. ॥ ఎనిమిదో పద్యంలో 'అన్నయకోవిదుల' అనేచోట చిన్న శ్లేష. అ+నయ కోవిదులని ఒక విరుపు- ఆ లాభమెఱిగిన చదువరులు /నీతి తెలిసినవిద్వాంసులని అర్థం. 'అన్నయ+కోవిదుల' అనేది రెండో విరుపు. ఈ చోట అన్నయను గూర్చి తెలిసిన చదువర్లు /విద్వాంసులు అని అర్థం. అన్నయ భక్తిని వ్యక్తిత్వాన్ని చదువుసాములను తెలిసి ఆయన సంకీర్తనలు పాడేవారిని వేంకటాచలపతి చేపడతాడని అభిప్రాయం. అన్నమయ్యను తెలిసి ఆయన పదాలు పాడటానికీ స్వామి చేపట్టడానికీ ఏమి సంబంధం? స్వామి భక్తపరతంత్రత. స్వామికి తన మీది భక్తికంటె తన భకుల మీద భకి ప్రియతరం అనటం. ఇది వైష్ణవ సంప్రదాయ భావం.

పదో పద్యంలోను 'తాళ్లపాక యన్నయ పదములపై' అన్నచోట కూడా చిన్న శ్లేష. తాళ్లపాకన్నయ పదములంటే సంకీర్తనలనేది ఒక అర్థం. పదములంటే పాదాలనేది రెండో అర్థం. అన్నయ పదాలమీద భక్తిగలిగి ఆయన పదాలు పాడితే వేంకటేశ్వరుని పాదాలు తెలుస్తాయనేది రెండోచోట అభిప్రాయం. ఆయన వైకుంఠవాసి అయి విష్ణు సాలోక్యాన్ని సారూప్యాన్ని పొందాడని గమ్యం. ఈ పద్యంలో ఆస్పదశబ్దానికి, సంపత్ పదములనే చోటి పద శబ్దానికి చోటు, స్థానం అని ఒకే అర్థమైనందున సంపత్ప్రదములని 1935 నాటి దేవస్థానంవారి అచ్చుప్రతి పాఠానికి భిన్నంగా సవరించబడింది.

పదకొండో పద్యంలో వేంకటాచలపతి అన్నమయ్య చాటూక్తి పదబంధ కవితారక్తుడు కావడం, ఇతర వాగ్విరక్తుడు కావటం చెప్పబడింది. అన్నమయ్య 'శృంగార మంజరి' చేసి శేషాద్రి శృంగవాసునికి అర్పించినపుడు స్వామి తాను వెనుకటి కృష్ణమాచార్యుల వినుతి చేత కొన్నాళ్లు విరక్తుడుగా నుంటినని, అన్నమయ్య శృంగార సంకీర్తనలకు లోబడి మంచి ప్రాయపువాడ నైనానని మెచ్చుకొని చెప్పి గౌరవించినట్లు 'అన్నమార్య చరిత్ర.' 42పుటలో అభిలిఖింపబడి ఉంది. సంకీర్తనలక్షణం అన్నమాచార్య చరిత్ర రచనకు కొంచెం తర్వాతి రచన కావచ్చు.

The Enemy of Demons, (Sri Vēnkaṭēsa) having fallen for Tāḷḷapāka Annaya's poesy of pleasing phraseology became un-interested in the utterances of others (11)

Tāḷḷapāka Annaya's verbal innovations are beautiful. They become Vēdas (the infallible scriptures), śāstras (sciences), purāṇic stories, essence of wisdom, rows of āgamas the very contents of mystic formulae, ethics and morals, pieces of art, the very secrets of God's chamber-Pleasures.(12)

Com: There is a pun on 'annaya kovidula' in verse 8. Splitting it up as 'ā + nayakōvidulu' yields the contextual straight meaning of 'Those or such judicious scholars'. 'Annaya + kōvidulu' is another way of splitting the compound. It means those well-versed in the compositions/personality of Annaya. It means those who know the devotion, personality and scholarship of Annaya and sing his songs will get the protection from Vēnkaṭācalapati How are these two things connected? The Lord is devoted to His own devotees. He is more pleased with devotion to His devotees than to Himself. This is a concept well known in Vaiṣṇavism.

In Verse10 there is a pun on 'padamulapai' in 'tāllapākannaya padamulapai'. Padamulu means sankīrtans; it also means the (two) feet 'If one gets devoted to the feet of Annaya and sings his sankīrtans, the Feet of the Lord will be realised'-is another meaning. That Annaya after leaving his mortal coils, has reached Vaikuntha, the abode of Viṣṇu (sālōkya) and assumed a form similar to His (sārūpya) is to be understood. The text reading as 'sampat padamulu' is emended as 'sampatpradamulu' in view of the fact that the two words āspada and pada in the connected adjectival construction 'vibhāvāspadamulagu vividha sampatpadamulu' means the same thing and appear repetitive.

The 11th verse speaks about Lord Vēnkaṭēswara being captivated by Annamayya's poetry of pleasing phraseology and His non-interestedness in others's utterances. This is supported by A.C When Annamācārya composed Sṛṅgāramañjari and made it an offering to Lord Vēnkaṭēswara He is said to have remarked that with Kṛṣṇamācārya's devotional praises in earlier days He felt like a recluse and that with Annamayya's erotic panegyric then He felt young and dashing (with a lust for life). (Anna. caritra page 42). It is probable Sankīrtana Lakṣanamu is slightly posterior to Annamācārya caritra.

1. పన్నెండో పద్యంలో అన్నమయ్య పదాలు/సంకీర్తనలు- 'కృతులై' అని విశేషింపబడినై. అనంతర కాలంలో త్యాగరాజాదుల రచనలకు కృతులన్న పేరు గట్టిగా నిలవటానికి కారణమిదేనేమో! 'కృత మస్యాస్తీతి కృతిః'. అని వ్యుత్పత్తి; సాహిత్యకృతి, సంగీతకృతి, ఆలేఖ్యకృతి, శిల్పకృతి - ఏదైనా కావచ్చు. ఈనాడు ఇంగ్లిషులోని a piece of art అనే పదబంధానికి మొరటు తర్జుమాగా తెనుగులో వాడబడుతోన్న 'కళాఖండం' అనే దానికంటే ఇది చాలా మెరుగైన మాట.

1 Verse12 qualifies the padams/sankīrtans of Annamayya as 'krti-s Etymologically, that which carries the skill is krti, a literary work, a musical composition, a painting, a sculpture etc. This particular usage may be the reason for this nomenclature sticking to the compositions of Tyagaraja and others later on. This is a much better word than the compound 'kalākhaṇḍamu' currently used in Telugu which is an uncouth translation of the English expression 'a piece of art '

కం॥ భరతాది గ్రంథంబుల
విరచించిన లక్షణములు వేంకటభూమీ
ధర వర కీర్తన లక్ష్యము
లురు పదకవితా పితామహుండేర్పఱిచెన్ 13

ఆ॥వె॥ అట్టి యన్నయార్యుఁ డానతిచ్చిన పద
లక్ష్య లక్షణముల లాగుదెలిసి
పలుక నేర్చెనేని బాలుండుఁ బ్రోడయౌ
దత్ప్రబంధ మమృతధారఁ బోలు. 14

మ॥ ధరలో దాళులపాకయన్నయ గురూత్తంసుండు సంకీర్తనా
పరిశుద్ధిన్ మునుజేయఁ బూని తగనుత్పాదించెఁ దల్లక్షణం
బరుదై మించిన సంస్కృతంబునఁ గవీంద్రానంద సంధాయియై
పరిపూర్ణాఖిల శాస్త్రసమ్మతముగా భావజ్ఞలౌనౌననన్ 15

ఆ॥వె॥ అలరుఁ దాళపాక యన్నయార్యసుతుండు
తిరుమలార్యుఁ డఖిల దేశికుండు
తత్పుత్రాగ్రజుండ ధరలోనఁ జినతిమ్మ
యాహ్వయుండఁ దండ్రి యనుమతమున 16

మ॥ పరమామ్నాయ సమానమై వెలయు మత్పైతామహ గ్రంథమున్
వరచాటూక్తి మదీయ పుణ్యజనక వ్యాఖ్యాతమున్ వేడ్కఁ ద
చ్చరణాంభోరుహముల్ మదిందలచి సచ్ఛాస్త్రజ్ఞులింపొందఁగా
వరుసం జెప్పెదఁ బద్యరూపమునఁ దద్వ్యాఖ్యానుసారంబునన్ 17

తా॥ భరతం అనబడే నాట్యశాస్త్రం మొదలైన గ్రంథాల్లో విశేషంగా కూర్చబడిన శాస్త్రీయమైన నియమాలను వేంకటాచలపతి కీర్తనలనే లక్ష్యాలను గొప్పపదకవితా స్రష్ట (అయిన అన్నమాచార్యుడు) రూపుగట్టచేసినాడు. (13)

పదకవితాపితామహుడైన అన్నయార్యుడు చెప్పిన పదరచన లక్ష్యాల, లక్షణాల రీతి తెలుసుకొని తానూ చెప్పగలిగినట్లయితే ఆచెప్పినవాడు బాలుడైనాసరే అతని ప్రబంధం అమృతధారవలె ఉంటుంది. అతడు ప్రౌఢుడనిపించుకుంటాడు (14).

గురువుల్లో సిగబంతి అనదగిన తాళ్లపాకన్నయ లోకంలో సంకీర్తనను గరగరగా చేయ గోరినవాడై మునుపు తానద్దాని లక్షణాన్ని అపూర్వంగా సంస్కృతభాషలో కవులకు ముచ్చటగొల్పేటట్లుగాను, శాస్త్రగ్రంథాలన్నింటికి పూర్ణసమ్మతమౌనట్లుగాను, రసికులైనవారు తల ఊచి ఆమోదించునట్లుగాను గ్రంథరూపాన పుట్టించాడు (15).

Verse 13-17.

Tr. The great creator of the poesy of musical compostitions (Annāmācārya) defined the signal characteristic regulations of padam extensively codified in works like Nāṭyaśāstra called Bharatam, etc. as also the model kirtans on Vēnkaṭācalapati. (13).

If one can understand the modality of the examples and regulations of padam as enunciated by such Annayārya as described above and compose, such a one, even if he be a green-horn (lad), will become a maestro, with his composition being comparable to a gush of ambrosia (amṛtadhāra) (14).

Tāllapāka Annaya, the top preceptor, intending to freshen up sankīrtana, brought forth its governing principles in Sanskṛt in such a way that it afforded pleasure to the best of poets, that it stood in complete agreement with śāstra and that it drew encomiums from connoisseurs (15).

తాళ్లపాకన్నయకు తిరుమలార్యుడనే కొడుకున్నాడు. ఆయన అన్నింటికి గురుస్థానీయుడు. నేను అతని కొడుకుల్లో పెద్దవాడను. చినతిమ్మయ అనే పేరుగలవాడను. మాతండ్రి సమ్మతిమీద తొలివేదంతో సమానంగా ప్రకాశించే మాతాతగారి గ్రంథాన్ని, ఆహ్లాదకరమైన మాటలతో మానాన్నగారు వ్యాఖ్యానించిన దాన్ని, నేనుకూడ వాళ్ల శ్రీ చరణాల్ని స్మరించి ఆవారి వాక్యాలను అనుసరిస్తూ, శాస్త్రజ్ఞులు సంతోషించేటట్లు, వరుసగా (తెలుగులో) పద్యరూపంగా చెప్తాను. (16, 17).

వ్యా॥ పితామహుడంటే బ్రహ్మ. సృష్టికర్త. పదకవితా పితామహుడు అంటే పదకవిత్వాన్ని సృష్టించినవాడని అభిప్రాయం. బిరుదప్రాయమైన ఈమాట రచనలోని సృజన ధర్మాన్నిబట్టి రావచ్చు; రచించిన కవితల పరిమాణాన్నిబట్టి రావచ్చు. అన్నమాచార్యులకిది బిరుదమని చెప్పటానికి ఇచ్చిన వారెవరనే ప్రశ్న ఉంటుంది. అన్నమయ్యను కొంతకాలం ఆదరించి సేవించిన సాళువ నరసింగరాయలు కూడ 'పదకవితాపితామహు'డని బిరుదమిచ్చినట్లు సాక్ష్యంలేదు. 'కన్నవిన్నవిగావుగదర యీపదము లన్నయార్యునివి మోహనమూర్తులనుచూ' మెచ్చుకొని విన్నట్లు మాత్రమే 'అన్నమాచార్య చరిత్ర' చెప్తున్నది. చిన తిరుమలాచార్యునికి (1537) కృష్ణరాయల ఆస్థానంలో 'ఆంధ్రకవితా పితామహుడు' అల్లసాని పెద్దన (1509-1520) ఉండటం తెలుసు. ఆయన బిరుదులు విన్న చినతిరుమలాచార్యుడు తన తాతగారిని 'పదకవితా పితామహు'డని పిలిచి ఉండవచ్చు. బ్రహ్మదేవునికి నాల్గుమొగాలు; కవిత్వం ఆశు, విస్తర, చిత్ర, మధుర కవిత్వాలని నాల్గు రకాలు. ఈసామ్యంతోను, బ్రహ్మదేవుడు ప్రపంచాన్ని సృష్టించినట్లు కవి కావ్యప్రపంచాన్ని సృష్టిస్తాడు గనుకను 'కావ్యకమలాసన' 'కవిబ్రహ్మ' 'కవితా పితామహ' ఇత్యాది బిరుదుల్లాంటి పదబంధాలు ఏర్పడినవని చెప్పవచ్చు. ఏమైనా అన్నమయ్యగారి విషయంలో 'పదకవితా పితామహత్వం' సార్థకమనటంలో సందేహంలేదు. అన్నమాచార్యులు 32,000 సంకీర్తనలు, ద్విపదప్రబంధంగా తెనుగులో రామాయణం, శృంగారమంజరి, 12 శతకాలు, సంస్కృతంలో వేంకటాద్రి మాహాత్మ్యం, సకల భాషల్లో నానా ప్రబంధాలు (గీతప్రబంధాలు?) వ్రాశారు. అన్నమాచార్య చరిత్ర దీనికి సాక్ష్యం. ఇంక తెనుగు సాహిత్యంలో నందంపూడి శాసనంలో పేర్కొబడ్డ నారాయణభట్టు సంస్కృత, కర్ణాట, ప్రాకృత, పైశాచి,కాంధ్ర భాషల్లో కవిరాజశేఖరుడు (1053AD). బద్దెనకవి (C 1150) కావ్యకమలాసనుడు, కావ్యచతుర్ముఖుడు; శివదేవయ్య (12/13 C) ఆంధ్రకవితాపితామహుడు; తిక్కన కవిబ్రహ్మ అన్నది ప్రసిద్ధమే. శ్రీనాథుని తాత కమలనాభామాత్యుడు కూడ కవితాపితామహుడే. అల్లసాని పెద్దన 'ఆంధ్రకవితాపితామహుడు'. అన్నమయ్య 'పదకవితాపితామహుడు' అనబడ్డాడు.

Here flourishes Tāllapāka Annayārya's son, Tirumalārya who is the preceptor for all. I am the eldest of his sons, Cina Timmaya by name With the permission of my father and bowing to his feet, I will enunciate, for the pleasure of scholars in the śāstra, the great scripture-like teaching of my grandfather commented upon by my father, in accordance with the original and its commentary and in the form of sequential Telugu verses (16,17)

Com. The word 'pitāmaha' means Brahma, the Creator The compound padakavitā-pitāmaha means the creator of pada-kavita or poesy of musical composition This title-like compound may originate either because of the creativity of one's compositions or because of their sheer bulk or quantity. To say that it is a title of Annamācārya, the question as to who conferred the title on him has to be answered. There does not seem to be any evidence even to say that Sāluva Narasinga Rāya, who revered and patronized him quite for sometime, bestowed the title 'padakavitā- pitāmaha'on him A C merely states that Narasinga Rāya listened to the captivating padams praising them as 'unseen and unheard of' Cina Tirumalācārya (c 1537 A.D) knew about the presence of 'Āndhra Kavitā-pitāmaha' Allasāni Peddana, in the court of Srī Kṛṣṇadēvarāya during the period 1509-1530 A D Familiar with the title of Peddana, Cinna Tirumalācārya, perhaps, thought it fit to call his own grandfather ' Padakavitāpitāmaha'

Brahma, the creator is said to be four-faced; and poetry is classified into four streams, namely āśu (extempore, vistara (extensive), citra (the wonderful) and madhura (the sweet one) As Brahma, the Creator, creates the world, the poet creates the world of poetry Such similitudes seem to have led to the formation of title-like compounds of 'kavibrahma', 'kāvyakamalāsana' 'kavitā-pitāmaha' etc However there is no doubt that the title-like use of 'padakavitā-pitāmaha' is justified in the case of Annamācārya in every sense He has composed 32,000 sankīrtans, Rāmāyana and Sṛṅgāra manjari in dvipada metre and 12 śatakas in Telugu, Vēnkatācalamāhātmyam in Sanskrt and various prabandhas (gīta prabandhas?) in many languages. A C bears testimony to this In Telugu literature, Nārayāna Bhatta, mentioned in Nandampūdi inscription (1053 A D) was 'kavirāja-śēkhara' in Sānskṛt, Kannaḍa, Prākṛt, Paiśāci and Āndhra languages Baddena kavi (c. 1150 A D) called himself 'kāvyakamalāsana' and was referred to as 'kāvya caturmukha' 'Śivadēvayya (12/13 c) held the title 'Āndhra kavitāpitāmaha' It is well known that Tikkana is called' kavibrahma' Kamalanābhāmatya, the grandfather of Srīnātha,was also a 'kavitāpitāmaha' Allasāni Peddanna held the title 'āndhrakavitāpitāmaha' Annamayya is referred to as 'padakavitāpitāmaha''

దీనితోపాటు అష్టభాషా పాండిత్యం తెనుగులో ప్రసిద్ధం. సంస్కృతం, ప్రాకృతం, శౌరసేని, మాగధి, పైశాచి, చూళిక, అపభ్రంశం, ఆంధ్రం - ఇవి అష్టభాషలని అప్పకవి చెప్పినాడు. భాస్కర రామాయణ కర్తలలో ఒక్కడైన మల్లికార్జునభట్టు అష్టభాషాకవిమిత్రుడు. అష్టభాషాకవుల్లో సూర్యుని వంటివాడని అభిప్రాయం. పెంచుకలదిన్నె శాసనాన్ని బట్టి నాచన సోమనాథుడు అష్టభాషల్లో విద్వాంసుడు. నిశ్శంకకొమ్మనకూడ 'అష్టభాషా కవితాప్రవీణుడు'. ఈసంకీర్తన లక్షణకర్త అయిన తాళ్లపాక చినతిరుమలాచార్యుడు కూడ అష్టభాషాదండకం చెప్పి (7-11-1537 నాడు) రాగిరేకులమీద చెక్కించినాడు. కాగా ఇతని తాతఅయిన అన్నమయ్యకు పలుభాషలు తెలిసి ఉండటం సంభావ్యమే. అది వాగ్గేయకారునికి ఉండవలసిన యోగ్యతకూడ.

పద్నాలుగో పద్యంలో 'పదలక్ష్యలక్షణములు' - 'తత్ప్రబంధము' అన్నపుడు పదము, ప్రబంధము అనేపదాలు సమానార్థకాలుగా వాడబడటం గమనించాలి.

పదునైదో పద్యంలో భావజ్ఞులను రసికులన్నపుడు అలంకారశాస్త్రమనే రసశాస్త్రం తెలిసినవారని గ్రహించాలి. భావం అంటే మనోవికారం; అది ఉద్రేకరూపంగా ఉంటుంది. శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనేవాటిని క్రమంగా చెవితోవినటం, చర్మంతో ముట్టుకొవటం, కంటితో చూడటం, నాల్కతో రుచిచూడటం, ముక్కుతో వాసన చూడటంవల్ల మనస్సుకు వికారం, ఉద్రేకం కలుగుతుంది. ఉద్రేకాన్ని వడబోసిన సారమే 'రసం' అనిపించుకుంటుంది. లౌకికానుభవంలోని ఇంద్రియజన్యమైన జ్ఞానప్రతీతిని పరవశింపజేసే రసానుభవంగా మార్చటమే లలితకళలన్నింటి ప్రమేయం. రసంలేని భావంలేదు. భావంలేని రసంలేదు. (నభావ హీనో స్తి రసః, నభావోరస వర్జితః) అని ఆలంకారికుల అభిప్రాయం.

పదునారోపద్యంలో కవి తన్ను 'చిన తిమ్మయ' గా చెప్పుకొన్నాడు. చిన తిరుమలాచార్యునే చిన తిరుమలయ్య, చినతిమ్మయ్య, తిరుమలదీక్షిత, తిమ్మాదీక్షిత, చినతిమ్మ, చిన్న తిమ్మన్న, చిన్న తిరుమలయ్యంగార్, సిరుతిరుమలై అయ్యంగార్, తిరుమల - అనే పేర్లతో వ్యవహరించడం ఉంది.

పదునేడో పద్యంలో 'పరమామ్నాయసమానమై' అనేచోట పరమము అంటే ఆద్యం, ఉత్కృష్టం, ప్రధానం అని అర్థాలు; అలాగే ఆమ్నాయము అంటే వేదం, ఉపదేశం, సంప్రదాయం అని అర్థాలు. పరమామ్నాయమనే పదబంధానికి తొలువేదం, ఉత్కృష్టమైన ఉపదేశం, ముఖ్యసంప్రదాయం అనే మూడురకాల అభిప్రాయాలూ కుదురుతాయి, బాగుంటాయి. పాఠకులు తమకు నచ్చినట్లు గ్రహించవచ్చు.

Along with this, 'aṣṭa bhāṣāpānditya' (being a scholar linguist in eight languages) was well known in Telugu Appakavi (1656 A.D) enumerates (1) Sānskrt (2) Prākrt (3) Śaurasēni (4) Māgadhi, (5) Paiśāci (6) Cūḷika (7) Apabhraṁśa and (8) Āndhram as the eight languages Mallikārjuna Bhatta, author of a part of Bhāskara Ramāyana in Telugu was 'aṣṭabhāṣākavimitra'. It means that he was like the Sun among the 'aṣtabhāsākavi-s'. According to the inscription of Pencukaladinne, Nācana Sōmanātha was a scholar in aṣtabhāsā-s Niśśanka Kommana also was 'aṣtabhāṣākavitā pravīṇa'. Tāḷḷapāka Cina Tirumalācārya, our author of Sankīrtana Laksaṇamu , has composed a danḍakam in astabhāsā-s and had it engraved on copper plates on 7.11 1537 So it is probable his grandfather, Annamayya, knew many languages. It is also one of the qualifications of a vāggēyakāra. That in verse 14 the words 'padam' and 'prabandham u' used in the compounds 'padalaksyalakṣaṇamulu' and 'tat prabandhamu' mean the same-thing and are synonymous, may be noted

In verse 15, when we understand bhāvajña-s as rasikā-s the implication is that they are knowledgeable in Alaṅkāraśāstra which may be called rasa- sāstra Modification of mind is called bhāva. It is in the form of excitement. This excitement occurs as a result of auditory, tactile, ocular, gustatory and olfactory sensations and activities. The distilled essence of this excitement is called rasa. Fine arts try to convert our awarness of mundane sensations into a bewitching enjoyment of rasa. There is no emotion sans rasa; no rasa sans emotion. (na bhāva hinōsti rasaḥ, na bhāvō rasavarjitaḥ). This is the thinking of ālamkānka-s.

In verse 16, the author calls himself 'Cina Timmaya . Cina Tirumalācārya was variously called Cina Tirumalayya, Cinna Timmayya, Tirumala Dīksita, Timmā Dīksita, Cina Timma, Cinna Timmanna, Cinna Tirumalayyangār, Ciru Tirumalai Ayyangār and Tirumala.

In verse 17, there is the phrase, 'paramāmnayāsamānamai' the component ' paramamu' carries the meanings, the first, the best, and the most important; similarly the component 'āmnāya' means the Revealed Scripture (Vēda), the Teaching (upadēśa) and the tradition (saṁprādāya handed down from teacher to disciple) So the phrase can mean the Ancient Veda, the best teaching or the most important tradition. All the three meanings are correct and good. Readers may choose the one they like

1. భరతం అన్నపుడు నాట్యశాస్త్రం, ఆదిశబ్దంచేత దానితోపాటు మరికొన్ని నాట్య సంగీత శాస్త్రగ్రంథాలు అనిగ్రహించాలి. భరతుడు 'నాట్యశాస్త్ర' కర్త. దీని రచనాకాలం క్రీ.పూ. 100-క్రీ.శ. 300. మధ్యకాలం అని అంచనా. ఇది నాట్యానికి దానికి సంబంధించి సంగీతసాహిత్యాలకూ తొలిలక్షణ గ్రంథం. (భరతునికి పూర్వం శిలాలి, కృశాశ్వులనే నటసూత్రకర్తలున్నట్లు తెలుస్తున్నా వారి గ్రంథాలు దొరకలేదు.) భరతుడనే మాటకు భావ-రాగ-తాళాలతో పాడేవాడని, నటుడని అర్థం చెపుతూ నాట్యశాస్త్రం సంకలన గ్రంథమనీ భరతుడు కల్పితవ్యక్తి అని అనటానికి అవకాశంఉంది. కాని నాట్య శాస్త్రంలో పరస్పర విరుద్ధాంశాలు, స్వవచోవ్యాఘాతాలు కనబడవు; గొప్పపరిశీలనా శక్తి కనబడుతుంది. అందుచేత ఎవరో ఒక మహాపురుషుడు దీన్ని రచించినాడని నమ్మవచ్చు. తర్వాతివారు కోహల, దత్తిలులు. కోహలగ్రంథంకనరాదు. దత్తిల గ్రంథం సంగ్రహమొకటి 242 శ్లోకాలతో లభించింది. ఇది క్రీ.శ. 3-4 శ. నాటిదని భావిస్తారు. మతంగుని 'బృహద్దేశి' తర్వాతిది. దీన్ని క్రీ. శ. 5-9 శ. మధ్యవచ్చిందంటారు. కొందరు క్రీ.శ. 5 శతాబ్ది అనే నమ్ముతారు. తర్వాతిది చాళుక్య సోమేశ్వరుని అభిలషితార్థచింతామణి (11శ) అటుపిమ్మటిది జగదేక మల్లుని 'సంగీతచూడామణి'. జగదేకమల్లుడు చాళుక్యసో మేశ్వరుని కొడుకు. క్రీ.శ. 1134-43 మధ్యపాలించినరాజు. ఆపైది హరిపాలమహీపాలుని 'సంగీత సుధాకరం'. హరిపాలుడు సౌరాష్ట్రరాజు. క్రీ.శ. 1175 ప్రాంతమువాడు. ప్రసిద్ధమైన 'సంగీత రత్నాకరం' అటుతర్వాతిది. శార్ఙ్గదేవుడు కర్త. క్రీ.శ. 1230 ప్రాంతపు రచన. దీనికి సర్వజ్ఞసింగభూపాలుడు 'సుధాకర'మనే వ్యాఖ్యానాన్ని (క్రీ.శ. 1380 ప్రాం.), ఇమ్మడిదేవరాయుల (క్రీ.శ. 1446-65) ఆస్థాన విద్వాంసుడైన కల్లి నాథుడు 'కళానిధి' అనే వ్యాఖ్యానాన్ని వ్రాశారు. పార్శ్వదేవుని 'సంగీతసమయసారం' మతంగుని, సోమేశ్వరుని, భోజుని పేర్కొంటుంది; సింగభూపాలుడీ గ్రంథాన్ని తొలిసారిగా పేర్కొన్నాడు గనుక దీన్ని 1140 -1380 క్రీ.శ. మధ్యకాలపు రచనగా భావిస్తారు. వీటిలో మనసంకీర్తనలక్షణకర్త సంగీతరత్నాకరాన్ని, సంగీతచంద్రికను, సంగీతచూడామణిని, సంగీతసుధాకరాన్ని 18 పద్యంలో కంఠోక్తిగా పేర్కొన్నాడు. కాని కర్తలపేర్లు చెప్పలేదు.

2. నిబద్ధమైన దేశిగానంలో 'ప్రబంధ'మనేది గానవిశేషం. నారదుని సంగీతమక రందంలోని గాయకలక్షణంలో 'ప్రబంధగాన నిష్ణాతః' (సంగీతాధ్యాయ 4పా-34 శ్లో) అనిప్రయోగం. సంగీతరత్నాకరంలో నిబద్ధగానానికి ప్రబంధం, వస్తువు, రూపకం అనే మూడునూ్న సంజ్ఞలని ఇలా చెప్పబడింది.

"సా చాస్మాభిః పురాప్రోక్తా నిబద్ధం త్వధునోచ్యతే

సంజ్ఞాత్రయం నిబద్ధస్య ప్రబంధో, వస్తు, రూపకమ్"

(సంగీ.రత్నా. 4-6)

1. In verse 13, Bharatam etcetera includes certain other treatises on drama, dance and music. Bharata is the author of N.S. The work is assigned approximately to the period 100 B C -300 A.D. This is the earliest available treatise on dance. Music and literature are also treated in this, in so far as they are relevant to dance. Though it is known that Śilāli and Kṛśāsva, the authors of Nata Sūtras existed prior to Bharata, their works are not extant The word 'bharata' is sometimes said to mean an actor, one who could sing with bhāva, rāga and tāla. This makes room for saying that Bharata is a fictitious person and that N S. is a compilation of the work of many writers. However considering the fact that N.S is remarkably free from inner contradictions and self contradictory statements as also its keen powers of observation, one can believe that it has been composed by some great man Next come Kōhala and Dattila. Kōhala's work is not extant. Dattila's work, in the form of a gist called 'Dattilam' in 242 ślōkas, is available. This is thought to belong to 3rd/4th century A.D Next comes 'Bṛhaddēśi' of Matanga This is assigned to the period bestween 5th and 9th centuries A D. Some think it to belong to 5th c. A.D. Next comes' Sangīta Cūḍāmaṇi' of Jagadēkamalla, son of Cālukya Sōmēśwara Jagadēkamalla was a reigning monarch between 1134 A D -1143 A.D 'Sangīta Sudhākara ' is the next work, composed by Haripāla Mahīpāla who ruled Saurāstra c 1175 A D. Next comes the famous S R. Its author is Śārṅgadēva. It is thought to have been composed around 1230 A D. Śarvajña Singabhūpāla (c.1380 A.D) has written a commentary called 'Sudhākara ' on this work Again Kallināthа employed in the court of Dēvarāya II (1446 A.D - 1465 A D) has written another excellent commentary called 'Kalānidhi ' on this S.S.S. of Pārśvadēva mentions Matanga, Bhoja and Somēswara; and it was Singabhūpala who quoted Pārśvadēva for the first time So the work is assigned to the period between 1140 A.D -1380 A.D. Among these, the author of S.L. expressly mentions S.R , S.Ca, S.C and S.S in verse 18 without mentioning the names of the authors.

2 'Prabandha' is a particular form of music (gāna visēṣa) in bound indigenous music (nibaddha dēśi gānà). S.M. gives expertise in singing prabandha-s as a qualification of a singer (prabandhagāna niṣṇātah) (S.M.Sang. Adhya .4-34 sl). S.R gives three names to the form of bound music namely prabandha, vastu and rūpaka;

'sa cāsmābhiḥ purāproktā nibaddhaṁtvadhunōcyatē'
saṁjnatrayam nibaddhasya prabandhō vastu rūpakam'

(S.R.4-6)

సంగీత సమయసారం (పార్శ్వదేవ)లోను

'ప్రబంధోరూపకంవస్తు నిబద్ధస్యాభిధాత్రయమ్' (అధికరణం. 4-1)

అనిచెప్పబడింది. వీటిలో ప్రబంధశబ్దం గీత, వాద్య, ప్రబంధాలకు వాడబడుతున్నది. అంటే గీతప్రబంధాలు, వాద్యప్రబంధాలు, ఉన్నాయన్నమాట. రూపకమనేది రాగాలప్తి రూపకాలప్తి అనే ఆలాపభేదంలో వాడబడుతున్నది. రూపకాలప్తి అంటే ఒకపాటకు నియమించిన రాగతాళాలతో ఆలాపంచెయ్యడం. వస్తువనేది వస్తు-వర్ణక భేదంలో కూడా వాడబడుతున్నది. వస్తుప్రబంధమనేది వర్ణక ప్రబంధానికి భిన్నమైనప్రబంధవిశేషం.

3. పద్నాలుగో పద్యం ఒకవిధంగా అన్నమయ్య సంస్కృతంలో చెప్పిన పదలక్షణ కృతికి ఆవాక్యాలను అనుసరించి తాను తెనుగులో వ్రాస్తున్న సంకీర్తన లక్షణమనే గ్రంథానికి 'అనుబంధచతుష్టయాన్ని' సూచిస్తుందనవచ్చు. గ్రంథవిషయం ఏమిటి, ఎవరికొరకు ఈగ్రంథం వ్రాయబడుతున్నది? ఏప్రయోజనంకోసం వ్రాయబడుతున్నది? విషయప్రయోజనాల సంబంధం ఎలాంటిది? అనే వాటిని 'అనుబంధచతుష్టయం' అంటారు. సంకీర్తననామకపదానికి లక్ష్యలక్షణాలు విషయం, పదరచనా ప్రౌఢి ప్రయోజనం. సాధ్యసాధకభావం సంబంధం. జిజ్ఞాసువులై గ్రహణధారణపటువులైన పిన్నలైనా (బాలురైనా) అధికారులే.

4. సంస్కృతంలోని విషమవృత్తవిశేషాల్లో 'అమృతధార' ఒకటి. అక్షర సంఖ్యామాత్రమే ఇందు ముఖ్యము. ఇందు 1పాదం 20 లఘు+2గురువులు, 2పాదం 8లఘు+2గు, 3పాదం 16లఘు+2గు, 4పాదం 12ల+2గు.

5. పదునేడో పద్యం సంకీర్తన లక్షణకర్త ప్రతిజ్ఞావాక్యం. తాతగారి గ్రంథాన్ని వ్యాఖ్యానించిన తండ్రి అనుమతితో మూలగ్రంథ వాక్యాలను అనుసరిస్తూ వరుసగా పద్యరూపంలో శాస్త్రజ్ఞులకు ప్రియంగా చెప్తాను అనటంలో అన్నమయ్య గ్రంథానికి ఉన్నప్రామాణికత్వం దీనికీ పూర్ణంగా ఉన్నదని చెప్పినట్లయ్యింది. అన్నమయ్య సంస్కృతగ్రంథం లభ్యంకాలేదు. దానికి ఇది భాషాంతరీకరణం అనటానికి వీల్లేకపోయినా 'వరుస'గా చెప్తాననటంవల్ల మూలగ్రంథక్రమాన్ని పాటిస్తున్నదని తనదికూడా శాస్త్రగ్రంథమనీ అభిప్రాయం.

6. వాక్యంఅంటే తెలియజెప్పే ఉద్దేశంతో చేసిన పదప్రయోగం. ఇది ఒకేపదంకావచ్చు. పలుపదాలూకావచ్చు. ఎదుటివానికి చెప్పడంకావచ్చు. ఎదుటలేనివారికి చెప్పటంకావచ్చు. చెప్పుతున్న అభిప్రాయం కొదవలేకుండా పూర్తిగా ఉండాలి.

Pārśvadēva's S.S.S. also gives the same names 'prabandhō rūpakam vastu nibaddhasyābhidhātrayam' (Adhi 4-1) Among these, the word 'prabandha' is used in the case of gīta and vādya . That means there are what are called gīta prabandhas and vādya prabandhas . The name rūpaka is used in the case of ālāpa and certain prabandhas Ālāpa is of two kinds. rāgālapti and rūpākālapti. The latter, rūpakālapti means ālāpa for a song in the prescribed rāga and tāla. The word vastu is also used in contradistinction to varṇaka. Vastuprabandha is distinct from varṇakaprabandha.

3 The 14th verse, one may say, indicates the 'anubandha catuṣṭaya' (the fourfold correlation) of S L: both his grandfather's work in sanskṛt as well his present work in Telugu. The subject matter of the work, its contemplated utility, their relationship and the readership for whom it is meant, constitute the fourfold correlation. Here the regulations of pada-compositions called sankīrtanams and examples of the same constitute the subject matter Acquisition of knowledge and ability to compose the sankīrtanam-s is the objective. Their relationship is that of the objective and the attempter. It is addressed to all those who are interested in learning and equipped with good powers of receptivity and retention; even boys

4 Among the uneven verses (visama vrttas) in Sanskrt 'amrtadhāra' is one. The number of syallables (akṣara-s) alone is important in this metre. The first line consists of 20 laghus+ 2 gurus. The second line has 8 laghus + 2 gurus. The third has 16 laghus + 2 gurus. The fourth or last line has 12 laghus + 2 gurus. The author does not mean this verse.

5 The 17th verse constitutes the statement of the author's aims. It also suggests that his work is as authoritative as his grandfather's when he says that he, having been permitted by his father who had written a commentary on the same work , would follow the ideas in original in their sequence and render them in Telugu verses so as to please the scholars in the science of music. Annamayya's work is not extant. Though it cannot be said that the Telugu work is the translation into Telugu, the author's intention to follow the order of sequence makes this work also as much a scientific treatise as his grandfather's.

6. 'Vākya ' is defined as words used with the intention of communicating. It may be a single word or more; it may be addressed to one who is present before the speaker or to someone elsewhere. But the meaning should be self-sufficient.

7 ఈ'సంకీర్తన లక్షణం' అనే గ్రంధాన్ని తెనుగులో వ్రాసిన తాళ్ళపాక చినతిరుమలాచార్యుల తండ్రి పెదతిరుమలాచార్యుడని అతడు అన్నమయ్యగారు సంస్కృతంలో వ్రాసిన పదలక్షణ గ్రంథానికి వ్యాఖ్యానంచేసినాడని 16, 17 పద్యాలు చెప్తున్నవి. తాళ్ళపాక చినతిరుమలాచార్యుల తమ్ముడు తాళ్ళపాక చిన్నన్న (చిన తిరువేంగళనాథుడు). ఇతడు అన్నమాచార్య చరిత్రమును తెనుగులో ద్విపదగా వ్రాసినాడు. ఈచిన్నన్న ద్విపదను గౌరవించినవాడని పెదతిరుమలాచార్యులు పదాన్ని గౌరవించినాడని తెనాలి రామకృష్ణకవి 'చిన్నన్న ద్విపద కెరఁగుదు, బన్నుగఁబెద తిరుమలయ్య పదమునకెరఁగున్' అనేపద్యంలో చేర్చినాడు. పెదతిరుమలాచార్యులు తనతండ్రి అన్నమయ్యలాగే తానుకూడా 'శృంగార సంకీర్తనలు' 'వైరాగ్యవచనమాలికాగీతాలు' రచించిన పదకవి. అన్నమయ్య లక్షణగ్రంథానికి పెదతిరుమలాచార్యుడు వ్యాఖ్యానం వ్రాయడం ఆయనకు పదంమీద ఉన్న గౌరవాన్ని సూచిస్తుంది. 16 పద్యంలోని 'అలరున్' 'తండ్రి యనుమతమున' అనేమాటలు చినతిరుమలాచార్యులు 'సంకీర్తన లక్షణము' రచించునాటికి అతడు సజీవుడుగా ఉన్నట్లు సూచిస్తాయి. ఈగ్రంధం సంస్కృతంలోని మూలగ్రంథాన్ని అనుసరించి ఉంటేనే ఆయన ఆమోదించి ఉంటాడనేది స్పష్టం.

7. Verses 16th and 17th tell us that Cina Tirumalācārya's father was Peda Tirumālacārya and that the latter had commented upon Annamayya's work in Sanskrt. Tāḷḷapāka Cinnanna (Cina Tiruvēngalanātha) was the younger brother of Cina Tirumalācārya and he wrote A.C. in Telugu in dvipada metre. A cāṭu verse of Tenāli Ramakṛsna (in Telugu) states that while Cinnanna respected dvipada composition, Peda Tirumalācārya respected padam composition. Peda Tirumalācārya's commentary on Annamayya 's work on Sankīrtana Laksaṇa in Sanskṛt is a solid indication of his great interest in padams Like his father Annamayya, Peda Tirumālacārya has also composed 'śṛṅgāra sankīrtanamulu' as also 'vairāgya vacanamālikā gītamulu' The words 'alaru' (exists happily) and 'tandriyanumatambuna' (with the permission of (my) father) indicates that at the time of composition of S.L. by Cina Tirumalācārya, his father Peda Tirumalācārya was alive . The implication that the latter would have approved it only if it was in accordance with the original, is obvious

వ॥ మహానీయంబగు సంకీర్తన నామక పదసంప్రదాయం బెట్టిదనిన

సీ॥ రమణీయ సంగీత రత్నాకర ప్రబంధాధ్యాయమున మక్తమయ్యెఁబదము
సముచిత సంగీత చంద్రికాదేశైల యందు మిక్కిలిఁదేటయయ్యెఁబదము
అతులతత్వంవాదమైనట్టి సంగీత చూడామణికిఁబల్కుచోటు పదము
ధవ్యసంగీత సుధాకర గ్రంథంబునందు మిక్కిలిఁజెలువొందుఁబదము

తే॥గీ॥ తానె యిన్నిఁటికిని మూలమైన భరత
మందుఁబంచ దశాధ్యాయ మందు విమల
వృత్త చూర్ణ నిబంధక వివిధనామ
భవ్య లక్షణములకు నా స్పదము పదము 18

తా॥ సంకీర్తనమనే పేరుతో వస్తున్న ఈ గొప్ప పదసంప్రదాయం ఎలాంటిదంటే చెప్తాము. ఈ 'పద'మనేది 'సంగీతరత్నాకరం' ప్రబంధాధ్యాయంలో చెప్పబడింది; 'సంగీత చంద్రిక'లో దేశైలను చెప్పినచోట విశదం చేయబడింది; సంగీత చంద్రికతో సంవదించే 'సంగీత చూడామణి'కి పదం పలుకుచోటైంది ; 'సంగీత సుధాకరం' లోను చెప్పబడింది. ఈ సంగీత గ్రంథాలన్నింటికి మూలమైన భరత మనబడే నాట్యశాస్త్రంలో 15 అధ్యాయంలో వృత్తపదం, చూర్ణపదం, నిబంధ పదం మొదలైన పేర్లతో లక్షణ నిర్వచనం చేయబడింది ఈపదమే.

వ్యా॥ గ్రంథకర్త ఈపద్యంలో సంకీర్తనమే పదమని, సంకీర్తన సంప్రదాయం పదసంప్రదాయమని స్పష్టం చేస్తున్నాడు. అంతేకాదు. ఈ పదసంప్రదాయం భరతుని నాట్యశాస్త్రకాలం నుండి వస్తున్నదని అనాదియమని చెప్తూ ఈపదాన్ని గురించి సంగీతరత్నాకరం, సంగీత చంద్రిక, సంగీత చూడామణి, సంగీత సుధాకరం వంటి శాస్త్రగ్రంథాలు చెప్తున్నాయంటూ దాని యెడతెగని గురుపారంపర్యాన్ని ప్రశస్తిని సూచిస్తున్నాడు.

1. భరతం అంటే భరతముని ప్రణీతంగా చెప్పబడుతున్న నాట్యశాస్త్రం. వాచికాభినయం కోసం వ్యాకరణఛ్ఛందోవిధానాలు ఇందులో చెప్పబడినై. పదానికి సంబంధించి వృత్త, చూర్ణ, నిబంధకాది లక్షణాలు చెప్పిన అధ్యాయం 15 అని గ్రంథకర్త చెప్పాడు. నేడు నాట్యశాస్త్రం కాశీ, బొంబాయి, బరోడా ముద్రణలలో లభిస్తున్నది. వీటిలో కాశీముద్రణంలో మాత్రమే ఈ విషయం 15 అధ్యాయంలో ఉంది. బొంబాయి బరోడా ముద్రణల్లో 14 అధ్యాయంలోనే వస్తుంది. మన గ్రంథకర్త పారమే కాశీముద్రణ పాఠమైందనవచ్చు.

అముఖ్య శ్లోకాలివి:

ఏభిః శబ్దవిధానైః విస్తారవ్యంజనార్థ సంయుక్తైః
పదబంధాః కర్తవ్యా నిబద్ధబంధాస్తు చూర్ణావా॥

Verse 18:

Tr: The great pada-tradition called Sankīrtanam is being explained. This pada is spoken of in the chapter on prabandha-s in the beautiful work Sangīta Ratnākara; enunciated under 'dēśaila' (dēśa+ēlā: indigenous ēlā) in S.Ca. ; its corresponding work S.C. also waxes eloquent on pada; S.S. also gracefully includes it. This padam has been treated and defined under various heads like vṛtta, cūrṇa and nibandhaka in the 15th chapter of 'Bharatam' which is the source book.

Com. The author is making clear in this verse that Sankīrtan is padam and sankīrtan tradition is verily the pada-tradition. Not merely that. The hoariness of this from the days of N.S. of Bharata and the uninturrupted nature of this tradition is spelt out by tracing its treatment in the N.S. and the subsequent works S.R., S.Ca., S.C and S.S . Thus is the excellence of padam established.

1. 'Bharatam' here means the treatise of Bharata, i.e. Nāṭya Śāstra. In the context of vācikābhinaya (verbal interpretation) grammar and prosody are also dealt with in this work briefly. Our author refers pointedly to the 15th chapter where vṛtta, cūrṇa and nibandhaka varieties of pada are dealt with . Today N.S. is available in three editions, namely the Benares edition, the Bombay edition and the Baroda edition. The subject matter referred to by our author occurs in the 15th chapter only in the Benares edition; in the rest of the two editions it occurs in 14th chapter. Clearly the version of Nāṭyaśāstra available to our author has later formed the basis for the Benares edition. The following are the relevant ślōkas:

విభక్త్యంతం పదంజ్ఞేయం నిబద్ధం చూర్ణమేవచ
తత్ర చూర్ణపదస్యేహ సువిబోధత లక్షణమ్॥
అనిబద్ధ పదం ఛందస్తథాచానియతాక్షరమ్
అర్థాపేక్ష్యాక్షరన్యూతం జ్ఞేయం చూర్ణపదం బుధైః॥
నిబద్ధాక్షర సంయుక్తం యతిచ్ఛేదసమన్వితమ్
నిబద్ధంతు పదంజ్ఞేయం ప్రమాణనియతాత్మకమ్॥
ఏవం నానార్థసంయుక్తైః పాదైర్వర్ణవిభూషితైః
చతుర్భిస్తు భవేద్యుక్తం ఛందోవృత్తాభిధానవత్॥

(నా.శా.బరోడా ముద్రణం. 14 అధ్యా-38-42)

అంతేకాదు. నాట్యశాస్త్ర తాళాధ్యాయం (బరోడా ముద్రణం. 31 అధ్యా)లోనే సప్త గీత ప్రకృతి సందర్భంలో గీతం దేవతారాధకము, పుణ్యము అని బహిర్గీతాంగ శాఖావిహీనం 'పదనిర్యుక్త'మని చెప్పబడింది. ఇది స్తుతిమాత్రపరమైన పదం; సంకీర్తనమన్నమాట. విప్ర దాసు డనే సంగీతశాస్త్రవిద్వాంసుడు తన 'సంగీత చంద్రము' (క్రీ.శ. 1625 ప్రాంతం (?) పూర్వపుది) అనే గ్రంథంలో దేవస్తుత్యర్థాలైన ఆశ్రవణాద్యంగాలు అపదం, పదబద్ధం అని రెండుర కాలని, అపదం 'నిర్గీతం' అనబడుతుందని, పదబద్ధమైంది 'బహిర్గీతం' అనుబడుతుందని, ఇది సర్వదేవ ప్రియావహమని అందుచేత ఆశ్రవణాదుల్ని పదబద్ధాలుగానే ప్రయోగించాలని చెప్పాడు. (చూడు : డా.పి.యస్.ఆర్. అప్పారావుగారి నాట్యశాస్త్రానువాదం. తెలుగు. పుట 1161-16 అథ స్పూచిక మరియు 890 పుట) కాబట్టి దేవస్తుత్యాత్మకమైన పదం నాట్యశాస్త్రకాలంనుండి అవిచ్ఛిన్నంగా సాగుతున్నదే.

2. గ్రంథకర్త ఈపద్యంలో కొన్ని సంగీత గ్రంథాల పేర్లయితే చెప్పాడుకాని ఆశా స్త్రగ్రంథాల కర్తలపేర్లు చెప్పలేదు; వాటి కాలక్రమాన్నీ పాటించలేదు. నేడు భరతుని నాట్యశాస్త్రంగా మనకు దొరుకుతున్న గ్రంథం 'షట్సాహస్రి' (అంటే ఆరువేలశ్లోకాల గ్రంథం) అంటారు. దీనికి ముందు 'ఆదిభరతం' 'వృద్ధభరతం' అనేపేరుతో 'ద్వాదశసా హస్రి' (12 వేలశ్లోకాల గ్రంథం) ఉండేదని అది యిప్పుడు అలభ్యమని శారదాతనయుని 'భావప్రకాశన' (క్రీ.శ. 1175-1250 ప్రాం.) మనేగ్రంథం వల్ల తెలుస్తుంది. నేడు దొరుకుతున్న నాట్యశాస్త్రం క్రీ.పూ. 100- క్రీ.శ 300 మధ్యకాలానికి చెందిందని ఒక అంచనా.

'ēbhiḥ śabda vidhānaiḥ vistāra vyañjanārtha samyuktaiḥ
Padabandhāḥ kartavyā nibaddhabandhāstu cūrṇāvā.II
vibhaktyantam padam jñēyam nibaddham cūrṇamēva ca
tatra cūrṇapadasyēha suvibodhata lakṣaṇam II
anibaddhapadam chandaḥstadhācaniyatākṣaram
arthāpēksyākṣara syūtam jñēyam cūrṇapadam budhaiḥ II
nibaddhākṣara samyuktam yatichchēda samanvitam
nibaddhaṁtu padam jñēyam pramāṇa niyatātmakam II
ēvam nānārtha saṁyuktaiḥ pādair varna vibhūsitaiḥ
caturbhistu bhavēdyuktam chandō vṛttābhidhānavat II

(N.S. Baroda ed. 14 Adhya-38-42 Slokas)

Not merely this. In the Tāla adhyāya of N S (31 ch Baroda ed) in the context of saptagīta prakṛti a gīta is said to be a form of worshipping Gods and that it brings punya; that it is called padaniryukta. A musicologist by name Vipradāsa in his Sangīta Candramu (Prior to 1625 A D) says that āśravana and other subsidiaries pertaining to hymnal composition are of two kinds, namely apadam and padabaddham, the former being called nirgītam and the latter bahirgītam He urges that as bahirgītam pleased all Gods āsrāvana etc may be used as padabaddha-s only. (Vide Nātya Śāstra-Tel.tr. by Dr P S R.Appa Rao page 161 Foot note 16 and appendix -2 , page 890) So padam as a hymnal composition continues uninterrupted from the time of Nātya Śāstra

2 The author has mentioned, in this verse, names of some musical treatises, but has not mentioned their authors nor are they in a chronological order The N.S. available to us today, is called 'satsāhasri' (a work with 6000 ślōkas).From Śāradātanaya's Bhāvaprakāsaka (1175 A.D- 1250 A.D) we understand that there was a bigger work with 12,000 ślokas called 'Ādi Bharatam' or 'Vrddha Bharatam' It is estimated that the N.S extant today belongs to the period 100 B C - 300 A.D

దీనికి తరువాతిది 'సంగీత చూడామణి'. ఈపేరుతో నాలుగు గ్రంథాలు వినబడుతు న్నాయి. అందులో మూడు శిథిలస్థితిలో మైసూరు ఓరియంటల్ రిసర్చి ఇన్స్టిట్యూట్‌లో ఉన్నె. ఒకటి బరోడా ఓరియంటల్ ఇన్స్టిట్యూట్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. మైసూరులో ఉండేవాటిలో కర్త పేరు తెలియనిదొకటి (P 1298/1). జగదేకమల్లుని పేరుతో ఉండేది ఒకటి (P 5081). హరిపాల మహీపాలుని పేరుతో ఉండేది ఒకటి (P 105/1). ఈ మూడుగ్రంథాల పత్రాలు తాళానికి సంబంధించినవని 'ప్రబంధాల'నుగురించి వీనిలో లేదని తెలుస్తున్నది. బరోడా ప్రతి కవిచక్రవర్తి పేరుతోఉన్నట్లు, మళయాళలిపిలో ఉన్నట్లు తెలుస్తున్నది. దాని ప్రతినే కాబోలు జగదేకమల్లుని పేరుతో సంగీత నాటక అకాడమీ, ఢిల్లీ, వారు ప్రచురించినారు. ఇది తాళసంబంధిమాత్రమే. ఇది యిట్లుండగా తాళానికి ప్రబంధాలకూ సాధికారగ్రంథమనదగిన జగదేకమల్లుని 5 ప్రకరణాల సంగీతచూడామణి వరలక్ష్మి సంగీత అకాడమీ, మైసూరు, వారివద్ద లభ్యంగా ఉన్నట్లు డాక్టర్ వి.యస్. సంపత్కుమా రాచార్యగారి 'కర్ణాటక సంగీత పారిభాషిక శబ్దకోశ' (1 వాల్యూం. 286,287 పుట) (కన్నడగ్రంథం) చెప్పున్నది. కాని ఇదిపై (P 5081) కి పుత్రిక అని తెలుస్తున్నది. చినతిరుమలాచార్యులు పేర్కొన్న సంగీతచూడామణి జగదేకమల్లునిదే అనుకోవాలి. ఇతని రాజ్యకాలం క్రీ.శ. 1134-43. చిన తిరుమలాచార్యులు 41 పద్యంలో పల్లవముంటే శిఖాపదంఉండదు, శిఖాపదం ఉంటే పల్లవం ఉండదంటూ 'చూడామణి' గ్రంథంలో చెప్పబడిందని చంద్రికాకర్త చెప్పినారని వ్రాయటం వల్ల - తాను స్వయంగా సంగీత చూడామణిని చూడలేదనుకోవాలి. అంతేకాదు. సంగీత చూడామణికి తర్వాతి గ్రంథం సంగీత చంద్రిక అనికూడా తెలుస్తున్నది.

'సంగీత చంద్రిక' అనే సంస్కృత గ్రంథం రెండధ్యాయాల (శారీర లక్షణం వరకు) జెరాక్స్‌ప్రతిని ఈ టీకాకర్త మద్రాసు యూనివర్సిటీ సంగీతశాఖలో రీడరు డా. ఎన్. రామనాథన్ గారివద్ద చూచారు. కర్తమాధవభట్టు అని తెలుస్తున్నది. తంజావూర్ సరస్వతీ మహల్ లైబ్రరీలో దీని మూలప్రతి ఉన్నట్లు తెలుస్తున్నది. వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతిలోను (స్టాక్ నం. 7012) ఇది ఉంది. అముద్రితంగా ఉన్న విప్రదాసుని 'సంగీత చంద్రము' ఇదీ పేరు గ్రంథాలవునోకాదో తెలియదు.

తర్వాతి గ్రంథం హరిపాలమహీపాలుని సంగీత సుధాకరం. ఇది క్రీ.శ. 1175 ప్రాంతానిది. మద్రాసు గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరిలో ఒక కాగితపు లిఖిత ప్రతి (R. 3082) ఉంది.

అటుతర్వాతిది ప్రసిద్ధమైన 'సంగీత రత్నాకరం'. శార్ఙ్గదేవుడు దీనికర్త. క్రీ.శ. 1230 ప్రాంతపు రచన.

Next to this comes S.C. At least four works are known by this name Three of them are in the Oriental Research Institute, Mysore and they are in bad condition One is known to be in the Oriental Institute, Baroda Among those at Mysore, one pertains to an unknown author (P 1298/1). Another is by Jagadēka-malla (P 5081) Yet another is by Haripāla Mahīpāla (P 105/1) The leaves of these three manuscripts are said to pertain to tāla and do not include any on prabandha-s It is understood that the mss at Baroda is in Malayalam script with the author named as Kavi Cakravarti Perhaps, it is this that has been published by the Sangit Nātak Akademy, New Delhi, under the authorship of Jagadēkamalla This deals only with tāla Be that as it may, the Karnātaka Sangīta Paribhāsika Śabda Kōśa in Kannaḍa compiled by Dr V.S.Sampatkumārācārya (Vol.I - pages 286,287) says that Jagadēkamalla's S C. , an authoritative work on prabandhas and tāla in 5 prakaranas is available at Varalakṣmi Sangita Akadamy, Mysore But it is understood it is only a copy of the above mentioned p.5081. We have to presume that the S C. mentioned by Cina Tirumalācārya is that of Jagadēkamalla. He reigned between 1134 A D -1143 A.D As our author quotes only the author of S Ca. (in verse 41)to the effect that S C lays down the absence of śikhāpada if pallava is there and vice versa we have to infer that Cina Tirumalācārya had not seen S.C Not only that It also establishes the fact that S Ca. is posterior to S.C

This annotator has seen a photostat copy of two chapters (up to Śarīra laksana) of a Sānskṛt work by name Sangīta Candrika, with Thiru .Dr. N Ramanathan, faculty of Music , University of Madras, Madras. The author is said to be one Mādhava Bhaṭṭa. It is understood the original work is at T.S.M Library, Tanjore. S V.O.R.I Tirupati is said to have a photostat copy of the same (Stock No.7012) Whether the unpublished 'Sangīta Candramu' of Vipradāsa and this work are the same or not is not clear. Both are dated vaguely as prior to 1625 A.D. and 1615 A.D . respectively

The next work is S.S. of Haripāla Mahīpāla. This work is assigned to circa 1175 A.D. There is a paper manuscript in G O.Ms Library, Madras-5 (R.No.3082)

Next to this comes the famous S.R. of Śārngadēva It was composed circa 1230 A.D.

3. సంగీత చంద్రికలోని 'దేశైల' భాగం మనకు దొరకదుకాని సంగీత రత్నాకరంలోని ప్రబంధాధ్యాయమే మనకిప్పటికి చాలు. ఈ అధ్యాయంలో సూడప్రబంధాలు, ఆలిప్రబంధాలు, విప్రకీర్ణప్రబంధాలు, సాలగసూడ ప్రబంధాలు, రూపక ప్రబంధాలు అనే శీర్షికల క్రింద చాల ప్రబంధాలు చెప్పబడినై. 'ఏలాప్రబంధం' అనేది సూడప్రబంధాల్లో ఒకటి.

ఏలా, కరణ, ఢేంకీభిర్వర్తన్యా ఝోంబడేన చ

లంభ రాసైకతాలీభి రష్టభిః సూడ ఉచ్యతే ॥

(సంగీ. రత్నా. 4 అధ్యా - 23 శ్లో)

ఏలా, కరణ, ఢేంకీ, వర్తనీ, ఝోంబడ, లంభ, రాస, ఏకతాలీ అనే ఎనిమిది ప్రబంధాలు సూడప్రబంధాలని చెప్పబడతాయని అర్థం. ఏలా సామాన్యం పదమౌతుందని అందులో దేశైల తెనుగు పదం అనీ చినతిరుమలాచార్యుల స్పష్టమైన అభిప్రాయం. తెనుగులో 'లక్షణశిరోమణి' రచించిన పొత్తపి వేంకట రమణ కవి (క్రీ.శ. 1700 ప్రాం) ఏలలనే పదాలంటూ అవి సూళాదుల కనుగుణంగా ఉండవలెనంటూ ఇలా వ్రాశాడు.

"ఇవి సంగీత తాళనిర్ణయములు గీతవృష్టి గీతపుష్టి మాత్రాధిక్య మాత్రలోపమ్ముల రాగ తాళమ్ముల పదమ్ముల నర్జునభరతమ్ము ఏలలని వాని లక్షణమ్ములు చెప్పబడియుండు ; నందు

"కర్ణాటలాట గౌళాంధ్ర ద్రవిళానాంతు భాషితం

ఏళాస్సప్తవిధా జ్ఞేయా ప్రోక్తా మత్యాధి తాళతః"

అన్నారుగావున నీ దేశభాషల పదముల చెప్పవచ్చుననిన్ని, మూడు చరణములకు ఖండికాత్రయము అని పేరుగలదనిన్ని పల్లవము ఉపపల్లవము అనిన్ని, యివి మాత్రాసమక నిబద్ధములైన 'వ'గణాదులతో గూర్చవలెననిన్ని సూళాదుల (క)ను గు (ణ)ముగా నుండవలెననిన్ని, సంగీతరత్నాకరము మొదలైన గ్రంథము(లు) అర్జున భరతాది ఏళాప్రకారంబున పగణాదుల రాగతాళమ్ముల సంగీతరీతిని తేటపడియుండుగాన నీసాహిత్యమార్గంబున లక్షణంబున జొరవవి యట్లుండె." (లక్షణ.శిరో. 3 ఆ-425, 426,427). పదం సూళాదులకు చెందిన ఏల అనేది దీనితో గట్టిపడుతున్నది.

పై సంగీతరత్నాకరంలో చెప్పిన 'సూడ' శబ్దం గీతి విశేషసమూహాన్ని చెప్పే దేశి శబ్దమని కల్లినాథుని వ్యాఖ్య. 'చతుర్దండి ప్రకాశిక' అనే సంగీత గ్రంథం వ్రాసిన వేంకటమఖి (17 శ), సంగీత సారామృతము రచించిన తులజాజి మహారాజు (18 - శ) ఈ అభిప్రాయన్నే అనుసరించారు. కాని కన్నడంలో సుళు+హోది=సుళాది అని విడదీసి చెప్పి

3. Since the 'dēśaila' portion of S.Ca.is not availabnle to us the prabandhādhyāya of S.R. may serve our present purpose. Many prabandha-s, under the heads of sūḍa, āli, viprakīrṇa and sālagasūda are described in this chapter of S.R. Ēlā prabandha is one of the sūḍa prabandha -s·

> 'ēlā karaṇa dēnkībhir vartanyā jhombaḍēna ca
> lambha rāsaikatālībhi rastabhiḥ sūda ucyatē'
> (Sangīta Ratnākara. Adhyā 4-23 sl)

It means ēlā ,karaṇa, dēnkī, vartanī, jhōṁbaḍa, lambha, rāsa and ēkatālī are the eight prabandha-s called sūdaprabandhas It is the clear opinion of Cina Tirumalācārya that ēlā is padam and that as dēśaila it is Telugu padam. In Telugu, Pottapi Venkaṭaramana kavi (circa 1700 A.D) in his work L.S (3 āśvāsa-425,426,427) mentions A B. and S.R. and says that ēlā-s are padam-s coming under sūḷādi-s with rāga, tāla etc, that padam-s can be composed in regional languages on the authority of S.R., that the first 3 lines are called 'khandikā traya' with 'pallava' and 'upa-pallava', that they should be composed with mātrāsamaka-'pa' gaṇa -s (gana-s equivalent to 5 matras each unit, without restriction on the placement of gurus and laghus) That a padam comes under sūḷādi-s is confirmed by this.

Kallinātha's commentary on S R says that the word sūda is an indegenous (deśi) word connoting a certain group of a particular type of songs (gita-s). Vēnkatamakhin, the author of Caturdandiprakāsika (17c) and Tulajāji Mahārāja, the author of Sangīta Sārāmṛta have followed this opinion But in Kannada there is a school of thought which splits the word sūlādi as sulu+hādi

ముముక్షువులు నిత్యానందం పొందటానికి సులభమార్గమని ఒకవ్యుత్పత్తి చెప్పటం ఉంది. ఈ 'సూళాదు' అనే పదాలు భిన్నతాళాల్లో పాడే వేర్వేరు భాగాలుగల కొంచెం పొడ వైన పాటలు. ధ్రువ, మఠ్య, రూపకం, ఝంప, త్రిపుట, అర్థ, ఏకతాళం అనే ఏడు సూళాదిసప్తతాళాలు. కన్నడంలో ఈసూళాదులను కూర్చిన మొదటి వాగ్గేయకారుడు శ్రీపాదరాయరు. వ్యాసరాయరు, పురందరదాసరు సూళాదులు ప్రచలితంచేసిన వారె. ఇవి కన్నడంలోని దాససాహిత్యానికి విశిష్టాలంటారు. సంగీతశాస్త్రంలో 'ఛాయాలగ' మనే పదబంధం 'సాలగ' అయింది. 'కరపాట' అనే పదబంధం 'కైవార'(డ) అయింది. ప్రబం ధాల్లో సాలగసూడ ప్రబంధాలు ఉన్నవి. 'సాలగ' శబ్ద సాహచర్యంతో సూడ శబ్దంకూడ 'సూళ' గా మారినట్లు తోచుతుంది. ఇంక ఈసూళాదికి చేరిన 'ఏల' ఎలా వచ్చిందో చూద్దాం. ఏలా శబ్దాన్ని ఏలకితీగే అనేఅర్థంలో పాటకు పేరుగా చెప్పడం కుదరదు.

'ఏలా' శబ్దం సంస్కృత 'హేలా' శబ్దంనుండి వచ్చిందనటం సులభం. కాని అర్థం పొసగదు. 'హేలా' శబ్దానికి కండ్లు కనుబొమల వికారంచేత తెలియదగిన మనోవికారం అని, తిరస్కారం అని అర్థాలు. ఇది ఒక నది పేరుకూడ. ఏలా ప్రబంధం అనేపాటకు ఈ అర్థాలు సరిపడవు. 'ఏల' శబ్దంలోని శబ్దాంత దీర్ఘం సంస్కృతభాషాలక్షణం వల్ల వచ్చింది 'ఏల' అనేది ద్రావిడ భాషా శబ్దమని చెప్పవచ్చు. 'ఏల' అనే పేరుతో సంస్కృత వృత్తరత్నాకరంలో 15 ఛందంలో పుట్టిన ఒక వృత్తం ఉంది. దీనికి స-జ-న-న-య గణాలు. 6 అక్షరంమీద యతి. మాత్రాసంఖ్య 19 అవుతుంది. ఇదే ఛందస్సునే తెలుగులో అప్పకవి 'ఇల' అనేపేరుతో చెప్పాడు. గణాలు స-జ-న-న-స. 8యతిస్థానం. మాత్రల సంఖ్య 18 అవుతుంది. చిత్రకవి పెద్దన్న 5-8 మీద రెండు యతులు చెప్పాడు. ఈచోట సంస్కృత వృత్తరత్నాకరంలో చివరిగణం 'య' గణం కావటం పొరబాటనకతీరదు. వృత్తరత్నాకరంలో గణం తప్పగా ఎక్కితే తెనుగులో అప్పకవి పేరు తప్పగా చెప్పాడు.

నిజానికి రెండూ ఒకే వృత్తమే. ఏలకు మంఠ్య, ద్వితీయ, కంకాల, ప్రతితాళాల్లో ఒకదాంతో పాడాలని నియమం ఉంది. ఈమంఠ్యాదులకు 18 అక్షరాలు ఉంటాయి. అప్పకవి చెప్పిన గణాలతో ఇది ఏలా భేదం కావచ్చు. ఈఏలలు శ్రోతలకు ప్రయోక్తకు ధర్మకామార్థసిద్ధిదములని చెప్పబడింది. అందుచేత వస్తువు ఉదాత్తంగా ఉంటుంది. 'ఎళు' అనే ద్రావిడ శబ్దానికి ఎత్తు, మిఖ్ఖు, ఉదాత్తత అనే అర్థాలున్నాయి. **(DEDR 851)** ఏళిమలై అంటే ఎత్తైన కొండ. ఏలూరు అన్నపుడు మిఖ్ఖున ఉన్న ఊరని అర్థం. ఏలా శబ్దాన్ని ఇట్లు గ్రహించడం ఒకపద్ధతి. రెండవపద్ధతి: తమిళంలోని 'యాళ్' శబ్దమే ఏలగా మారిందని తలచవచ్చు. 'యాళ్' అనేది ప్రాచీనకాలపు తంత్రీవాద్యం. 'పాన ర్లనే వారు ఈవాద్యంతో గానంచేసేవారు. శ్రీలంకలోని 'జాఫ్నా' నగరం అసలుపేరు 'యార్పాణమ్' యాళ్ వాద్యంతో పాడిన 'పానర్' కిచ్చిన ఊరట. తమిళ సాహి త్యంలో ముల్లై, కురించి, మరుదమ్, నెయ్దల్, పాలై అనే ప్రాదేశిక విభాగాలున్నాయి.

with the etymology that it is 'the easy way to attain bliss for salvation-minded people'. These are longish songs, different parts being sung in different tāḷa-s The seven tālas under sūḷādi are (1) dhruva (2) maṭhya (3) rūpaka (4)jhampa (5) tripuṭa (6)aṭṭa and (7) ēka tāla. In Kannada,Sripādarāya' was the first to compose the sūḷadi-s. Vyāsarāya and Purandaradāsa have popularised them. These songs are said to be characteristic in dāsa sāhitya. In music the word ' chāyālaga' has become 'sālaga'; 'karapāṭa' has become 'kaivāḍa'. Among prabandha-s there are the 'sālaga-sūḍa' variety. With the proximity and influence of sālaga the word sūda also seems to have changed to 'sūḷa'. Let us consider how the word ēlā belonging to sūḍa group could have been derived: 'Ēlā' in the sense of cardomom creeper cannot be the name of a song. It is easy to say that the word ēlā is derived from the sānskṛt word 'hēlā' but the meaning does not fit in. The Sānskṛt word ' helā' has two meanings besides being the name of a particular river. One is emotion inferable from the movement of eyes and eyebrows; another is repudiation These are not suitable to indicate a song. The elongation at the end of the word 'ēlā' may be the result of naturalising into Sanskṛt. One can consider 'ēlā' as a Dravidian word. In Vṛttaratnākara of Sanskṛt prosody there is a vrtta called ēlā under the 15th chandam (metre with 15 letters). The gana-s for this are sa-ja-na-na-ya (IIV+IVI+III+III+IVV); caesura (yati) is on the 6th letter. The number of matra-s will be 19. In Telugu the same metre is called ' ilā' by Appakavi. The gaṇas here are sa-ja-na-na-sa- (IIV+IVI+III+III+IIV); caesura (yati) is on the 8th letter. The number of mātras will be 18. Citrakavi Peddana, another Telugu prosodist lays down caesura on the 5th and the 8th letters. One cannot help saying the ya-gaṇa given in the V.R. in Sanskṛt is a mistake. Similarly the name is given wrongly in Telugu by Appakavi. As a matter of fact both are dealing with the same vrtta . There is a rule that 'ēlā' must be sung with one of the four tālās of maṇthya, dvitīya, kaṁkāḷa and pratitāla and they have just 18 syllables. With the gana-s given by Appakavi this can surely be a kind of 'ēlā'. These ēlā-s are said to give dharma, artha and kāma, both to the listeners as well as singers. So the subject matter will be of exalted nature .The Dravidian word Ēlu means height, elevation, exalted position. (DEDR 851) Ēlimalai means a high mountain Ēḷuru means a town situated on an elevated place. This is one way of interpreting the word ēlā . Another way is to consider the Tamil word 'YAAḶ' changing into Ēlā . 'YAAḶ' is an ancient stringed harp-like instrument. People of Pāṇar community used to sing with the help of this harp. The original name of Jaffna in Sri Lanka is said to be Yārpāṇam, a village or place gifted to a pāṇar who sang beautifully with a YAAḶ. There are regional divisions called Muḷḷai, Kurunci, Marudam, Neidal and Pālai in Tamil literature. Each region has a music (pan) of its own: Mullaippaṇ, Kuruncippaṇ,

ఒక్కొక్క ప్రాంతానికి ఒక రకమైన సంగీతం (పన్) ఉంది: ముల్లైప్పన్, కురించిప్పన్, మరుదప్పన్, నెయ్‌దల్‌పన్, పాలైప్పన్. యాళ్‌వాద్యం అటుతర్వాత ఆయాప్రాంతాల సంగీతానికి కూడా పేరైంది. పాలైయాళ్, కురించియాళ్, మరుదయాళ్, నెయ్‌దలి యాళ్. ఇవి ప్రాచీన తమిళసంగీతంలో ఉండిన సెరుపాలై, కూడిప్పాలై, నడుమలైప్పాలై విల్‌కరిప్పాలై అనే మేళాలే అని తమిళ సంగీత శాస్త్రజ్ఞులు చెప్పున్నారు. పురావస్తు పరిశోధనను అనుసరించి గ్రీసు దేశంలో యాళ్‌వంటి, జగల్, (Zaghl) అనే తంత్రీవాద్యం ఉండేది. సుమేరియన్ తంత్రీవాద్యానికి 'అల్' (al) అనిపేరు. ఈజిప్టు బాబిలోనియా దేశాల్లోను యాళ్‌వంటి తంత్రీవాద్యాలు దొరికినై. కాగా 'యాళ్‌పాట్టు' 'ఏలపాటగా' మారటం సులభమనవచ్చు. తమిళంలోని 'యార్' తెలుగులో 'ఏఱు' అయినట్లుగా ఇది మార్పుచెంది ఉంటుంది.

ఈ ఏలా ప్రబంధాలు (1) గణైల (2) మాత్రైల (3) వర్ణైల (4) దేశైల అని నాల్గు రకాలు. అందులో 'దేశైల' మరల 5 రకాలు.

'కర్ణాట లాట గౌడాంధ్ర ద్రావిడానాంతు భాషయా
దేశాఖ్యైలా బుధైః పంచ ప్రోక్తా మంతాది తాలతః' ॥

(సంగీ. రత్నా. 4 అధ్యా - 114 శ్లో)

(పొత్తపి వెంకటరమణకవి గ్రంథంలో వెనుక చూపిన శ్లోకం సరిగాలేదనేది స్పష్టం)

కర్ణాటైలలో ఆదిమధ్యాంతవర్తులైన అనుప్రాసలుంటాయి. లాటైల ప్రాంతప్రాసతో రస విరాజితంగా ఉంటుంది. గౌడీ గమకప్రాసలు లేకుండా ఒకే రసంతో ఉంటుంది. ఆంధ్రైల నానాగమకాలతో రాగాంశలతో రసభావోత్కటంగా ఉంటుంది. ద్రావిడైల ప్రాసవర్జితంగా భూరిభావరసోత్కర్షగా ఉంటుంది.

4. వివిధ వర్ణాలతో అలంకృతమైనట్టి వివిధార్థ బోధకాలైనట్టి నాల్గు పాదాలతో కూడిన ఛందస్సు 'వృత్తం' అనబడుతుంది. వృత్తబద్ధం కాకుండా అక్షర సంఖ్యానియమంకాని గురులఘువుల నిక్కడిక్కడ నిలపాలనేనియమం కాని లేనిది అర్థాపేక్ష ఉండే (వీరశృంగారాదిరసాలను స్ఫురింపచేసే) అక్షరాలకూర్పు గలది 'చూర్ణపదం' అనబడుతుంది. ఛందోబద్ధమైన అక్షరాలకూర్పు, యతినియమం, అక్షరసంఖ్యానియమం ఉండేది 'నిబద్ధపదం' అనబడుతుంది.

Marudappaṉ, Neidalpaṉ and Pālaippaṉ. Later on the instrument 'YAAḺ' has come to signify the regional music also: Pālaiyāḷ, Kurunciyāḷ, Marudayāḷ, Neidaliyāḷ. Tamil musicologists say that these are but the cerupālai, Kudippālai, Padumalaippā-lai, and vilkarippālai of ancient Tamil music . According to archaeology there was a 'YAAḺ' like harp called 'Zagal' in Greece. The Sumerian harp was called 'āl'. YAAL - like harps were discovered in Egypt and Babylonia. So one can say that YAAḺ-pāṭṭu could have easily changed into ēlappāṭṭu, ēlapāṭa. The change could have occured in the same way as yāru (Ta) › ēru (Tel) meaning a river.

These ēlā-prabandha -s are of 4 types : (1) gaṇaila (2) mātraila (3) varṇaila and (4) dēśaila. Again among them dēśaila is of 5 kinds : Karnāṭa, Lāṭa, Gauḍa, Āndhra and Drāviḍa varieties:

'karnāṭa lāṭa gauḍāndhra drāviḍānaṁtu bhāṣayā

dēśākhyailā budhaiḥ panca prōktā manṭhādităḷatah'

(S.R.4 adhya - 114 sl)

(Obviously the sloka cited from Pottapi Vēnkaṭaramana Kavi earlier is not correct). Karñaṭailā has alliterations in the beginning, the middle and the end. Lāṭaila has one rasa only without any gamakas and prāsas. Āndhraila has various gamakas, rāgāmśās bursting with rasa and bhāva. Drāviḍaila has great bhāva and rasa but without assonance.

4. Embellished by various letters and expressive of various meanings a metrical compositon of 4 lines or a stanza is called 'vṛttam'.

That which is not framed-in like a vṛtta, which has no fixation of number of letters or the placement of gurus and laghus (stressed and unstressed syllables in English) but composed with an eye on the expressiveness of sentiment of letter is called 'cūrṇapadam.

That which has a composition of prosodical frame, obligatory caesura and fixation of number of letters is called 'nibaddha padam.

కం॥ అందఱిలోఁ బదమార్గ
చ్ఛందో మూఢాత్ము కవిత ఛందంబుల గో
విందు పదభక్తి విరహిత
మందుని ధర్మక్రియా క్రమంబున నడఁగున్॥ 19

తా॥ కవిత్వం చెప్పేవారందఱిలోకి పదకవితా ప్రస్థానానికి సంబంధించిన ఛందః పద్ధతి తెలియనివాని కవిత్వం ధర్మాచరణం చేసే వారందఱిలోకి గోవిందుని పాదాలయందు భక్తిలేకుండ వేదమంత్రాలతో చేసే ధర్మక్రియాల్లాగ తక్కువ రకమౌతుంది.

వ్యా॥ వేదమంత్రాలతో విధివిధానమైన నిష్ఠురాచారంతో జపహోమయజ్ఞాదులు చేసినంత మాత్రాన చాలదు. గోవిందుని పాదాలయందు భక్తికూడా ఉన్నప్పుడే ఆధర్మక్రియలు శ్రేష్ఠంగా ఉండి సార్థకమౌతాయి. అలాగే ఛందోబద్ధంగా గణయతిప్రాస నియమాలు తప్పకుండా కవిత్వం చెప్పినంత మాత్రాన చాలదు. అది భగవత్సంకీర్తనమై దేవస్తుత్యాత్మకమైన పదరచనగా ఉన్నప్పుడే ఆకవితారచన శ్రేష్ఠంగా ఉండి సార్థకమౌతుందని అభిప్రాయం. పద్యకవులు ఈసడించిన పదకవిత దేవస్తుత్యాత్మకమై కవిత్వానికే సార్థక్యాన్ని శ్రేష్ఠత్వాన్ని కల్పిస్తుందనే కవి అభిప్రాయం గమనించదగ్గది. అలాగే కర్మఠులు ఈసడించే భక్తి ధర్మాచరణానికే సార్థక్యాన్ని శ్రేష్ఠత్వాన్ని కల్పిస్తుందనే అభిప్రాయంకూడ గమనించదగ్గదే.

1. 'పదం' అంటే ఇక్కడ దేవస్తుత్యుత్యాత్మకంగా కూర్చిన పాట అని గ్రహించాలి (పదనిర్యుక్తం).

2. 'ఛందస్' అనే మాటకు వేదం, గణయత్యాదులతో పద్యరచనను పదరచనను చెప్పే శాస్త్రం, స్వాతంత్ర్యం అని అర్థాలు. 'పదమార్గచ్ఛంద' మన్నచోట పదరచనా ప్రస్థానానికి చెందిన రచనాక్రమాన్ని బోధించే లక్షణ శాస్త్రం అని అర్థం. రెండోపాదం చివర 'ఛందంబుల' అన్నచోట వేదాలతో అని అర్థం.

3. 'ధర్మం' అనే మాటకు 'సర్వం ధరతీతి ధర్మః' (అన్నింటిని ధరించేది) అనీ 'ధ్రియతేజనైరితి ధర్మః' (జనులచేత పూనబడేది) అని వ్యుత్పత్తి. వేదచోదితమైన ధర్మంలో ఆచారం నిష్ఠురంగా ఉంటుంది. వేదం (1) సంహిత (2) బ్రాహ్మణం (3) అరణ్యకం (4) ఉపనిషద్ అని 4భాగాలు. వీటిలో బ్రాహ్మణం యజ్ఞయాగాది క్రతువుల స్వరూపాన్ని వాటిని నిర్వహించే క్రమాన్ని చెప్తుంది. సంహితలోని మంత్రాలు ప్రయోగసమయంలో గుర్తుండవలసిన అర్థాన్ని జ్ఞప్తిచేస్తాయి.

ఈవేద చోదితమైన ధర్మాన్ని గూర్చి విపులంగా చర్చించే దర్శనం జైమినికృతమైన 'పూర్వమీమాంస'. ఇది కర్మాచరణాన్ని మాత్రమే చెప్పడం వల్ల ఈశాస్త్రంనిరీశ్వరమని **(atheistic)** కొందరంటారు. 'యజ్ఞోవై విష్ణుః' అని యజ్ఞాన్ని విష్ణుస్వరూపంగా వేదం చెప్తుండగా యజ్ఞయాగాదిక్రతువులను చెప్పే వైదికదర్శనం నిరీశ్వరం కావటానికి అవకాశం లేదు. ఈశాస్త్రంలో భగవంతుని గూర్చి నేరుగా చెప్పకపోయినా 'అపూర్వం' 'అదృష్టం'

Verse 19 ,

Tr. Among all the poets the poetry of one who is ignorant of the metrics of Padakavita will be inferior just as the dharma-kriyas (religious rituals taught by Vēda) of one done with Vēdamantras but without bhakti in the Feet of Gōvinda will be inferior.

Com: It is not enough if one performs japa (repeating mystic syallables) hōma (sacrificing certain substances in the sacred fire or water) and yajña (scrificing certaince substans for certain gods) etc. with Vēda mantras and rigorous ācāra-s. It is only when there is devotion (bhakti) to the Feet of Gōvinda that the deeds of dharma become meaningful and the best. Similarly it is not enough if one composes poetry according to prosody and without defaulting on ganas, yati and prāsa. It is only when it is hymnal, in praise of God and a song (pada) that the poetic composition becomes the best and meaningful The fact that our author opines that padakavita, deprecated generally by versifiers, used for hymnal purposes becomes the best and most meaningful poetry may be noted. Again the opinion that bhakti, generally deprecated by ritualists, makes the religious deeds best and most meaningful, may also be noted.

1. The word 'pada' here has to be understood in the sense of a song in praise of God. (Pada-niryukta).

2.The word 'chandas' carries three manings namely vēda, prosody and freedom. The phrase pada-mārga-chanda means prosodical rules of composition of padam. The word chandaṁbula at the end of the second line means vēdas or vēdamantras.

3.The word 'dharma' has the etymology' sarvam dharatīti dharmaḥ '.(that which bears all) and' dhriyatē janaiḥ iti dharmaḥ' (that code of conduct taken on by men) Here 'dharma' as prescribed by Vēda is intended: that is in the form of japa, hōma and yāga. The ācāra in Vaidika dharma is rigorous. Veda is in 4 parts. (1) Saṁhita (2) brāhmaṇa (3) āranyaka and (4) upanisad. Among them the brāhmaṇa teaches the performance and conduct of kratus (sacrifices) The mantras in the samhita reminds the performer about the meanings that he should remember at the time of the performance. Jaimini's Pūrva-Mīmāṃsa is the system of Philosophy that discusses this 'dharma' enjoined by Vēda. Because it teaches only

అనే ముఖ్యాంశాలు చెప్పబడ్డాయి. ఇవి భగవంతునికి ఉపలక్షణంగా తీసికోదగ్గభావాలు. వైదిక ధర్మంలో 'శ్రద్ధ' గా చెప్పబడిందే 'భక్తి' అనిపించుకుంటుంది. వైదిక ధర్మాచరణంలో కర్మరత్వంతో పాటు భక్తికూడా అవసరమే. భక్తిలేని కర్మరత్వం, భగవత్సంకీర్తనం చెయ్యని కవిత్వం హీనమంటున్నాడు మనకవి. విష్ణుసహస్రనామపీఠికా భాగంలో

'కోధర్మస్సర్వ ధర్మాణాం భవతః పరమోమతః' అని ధర్మజుడు అడిగిన ప్రశ్నకు భీష్ముడు సమాధానంగా చెప్పిన

'ఏష మే సర్వధర్మాణాం ధర్మోఽధిక తమో మతః
యద్భక్త్యా పుండరీకాక్షం స్తవైరర్చేన్నరస్సదా'॥

అనేది కర్మరూపమైన అర్చనకు కావలసిన భక్తిని స్తవరూపమైన ధర్మాన్ని రెంటిని చెప్తున్నది. కవికి కర్మిష్ఠికి 'పదభక్తి' అవసరం. కవివిషయంలో అది స్తవరూప పదరచన. కర్మరుని విషయంలో గోవిందపదభక్తి. ఛందస్సు వేదపురుషుని పాదాలని చెప్పటం ప్రసిద్ధమే.

4. 'భక్తి' అన్నప్పుడు భక్తుడు, భగవంతుడు - ఇద్దఱు ఉంటారు. కనుక ఇది ద్వైత విశిష్టాద్వైతానుయాయులకు ముఖ్యమైన సాధనశాస్త్రం. భక్తిశాస్త్రాలుగా (1) నారద భక్తిసూత్రాలు (2) శాండిల్య భక్తిసూత్రాలు ప్రసిద్ధాలు. రూపగోస్వామి 'ఉజ్జ్వలనీల మణి' కృష్ణభక్తినే బోధిస్తుంది. మధుసూదనసరస్వతి 'భక్తిరసాయనం' భక్తిని 'చిత్త ద్రుతి' స్థాయి భావంగాగల ఒక రసంగా నిరూపిస్తుంది. ఇవన్నీ సంస్కృత గ్రంథాలు.

the ritualism some people say it is atheistic. As Vēda says Viṣṇu is Yajña (yajñō vai viṣṇuḥ) the system of philosophy that teaches about the Vedic sacrifices cannot be atheistic. Though God is not directly mentioned in this philosophy the concepts of 'apūrva' and 'adrsta' are expounded here. These concepts connote only the omnipotent God What is described as 'śraddhā' (earnestness) in Vēdadharma can be called bhakti in ordinary terms. In the performance of Vēdadharma,bhakti is also required along with ritualistic rigour. Our poet says ritualistic rigour without bhakti and poetry which does not praise God are inferior. In the prologue of Viṣṇu Sahasranāma, Dharmaja asks: 'Kōdharmaḥ sarva dharmānām bhavatah paramō matah?' (what is the dharma of all dharmas according to your considered opinion?) Bhīsmā replies:

'ēṣa mē sarva dharmānām dharmōdhikatamō mataḥ
yad bhaktyā pundarīkākṣam stavairarcēnnarassadā'

(Man should worship the White -Lotus Eyed God with hymnal compositions with bhakti. This is the best dharma of all dharmas according to me). This speaks of bhakti being necessarv for the ritual of worship as also the praise of God as dharma. Kavi and Karmisthi (the ritualist) both need pada-bhakti. In the case of the poet it is hymnal composition. In the case of the ritualist it is bhakti in the Feet of Gōvinda. It is well known that prosody is described as the Feet of Vēdapuruṣa.

4. The concept of bhakti implies the duo , the bhakta (devotee) and Bhagavān (the God). So this is a practical discipline important to dualists and visiṣṭādvaitins (1) Nārada bhakti sūtras (2) Śāndilya bhakti sūtras are well known works as bhakti-śāstras. Rūpagōswamy's 'Ujjvalanīlamaṇi' teaches Kṛṣṇa bhakti exclusively. Madhusūdana Sarasvati's Bhakti Rasāyana establishes 'bhakti ' as a rasa with 'citta druti' as sthāyi-bhāva. These works are all in Sanskṛt.

కం॥ కృతి చెప్పిన యాతఁడలం
కృతియుఁజమత్కృతియుఁ గల్గఁగీర్తించినచోఁ
గృతియగు నటుగాక యహం
కృతిఁగృతి సేయంగ మిగుల గేలింబడఁడే 20

తా॥ ప్రబంధ రచన చేసిన వాడు అలంకారం చమత్కారం ఉండేటట్లుగా స్తుతిస్తే తన ఉద్దేశం చక్కగా నెరవేరిన వాడౌతాడు. అలాకాకుండా అహంకారంతో పదం కూర్చితే అతడు మిక్కిలిగా నవ్వులపాలు కాకుండునా? అయితీరుతాడని అభిప్రాయం.

వ్యా॥ దేవస్తుత్యాత్మకమైన పదరచనలో కూడ అలంకారచమత్కారాలు ఉండాలని, అప్పుడే పదకర్త కార్యసిద్ధి పొందిన వాడౌతాడని, అహంకారంతో కూర్చితే ఆ కృతి నవ్వులపాలు కాకుండా ఉండదని కవి చెప్తున్నాడు. ప్రకృష్టమైన బంధం - అంటే మేలైన కూర్పు కలది - ప్రబంధం. కృతము అంటే పనితనం, కలది కృతి. పదరచనలో అలంకారచమత్కారా లుంటేనే కర్తకు సిద్ధి (success). అలంకారం అంటే అందం చెయ్యటం; అలమ్ = చాలు అనేటట్లుగా చెయ్యటం; ఇంతకంటే అందంగా చెయ్యలేము; ఇది చాలా తృప్తిగా ఉంది అనిపించేటట్లు చెయ్యడం. ఈ అందానికి ఫలం తృప్తి. ఈ అలంకరించడం అనేది రచనలో శబ్దాలంకారరూపంగాను అర్థాలంకార రూపంగాను ఉండవచ్చు. పదరచనలో ముఖ్యంగా అనుప్రాస రూపమైన శబ్దాలంకారం తప్పకుండా కనబడుతుంది. 'అంఘ్రౌ ఖండద్వయం సానుప్రాస మేకేనధాతునా' (సంగీ. రత్నా. 4-33) ఇత్యాదిగా ఏలాప్రబంధ లక్షణం. అర్థాలంకారాలూ ఉండవచ్చు. పాట అనేది ధాతువుకు ఆధారభూతంగా వచ్చే 'మాతు' గనుక శబ్దాలంకారానికే ప్రాధాన్యం. చమత్కారం అభిప్రాయాన్ని చెప్పేతీరును బట్టి కలుగవచ్చు. ఇది అర్థక్రియా పద్ధతి కావచ్చు, అర్థాలంకారమూ కావచ్చు. సౌంద ర్యచమత్కారాలు లేకపోతే అలంకారప్రయోజనం సిద్ధించదు. గర్వంతో రచనచేస్తే అది నవ్వులపాలు అయితీరుతుంది. లలితకళల్లో దేనికి సంబంధించిన కృతి రచన అయినా సరే కర్త అహంకార నిరాసం చేసుకోవడం అవసరం. కాళిదాసాది మహాకవులు కూడా కావ్యాదిలో స్వీయాహంకారనిరాసం చేయ్యడం ప్రసిద్ధమే. తన అహంకారాన్ని దుల్చివేసుకుంటేనే కృతికర్త తానుచేపట్టిన వస్తువు భావకోశం (emotional sheath) లోకి ప్రవేశించగలుగు తాడు. లేకపోతే లేదు. ఇంగ్లీషు సాహిత్యంలో కీట్స్ మహాకవి దీన్నే 'నెగెటివ్ కేపబిలిటీ' (Negative capability) అని వ్యవహరించాడు. 'భజ సేవాయాం' అనే ధాత్వర్థాన్ని బట్టి భజించుట భక్తి; అంటే సేవించుట అనిఅర్థం. అహంకారం వదలుకుంటేనే భక్తి సాధ్యం అవుతుంది. పదకర్త అహంకారం వదలుకొని రచన చేయ్యాలి అన్నపుడు అది దేవస్తుత్యాత్మకమైన రచన కనుక భక్తితో రచన చెయ్యాలి అని చెప్పినట్లయ్యింది.

1. పద్యప్రారంభంలోని 'కృతి' - 'పదనిర్యుక్తం' 'ప్రబంధం' అనే అర్థంలో వాడ బడింది. ఇది కళారచనకు సంబంధించింది. మూడోపాదం మొదట ఉండే 'కృతి' కార్యసిద్ధిని పొందినవాడు, తలచిన పనినెరవేరినవాడు అని మాత్రమే కాకుండా 'పుణ్యుడు' అనే అర్థంలో కూడా వాడబడింది. అనగా కళారచనలో సిద్ధికలగటం మాత్రం కాక పుణ్యంకూడా సంపాదించుకుంటున్నాడన్నమాట. కృతి అనేది 26 ఛందములలో 20వ ఛందానికిని పేరు. 20 అక్షరాలపాదం ఉండేది కృతిఛ్ఛందం.

Verse 20:

Tr. If the composer of a kṛti hymns it with alamkāra and camatkāra he will become successful. As against this if he composes with haughtiness would he not become a laughing stock? (certainly becomes a laughing stock).

com. The author says that even a hymnal composition like a kṛti (padam) should possess the attributes of alaṃkāra and camatkāra for the success of the composer and that haughtiness would make the work only a butt of ridicule. A prabandha means that which has the best composition. A kṛti means that which has the workmanship. The composer attains success only if the composition has the attributes of alaṃkāra and camatkāra. The word alaṃkāra means beautification; beautification to the point of saying 'enough,we cannot further improve it'; to the point of making it appear highly satisfactory. Satisfaction is the result of this beauty. This beautification in a composition may be in the form of śabdālaṃkāra or arthālaṃkāra (verbal or semantic figures of speech). In a pada-composition verbal form of alliteration is incorporated as a rule: for 'anghrau khanda dvayamsānuprāsam ēkēna dhātunā' etc. is the regulation for ēlā prabandham. Arthālaṃkāra-s also can be there. But since a musical composition is the 'mātu' part of a song coming in support of its 'dhātu' verbal alliteration is more important Camatkāra may be experienced by the mode of expression of an idea; this may be arthakriyā paddhati or merely a semantic figure of speech. The purpose of alaṃkāra is not served if it does not result in beauty and sensitiveness. If one composes with haughtiness his work is sure to become a laughing stock. It is well known that great poets like Kālidāsa and others have deliberately expressed their humility as a mark of shedding their own haughtiness. Only when an artist sheds his encrusted ego then only will he be able to enter the emotional sheath of his subject matter John Keats has called it 'negative capability'. From the verbal root ' bhaja sevāyām' is derived the word bhakti which means serving. Only when haughtiness is dropped will bhakti be possible. When it is said that the composer of a padam should first shed his haughtiness and then compose, it is tantamount to saying that he should compose a padam, which is in praise of God or Deity with devotion.

1, The word kṛti at the beginning of the verse is used in the sense of padaniryukta or prabandha This pertains to an artistic composition The word kṛti at the beigning of the third line is used not merlely in the sense of one who has obtained success or one who has become successful but also one who has become meritorious with ' punya'. Again krti is also one of the 26 types of metres in Sanskṛt prosody. The metre with 20 letters for its line is called Krti chandas.

2. అలమ్+కృ+తి-చాలు అనేటట్లుగా అందగించటం అలంకృతి. కాని అందాన్ని నిర్వచించటం కష్టం. తృప్తి, వాల్లభ్యం అనగా కోరవలసినవారు కోరటం, దీనికి ఫలం. ఈ అలంకారాలు గజ్జెలు, అందెల్లాగా బాహ్యాలు. కాని మితంగా ఉండి చాల ఒప్పిదంగా ఉండాలి. రెండో అంశం ఇవి పనిగట్టుకొని నగలు దిగవేసుకొన్నట్లు ఉండక ప్రయత్నరహితంగానే ఒప్పిదం ఉన్నట్లు కూర్పబడాలి (అపృథగ్యత్న నిర్వర్త్యములు కావాలి).

3. చమత్కారం అనేది ఒకవస్తువుమ చూడగానే తాత్కాలికంగా మనసు విప్పారినట్లు కావటం. ఇది ముఖవికాసంలో కనబడవచ్చు. దీన్నే మనం ఆశ్చర్యం అంటుంటాము. రచనలోని ఒప్పిదంవల్ల మనస్సు అనుపదమూ విప్పారుతూ పోవటమే చమత్కారం.

4. కీర్తి అంటే దానాదులవల్ల కలిగే పేరు ప్రతిష్ఠలు. యశస్సు అంటే వ్యక్తిత్వ విశేషం వల్ల కలిగే ప్రతిష్ఠ. కీర్తించటం అన్నపుడు భగవంతుని ఔదార్యకారుణ్యాదులను చెప్పడం అని ముఖ్యాభిప్రాయం. గాంభీర్యశౌర్యాదులను వర్ణించటం (గుణకీర్తనం) అనేది గౌణాభిప్రాయం.

5. అహంకృతి - 'నేను' అనే భావంలోగల గర్వం, మదం. 'అహంతా' అనేది నేను అనే ఎఱుకమాత్రం. 'అస్మితా' (I am) అనే తానన్మాత్రమైన ఎఱుకఅన్నమాట. వర్ణసమామ్నాయంలో అకారం మొదలుకొని హకారం వరకుగల వర్ణాలను సమాహారంచేసి మకారంతో మూసివేస్తే 'అహమ్' అవుతుంది. ఈ 50 అక్షరాల- మాతృకల-కూర్పే కాళికాదేవి మెడలోని పుఱ్ఱెలదండ అని శాక్తేయులు చెప్తారు. వర్ణమాతృకల చైతన్య సమాహారమే వ్యష్టిచైతన్యమని అభిప్రాయం. కర్పూరాది స్తోత్రం ఈవివరణకు ముఖ్యమూలం.

ఈఅహంకారం సాత్త్వికాహంకారమని రాజసాహంకారమని తామసాహంకారమని మూడు రకాలు. ఈపద్యంలో రాజసతామసాహంకారాలే గ్రహించాలి.

2 The word 'alaṁkṛti' can be split up as 'alam+kṛ+ti' meaning beautifying to the point of saying 'enough'. But beauty is a concept difficult to define . Satisfaction, affection of the beloved are its good results. These embellishments are external like anklets, bells etc but they have to be sparse and must sit well on the body. The second point is that they should not appear to be deliberately donned but that they must appear casual yet impressive.

3.A sudden sense of expansion of mind felt by the perceiver is called camatkāra It may appear in a flash of brightness on the face of the perceiver. We usally refer to it as 'surprising' A sense of expansion experienced by the perceiver at every step on account of the prettiness of the composition is camatkāra

4. Kīrti is the reputation gained on account of one's generosity and philanthropy. Reputation on account of one's own personality is ' yaśas' In a hymnal compostion praise of God's grace and generosity is the important idea; praising of other qualities is secondary

5.' ahaṁ kṛti'-is haugtiness contained in the thought 'I' Ahaṃtā-is mere awareness of one's self, it is just that much of awareness as we have when we say 'I am' (asmitā). When all the alphabets starting with the vowel' a' and ending with' ha' are signified with these first and last letters closing it with 'm' it become a-ha-m. The fifty Sanskṛt alphabets are said to embellish Goddess Kāli as a garland of skulls, according to Śākta tradition The hymn Karpūrādi stōtra addressed to Kāli is the most famous one in this respect This . ahaṃkāra is of three grades called sātvika, rājasika and tāmasika Only the rājasa and tāmasa types are to be considered in this verse

తే॥గీ॥ పెటులు నేరక చూఁడిన బెనురవంబు
లొదవ లక్ష్యంబునై నఁబ్రయోక్తనైన
సాధనమునైనఁ దెలుచు నీనరవిగాదె
సంప్రదాయంబు నెఱుఁగని జడునికవిత 21

కం॥ వరదానంబున నైనను
గురుముఖమున నైనఁదెలిసికొను కవివలుకుల్
వరమామృతమౌ లేదా
దురహంకృత కవిత నోరఁదోఁడంద్రు బుధుల్ 22

తే॥గీ॥ సంప్రదాయాగత జ్ఞానసహితుఁడైన
మనుజు సత్కవితయు వేదమంత్రసమము
అదియు చాలదె శ్రీవేంకటాచలేశు
చరణములు గను మనువునశ్వరణ మేల 23

తా॥ తెలియక కాల్చినప్పటికి పెట్లుక్రోవి పెద్దచప్పుడుతో దానికి గుఱిగానున్నదానిని గాని, నడపిన వానినిగాని, కడకు క్రోవినేగాని నశింపజేస్తుంది. సంప్రదాయం తెలుసుకోని తెలివిమాలినవాని కవిత్వంకూడ ఇలాగే లక్ష్యాన్నికాని చెప్పినవానినికాని చివరకా కవితనేకాని పాడుచేస్తుంది. (21)

దేవతావరప్రసాదం వల్లగాని గురువునోటిగుండకాని తెలిసికొనే కవిమాటలు అమృతప్రాయాలే ఔతాయి. అలాతెలుసుకోకుండ నేనే చెప్తానని చెప్పినకవిత నోరనే గుంటలో త్రవ్విన మట్టిలాంటిదని తెలిసిన వారంటారు. (22)

సంప్రదాయజ్ఞానం కలవాడు చెప్పినకవిత్వం సత్కవిత్వమై వేదమంత్రాలతో సమానమౌతుంది. శ్రీ వేంకటేశ్వరుని పాదపద్మాలుతెలుసుకోడానికి అలాంటి కవిత్వమే చాలు. వేరే మంత్ర జపం చెయ్యనక్కఱలేదు. (23)

వ్యా॥ ఈ మూడు పద్యాలు సంప్రదాయానికి ఉండే ప్రాముఖ్యాన్ని చెప్తాయి. జడునికి ఎలాగూ గురువు దైవం రెండూ ఉండవు. అలాంటివాడు సంప్రదాయజ్ఞానం లేకుండా చెప్పే కవిత్వం ఎలా కీడు చేస్తుందో తొలి పద్యం చెప్తుంది. జడుడు కాకపోయినా గురువువల్లకాని దేవతా ప్రసాదం వల్లగాని సంప్రదాయం తెలుసుకోకుండా చెప్పేవాని కవిత్వం గుంటలో మన్ను త్రవ్వినట్లు నోటికి మాత్రం చేద్పాటవుతుందని మలిపద్యం చెప్తుంది. గురుశిష్య పరంపరాగతంగా వచ్చిన జ్ఞానంతో చెప్పిన కవిత్వం వేద మంత్రంతో సమానంగా ఉండి జ్ఞానమోక్షాలకు కారణమౌతుందని మూడో పద్యం చెప్తుంది. సంప్రదాయమనేది గురుశిష్యపరంపరగా వచ్చిన పరిజ్ఞానం. అది శ్రేయస్కరం. శ్రేయస్సు అంటే రాగలశుభం. అది ఐహిక సుఖం కావచ్చు. ఆముష్మికంగా స్వర్గసుఖం కావచ్చు, మోక్షం కూడా కావచ్చు.

'సర్వాగమానా మాచారః ప్రథమం పరికల్పితః
ఆచార ప్రభవోధర్మో, ధర్మస్య ప్రభురచ్యుతః'

అనే విష్ణు సహస్ర నామస్తోత్ర శ్లోకాన్ని సంప్రదాయపరంగా అన్వయించుకోవచ్చు. ధర్మశాస్త్రం కూడా కుటుంబ సంప్రదాయాన్ని కుల సంప్రదాయాన్ని పాటించమనే చెప్తుంది. కవిత్వంలోను సంగీతంలోను అంతే. జడుని నోటి కవితను పెట్లు క్రోవితో పోల్చి చెప్పడంలో వాక్కు అగ్నితత్త్వమని, అక్షరాల మాతృకావిజ్ఞానం, తత్త్వాలు, విషామృతాది లక్షణాలు, కృతికర్త కృతి భర్తలకు జ్యోతిష సంబంధమైన పొంతనం వగైరాలు తెలియకుండా చెప్పే కవిత్వం కీడు చేస్తుందనే అభిప్రాయం ఉన్నట్లుకనబడుతుంది. ఈ సంప్రదాయక విజ్ఞానం తెనుగులక్షణ గ్రంథాల్లోను తెనుగు నాట పుట్టిన సంస్కృత లక్షణ గ్రంథాల్లోను విశేషంగా ఉంది. మంత్రోపాసన చేసి దేవతా ప్రసాదం వల్ల చక్కటి ప్రతిభనుపొంది కవిత్వం చెప్పటం గాని గురు శుశ్రూషచేసి పాండిత్యం సంపాదించి కవిత్వం చెప్పటంకాని చిరకాలంగా వస్తున్న సంప్రదాయాలే. ఈ రెండూ కాకుండా స్వయంకృషితో సాధన చేసిన కవిత్వం నోటికి శ్రమ మాత్రమే అవుతుందని తర్వాత పద్యంలో కవి చెప్తున్నారు. దేవతా ప్రసాదం వల్లగాని గుర్వనుగ్రహం వల్లగాని సంప్రదాయం తెలుసుకొన్న వాని రచన వేదమంత్ర సమమంటున్నారు గ్రంథకర్త. మంత్రం సరహస్యం. సంప్రదాయజ్ఞానమనేది ఆ రహస్య జ్ఞానమన్నమాట. అది తెలిసినవ్వారు రచనకు గొప్ప శక్తి వస్తుందని అభిప్రాయం. వేదాధ్యయనం గురుశిష్య పరంపరాగతమే కాని స్వయంకృషి లభ్యం కాదు. అట్లే ఇక్కడ కూడ. శ్రీ మద్రామాయణ శ్రీమహాభారతాలకు వేద తుల్యత్వం, మార్కండేయ పురాణాంతర్గతమైన దుర్గాసప్తశతికి మంత్రత్వం, శంకరకృత సౌందర్యలహరికి శ్రీ విద్యామంత్రతంత్ర గౌరవం ఈ సందర్భంలో గమనింపదగ్గవి.

1. సంప్రదాయం అన్నపుడు రహస్యంగా చెప్పబడిందని అభిప్రాయం.
2. వేంకటాచలేశు చరణములు- అన్నపుడు 'పాదోऽస్య విశ్వాభూతాని' అనే పురుష సూక్త శ్రుతిని బట్టి సృష్టిరూపమైన చతుర్దశ భువనాలు, అందలి ప్రాణులు భగవంతుని పాదస్థానీయములని గ్రహించాలి. భగవంతుని చరణాలు తెలుస్తాయి అంటేసృష్టి రహస్యం తెలుస్తుందని అభిప్రాయం.
3. 'మను' అనే సంస్కృత శబ్దానికి మంత్రమని అర్థం. పునశ్చరణం అనేది మంత్ర శాస్త్రంలో మాట. మంత్రజపం చెయ్యటం అని అర్థం. మంత్రసిద్ధికి అక్షరలక్ష అని కాని నియతమైన జపసంఖ్య కాని ఉంటుంది. నియమంగా ఆ జపసంఖ్యను నిర్వహించటం పునశ్చరణ చెయ్యటం అంటారు.

"sarvāgamānām ācāraḥ prathamam parikalpitaḥ
ācāraprabhavō dharmō, dharmasya prabhuracyutaḥ'

Even Dharmaśāstra advises one to follow the tradition of family as well as one's own community So is it in poetry or music. In comparing the poetry in the mouth of a stupid with a pipe-gun or cannon the author seems to have in his mind the following points: Vāk is agnitatva (vāg arcih'-Bṛhadāraṇyaka upaniṣad 6-2) poetry without the knowledge of mātṛkā vijñana, the tattvas of letters, their poisonous or nectar-like effects, the astrological compatibility between the poet and the patron- may become harmful Much of this traditional knowledge may be found in the laksana grantha-s in Telugu as also similar works written in Sanskṛt in the Telugu country Poetic talent through apprenticeship and study under a guru or the grace of a Deity through mantrōpāsana have been the two hoary traditions in India. In contravention of these, if one practices on his own, such poetry, the author says in the next verse, will only be a strain on his vocal chords. Poetry by one who has obtained the knowledge of tradition either through a guru or the grace of a Deity is equal to Vēdamantra, says the author A mantra is esoteric (sarahasya). Saṁpradāya jñāna pertains to this secretive aspect. The idea is that the composition gets great power when the esoteric aspect is known . Vedādhyayana has always been through the tradition of Guru and śiṣya only. So is here. One can take note of the fact that Srīmad Rāmāyana and Srī Mahābhārata are treated as Vēda-tulya, the Durgā-sapta-śati found in Mārkandēya Purāṇa, is honoured with its every sloka being treated as a mantra and Soundaryalahari of Srī Śankara is treated as mantra and tantra śāstra

1 Saṁpradāya should be understood as teaching with its esoteric aspect.

2 Vēnkaṭācalēśu Caraṇamulu= Feet of the Lord of Vēnkaṭācala. As per the Vēdamantra 'pādōśya viśvā bhūtāni' of Puruṣa Sūkta, all the fourteen worlds and all the living beings form the part of the Lord's Feet. To say that one realises the Feet of the Lord would mean that one would know the secret of the Lord's creation.

3 The Sānskrt word 'manuḥ' means mantra. Punascaraṇa is a technical term in mantraśāstra. It just means repeating the mantra (japa) If one wants to attain success in a particular mantra he will have to do japa of the mantra a stipulated number of times. Generally, it may be hundred thousand times for each letter of the mantra or a particular fixed number. The japa done in this connection is called punascaraṇa.

కం॥ పదమగును సుప్తిఙంతము,
పదమవయవ, మవయువియును బదమనఁబరఁగున్
దుదిసీ తెఱంగులన్ని యుఁ
బదకవితా మార్గ సార్వభౌముఁడు దెలిపెన్ 24

వ॥ అందు నవయవ పదం బెట్టిదంటేని

కం॥ విదిత చతుష్పాదంబగు
నది వృత్తం, బదియధాతు, వవయవ సంజ్ఞం
బదియు యని యన్నయార్యుఁడు
పదిలముగా భరతశాస్త్ర పద్ధతిఁబలికెన్ 25

తా॥ సుబంత మనబడే నామవాచక పదమైనా తిఙంత మనబడే క్రియాపదమైనా పదమౌతుంది. పదం అవయవము కూడా ఔతుంది. అవయువి కూడాపదమనిపించుకుంటుంది. పదకవిత్వ మార్గానికి సార్వభౌముడైన అన్నమాచార్యుడు ఈ చందాలన్నీ చెప్పి ఉన్నాడు. (24)

ఇంక అవయువ పదం ఎలాంటిదో చెప్పబడుతున్నది. స్పష్టంగా నాల్గు పాదాల్లో ఉండేది వృత్తం. అదే ధాతువు. అవయుపమనే పేరుతో పిలువబడేది అదే- అని భరతశాస్త్ర పద్ధతిగా అన్నయార్యుడు చెప్పాడు. (25)

వ్యా॥ ఈ చోటి రెండు పద్యాల్లో తొలి పద్యం 'పద'మనేదాన్ని పరిచయం చేసి గీతిపరంగా అవయువ, అవయువి భేదాన్నిప్రవేశపెడుతున్నది. రెండో పద్యం అవయువ పదాన్నిగూర్చి చెప్తున్నది.

'సుప్తి ఙంతం పద'మ్మనేది సంస్కృత వ్యాకరణ ప్రసిద్ధమైన అంశం. 'సుప్పు'లనే నామ విభక్తులచేత నామవాచకాలైన పదాలను సుబంతాలని 'తిఙె'లనబడే క్రియావిభక్తులుచేరిక్రియలైన పదాలను తిఙంతాలని అంటారు. భాషలోని నామవాచకాలుక్రియలు అయిన వాటిని 'పదం' అంటారని అభిప్రాయం. భాషలో కనబడే ఉపసర్గలు, అవ్యయాలు, తద్ధితాలు అనేవాటికి ఈ వ్యవహారం వర్తించదు. భరతుడు వాచికాభినయ సందర్భంగా కవి నటుల శిక్షకోసం వ్యాకరణచ్ఛందస్సుల్ని చెప్పినాడు. ధ్రువాగాన సందర్భంగా (32 అధ్యా.) 'యత్కించి దక్షరకృతం తత్సర్వం పదసంజ్ఞితమ్మ'ని పదరచనా పరంగాను చెప్పినాడు. అన్నమయ్య భరత మతాన్ననుసరిస్తూ పద రచనాపరంగా ఈ పద్యాల విషయాలు చెప్పినట్లు గ్రంథకర్త చెప్తున్నాడు. అవయవం అంటే కాలు చేయిలాంటి శరీరభాగం. అవయవాలు కలది అవయువి, అంటే శరీరం అన్నమాట. భరతుడు సప్తగీతక సందర్భంగా సమస్త గీతాలకు (1) వస్తువు (2) అవయవాలు ఉంటాయని చెప్పాడు. అవయవాలకు సంబంధించి 'విదారులు (సంగీత విభాగాలు) చెప్పబడినవి. ఒక విదారి ఉంటే ఏకకం,

రెండుంటే 'ద్వివిధం,' మూడు మొదలు ఆరు వరకు విదారులుంటే 'వృత్తం-' అనబడుతాయి. 'వృత్తం అన్నపుడు అందులో అంశం, అపన్యాసం, న్యాసం అనే మూడూ ఉంటాయి. రాగాన్ని లేదా గీతాన్ని ప్రారంభించే స్వరం అంశస్వరం లేదా జీవస్వరం అంటారు. ఇది ఆ రాగాన్ని అభివ్యక్తికి తెస్తుంది.నడుమనడుమ గీతంలో ముగింపు చూపించే స్వరం అపన్యాస స్వరం. గీతాన్ని పాడి ముగించే స్వరం న్యాసస్వరం. వృత్త విషయంగా ఇవి గుర్తుంచుకోవాలి. పదం అవయవం కూడా అవుతుంది అన్నపుడు స్వల్ప భేదంతో రెండు రకాలుగా చెప్పుకోవచ్చు. పదం అనేది గీత భాగం అనేది మొదటిది. ఇలా చెప్పుకున్నప్పుడు పదమనేది పైన చెప్పిన 'విదారి' అవుతుంది. అంతేకాని భాషాపదాలైన సుబంత తిజంతపదాలు కావు. ప్రబంధ పురుషునికి (1) స్వర (2) బిరుద (3) పద) (4) తేనక (5) పాట (6) తాలాలు అంగాలుగా చెప్పబడినై. వీటిలో పదతేనకాలు కళ్లు, పాట బిరుదాలు చేతులు, స్వరతాలాలు చెవులు. స్వరాలు సరిగమలు. బిరుదం ఓజస్విగా కూర్చబడిన మహారాష్ట్రాది భాషా బిరుదమే. పదం అర్థాన్ని ప్రకాశింపజేసేది - తేనకం అనేది మంగళస్వరూపమై పరతత్వాన్ని సూచించే 'తేన' అనే సంస్కృత భాషాశబ్దం. తచ్ఛబ్దానికి తృతీయా విభక్తి ఏకవచన రూపం. పాట అనేది మృదంగాది వాద్యాలమీద చేత్తో పుట్టించే వాద్యస్వరాలు. తాలం మనం విన్నదే. ప్రబంధాంగంగా చూచినప్పుడు పదం అర్థ ప్రకాశకమైన మాట అవుతుంది.

అవయవమే కాదు. అవయవి కూడా చివరకు పదమనబడుతుందని చెప్పినపుడు ధాతు మాతువులు రెండూ చేరి సమగ్రంగా ఉంటూ పాడబడే ప్రబంధం మొత్తం 'పదం' అనిపించుకుంటుందని అభిప్రాయం. ప్రబంధ భాగం పదం అనిపించుకుంటుందని సంగీత రత్నాకరం మీద కల్లినాథుని వ్యాఖ్యలోను ఉంది. రూపకాలప్తి సందర్భంగా వ్యాఖ్య వ్రాస్తూ కల్లినాథుడు ఇలా చెప్తున్నాడు:

> "పదవత్ పదాని। యథా వాక్యస్య పదాన్యవయవాః తథా
> ప్రబంధస్యావయవా విదారీభాగాః పదాన్యుచ్యంతే। నతు
> వాచకాని సుబంతాదీని వా భాషా పదాని।"

సంగీ. రత్నా-అధ్యా. 3-201

'Avayava' means a limb like a hand or leg, a protrusion of the body That which possesses the avayava-s is avayavi, the body. Bharata has stated in the context of sapta-gītakạ (the seven types of gītas) that all musical compositions have (1) vastu and (2) avayava-s. Pertaining to these avayava-s or limbs are mentioned what are called 'vidāri-s'(those causing musical sections) If there is one vidāri it is called 'ēkaka'. If two it is 'vivadha' and if there are three to six vidāris it is called 'vrttam'. In a vṛttam of a song the aṁśa, the apanyāsa and the nyāsa are present. The svara or musical note that is used for beginning a raga is called amśasvara or jīvasvara. This is said to expound the rāga. The svara used for intermittent conclusions is callēd apanyāsa.The svara with which a song is concluded is nyāsa svara. These items are to be remembered in the context of a vṛtta also.

When it is said that a padam can be an avayava we can understand it in two ways with a slight difference. The first is padam as a part of the song. When so understood, padam becomes a vidāri cited above. It will not have anything to do with nouns or verbs. Authropomorphically speaking the prabandha-purusa is said to possess the following avayava-s: (1) svara (2) biruda (3) pada (4) tēnaka (5) pāṭa and (6) tāla, Among these pada and tēnaka constitute the eyes; pāta and biruda are the hands; svara and tāla are the ears. Svara-s are the sarigama-s; biruda is a composition of title in vigorous language like Mahārāṣtri Padam is the agent through which meaning is expressed; tēnaka is the auspicious word teṇa which indicates the cosmic spirit or God. It is the singular in instrumental case for the pronoun 'tat'-śabda (taken from the mahāvākya 'tat tvam asi') Pāṭa means the notes engendered on membranophones by the hands of the player. Of course, we are familiar with tāla. As an organ of prabandha, padam is the expressive word, mātu

When padam is considered as avayavi it represents the entire song, both dhātu and mātu put together

That a part of prabandha is called a padam is found in Kallinātha's commentary on S.R. in the context of rūpakālapti. He writes thus

> "padavat padāni, yathā vākyasya padānyavayavāḥ tathā
> prabandhasyāvayavā vidārībhāgāh padānyuccantē, na tu
> vācakāni subantādini vā bhāsā padāni "

పదాన్ని ప్రబంధావయంగా చెప్పిన తర్వాత అవయవపదం వివరింపబడింది. ఈ అవయవపదం చతుష్పాదమైన వృత్తం అన్నపుడు మామూలు పద్య మనేది పాదబద్ధమైన పదనికురుంబం అనేది వాస్తవమే అయినా పాటకు సంబంధించి ఇది నాలుగు పాదాల్లో యతి ప్రాసలతో కూడి వృత్తబంధంగా ఉండే ప్రబంధభాగం అని గ్రహించాలి. ఈ వృత్తబంధంగా ఉండే గీతి ఖండంలో వెనుక చెప్పిన అంశ, అపన్యాస, న్యాస స్వరాలకు అవకాశం వుంటుందనీ గ్రహించాలి. ఇలాంటిప్రబంధ భాగమే 'ధాతువు' అవుతుంది అన్నప్పుడు అభిప్రాయం ఇది: ధాతువనే మాటకు సంగీత శాస్త్రంలో (1) గేయం (2) అవయవం అని రెండు అర్థాలు ఉన్నాయి. వీటినిబట్టి వృత్తబంధంగా ఉండే ప్రబంధ భాగం ప్రబంధావయవం అవుతుంది. అలాగే సకల ప్రబంధానుగతంగా ఉండె గేయాంశం (పాటలో ఉండే సంగీతం) గాను ఉండి ముందు ముందు చెప్పబోయే ఉద్గ్రాహాది ధాతు ఖండాలుగాను పేర్కొబడతాయి. ఇవే నేడు చరణాలు అనబడుతున్నాయి.

తర్వాతి పద్యంలో శరీర ధాతువులైన వాత పిత్త శ్లేష్మాల సాదృశ్యంతో ఈ 'వృత్తా' లకు ధాతుత్వం చెప్పబడుతోంది గనుక గీత ప్రబంధం లేదా 'పదం' అనేది ప్రధానంగా త్రిధాతు నిర్మితి అనే అభిప్రాయం ఉన్నట్లు చెప్పవచ్చు. అన్నమయ్యగారి కృతుల్లో చాల వాటికి మూడేసి చరణాలు ఉండటం కూడా గమనించవచ్చు.

1. వృత్తమ్. 'వేదే గాయత్ర్యాదౌ వర్తత ఇతి వృత్తమ్' అని ఒక నిర్వచనం. దీన్నిబట్టి ఆయా ఛందస్సుల్లోని గురులఘువుల క్రమాన్ననుసరించి ఏర్పడే సౌష్ఠవయుక్తమైన సూక్ష్మశరీరాన్ని ఊహించుకోవాలి. పాటలో అయితే ఛందస్సువల్ల ఏర్పడే నాదశరీరాన్ని ఊహించుకోవాలి.

'ఏవం నానార్థ సంయుక్తైః పాదై ర్వర్ణ విభూషితైః
చతుర్భిస్తు భవేద్యుక్తం ఛందోవృత్తాభిధానవత్॥'

(నాట్య శాస్త్రం. అధ్యా. 14-శ్లో 42)

భరతుని ఈ శ్లోకం గణాల గొడవకు పోకుండా నాల్గు పాదాల కూర్పును 'వృత్త'మని చెప్తున్నది. పద్యమని పొరబడకుండా దీన్ని మనం 'వృత్త బంధం' అనవచ్చు.

2. ధాతువు: ఈ శబ్దానికి రెండు అర్థాలు చెప్పకోవాలి. 'వాఙ్మాతురుచ్యతే, గేయం ధాతురిత్యభిధీయతే' (సంగీ. రత్నా. అధ్యా.3-శ్లో.2) పాటలో అర్థవంతమైన మాటలు 'మాతువు'; దాని గేయాంశం 'ధాతువు'. ఈ ధాతువనేది సకల ప్రబంధానుగతమైన గేయధర్మం, అంటేపాటలోని సంగీతం. ధాతువుకు మరొక నిర్వచనం 'ప్రబంధావయవో ధాతుః, స చతుర్ధానిరూపితః' (సంగీ. రత్నా. అధ్యా. 4-శ్లో.7) ఇక్కడ ధాతువనేది ప్రబంధం కూర్పులోని ఒక అంగంగా చెప్పబడింది. ఉద్గ్రాహాదులు ఇలాంటి అంగాలు. అప్పుడీ ధాతువు పాటలోనిగేయ ధర్మంలో ఒక భాగం మాత్రమే అవుతుంది.

After designating padam as prabandhāvayava the avayavapadam is explained. When it is said it is a vṛtta in four lines we should not understand it as a stanza in a poem A padya is , of course, a conglomeration of words fitted in four lines but it is not a song. In the context of a song we have to understand it as a composition in four lines with yati and prasa which may be called vṛtta-bandha which is a part of a song. We must remember that there must be room for aṁśa, apanyāsa and nyāsa in this vrtta. Such a part of prabandha can also become dhātu. In Indian classical music dhātu has two meanings 1 gēya, 2.avayava As a result of this a part of prabandha which is in vrtta- bandha can become a prabandha avayava Similarly it can also be the music of the song-that part that is present in all the musical compositions apart from the libretto These dhātu-s udgraha, etc. will be mentioned in the coming verses. Padam as dhātu can be referred to as udgrāha khanda etc. These vṛtta-bandha parts are nothing but the present day carana-s of a krti.

The next verse attributes dhātutva to vṛttas on the analogy of vāta, pitta, ślēsma. This suggests that a padam was considered tridhātuka. One can see only three caraṇa-s in many of Annamayya's compositions which are vṛtta-s, avayava-s, dhātu khanda-s.

1. Vrttam: 'Vēdē gayatryādau vartata iti vṛttam'· that is one of the etymologies available for the word vṛttam. It means that which pervades the metres gayatri etc in Vēda From this we have to guess the subtle body with symmetry that takes shape following the order of the guru-s and laghu-s in different metres. In a song we have to configurate the nāda śarīra resulting from the chandas or prosody

"ēvam nānārthasaṁyuktaiḥ pādairvarnavibhūsitaiḥ

caturbhistu bhavēd yuktam chandō vrttābhidhānavat "

(N.S.- Adhya 14-SL.42)

This ślōka defines vṛttam as a composition in four lines without bothering about gaṇas or metrical feet We may call this vrttabandha so that we may not mistake the vrtta as any stanza in poetry

2 dhātu· We have to understand this word in two ways.

'Vāṅgmāturucyatē; gēyam dhātuntyabhidhīyatē'

(S R. Adhya 3-SL.2)

According to this the meaningful word in a song is mātu and music is dhātu. This dhātu or musicality pervades all the songs. That is the music of the song. Another definition for the word dhatu is 'prabandhāvayavo dhātuḥ sa caturdhā nirūpitaḥ' (S R -Adhy 4,-Sl.7) Here dhātu is described as a component in the composition of a prabandha The dhatus, udgrāha etc. are such component parts in a prabandha. Then this dhātu becomes only a part of the music or musicality of the song

వ॥ ఈ వృత్తంబులకు ధాతు సంజ్ఞలెట్లయ్యె నంటేని

॥ వాతముఁ బిత్తముం గఫము వర్ణిత సర్వశరీర ధారణా
హేతువులయ్యెఁ గావున మహింజెలువొందెను ధాతుసంజ్ఞ; నీ
రీతినె వృత్తముల్ పదశరీర సముద్భవ కారణంబులై
ధాతు సమాఖ్యలందె భరత ప్రముఖాఖిల మౌనిసమ్మతిన్. 26

తా॥ వృత్తాలకు ధాతు సంజ్ఞలు వచ్చిన విధం చెప్తాను. వాత, పిత్త, శ్లేష్మాలనేవి దేహధారణ హేతువులు కావడం వల్ల లోకంలో వాటిని ధాతువులంటున్నారు. ఈ రీతిగానే పద శరీరం పుట్టడానికి వృత్తాలు కారణం కావడం వల్ల భరతాది మౌని ప్రముఖుల ఆమోదంతో ఈ వృత్తాలూ ధాతువులనబడుతున్నాయి.

వ్యా॥ వాతం, పిత్తం, శ్లేష్మం అనేవి ఆయుర్వేద వైద్యానికి సంబంధించిన అంశాలు. వీటిని ధాతువులని, రోగపరంగా దోషాలనికూడా అంటారు. ఆయుర్వేద వైద్యులు 'నాడి' పరీక్ష చేసేటప్పుడు ఈ వాత పిత్తశ్లేష్మ నాడుల్నే కనిపట్టి చూస్తారు. దేహం ఏర్పడడానికి ఈ మూడు కారణమనేది ఆయుర్వేద సిద్ధాంతం. ఇలాగే పద శరీరం పుట్టడానికి కారణమౌతూ వృత్తాలూ ధాతువులు అనబడ్డాయి. ధాతువుల స్పష్టమైన ప్రస్తావన మరల 38 పద్యం వద్ద వస్తుంది.

ప్రముఖులైన భరతాది మునులు అనడంలో భరతునితోపాటు కోహల దత్తిలులను కూడాగ్రహించాలని కవి అభిప్రాయంగా కనబడుతుంది. కోహలుడు, దత్తిలుడు, తండు, తాండాయని, తాండ్యుడనే వారు భరతపుత్రులుగా పేర్కొనబడ్డారు. కోహలగ్రంథం లేదు కాని ఇతర నాట్య గ్రంథాంశాలు కొన్ని అభినవగుప్తుడు నాట్యశాస్త్రం మీది వ్యాఖ్యానంలో చిత్రాభినయం మీది 25 అధ్యాయం (బొంబాయి, బరోడ ముద్రణలు)లో చెప్పాడు. కోహల శార్దూల సంవాదంగా ఉన్న 'సంగీత మేరువు'లోని అంశాలు ఇతర సంగీత గ్రంథాల్లో కలిసిపోయినై అని పండితుల తలంపు. కల్లినాథుడు తన సంగీత రత్నాకర - వ్యాఖ్యలో (వర్తనలను వివరిస్తూ) 39కోహల కారికలనిచ్చివాడు. కాని తర్వాతివాడైన కీర్తిధరుని పేర్కొన్నందువల్ల ఈ భాగం ప్రక్షిప్తమన్న సందేహం లేకపోలేదు. కోహలుని రచన నేటి నాట్యశాస్త్రంలో కలిసిపోయిందని, కోహలుడే నాట్య శాస్త్రాన్ని సవరించిన వాడని పండితుల అభిప్రాయం. 'దత్తిలం' అనే సంగ్రహ గ్రంథాన్నిగూర్చి ఈవరకే చెప్పబడింది.

ఇంతకూ ఈ పద్యంలో చెప్పబడిన అభిప్రాయం సంగీతరత్నాకరంలోని శ్లోకానికి అనువాదం. ఆ శ్లోకమిది:

వాత పిత్తకఫా దేహధారణాద్ధాతవో యథా
ఏవమేవ ప్రబంధస్య ధాతవో దేహధారణాత్.

(సంగీ. రత్నా. 4అధ్యా- 10/11శ్లో.

verse26:

Tr. The nomentclature of dhātus to vṛttas is being explained. Just as vāta (wind) pitta (bile) and kapha (phlegm) are called dhātus on account of their being the cause for the gross body, these vṛttas also are called dhātus by consent of prominent sages like Bharata and others, on account of their being the cause for the orgnation of the body of padam.

Com. Vāta(wind), pitta (bile) and ślēṣma(phlegm) are called the dhātus or dōsas. This pertains to Ayurvēda popularly called Indian medicine (and is parallel to the English conception of 4 humours of the body-blood, phlegm, choler and melancholia-the last two being bile and blackbile). when an Ayurvēdic physician feels the pulse of the patient it is these three particular nāḍi-s that are observed. It is axiomatic in Ayurvēda that these three elements cause the origination of gross-body. Thus vṛttas being considered as cause for origination of the corpus of the song (pada-śarīra) these dhātus are taken up again in verse 38 in specific fashion.

The term 'prominent sages like Bharata and others perhaps includes Kōhala and Dattila too. Kōhala, Dattila, Tandu, Tāndāyani and Tāndya are mentioned as Bharataputras. Some points of Kōhala on dance are mentioned by Abhinavagupta in his commentary on Citrābhinaya under chapter 25 (Bombay & Baroda editions) of N.S. Points of Saṅgīta Mēru, Kōhala's treatise on music in the form of a dialogue between Kōhala and Śārdūla are said to have got merged with other treatises on music. Kallināthа has given some 39 karīkas of Kōhala in his commentary on S.R. But this portion is suspected to be an interpolation as it mentions Kirtidhara who was posterior to Kōhala. Scholars feel that Kōhala's writings got merged with N.S., that he was one of the redactors of N.S. 'Dattilam', a work in the form of a digest of Dattila's work has already been touched upon earlier.

The central idea of this verse is a rendering of the following ślōka from S.R.

'Vāta pitta kaphā dēha dhārāṇaddhātavō yathā

ēvam ēva prabandhasya dhātavō dēhadhāraṇāt'

(S.R. 4 Adhyā -10/11 sl.)

సంగీత రత్నాకరంలో ధాతు భేదాల్ని చెప్పే సందర్భంలో ఉద్గ్రాహం, ధ్రువ, ఆభోగం అనే ముఖ్య ధాతువుల్నీ మేలాపకం; అంతరం అనే అముఖ్యధాతువుల్నీ చెప్పిన తర్వాత పై శ్లోకం చెప్పబడింది. అక్కడ ఉద్గ్రాహం, ధ్రువ, ఆభోగం అనే మూడు ముఖ్య ధాతువులు ప్రబంధ శరీరానికివాత పిత్త శ్లేష్మ ధాతువుల్లాంటివని అభిప్రాయం. ఇక్కడ చిన తిరుమలాచార్యుడు వృత్తాలకు ధాతుసంజ్ఞలు చెప్తూ వాతపిత్తాది ప్రశంస చేశాడు. ఇక్కడ వృత్తాలు అంటే అక్షరగణచ్ఛందస్సుల్తో కూడిన పద్యాలని గ్రహించకూడదు. ఆ అక్షర గణాలతో కూడిన వృత్త ఛ్ఛందస్సుల్లో వర్తించే సూక్ష్మలక్షణాలని గ్రహించాలి. వేదాల్లోని గాయత్ర్యాది ఛందాల్లో వర్తించేది వృత్తం (గాయత్ర్యాదౌ ఛందసి వర్తతే ఇతి వృత్తమ్) అని వెనుక చెప్పిన వ్యుత్పత్తిని గ్రహించాలి. 38 పద్యం వద్ద ఉద్గ్రాహాది స్పష్ట ధాతువులు నిబద్ధపదానికి అవయవాలైన అవాంతర పదాలకు అనుకూలమైన పల్లవిగా నిరూపింపబడ్డాయి.

This ślōka occurs in S.R. in the context of 'dhātu bhēda-s' (enumeration of different dhātus) and after listing up the three important ones udgrāha, dhrūva, ābhōga and the minor ones mēlāpaka and antara There the idea is that udgrāha, dhrūva and ābhōga to the prabandha śarīra are like vāta, pitta and ślesma dhātus to the human body.In our Telugu text Cina Tirumalācārya is speaking of vāta, pitta and ślēsma in the context of giving the nomenclature of dhātus to the vrtta-s. Here we should not take vrtta-s to mean merely the four-lined stanzas composed in prosody of aksara-ganas. The etymology of vrtta given earlier as that which pervades the prosodies like gāyatri etc. in Vēdas is to be taken (gāyatryādau chandasi vartatē iti vṛttam) The pervasive subtle element of these metres is what is meant here. The author speaks of udgrāha etc. as pallavi suitable for avāntarapadas as limbs of nibaddhapada at verse 38

వ॥ ఇందులకు భాషానియమం బెట్టెదనిద

ఆ॥వె॥ పదము సంస్కృతమునఁ బ్రాకృతమున దేశ
భాషనైనఁ బొసఁగఁ బలుకవలయుఁ
బ్రాసములును యతులుఁ బద్యభంగినె చెల్లు
ననిరి భరత దత్తిలాది మునులు 27

తా॥ పద రచనకు భాషా సంబంధమైన నియమం చెప్తాను. పదాన్ని సంస్కృతంలో కాని ప్రాకృతంలో కాని దేశ భాషలో కాని కూర్చవచ్చునని యతులు ప్రాసలు పద్యానికి చెల్లినట్లే ఇక్కడ కూడా చెల్లాలి- అని భరతుడు దత్తిలుడు మొదలైన మునులు చెప్పారు.

వ్యా॥ భరతుడు వాచికాభినయ సందర్భంగా సంస్కృత ప్రాకృత పాఠ్యాలను గూర్చి చెప్పాడు. సంస్కృత పాఠ్యానికిసంబంధించి నాట్యశాస్త్రం 14 అధ్యాయం (బొంబాయి, బరోడా ముద్రణలు)లో వ్యాకరణం ఛందస్సుల్నీ, 15 అధ్యాయంలో వృత్తాల్నీ, 16 అధ్యాయంలో లక్షణాలంకార గుణ దోషాల్నీ చెప్పి 17 అధ్యాయంలో ప్రాకృత పాఠ్యం, భాషా, సంబుద్ధి, నామ,కాకుస్వర విధానాలు విపులంగా చెప్పాడు. ఈ అధ్యాయం కాశీ ముద్రణంలో 'భాషా విధానం' అనే పేరుతో 18 అధ్యాయంగా ఉంది. సంస్కృతానికి అపభ్రంశరూపాలై ఆయా ప్రాంతాల్లో మాటాడబడే మాగధి, అవంతి, ప్రాచ్య, శౌరసేని, అర్ధమాగధి, బాహ్లిక, దాక్షిణాత్య అనే ఏడున్ను భాషలనీ శాకారి, ఆభీరి, చాండాలి, శాబరి, ద్రావిడి, ఆంధ్రి, వనౌకసి మొదలైనవి విభాషలని అక్కడ చెప్పబడింది. భాషలనబడిన ప్రాకృతాల్లో తత్సమ, తద్భవ, దేశ్యపదాలు మూడురకాలూ ఉంటాయి. విభాషల్లో తద్భవ దేశ్యాలు మాత్రమే ఉంటాయి. ఇది నాట్యశాస్త్రం నాటి మాట. అనంతర కాలంలో సంగీత రత్నాకరం నాట్యశాస్త్రాన్ని అనుసరించే ప్రబంధాధ్యాయంలో గురులఘు విధానం, మాత్రాగణాలకోసం రెండక్షరాల అత్యుక్తాచ్ఛందంలో వచ్చే 4రతిగణాలు, మూడక్షరాల మధ్యాచ్ఛందస్సులో వచ్చే 8 కామగణాలు, నాల్గక్షరాల ప్రతిష్ఠాచ్ఛందస్సులో వచ్చే 16 బాణగణాలువివరించింది. ఏలా ప్రబంధ భేదాల్లో గద్యైల, మాత్రైల, వర్ణైల అనే వాటిని చెప్పి కర్ణాట, లాట, గౌడ, ఆంధ్ర, ద్రావిడ భాషల్లో దేశైలను వివరించింది. చినతిరుమలాచార్యులు ఈ పద్యంలో సంస్కృత ప్రాకృత భాషలతోపాటు దేశభాషలైన కర్ణాట, ద్రావిడాంధ్ర భాషలు పదరచనకు తగినవే అంటున్నాడు. ఈ పద్యంలో కవి చెప్పిన యతి ప్రాసలు మాత్రం ఆయా భాషల సంప్రదాయాన్ని అనుసరించి అన్వయించుకోవాలి. సంస్కృతంలో పద విచ్ఛేదరూపమైన విశ్రాంతి యతి. ఇది పాదాంతంలో కూడా ఉండి తీరాలి. పాదాది ద్వితీయ వర్ణ రూపమైన ప్రాసము సంస్కృతంలో లేదు. అనుప్రాసం మాత్రం ఉంది. కన్నడంలో యతి సంస్కృతంలో వలె పదవిచ్ఛేద రూపమైన విశ్రాంతి; ప్రాసం మాత్రం తెనుగులోలాగ ద్వితీయాక్షర ప్రాసం ఉంటుంది. తమిళంలో 'మోనై' అనే పేరుతో యతి తెలుగులో లాగ పాదాద్యక్షర సాజాత్యరూపంగా ఉంటుంది, 'యదుగై' అనే పేరుతో ప్రాసం పాదద్వితీయాక్షర రూపంగానే ఉంటుంది. యతిలో అజ్ఝల్లులకు రెంటికీ మైత్రి కూర్చాలి, ప్రాసలో హల్మాత్రము ఆవృత్తి అయితే చాలు. తెనుగులో యతి తమిళంలో లాగే పాదాద్యక్షరమైత్రి. ప్రాస ద్వితీయాక్షరం. పద్యం 4

Verse-27

Tr. We proceed to give the language regulation for pada composition. Sages like Bharata, Dattila etc, have stated that padam may be composed either in Sānskṛt or in Prākṛt or in (any) regional language; yatis (caesuras) and prāsa-s are to be observed like in a padya.

Com. Bharata has spoken of composition of Sānskṛt text and Prakrt text in the context of vācikabhinaya (verbal interpertation). In the 14th chapter of N S. (Bombay and Benaras editions) grammar and prosody are dealt with; vṛttas are given the 15th chapter; the 16th chapter has lakṣanas ,alaṃkāras,guṇas and dōṣa-s. All these chapters pertain to the Sanskṛt text. The 17th chapter deals with Prākṛt text, language regulation, naming of characters and modes of intonation This last chapter is the 18th in the Benaras edition with the caption ' bhāṣā vidhāna' (laying down the language regulation). Fallen forms of sanskṛt spoken in different regions under the names of Māgadhi, Avanti, Prācya, Śaurasēni, Ardha-māgadhi, Bāhlika and Dākṣiṇātya are the seven that were called bhaṣa-s. Śākāri, Ābhīri, Cāndāli, Śābari,Drāviḍi, Andhri, Vānaukasi etc. are called vibhāṣa-s (further fallen forms of language). In those that are called bhāsā-s will be found tatsama, tadbhava and dēśya words. Vibhāṣā-s have only tadbhavas and dēśyas. This was the position at the time of the composition of N S. In later times, S.R following the footsteps of N.S. explains in its prabandha adhyāya (4 chapter) gurus and laghus, the 4 ratigaṇas coming from the atyuktā chandas with two letters, the 8 kāmaganas coming from the madhyā chandas with three letters and the 16 bāṇaganas coming from the pratisthā chandas with four letters. It describes the different types of ēla-s like gaṇailā, mātrailā, varṇailā and deals with different kinds of dēśaila in different languages like Kannada, Lāta bhāṣa, Gauḍa, Āndhra and Drāvida Cina Tirumalācārya is upholding the compostion of a padam in a regional language like Telugu. The yati and prāsa spoken of by the poet in this verse have to be suitably understood in accordance with each language considered . In Sanskrt yati is in the form of padavicchēda; the word must end at the end of the line also Prāsa in the form of the second letter of the line repeating in all the four lines is not found in Sanskṛt ; only anuprāsa (alliteration) is used In Kannaḍa yati is like in Sanskrt only but prāsa is like in Telugu, with the second letter of each line recurring in all the four lines. In Tamil yati goes under the name of 'mōnai' and is in assonance with the first letter of the line Same is the case in Telugu. Prāsa in Tamil goes under the name of dugai' with the second letter of each line recurring in all the four lines In yati both the vowel and consonant of the syllable must agree with its counterpart In prāsa, it is enough if the consonant repeats itself. Alliteration or anuprāsa is same in all the languages. It is a verbal figure of speach (śabdālamkā-ra) and is optional, ordinarily.

పాదాల్లోను పాదాదిద్వితీయాక్షర హల్లు అదే రావాలి. అను[ప్రాస అన్ని భాషల్లోను ఒకే విధమే. ఇది సాధారణంగా శబ్దాలంకారంగా ఐచ్ఛికంగా ఉంటుంది.

కాని ఈ చోట యతి [ప్రాసల్ని పద్యపరంగానే కాకుండ పదపరంగా కూడా [గహించాలి. పదాల్లో అక్షర సాజాత్యరూపమైన యతులతోపాటు విరామ రూపయతులుకూడా ఉంటాయి; అంటేపాడటంలోవిరామం వస్తుందన్నమాట. ఉదాహరణకు దేశైలకు సంబంధించిన వస్త్యైలలో పాదపాదానికి నాల్గేసి యతులుండాలని నియమం. అలాగే వాద్య సంగీతంలోను లయ [ప్రవృత్తి నియమం యతి అనబడుతున్నది. సమయతి, గోపుచ్ఛయతి, [స్రోతోవహాయతి అనే ఈ మూడు యతులు సంగీత విద్యార్థులకు పరిచితాలే. వాద్య [ప్రబంధాల్లోను 'యతి' అనేది ఉంది. అలాగే [ప్రాస అన్నపుడు పద్యంలో పాదద్వితీయాక్షరం ఒకటే కావాలి అనే నియమంతోపాటు అను[ప్రాసను కూడా గుర్తుంచుకోవాలి. పదరచనలో అను[ప్రాసకు [ప్రాధాన్యం ఉంది. ఏలా పద రచనలో పాదాది తొలిపదం అను[ప్రాసతో కూడిన ఖండద్వయంగా ఉండాలని సంగీత రత్నాకర లక్షణం. 'అం[ఘౌ ఖండద్వయం సాను[ప్రాస మేకేన ధాతునా' (సంగీ. రత్నా. 4 అధ్యా- 33శ్లో.)

1. పద్యంలో కాకపోయినా వ్యాఖ్యానంలో స్పృశింపబడిన సంగీతశాస్త్ర మా[త్రాగణాలు వివరింపబడుతున్నై.

(a) రెండక్షరాలుండే అత్యుక్తా ఛందస్సు. తెలుగులో ఇవి ఉపగణాలు. కన్నడంలో వీటినే '[బహ్మ'గణాలంటారు. తమిళంలో వీటిని, 'ఈరశై' అంటారు.

లఘువునకు గుర్తు : I గురువుకు గుర్తు : U

U U = గల

I U = లగ (వ)

U I = గగ

I I = లల

[ప్రస్తారంలో తొలిరెండువరసల్ని విడిచిపెట్టడం, మిగిలిన వాటిలో లఘువు మొదట ఉన్న గణాలకు మరొక లఘువు ముందుంచడం తెనుగులో సం[ప్రదాయం. కన్నడంలో తొలిరెండు వరసలు విడిచేపద్ధతి లేదు. లఘ్వాదికి ముందు మరొక లఘువు చేర్చుట ఉన్నది. తమిళంలో 'నిరై'కి 2 [హస్వాలుగాని, [హస్వదీర్ఘాలుగాని రావచ్చుగనుక మూడంశలు వచ్చినా 'ఈరశై' అవుతుంది.

సంగీత శాస్త్రంలో UU - IU - UI - II అనే ఈ నాల్గుగణాలను రతిగణాలంటారు. లఘ్వాది గణాలకు ముందు మరొకలఘువుంచటం సంగీత శాస్త్రంలోను చెప్పబడింది. 'కింతు త[త లఘ్వాద్యాయే తేష్వాదా వధికోలఘుః' (సంగీ. రత్నా 4-64) 'త[త్రాపి లఘుపూర్వేష్వాదా వధికోలఘుః కర్తవ్య ఇత్యర్థః' అని కల్లినాథ వ్యాఖ్య.

But yatı and prāsa mentioned here are to be understood not merely as applying to a stanza but to a musical composition like padam too. In padams yatı-is not merely in the form of assonance (aksara sājātya rūpa) but in the form of respite too; it means there will be respite in singing at certain points For example in vastvailā, a variety of dēśailā, it is enjoined that there should be four yatis in each line Similarly in instrumental music regulation of functioning of laya (laya pravrtti niyama) is called yatı Students of music are familier with sama, gopuccha and srōtōvaha yatis Among vādya prabandhas too there is one called yatı Similarly we have to remember anuprāsa (alliteration) in the context of prāsa In the composition of padam anuprasa plays an important role. According to S R it is a rule that in the composition of ēlāpadam the first verbal unit should be in two parts embellished by alliteration.

'anghrau khanda dvayam sānuprāsam ēkēna dhātuña'- (S.R.-4-33)

1. Mātrā-gaṇas touched upon in the commentary, though not in the verse, are being explained

a) Gaṇas are metrical syllabic units A gana with two letters belongs to atyuktā chandas in Sānskrt In Telugu these units come under upa-ganas(subsidiary units) In Kannaḍa they are called Brahma ganas; in Tamil they belong to Īrasai A laghu is represented with I,guru with U. If prastāra is done for a two lettered unit in accordance with prosodical rules they will be as follows

U U	- ga -	ga	These 4 permutations are called
I U	- la -	ga	Rati ganas in music
U I	- ga -	la	In Telugu the first two rows of
I I	- la -	la	permutations are omitted in any prastāra

Thus here only the last two are accepted Again prefixing a laghu to these units starting with a laghu is also the tradition Thus the units UI, III are called Sūrya ganas in Telugu In Kannada the first two rows of Prastāra are also accepted prefixing a laghu to those starting with a laghu is there Thus the 4 permutations UU,IIU, UI, III are accepted as Brahma ganas In Tamil a'nirai'may be in the form of two short letters or one short letter and a long letter, either by themselves or in conjunction with a consonant These ganas come under'īraśai'eventhough there may be 3 letters in some units In music also the custom of prefixing a laghu to the unit starting with a laghu and accepting it as a gana is followed 'kintu tatra lapūrvā yē tēshvādā vadhiko laghuḥ (S R 4-64) Kallinātha comments' tatrāpi laghupūrvēsu ādāvadhiko laghuh kartavyaḥ'

(b) మూడక్షరాల 'మధ్యా' ఛందస్సు.

U U U = మ
I U U = య
U I U = ర
I I U = స
U U I = త
I U I = జ
U I I = భ
I I I = న

ఈ 8 మూడక్షరాల గణాలు. సంగీత శాస్త్రంలో వీటిని కామగణాలని వ్యవహరిస్తారు. తొలిరెండువరుసలు విడిచి లఘ్వాది గణాలకు ముందు మరొక లఘువు చేర్చితే తెలుగులో ఇంద్రగణాలనబడే గణాలు ఏర్పడతాయి. (ర-నగ-త-సల-భ-నల). కన్నడంలో తొలిరెండు వరుసలు వదలకుండ లఘ్వాదులకు లఘువు ముందు చేర్చితే వచ్చే మ-నగ-ర-నగ-త-సల-భ-నల గణాలను విష్ణుగణాలంటారు. తమిళంలో ఇవి 'మూారశై' క్రిందవస్తాయి.

(c) నాల్గక్షరాల ప్రతిష్ఠా ఛందస్సు

U U U U
I U U U
U I U U
I I U U
U U I U
I U I U
U I I U
I I I U
U U U I
I U U I
U I U I
I I U I
U U I I
I U I I
U I I I
I I I I

(b) The three lettered unit called madhyā chandas.

U U U - ma-gaṇa !	These 8 permutations are called
I U U - ya-gaṇa -	Kamā-gaṇas in music, of
	course with prefix of a laghu
U I U - ra-gaṇa !	where a unit starts
	with laghu.
I I U - sa-gaṇa !	In Telugu the process gives
U U I - ta-gaṇa !	(ra-na ga-ta-sa la-bha-na la)
	6 units only, after rejecting the
I U I - ja-gana !	first two rows And these are
	called Indra gaṇas In Kannaḍa,
U I I - bha-gana !	without, rejecting the first two
I I I - na-gaṇa !	rows we get (ma-sa ga-ra-na
	ga-ta-sa la-bha-na la) eight units
	which are called Viṣṇu gaṇas
	In Tamil they come under 'mūrasai

c) The four-lettered unit called pratistha chandas

U U U U	These 16 permutations are called
I U U U	Bāṇa gaṇas in music with prefix
	of a laghu where a unit starts with
U I U U	laghu In Telugu, rejecting the
I I U U	first two rows and prefixing a laghu
U U I U	where a unit starts with laghu we
I U I U	get 14 gaṇas which are called
U I I U	Chandra-ganas In Kannaḍa all the
I I I U	16 units with a pre-fixture of laghu
U U U I	wherever necessary, gives what are
I U U I	called Rudra-gaṇas. In Tamil these
U I U I	come under 'nālasai'
I I U I	
U U I I	
I U I I	
U I I I	
I I I I	

ఈ 16 నాల్గక్షరాల గణాలు. వీటిని సంగీతశాస్త్రంలో బాణగణాలంటారు. లఘ్వాది గణాలకు ముందు లఘువు చేర్చటం ఇక్కడకూడా అన్వయిస్తుంది. తెలుగులో తొలి రెండువరసల్ని విడిచి లఘ్వాదులకు ముందు లఘువుంచితే చంద్రగణాలు ఏర్పడతాయి. కన్నడంలో తొలిరెండువరసలు కలుపుకొని లఘ్వాదులకు ముందు లఘువుంచితే ఈ ఏర్పడే గణాలను రుద్రగణాలంటారు. తమిళంలో ఇవి 'నాలశై' క్రిందకు వస్తాయి.

ఇట్లే మూడు ఛృందాల్లోను ఏర్పడే మాత్రాగణాల్లో సంగీతంలో

6 మాత్రల గణానికి 'ఛ' గణమని సంకేతం

5 మాత్రల గణానికి 'ప' గణమని పేరు.

4 మాత్రల గణానికి 'చ' గణమని పేరు.

3 మాత్రల గణానికి 'త' గణమని పేరు.

2 మాత్రల గణానికి 'ద' గణమని పేరు.

పంచ, చతుర్, త్రి, ద్వి - అనేవాని ఆది హల్లులతో ఈ పేర్లు పెట్టబడినై.

The mātra-ganas thus derived are given the following symbolic short names in music:

a gaṇa with 6 mātras-'cha'-gaṇa
a gaṇa with 5 mātras-'pa'-gaṇa
a gaṇa with 4 mātras-'ca'-gaṇa
a gaṇa with 3 mātras-'ta'- gaṇa
a gaṇa with 2 mātras-'da'-gaṇa

The first consonants of panca, catur, tri and dvi-indicating the number are taken as symbolic names.

శా॥ కర్ణాట ద్రవిళాంధ్ర లాటవిలసద్గౌడాది భాషాస్థితిం
గర్ణాపూర్ణ సుధా సమాన రుచులంగల్గించు దేశైళ దా
స్వర్ణం బాభరణత్వ మొందు కరణిన్ సంగీత శాస్త్రంబులన్
వర్ణింపం దగు నామజాతి యుతమై వర్తించుఁ బ్రత్యేకమై 28

తా॥ (భాషా నియమాన్నిబట్టి సంస్కృతంలోనో ప్రాకృతంలోనో కాకుండా) కర్ణాట, ద్రావిడ, ఆంధ్ర, లాట, గౌడాది దేశాల్లో మాటాడబడే దేశ భాషల్లో కూర్చిన 'దేశైల' అనే పదం బంగారం వేర్వేరు పేర్లతో నగలై ఆహ్లాదం కల్గించినట్లుగా కన్నడం, తమిళం, తెనుగు, లాటదేశభాష, గౌడ దేశభాషల్లో వేర్వేరు పేర్లతో సంగీత శాస్త్ర గ్రంథాలకెక్కినదై వినేవారి చెవులకు ఆహ్లాదం గొల్పుతుంది.

వ్యా॥ గ్రంథకర్త ఈ పద్యంలో 'దేశైల' అనేది కన్నడం, తమిళం, తెనుగు, లాట దేశభాష, గౌడ దేశభాష మొదలైన దేశ భాషల్లో ఉంటూ సంగీత శాస్త్రానికెక్కిందం టున్నాడు. పద్యంలో కవివాడిన ఆది శబ్దాన్నిబట్టి ఈ ఐదే కాక మరికొన్ని దేశభాషలు కూడా ఉద్దేశింపబడినట్లు అనుకోవాలి. ఈ విషయంలోకొంత అవ్యవస్థ ఉన్నట్లు కనబడు తుంది. సంగీత రత్నాకరం దేశైలనుగూర్చి చెప్తూ దాన్ని పై 5 భాషలకు మాత్రమే పరిమితం చేసి ఇలా చెప్పింది.

'కర్ణాట లాట గౌడాంధ్ర ద్రావిడానాంతు భాషయా
దేశాఖ్యైలా బుధైః పంచ ప్రోక్తామంరాది తాలతః'

-(4 అధ్యా- 144 శ్లో)

మన గ్రంథకర్త ఈ శ్లోకాభిప్రాయాన్నే చెప్పినా ఆది శబ్దం ఒకటి చేర్చాడు. ఇతనికి తర్వాత కాలపు పొత్తపి వెంకటరమణకవి (క్రీ.శ. 1700 ప్రా.) దాదాపు ఇదే శ్లోకం వ్రాసి 'ఏలాస్సప్త విధాజ్ఞేయా' అన్నాడు. నాట్య శాస్త్రంలో భాషలనబడ్డ ప్రాకృతాలు 7 చెప్పబడినై. వాటిలో 'దాక్షిణాత్య' ఒకటి ఉన్నా తమిళాంధ్రాలు అక్కడ విభాషల్లోనే చెప్పబడినై. పదకవులు, లాక్షణికులు ఈ పద్యంలోని ఐదింటికంటే ఎక్కువ దేశభాషల్నే గుర్తిస్తూ వచ్చారని చెప్పాలి. సంగీత రత్నాకరం నాటికంటె అనంతర కాలంలో వచ్చిన మార్పిది.

ముద్ద బంగారం ఇంట్లో ఎంత ఉన్నా ప్రయోజనం లేదు. నగలుగా చేయించి పెట్టుకొంటేనే ఆహ్లాదం. ఈ భావం క్రొత్తదేమీ కాదు. ఈ గ్రంథకర్తకు పూర్వుడైన విన్నకోట పెద్దన (క్రీ.శ. 1402-1407) తన కావ్యాలంకార చూడామణి 9ఉల్లాసంలో వ్యాకరణాన్ని చెప్పబోతూ 'తొడవుగాక పసిడిఁ దొడిగిన నొప్పునే, కనకమింటనెంత కలి గెనేని' (7 పద్యం) అన్నాడు. ఈ కవి కూడా 'స్వర్ణంబా.భరణత్వమొందు కరణిన్' అనడంలో అలాంటి భావమే ఉంది. దేశభాషను బంగారంలాంటి విలువైన వస్తువుగాను, ఆ భాషలోని రచనలనుపదాలను బంగారపు నగలవంటివిగాను భావించడం అనేది ఇక్కడ గమనించదగిన పరమార్థం.

Verse 28

Tr: Just as gold affords us pleasure in the form of ornaments of different types and names, 'dēśaila' composed in any of the indegenous languages spoken in the countries of Karṇāṭa, Drāviḍa, Āndhra, Lāta, Gauda, etc (languages other than Sānskṛt or Prākrt) gets mentioned in musical treatises under different types and names and affords us earfuls of nectar- like pleasure

Com: The author says that Śangīta Śāstra has recognised 'dēśaila' (ēlā in different regional languages) in Kannaḍa, Tamil, Telugu, Lāṭa-bhāṣa, Gauda bhāṣa under different types and names. The use of' ādi' in the verse meaning etcetera should be taken to have been intended to indicate other regional languages too. In this respect there seems to have been some unstable conditions S R. delimits 'dēśaila' to 5 languages saying thus·

'karnāṭa lāṭa gauḍāndhra drāvidānāntu bhāsayā,
dēśākhyailā budhaiḥ panca proktā manthāditālataḥ'

(4-114)

Our author, though he has mentioned the same languages, has added 'ādi' (etcetera). Pottapi Vēnkaṭaramanakavi (c.1700 A D) posterior to our author, mentions the same ślōka but with 'ēlassapta vidhā jñēyā', making the number of languages seven N S. mentions 7 prākṛts undenr the name bhāsa-s Although one among them is called dāksinātya (language of the South) Telugu and Tamil are mentioned only under vibhāṣā-s We have to take it that musical composers and rhetoricians have been recognising more than these 5 regional languages This is the change that has come after the composition of S.R.

An ingot of gold at home does not afford the owner any pleasure until it is made into ornaments This idea is not new Vinnakōṭa Peddana (A D 1402-1407) in the 9th Ullāsa of his work K.A.C (9-7) says how can one adorn himself with gold however much he may possess unless it is made into an ornament. Similar is the idea in our authors's simile 'like gold becoming an ornament'. The main idea to be taken note of here is that indegenous language came to be considered valuable like gold and compositions in such languages were considered similar to gold ornaments.

ఈ గ్రంథం 'సంకీర్తన లక్షణ'మే కాని ప్రబంధలక్షణమో పదలక్షణమో కాదు. భగవత్సంకీర్తనకు అంగంగా మాత్రమే పద రచన స్పృశింపబడుతున్నది. అందుచేత సంగీత శాస్త్రపరమైన కొదవలు తప్పవు. ఏలాప్రబంధం లేదా ఏలాపదంఅనే సంగీత రచన పురాతనమైంది. జగదేకమల్లుని సంగీత చూడామణి (క్రీ.శ. 1134-43)లో ఏలాప్రబంధాన్నిగూర్చి శతాధిక శ్లోకాలు, కర్ణాటైలను గురించి మాత్రం దాదాపు 100 శ్లోకాలు ఉన్నట్లు తెలుస్తుంది. హరిపాల మహీపాలుని (క్రీ. 1175) సంగీత సుధాకరంలో సంగ్రహంగాను, పార్శ్వదేవుని 'సంగీత సమయసారం'లో సంగ్రహంగాను ఏలా ప్రబంధం చెప్పబడింది. శార్ఙ్గ దేవుని సంగీత రత్నాకరం (క్రీ. శ. 1230)లో 356 ఏలా ప్రబంధ భేదాలుచెప్పబడినై. మన గ్రంథకర్త ఏలా సామాన్యాన్ని గురించిచెప్పకుండానే తనకు ప్రసక్తమైనంత వరకు దేశైలను గురించి పలుకుతున్నాడు. 'దేశైల' అనేది ఏలా విశేషం గనుక ఏలా సామాన్య స్వరూపం స్థూలంగానైనా తెలియాలి. అందుచేత ఇక్కడ కొంత, గ్రంథకర్త నిబంధనామ పదాన్ని గురించిపలికిన 34 పద్యం దగ్గర కొంత, వివరింపబడుతుంది.

గానం ధాతువులతోటి ప్రబంధాంగాలతోటి నిబద్ధమైతే నిబద్ధగానం అనిపించుకుంటుంది. ప్రబంధాంగాల సంఖ్యనుబట్టి జాతి నిర్ణయం. ఛందస్సు, తాలం, అంగములు, ధాతువులు, రాగము, రసము, భాష మొదలైన వాటి నియమం వల్ల ప్రబంధాలు నిర్యుక్తాలని అనిర్యుక్తాలని రెండు రకాలు. నియమాలున్నవి నిర్యుక్తాలు. లేనివి అనిర్యుక్తాలు. ఉదాహరణానికి రాగాలాపనకు ఈ నియమాలు ఏవీ ఉండవు కాబట్టి అది అనిర్యుక్తం. ప్రబంధాలు మళ్ళా (1)సూడ ప్రబంధాలు (2) ఆలి ప్రబంధాలు(3) విప్రకీర్ణ ప్రబంధాలు అని మూడు విధాలు. సూడ ప్రబంధాలు గీత విశేషాలు. వెనుక చెప్పిన సూళాది సప్త తాలాల్లో ఒక దానితో పాడేవి. ఇవి మార్గసూడలు. వీనిని సూడస్థాలు అని కూడా అంటారు. ఏలాది సూడప్రబంధాల నడుమ ఏర్పడే వానికే ఆలిప్రబంధాలని పేరు. ఈ రెండు రకాలకు భిన్నమైనవి విప్రకీర్ణాలు. సంగీత రత్నాకరంలో సూడ ప్రబంధాలు 8+ ఆలి ప్రబంధాలు 24+విప్రకీర్ణ ప్రబంధాలు 36- మొత్తం 68 చెప్పబడినై. ఇవికాక సాలగసూడ ప్రబంధాలు .7, రూపక ప్రబంధ భేదాలు ఉన్నవి.

ఏలా పదంలో వస్తువు ఉదాత్తం. త్యాగం, లోకానురాగమనే సౌభాగ్యం, శౌర్యం, ధైర్యం, ధార్మికత్వం మొదలైన గుణాలు ఇందులో వర్ణింపబడతాయి. సంగీత రత్నాకరాన్ని అనుసరించి ఏలకు పద సంఖ్యా నియమం, ప్రతిపదానికి పేరు, అధిదేవత, ప్రాణం అనేవి ఉన్నాయి. అలాగే గానక్రమం ఉంది. ఏలకు తొలి రెండు పాదాల్లో ఐదేసి పదాలు, మూడోపాదంలో రెండు పదాలు, నాల్గోపాదంలో మూడు, ఐదోపాదంలో ఒకటి మొత్తం 16పదాలు. మొదటి 3పాదాల్లోని తొలి పదాలు అనుప్రాసతో కూడిన ఖండద్వయంగా ఉండాలి. ఆ వెంటనే గనుక ప్రయోగం చేయాలి. తొలి రెండు పాదాల్లోని చివరి మూడు పదాలు పల్లవం. నాల్గో పాదంలో పదం వర్ణ్యనామాంకితంగా ఉండాలి. ఐదోపాదంలోని

The present work is conceived as 'Sankīrtana Laksana' and not as either 'Prabandha Laksaṇa' or 'Pada Laksana' Composition of a padam is touched upon here only as an adjunct of hymnody So some difficiencies regarding the science of music are inevitable Ēlā prabandha or ēlā padam is an ancient mode of composition S C of Jagadēkamalla (A D 1134-43) is said to contain more than a hundred ślōkas on 'ēlā prabandha' and 'karnātaila' is said to have been covered roughly in another 100 ślōkas Ēlā is described briefly in S S of Haripāla Mahīpāla (c 1175 A D) and S S S of Pārśvadēva S R of Śārṅgadēva (C 1230A D) mentions 356 varieties of Ēlā Our present author is speaking of 'dēśaila' in so far as it concerns him-without saying anything on the general charecteristics of ēlā Since 'dēśaila' is just one type of 'ēlā' it is necessary for us to know the concept of ēlā at least in a general way Hence some explanation is offered to the reader here in this regard as also under the verse No 34 where 'nibaddha pada' is dealt with

Music framed in dhātus and prabandha aṅga-s is called nibaddha gāna The jāti of a prabandha is decided by the number of prabandha angas present in it Again prabandha-s are of two kinds, namely niryuktas and aniryuktas Those which are regulated in respect of items like chandas, tāla, aṅgas, dhātus, rāga, rasa, bhāsa etc are niryukta prabnandhas Those that are not regulated in respect of the above points are aniryukta-s. For example rāgālāpana has no regulation regarding any of the aforementioned points, hence it is aniryukta Prabandhas are classified into three groups (1) Sūda (2) āli and (3) viprakīrna Prabandhas Sūda prabandha-s are a particular group of prabandhas sung with one of the seven tālas mentioned as sūlādi tālas earlier These are 'śuddha sūda'-s These are called sūdastha'-s also Those that are located somewhere within the range of these sūda prabandhas like ēlā etc are called 'āli prabandhas' Viprakīrnas are those that are different from these two groups S R describes 8 sūda prabandhas, 24 āli prabandhas and 36 viprakīrna prabandhas- a total of 68. Besides,there are 7 sālaga sūda prabandhas

Ēlāpadam has an exalted theme Munificience (tyāga) popularity (sowbhāgya/lokānurāga), heroism(śaurya) bravery (dhairya) and righteousness (dhārmikatva) etc are praised in this composition It has a fixed number of padams or units with a name, a life force (prāna) and a presiding deity for each It has its specified procedure of singing(gānakrama) Ēlā has 5 padas or syllabic units in each of the first and second lines, 2 in the third, 3 in the fourth and 1 in the fifth The total number of padams or syllabic units is 16 The first syallabic unit in the first three lines should be of two parts each, with alliterattion Gamaka has to follow the singing of this first syllabic unit The last three syllabic units or padas

పదం వాగ్గేయకారుని ముద్రతో ఉండాలి. ఏలను మంఠ, ద్వితీయ, కంకాల, ప్రతితాల మనే వాటిలో ఏదో ఒక తాళంతో పాడాలని నియమం. సమగ్రహం కాక అతీత అనాగత గ్రహాల్లో ఒకటి పాటించాలి. ఈ 16పదాలను రెండోసారి కూడా పాడి ధ్రువం అన బడే 4 పాదంలోని తొలిపదం వద్ద (13వ పదం) ముగించవలసిందని కల్లినాథుని బోధ. అభోగ మనబడే ధాతువుతో ఐదోపాదం పాడిన పిమ్మట ధ్రువమనే నాల్గోపాదం పాడి ముగించమని సింగభూపాలుని బోధ. పదాల్ని పెట్టెలుగా, పెట్టెల్లో పదాలపేర్లు, క్రింద ప్రాణం, పైన అధిదేవత, ఎడమప్రక్కన ధాతువు, కుడి ప్రక్కన మిగిలిన వివరాలతో ఏల ప్రాణాన్ని ఈ విధంగా చూపవచ్చు పటం చూడండి

వెనుక చూపినట్లుగా అయితే ఏలా ప్రబంధం 1) ఉద్గ్రాహం 2) ధ్రువం 3) అభోగం అనే మూడు ధాతువులతో త్రిధాతుకం ఔతుంది. దీనిని చతుర్ధాతుకంగా చూచే సోమే శ్వరాదులు 11పదాల వరకు ఉద్గ్రాహంతో పాడాలని 12వ పదం 'మేలాపకం' అనే వేరే ధాతువని అన్నారు. పెట్టెల క్రింద చూపబడిన దశ ప్రాణాలకూ లక్షణాలు చెప్పబ డినై. గాన క్రమంలో వీటిని పాటించాలి. తొలి రెండు చరణాల్లో పల్లవమనే చివరి పదత్రయంలో తొలి రెండింటిని విలంబితమానంలోను మూడోదాన్ని ద్రుతమానంలోను పాడాలి. అలాగే నాల్గోపాదంలోని మూడుపదాల్లో తొలి రెండింటిని మధ్యమానంలోను మూడోదాన్ని విలంబిత మానంలోను పాడాలి. ఇది ఏలా సామాన్యలక్షణం. ఈ ఏలాపదం గణైల, మాత్రైల, వర్ణైల, దేశైల అని నాల్గు రకాలు. అందులో గణైల మనకు పరిచి తంగా ఉండే మూడక్షరాలు గణాలతో ఏర్పడేదే. 5 భగణాలమీద ఒక నగణంతో కూర్చేది నాదావతి. 5 రగణాల మీద ఒక సగణంతో కూర్చేది హంసావతి. 5తగణాల మీద ఒక జగణంతో కూర్చేది నందావతి. 5మగణాల మీద ఒక యగణంతో కూర్చేది భద్రావతి. వీటి భగణ రగణాదులను వికృతులుగా చేయటం వల్ల 93 భేదాలు, ప్రకారాంతరవికృతులు 15, మొత్తం ఇది 112 విధాలు ఔతుంది.

మాత్రైల అనేది వెనుక చెప్పిన రతి, కామ, బాణ, మిశ్రగణాలతో క్రమంగా 4రకాలు. రతిగణాలతో 11-11-10 లఘువులుండేది రతి లేఖ, కామగణాలతో 22-22-20 లఘు వులుండేది కామలేఖ. బాణగణాలతో 33-33-30 లఘువులుండేది బాణలేఖ. మిశ్ర గణాలతో 44-44-40 లఘువులుండేది చంద్రలేఖ. (లఘు సంఖ్యలు ఒక్కొక్క పాదానికి చెప్పబడినై. మూడు సంఖ్యలు వరుసగా మూడు పాదాలకు అని గ్రహించాలి.) నందిమ తాన్ననుసరించి 5ఛగణాలు+1 తగణంతో ఇందుమతి; 5 పగణాలు+1చగణం జ్యోతిష్మతి; 1ఛగణం+3చగణాలు +1పగణం +1ఛగణం-నభస్వతి; 1దగణ+1పగణ+4చగణాలు+ 3పగ ణాలు+1ఛగణం+1తగణం-వసుమతి- ఇట్లివి 4రకాలు. అర్జునమతాన్ననుసరించి వెనుక చెప్పిన నాదావత్యాదులే స్వగణ భంగములచేత మాత్రైల లై 4రకాలౌతాయి. ధనంజయ మతాన్ననుసరించి పైరతి లేఖాదుల గణనియమం విడిచి మాత్రా సంఖ్య పాటిస్తే అది 4రకాలౌతుంది. వీటిలో విశేషాలు మరో 4రకాలు. ఇట్లిది మొత్తం 20రకాలు.


of the first two lines constitute the pallava The fourth line should have a syllabic unit or pada mentioning the name of the hero or leader The only pada or syllabic unit in the fifth line should contain the mudra(impress) of the composer (vāggēyakā-ra) It is enjoined that ēlā should be sung in one of the four tālas called mantha, dvitīya, kaṅkāla and pratitāla Singing should be started with visamagraha i e either atīta graha or anāgata graha but not sama graha Kallināthа's teaching is that having sung these 16 syllabic units for the second time nyāsa should be made at the first unit of the 4th line, called 'dhruva' Singabhūpāla's teaching is that having sung the 5th line called 'ābhōga', dhruva, the 4th line, is sung again and left off Showing the serially numbered syllabic units or padas in boxes, their prāna below and the presiding deity above, dhātu on the left side and other details on the right side the format of ēlā can be represented as in the format given.

